RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 17 Issue No. 12 Monthly December 2020 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## తుమ్మల సీతారామమూర్తి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 17 - Issue. 12 - December 2020 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**

**EDITORIAL BOARD**

*Chief Editor*

**PITTA SANTHI**

***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***

**C/o. Dr. Busi Venkataswamy**

Holy Homes Apartment, Postal colony ,

4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Govt. Degree College, Puttur, Chittor Dist.

**ASSOCIATE EDITORS**

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

**BHAVAVEENA**
**Vol. 17, Issue. 12, December 2020**
**ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253**

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Contents (విషయ సూచిక)

| | | |
|---|---|---|
| 1. తెలుగు జాతిని జాగృతం చేసిన తెలంగాణ జీవన సంస్కృతి | - బాలమణి | 5 |
| 2. ద్రావిడ భాషలు - తెలుగు పరస్పర సంబంధాలు | - డా॥. డి.ఉదయకుమారి | 10 |
| 3. అంతటి అభ్యుదయభావాల ప్రతిబింబం "నిత్య కల్యాణి" | - డా॥. ఎం. హరికృష్ణ | 13 |
| 4. స్త్రీ అభ్యుదయ వాది కందుకూరి | - పెరుగుపల్లి బలరామ్ | 19 |
| 5. భావకవుల భావ వ్యక్తీకరణ - వైవిధ్యం | - డా॥. సుభాష్ చంద్రబోస్ | 22 |
| 6. తెలంగాణ మట్టి మీది వేలిముద్రలు | - డా॥. వెల్దండి శ్రీధర్ | 26 |
| 7. భాగవత దశమ స్కందం - శ్రీకృష్ణావతార లీలలు | - కళ్యాణం అన్నపూర్ణ | 30 |
| 8. తెలంగాణా కళారూపాల్లో సుద్దాల ఆట - పాట | - కందుల శివకృష్ణ | 36 |
| 9. తెలంగాణ కథాసాహిత్యంలో యశోదారెడ్డి కథలు | - కిరణ్మాయి | 39 |
| 10. భారతీయులకు వేద ప్రమాణం రామాయణం | - మమతా కురెళ్ల | 45 |
| 11. నవలాత్రయంలో ద్రౌపది పాత్ర చిత్రణ | - యం. అనిత | 50 |
| 12. తెలంగాణ నవల వికాసం - కులవృత్తుల జీవనచిత్రణ | - రామడుగు రమాదేవి | 53 |
| 13. స్నేహితుల్ని హత్తుకున్న స్మృతి కవిత్వం | - సుంకర గోపాలయ్య | 59 |
| 14. మధుర జ్ఞాపకాలు మన యాదిలో "గ్రామీణ ఆటలు పరిశీలన" | - నాగజాను సూరేపల్లి | 62 |
| 15. జాతరల్లో గ్రామ దేవతలను ఆరాధించే విధానం | - పి. రమేష్ | 65 |
| 16. నెమలికన్ను చీర కథా సంపుటి - మానవతావాదం | - యస్.చంద్రయ్య | 71 |
| 17. ఆచార్య ఇనాక్‌గారి 'కీ' నాటకంలో చారిత్రక నేపథ్యం | - ఆచార్య కె. ఆశాజ్యోతి & - కె. చిదానంద | 75 |
| 18. దేవదాసి, జోగినీ వ్యవస్థ : పరిశీలన | - డా॥. శిరీష ఈడ్పుగంటి | 79 |
| 19. జనామోద నవలల ప్రత్యేక లక్షణాలు | - డా॥. వెంకటరామయ్య గంపా | 83 |
| 20. చాకలి వారి కుల పురాణం - మడేలు పురాణం | - డా॥. బి. లక్ష్మిప్రియ | 89 |
| 21. పల్నాటి సీమలోని జానపదులు - గ్రామ దేవతలు | - బి. వేణునాయక్ | 92 |
| 22. Ecotourism in Telangana & its Potential | - Dr. Battu Kiritam | 95 |

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలుగు జాతిని జాగృతం చేసిన తెలంగాణ జీవన సంస్కృతి

- బొలమణి

కోటి రతనాలవీణ' గా పేరొందిన తెలంగాణములోని జిల్లాలలో మెదకు జిల్లాకు సాంఘిక, సాంస్కృతిక, చారిత్రక, రాజకీయ, విద్యారంగాలలో విశిష్ట స్థానముంది. ఇతరమైన తొమ్మిది జిల్లాలతో ప్రత్యక్ష సామీప్య సంబంధము కలిగి, భౌగోళికంగా తెలంగాణా నేలనొకటిగా కలుపుతున్న జిల్లా 'మెదక్' మాత్రమే తప్ప మరొకటి లేదు. అన్ని జాతులవారికి, విభిన్న మతసంస్కృతులకు, భాషా సంప్రదాయాలకు, ఆటపట్టై మేటికలయికగా రూపుదిద్దు కొన్నది. ఈనాటికి మెదకు జిల్లా పొలిమేరలలో త్రిభాషా సమ్మిళి తమగు భాష వాడుక భాషగానున్నది. సహజ సిద్ధమగు ప్రకృతి వనరులతో స్వయంసమృద్ధియే, పరోప కారపరాణత్వము గలిగి నాలుగు జిల్లాల వారికి త్రాగు నీటిని, తినుతిండిని సమకూరుస్తూ 'మెతుకు సీమగా' పేరుగాంచింది. గతము లేకుంటే వర్తమానానికి చోటుం డదు. భవిష్యత్తును భూతంగా మార్చేశక్తి వర్తమానానికే వుంది. అదే శాశ్వత భవిష్యత్తుకు మూల బీజమౌతుంది. అంటే గత చరిత్రకు ఎంత ప్రాముఖ్యత గలదో తెలు స్తోంది.

మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో చారిత్రకంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా చాలా ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ ప్రాంత గత వైభవ చరిత్ర ఘనం. అనేక మంది దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు, కవులు, కళాకారులు జన్మనిచ్చిన పుణ్యభూమి మెదక్ జిల్లా. ప్రాచీన కాలంలో ఇక్కడ వెల్లివిరిసిన కళావైభవం అమోఘం. అన్నపూర్ణగా ప్రసిద్ధికెక్కిన ఆంధ్ర ప్రదేశ్‌లో అన్నానికి కొదవలేని మెతుకు సీమ మెదక్ జిల్లా. ఈ ప్రాంతం ప్రముఖంగా వ్యవసాయిక ప్రదేశం. ఇక్కడి సాంఘిక, చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, జానపద, ఆచార వ్యవహారాలు, ప్రజల జీవన సంస్కృతిలో అంతర్భా గాలు. జానపదులు జీవన శైలికి పట్టుకొమ్మలు పల్లెలు. జానపదులు ఆచార, వ్యవహార, సాంప్రదాయ, సంస్కృతికి నిలువుటద్దాలు జాతరలు.

తెలంగాణ, ఆంధ్రదేశాన్నేగాక యావత్ దక్షిణ భారతాన్ని ఏకచ్ఛత్రాది పత్యం క్రిందకు తీసుకొచ్చి చక్కగా పరిపాలించిన మొట్టమొదటి తెలుగు రాజులు శాతవాహనులు. శాతవాహనుల శాసనాలందు మెదక్ జిల్లా లోని సాత్వార్, సత్తేగావ్ వంటి గ్రామాల పేర్లను బట్టి ఇవి వీరికి సంబంధించిన నామాలున్నట్లుగా తోచుచున్నవి. వీరి కాలంలో మెదక్ జిల్లాలోని కొండాపురం ప్రసిద్ధి పొందిన మహానగరాలలో ఒకటి. ఇక్కడ నాణేలు తయారు చేయు టంకశాల ఉండెడిది. అంతేకాకుండా గుణాఢ్యుడు తన బృహత్కథను ఈ ప్రాంతంనందే రచించడం మెదక్ జిల్లాకు గర్వకారణం. ఇది ప్రపంచ కథా వాఙ్మయంలో మొట్టమొదటిది. శాతవాహనుల పరిపాలనకు సాక్షాలుగా కొండపూర్‌లో జరిగిన త్రవ్వ కాలలో బయటపడిన శిల్పాలు, నాణేలు, స్థూపాలు మొదలగునవి నేటికి కొండాపూర్ మ్యూజియంలో ప్రదర్శిం చడమైనది. విష్ణుకుండినులు ఇక్ష్వాకులు సామంతులుగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాలోని అమరాబాద్ ప్రాంతాన్ని పరిపాలించిరి. వీరి మూలపురుషుడు మహా రాజేంద్రవర్మ. విష్ణుకుండినులు మొదట సామంతులుగా ఉన్నా తర్వాత స్వతంత్రించి మహారాజ పదవుల నలం కరించారు. వీరిలో రెండవ మాధవ వర్మ గొప్ప విజేత, సమస్త మండలాలకు చక్రవర్తి . వీరి తామ్ర శాసనాలందు రెండవ మాధవ వర్మ తూర్పు, దక్షిణ, పడమటి సముద్రంలో ఉత్తరాన రేవా నది సరిహద్దులుగా గల భూమిని పరిపాలించాడని తెలుస్తుంది. అందుచే మెదక్ జిల్లా కూడా వీరి ఏలుబడిలో ఉండెడిదని చెప్పవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో వెలసిన రామలింగే శ్వరాలయాన్ని విష్ణు కుండినుల వంశీయుల కాలంలో నిర్మించినట్లు ఊహించ

బడుచున్నది. ఈ ఆలయాన్ని బట్టి వీరి పరిపాలన జిల్లా లలో కూడా ఉన్నదని తెలుస్తుంది.

దక్షిణపథాన్ని పరిపాలించిన మరో ప్రసిద్ధ వంశం చాళుక్య వంశం. ఇప్పటివరకు పరిపాలించిన రాజ వంశాలన్ని బ్రాహ్మణులవి కాగా చాళుక్యులు క్షత్రియులని కొన్ని శాసనాల ద్వార తెలుస్తుంది. ఈ వంశంలో బాదామీ చాళుక్యులు, వేములవాడ చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు పేర్కొన్న దగినవారు. వీరు తెలంగాణ ప్రాంతాన్ని సంపూర్ణంగా పరిపాలించిరి. ముఖ్యంగా బాదామీ చాళుక్యరాజుల పరిపాలనలో మెదకు జిల్లా ప్రాంత మంతయు ఉన్నదని చెప్పవచ్చును. బాదామీ చాళుక్య రాజుల సామంతులుగా, మాన్యఖేట ప్రాంత పాలకులుగా రాజ్య మేలుతున్న రాష్ట్రకుటులు ప్రాచీనాంధ్ర సామ్రాజ్యాలలో ఎన్నదగినవారు. క్రీ.శ 755 లో బాదామీ చాళుక్య రాజైన రెండవ కీర్తి వర్మను పదవీభ్రష్టుని చేసి రాష్ట్రకూట రాజ్యాన్ని స్థాపించిరి. వీరు వేయించిన సుమారుగా 200 సం.లు తెలంగాణా ప్రాంతాన్నంతా పరిపాలించిరి. వీరు వేయించిన శాసనాలు మెదక్ జిల్లాలో లభించడం వల్ల ఈ ప్రాంతం వీరి ఏలుబడిలో ఉన్నదని చెప్పవచ్చు. రాష్ట్ర కూటుల పాలనానంతరం మెదకు జిల్లా ప్రాంతం కళ్యాణి చాళుక్యుల స్వాధీనమైంది. క్రీ.శ 1015 నుండి క్రీ.శ 1042 వరకు పరిపాలన చేసిన కళ్యాణి చాళుక్య రాజైన జయసింహుని కాలంలో మెదక్ జిల్లా భూభాగం స్వర్ణ యుగంగా వెలిసింది. అనంతరం ఆరవ విక్రమాదిత్యుని కాలంలో మేడరాజులు, దొమ్మరాజులు సామంతులుగా ఉండి కళ్యాణి చాళుక్యులకు సహాయపడిరి.

కాకతీయ సామ్రాజ్య చరిత్ర ఆంధ్రుల ఇతిహాసంలో ఒక స్వర్ణాధ్యాయం. అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించి, కవి పండితులను పోషించి, లలిత కళను ఆదరించిన కాకతీయులు సమారు 300 సం. రాలకు పైగా యావదాంధ్ర దేశాన్ని ఏకచ్ఛత్రంగా నేలినారు. కాకతీయ సామ్రాజ్యానికి నేటి తెలంగాణ గుండెకాయ వంటిది. నేటి మెదక్ జిల్లా ప్రాంతం ఒకప్పుడు కాకతీయ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. మెదక్ పట్టణానికి పడమరగా శిథిలమై ఉన్న కోట కాకతీయ సామ్రాజ్య చివరి పాలకుడైన ప్రతాపరుద్రుడు కట్టించాడు. అయితే 16 వ శతాబ్దంలో కుతుబ్ షాహీలు ఈ కోటను పున: నిర్మించారు. కాకతీయ కాలంలో క్రమక్రమంగా జైనమతం అంతరించి శైవ, వైష్ణవ మతాలు విజృంబించాయి. మెదక్ జిల్లాలో కూడా కల్పగూరు, రాజంపేట, నందికంది, బీరంగూడ, అల్లాదుర్గం, విల్లారెడ్డిపేట, నంగునూరు తదితర ప్రాంతాలందు శైవ, వైష్ణవ దేవాలయా లెన్నియో నిర్మించారు. కాబట్టి మెదక్ జిల్లా ప్రాంతం కాకతీయ సామ్రాజ్యంలో అంతర్భాగం అనవచ్చు.

తెలంగాణ ప్రాంతంలో కాకతీయ సామ్రజ్య పతనా నంతరం రేచర్ల పద్మనాయక వంశం పాలించింది. ఇందులో మెదక్ జిల్లా ప్రాంతం కూడా ఉన్నది. ఈ వంశీయులంతా తెలంగాణా వారు. వీరి మూల పురుషుడు బేతాళనాయకుడను బిరుదు కలిగిన చెవ్విరెడ్డి. ఆ వంశ పరిపాలకులు తమ పరిపాలనా కాలమంతా బహమనీ సుల్తానులతో యుద్ధాలు చేస్తూ రాజ్యాన్ని కాపాడు కోవడానికే సరిపోయింది. వీరు సుమారు 110 సంవత్స రాలు తెలంగాణ ప్రాంతాన్ని తెలుగు జాతిని జాగృతం చేశారు. క్రీ.శ 1309 అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనానాయకుడు మాలిక్ కాఫర్ దక్షిణాపథంపై దండయాత్రలు చేశాడు. అతని విజయపరంపరలో మెదక్ జిల్లా కూడా స్వాధీన మైంది. ఆ తర్వాత బహమనీ రాజ్యాధిపథంలోకి వచ్చింది. సుమారు క్రీ.శ 1500 ప్రాంతంలో బహమనీ రాజ్యాన్ని 1. అహ్మద్ నగర్, 2. బీజాపూర్, 3. గోలకొండ, 4. బీరారు, 5. బీదరు అను ఐదు ముస్లిం రాజ్యాలుగా విభజించిరి.

ఇందులో గోలకొండను ఏలినవారు కుతుబ్షాహీ వంశస్తులు. వీరి పాలన కేవలం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతానికే పరిమితమైంది. వీరు పరిపాలనా సౌలభ్యం కొరకు రాజ్యాన్ని ఆరు సుభాలుగా విభజించిరి. అందులో మెదక్ ఒక సుభాకేంద్రంగా నుండెను. కాని నేటి జహీరాబాద్, నారాయణ ఖేడ్ ప్రాంతాలు మాత్రం బీదరు

రాజ్యమందుండెను. మొఘల్ చక్రవర్తి జౌరంగాజేబు గోలకొండ పై దండయాత్ర చేసి కుతుబ్షాహీల పాలన అంతమొందించెను. మొఘల్ చక్రవర్తులు టర్కి ప్రాంతానికి చెందిన అసఫ్ జాహీలను ఈ ప్రాంతానికి సామంతులుగా నియమించారు. వీరిలో నిజాముల్ ముల్క్ (దక్కను సుభేదారు), నాసర్ జంగ్, సలాబత్ జంగ్, నిజామలీఖాన్ సికిందర్ జా, ఉస్మాన్ అలీఖాన్ ప్రముఖులు. వీరు 200 సంవత్సరాలు క్రమక్రమంగా ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించి సర్వమతాలను సమానంగా చూస్తూ ప్రయోజనకరమైన కార్యక్రమాలు చేపట్టారు.

నిజాం సంస్థానంలో మెదక్ జిల్లాలోని అందోలు, దోమకొండ సంస్థానాలు ప్రధానమైనవి. తరుష్కుల ఏలుబడిలో మెదక్ జిల్లా ప్రాంతాన్ని అజేయంగా చాలా కాలం స్వతంత్రంగా పాలించిన రాజవంశీయులు అందోలు రాజులు. ఈ వంశానికి మూల పురుషుడు రామినేడు. ఇతడు బహమని సుల్తాన్ అయిన్ ఫిరోజ్ షా నుండి కల్పగూరు పరగణాను పొంది పరిపాలన చేస్తూ రాజ్యాన్ని విస్తరించెను. మునలారెడ్డి, పెద్దనర్సింహారెడ్డి, రాణి లింగాంబ, రాణి శంకరాంబ, సదాశివరెడ్డి గొప్ప పరిపాలనాదక్షులు. సదాశివరెడ్డి మరణంతో క్రమక్రమంగా అందోలు రాజ్యము నిజాం నవాబుల హస్తగతమైంది. 1948 నిజాం సంస్థానం భారతయూనియన్ లో కలిసింది. అప్పుడు మెదక్ జిల్లా ప్రాంతం మిగిలిన తెలంగాణ జిల్లాలతో పాటు హైద్రాబాద్ రాష్ట్రం అంతర్భాగమై ఉండెను. 1956 లో ఆంధ్రప్రదేశ్ లొ సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఎనిమిది తాలూకాలతో మెదక్ జిల్లా అవతరించింది. ఈ విధంగా ఈ జిల్లా ఎన్నో మార్పులు చేర్పులకు గురవుతూ వచ్చింది. నిజాం రాష్ట్ర స్థితిగతులును కూలంకషముగా విచారించి పాదుపు చర్యలను పాటింప సూచించెను. పాదుపు చర్యలలో భాగముగా మొదట లింగుసూగూరు జిల్లాను విడదీసి కొంతభాగమును గుల్బర్గా జిల్లాలోను మరికొంత భాగమును రాయచూరు జిల్లాలోను మరికొంత భాగమును గుల్బర్గా జిల్లాలోను చేర్చి ఆనాటికి 17 జిల్లాలుగా నున్న రాజ్యమును 16 జిల్లాలుగా మార్చెను. దీనితో ఆనాటి నిజాం రాజ్యపాలనా విభాగములు 16 జిల్లాలుగా ఉండెను.

**తెలంగాణము :**

1. అత్రాఫ్ బల్దా, 2. మెదకు, 3. నిజామాబాద్, 4. ఆదిలాబాద్, 5. కరీంనగర్, 6. వరంగల్, 7. నల్లగొండ, 8. మహబూబ్ నగర్.

**మహారాష్ట్ర :**

1. ఔరంగబాద్, 2. బాడ్, 3. పర్భణి, 4. నాందేడ్, 5. ఉస్మానాబాద్

**కర్ణాటక :**

1.గుల్బర్గా, 2. రాయచూర్, 3. బీదరు

మహబూబలీ ఖాన్ రాజ్యాభివృద్ధికి అనేక ప్రణాళికల చేసెను. ఈయన కాలమున విద్యాలయములు, వైద్యాలయములు, రహదారులు, నీటి పారుదలకై చెరువులు, కుంటలు, కాలువలు నిర్మింపబడినవి. నిజాం రాష్ట్రమున వైద్య, ఆరోగ్యముల ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్యలు, ప్రోత్సహింపబడినవి. బాలబాలికలకు క్రీడా సంస్థలకను స్కౌటును ఏర్పాటుచేసి విద్యార్థుల మానసిక వికాసమునకు దోహదము చేసెను.

నీటి పారుదల సౌకర్యములేర్పరిచి వ్యవసాయ అభివృద్ధికై బృహత్ప్రణాళికల సిద్ధము చేసెను. నిజంసాగర్, హిమాయత్ సాగర్, ఆసఫ్ సాగర్, వంటి వాటిని నిర్మించి పంటకాలువలు త్రవ్వించెను. సర్ విశ్వేశ్వరయ్య ఇంజనీరు రూపకల్పన చేసిన నిజాం సాగర్ నిర్మాణమును అప్పటి చీఫ్ ఇంజనీర్ అలీనవాజ్ జంగ్ నిర్మాణ బాధ్యతలో నిర్మించబడినది. మెదక్ జిల్లా దురదృష్టమేమో కానీ ఈ నిజాం సాగర్ నిర్మాణముచే మెదక్ జిల్లాలోని ఎన్నో గ్రామములు, ఎంతో మంది ప్రజలు నిరాశ్రయులై ఇతర ప్రాంతములకు వలస వెళ్ళవలసి వచ్చినది. సారవంతమైన భూములను మెదక్ జిల్లా వాసులు

కోల్పోవలసి వచ్చినది. నేటికిని శంకరం పేట మండలము నందలి కొప్పోలు మొదలగు గ్రామములు అప్పుడప్పుడు నిజాం సాగర్ నీటి ముంపునకు గురికావలసి వచ్చును. కానీ నిజాం సాగర్ యందలి ఒక్క నీటిచుక్క కూడా మెదక్ జిల్లా వాసులకు ఉపయోగమునకు రావు. ఇక్కడి పంటపొలములు నిజాం సాగర్ నీటికి నోచుకొనలేవు. పై పెచ్చు అప్పుడప్పుడు నిజాం సాగర్ నీటిచే మెదక్ జిల్లాయందలి పంటపొలములు ముంపునకు గురి యగుచు కర్షకులకు నష్టము కలిగించుచుండును. అంతేగాక జలచరములచు అప్పుడప్పుడు తీరవాసులకు బాధలు కలుగుట సహజము.

ఉస్మానలీఖాన్ ప్రాచీన కళాసంపద పరిరక్షణకై పురావస్తు శాఖను రూపొందించెను. నాజామును చారిత్రక కట్టడములు రక్షించుటలో ఆసక్తి ఎక్కువ అందుచే అజంతా ఎల్లోరా గుహలు, వేయిస్తంభాల గుడి, కొలను పాక, ఏలేశ్వరము, పిల్లలమర్రి మొదలగు ప్రాంతము లందలి ప్రాచీన శిల్ప సముదాయములు రక్షింపబడినవి. మక్కామసీదు, చార్మినార్, గోలకొండ కుతుబ్షాహీల సమాధులు చెడిపోకుండా రక్షింపబడినవి అంతేగాక భువనగిరి, బీదర్, రాచకొండ, దేవరకొండ, జఫర్ గడ్, మెదక్ వంటి దుర్గములు నశింపకుండ రక్షింపబడినవి. 1905 కు పూర్వం మెదకు జిల్లాలో 1. మెదక్, 2. రామాయంపేట, 3. కల్పగూరు, 4. టెకుమల్ల, 5. అందోలు తాలుకాలు ఉండేవి.

1905 లో జరిగిన జిల్లాల పునర్నిర్మాణములో కొన్ని మార్పులు చోటు చేసుకొని కల్పగూరు,2. భగత్, 3. సిద్ధిపేట, 4. అందోలు, 5. మెదక్ తాలుకాలు ఆవిర్భ వించాయి. కొంతకాలానికి సిద్ధిపేట, నర్సాపూర్, గజ్వేల్ తాలూకాలు ఏర్పడినవి. 1931 నాటికి ఎల్లారెడ్డి తాలూకా మెదక్ జిల్లాలో విలీనమయింది.

1931 నాటికి సంచార చికిత్సాలయాలు రాజ్య మంతటా నెలకొల్పబడినవి. 1938 లో ఆయుర్వేద వైద్య. విధానము పునర్వ్యవస్థీకరించబడి దేశీయ వైద్య విధానమునకు ప్రోత్సాహము లభించినది. 1940 నాటికి మారుమూల గ్రామంలో వైద్యము చేయు వైద్యులకు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులయిన వారికి యోగ్యతా పత్రములిచ్చివైద్య చికిత్సలు అందరికీ అందుబాటులో ఉండునట్లు చేయబడినది. మలేరియా వ్యాధి నిర్మూ లనకు చర్యలు గైకొనబడినవి. నిజాం రాజ్యమున కుష్టువ్యాధి సోకిన వారి సంఖ్య అపరిమితముగా నుండెను. కుష్టురోగులను గుర్తించి రోగ నివారణకు కేంద్రములు నెలకొల్పబడినవి. కుష్టువ్యాధి మహమ్మారి వ్యాధిగా వ్యాపించినది. దాని నివారణమునకై ప్రత్యేక ఆరోగ్య కేంద్రములు ఏర్పాటయినవి.

మెదక్ జిల్లాలో మెదకు, సంగారెడ్డి, పట్టణములలో వైద్యశాలలు నెలకొల్పబడినవి. దేవాలయములందు నిత్య పూజలు ధూప, దీప, నైవేద్యాలు, సక్రమ పద్ధతిలో జరుపబడు చుండెను. దేవాలయములకు అగ్ర హారములు, భూములు ఉండెను. ఆలయమంలో పూజారులకు ప్రత్యేక క్షేత్రములుండెను. పర్వ దినము లలో ఆలయములందు ప్రత్యేక పూజలు, సేవాది కార్య క్రమములు నిర్వహింప బడుచుండెను. సంవత్సరమున కొక మారు బ్రహ్మోత్సవములు జరుగుచుండెను. ఈ బ్రహ్మోత్సవములలో వివిధములయిన వాహనములపై ఉత్సవ విగ్రహముల నుంచి ఊరేగింప జేయువారు. బ్రహ్మోత్సవపు చివరి దినమున రథోత్సవము జరుపు చుండిరి. ఈ ఏడు దినములు జాతరలు సాగుచుండెను. చుట్టుప్రక్కల గ్రామముల వారే కాక దూరదూరము నుండి ప్రజలు తండోపతండములుగా జాతరలలో పాల్గొనుచుండిరి.

మెదకు జిల్లాలో ప్రముఖముగా చెప్పుకొనదగిని జాతర్లలో ఏడుపాయలు దుర్గాభవాని జాతర, నాచారం, నరసింహస్వామి జాతర, జగదేవ్ పూర్ మండలంలోని నర్సాపూర్ కొండపోచమ్మ జాతర, బొంతపల్లి వీరభద్ర స్వామి జాతర ప్రసిద్ధమయినవి ఇవే కాక జిల్లాలో చిన్న చిన్న జాతర లెన్నియో కలవు.

ప్రతి గ్రామమునందు గ్రామదేవతలగు పోతరాజు, కట్టమైసమ్మ కోటమైసమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మ, దుర్గమ్మ మొదలగు దేవతలనారాధించుచు జంతువులను బలి ఇచ్చుచు బోనాలు తీయుచు కానుకలర్పించుట కన్పించును. ప్రతిగ్రామమున బొడ్రాయి ప్రతిష్టింపబడి యుండెడిది. సిగాలూగుట వంటి మూడభక్తి గ్రామము లందు కనిపించేది. చేతబడి మొదలగు మూఢనమ్మ కములు తన్నివారణార్థము మంత్రగాడు భూత, ప్రేత, పిశాచ గణములకు బలులిచ్చుట ప్రబలియుండెను. బాల్యవివాహములు, విడాకులు, కులమువెలి, అంటరాని తనము బానిసత్వము వంటి సాంఘిక దురాచారములు సర్వత్ర వ్యాపించి యుండెడివి. దసరా, సంక్రాంతి, హొలీ, ఉగాది, బతుకమ్మ పండుగ వంటి పండుగలు, కొత్తబట్టలు పెట్టుకొనుట, పెద్దలకు బియ్యమిచ్చుట వంటి ఆచారములు సంప్రదాయానుసారము నిర్వహించ బడుచుండెను. ఆసఫ్ జాహీల పరిపాలనలో 20 వ శతాబ్దపు తొలిరోజుల వరకు హిందు మహమ్మదీయ మత వైషమ్యాలు లేక అన్నదమ్ములవలె జీవించిరి.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ద్రావిడ భాషలు – తెలుగు పరస్పర సంబంధాలు

– డా॥. డి.ఉదయకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ - కం, డిప్యూటీ డైరెక్టర్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ప్రపంచ భాషలన్నింటినీ భాషాశాస్త్రజ్ఞులు భాషా కుటుంబాలుగా విభాగం చేశారు. వీటిలో ద్రావిడ భాషా కుటుంబం ఒకటి. అతిపెద్ద భాషాకుటుంబంగా దీనిని మనం భావించవచ్చు. ద్రావిడ భాషలు భారతదేశం మొత్తాన్ని వ్యాపించి ఉన్నాయి. తమిళం, మలయాళం, కన్నడం, ఆంధ్ర ప్రాంతాల్లో ఈ భాషలు వ్యాపించి ఉన్నాయి. ఈ భాషలనే మనం దక్షిణ, మధ్య, ఉత్తర ద్రావిడ భాషలని విభాగం చెయ్యవచ్చు. మొత్తం మన కుండే భాషలు 23. ఇందులో తెలుగును మనం విశిష్ట మైన భాషగా చెప్పుకుంటున్నాం. భౌగోళిక స్వరూపాన్ని బట్టి ద్రావిడ భాషల్ని మూడు ఉపకుటుంబాలుగా విభా గించాం. జనాభాను బట్టి తెలుగుభాష భారతీయ భాషల్లో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించిందని చెప్పవచ్చు. తెలుగు భాష మీద సంస్కృత భాషా ప్రభావం ఎక్కువగా కన్పి స్తుంది. తెలుగు భాషా సాహిత్యం పదకొండవ శతాబ్దం నుంచి ప్రారంభమైంది. మధ్య ద్రావిడ భాషా కుటుంబంలో పన్నెండు భాషలున్నాయి. పన్నెండు భాషల్లో తెలుగు భాషే అగ్రస్థానాన్ని ఆక్రమించింది. నాగరిక భాషగా మన తెలుగు భాషను పేర్కొనవచ్చు.

మిగిలిన ద్రావిడ భాషలతో తెలుగునకు పరస్పర సంబంధం ఉంది. అదే రీతిలో తెలుగుపై ద్రావిడ భాషల ప్రభావము ఉంది. ప్రధాన ద్రావిడ భాషలైన తమిళం, మలయాళం, కన్నడ భాషల ప్రభావం తెలుగు భాషపై ఉంది. ద్రావిడ భాషల్లో తెలుగు స్థానానికి సంబంధించి వర్ణనిర్మాణం, పదవ్యుత్పత్తి, శబ్దరూప నిర్మాణాల ద్వారా మనం చెప్పుకోవచ్చు. అలాగే వీటి ద్వారా ద్రావిడ భాషల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించవచ్చు. మూల ద్రావిడ భాషావర్ణాల క్రమపరిణామం ద్రావిడ భాషా కుటుంబ నిర్ణయానికి ఎంతో తోడ్పడవచ్చు. దక్షిణ ద్రావిడ భాషల్లో త.- అఱు, మ.-అఱు, క.-అఱు, కీ-అగ్ గానూ మధ్య ద్రావిడ భాషల్లో తె.ఏడ్చు, గదబ - అడ/ఆడ్, కోలామి - ఆర్, నాయికీ - అర్, మండ/కూయి - డీ, కువి - డి మొదలైన వర్ణాలుగా మనకు కనిపిస్తున్నాయి. తాలవ్యీ కరణంలో క గ చ మార్పును మనం వివిధ భాషల్లో చెప్పుకోవచ్చు. 'క' కారం ఇ, ఈ, ఎ, ఏలతో కూడినది తెలుగు, మలయాళ భాషల్లో 'చ' కారంగా మారుతుంది. ఈ ధ్వని మార్పు మధ్య ద్రావిడ భాషల్లో కన్పించదు. తెలుగు భాషలో కనిపిస్తుంది. ఈ మార్పు తెలుగు దక్షిణ ద్రావిడ భాషగా గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

మూ.ద్రా.-కివి, త.-చెవి, మల.-చెవి, కన్న-కివి, తె.-చెవి, నాయకీ - కెవ్ ఈ విధమైన తాలవ్యీకరణంలో క గ చగా మారడాన్ని మనం చూస్తాం.

తాలవ్యాచ్చులైన ఇ, ఈ, ఏ, ఏలు తర్వాత మూర్ధన్య వర్ణం ఉంటే తాలవ్యీకరణం జరగదు దక్షిణ ద్రావిడ భాషలైన తమిళం, మలయాళం మొదలైన భాషల్లో తెలుగు భాషలో మాత్రం తప్పకుండా ఈ మార్పు కన్పిస్తుంది.

మూ.ద్రా.-కిళి, త.-కిళి, మల.-కిళి, క.-గిళి, తు.-గిళి, తె.-చిలక, పర్జీ-కిల్

'అయ్' అనేది తెలుగులో 'ఏ' కారంగా మార్పు చెందుతుంది. అయితే ఈ మార్పు దక్షిణ ద్రావిడ భాషలైన తమిళ, మలయాళ భాషల్లో లేదు.

ఉదాహరణకు మూ.ద్రా - కయ్, త.-కై, మల - కై, కన్నడ - కై, తె - చెయి, పర్జీ - కెయ్. ఈ తాలవ్యీకరణ మార్పు తెలుగు భాషలో వలే కాకుండా భిన్నంగా జరుగుతుందని స్పష్టమౌతుంది.

అలాగే ణ గ న; ళ గ ల పరిణామం. ఈ మూర్ధన్య ధ్వనులైన ణ, ళలు మధ్య ద్రావిడ భాషల్లో న, ల

కారాలుగా మార్పు చెందాయి. దక్షిణ ద్రావిడ భాషల్లో అలాగే మార్పు లేకుండా ఉన్నాయి. దీనికి ఉదాహరణగా

మూ.ద్రా. కణ్, త.-కణ్, మ.-కణ్, క.-కణ్,, కోత - కణ్, తు.-కణ్ణ. ఈ విధమైన మార్పును మనం చూడవచ్చు దక్షిణ ద్రావిడ భాషల్లో.

**మధ్యద్రావిడ భాషల్లో...**

మూ.ద్రా. - కణ్. తెలుగు - కన్ను, గోండి - కను. అదేవిధంగా త ∩ ట్ట/ట పరిణామం కూడా. దక్షిణ ద్రావిడ భాషల్లో అలాగే ఉంటుంది. మధ్య ద్రావిడ భాషల్లో తెలుగు, గదబ, పర్జీ భాషల్లో ట్టి / టగా మార్పు చెందుతుంది.

పదాది డలరలు - సంయుక్తాక్షరాల మార్పు కూడా ఇక్కడ చెప్పుకోవచ్చు. దక్షిణ ద్రావిడ, మూల ద్రావిడ భాషల్లో ఈ మార్పు కన్పించదు. కానీ మధ్యద్రావిడ భాషలైన తెలుగు, గోండి, పెంగో, మండ, కుయి, కువి, మొదలైన భాషల్లో ఇవి కన్పిస్తున్నాయి. వీటికి ఉదాహరణలు ఎన్నో మనం చెప్పుకోవచ్చు. అలాగే యా ∩ ఏ పరిణామం కూడా చెప్పుకోవచ్చు. మూల ద్రావిడ భాషలోని 'యా' అనే వర్ణం తెలుగులో 'ఏ'గా మారింది. మధ్యద్రావిడ భాషల్లో ఈ పరిణామం ఉన్నది. అలాగా ఈ ∩ ఆ ∩ ఏ పరిణామం కూడా. మూల ద్రావిడ భాషలో 'ఇ' కారం తర్వాత అకారం కానీ, ఏ కారం కానీ ఉంటే కొన్ని పదాల్లో తెలుగులో 'నే'గా మారుతుంది. ఇక్కడ కూడా తెలుగు మధ్యద్రావిడ భాషలకూ సన్నిహిత సంబంధం ఉందనే విషయం స్పష్టం. వర్ణనిర్మాణం గనక పరిశీలిస్తే తెలుగు భాషకు మధ్య ద్రావిడ భాషలతోనూ, దక్షిణ ద్రావిడ భాషలతోనూ ఉన్న సంబంధం స్పష్టమౌతుంది.

పదవ్యుత్పత్తి కూడా తెలుగులో ఇతర ద్రావిడ భాషలతో ఉన్న పరస్పర సంబంధాన్ని మనం తెలుసుకోవచ్చు. పదవ్యుత్పత్తిని బట్టి చూస్తే తెలుగు భాషకు ఎక్కువగా మధ్యద్రావిడ భాషతోనే సంబంధం ఉందనే విషయం స్పష్టమౌతుంది. అలాగే పదజాలం విషయానికి వస్తే కూడా ఎక్కువగా తెలుగు భాష మధ్య ద్రావిడ భాషలతో ఎక్కువ సంబంధం కలిగి ఉందనే విషయం స్పష్టం.

| | |
|---|---|
| తె. | - డప్పి, దప్పి, దప్పిక |
| కోలామీ | - అడ్డ్ - దాహం చేయు |
| నాయికీ | - అడ్ - దాహం |

ఈ విధమైనవి. అలాగే ద్రావిడ భాషల్లో లింగభేదాల్ని ప్రధానంగా మూడు రకాలుగా చెప్పుకోవచ్చు. పరిశీలనాత్మకంగా చూస్తే తెలుగు ఏకవచనం, మధ్య ద్రావిడ భాషలతోనూ, బహువచనం దక్షిణ ద్రావిడ భాషలతోనూ దగ్గర సంబంధం కలిగి ఉందనేది నిర్ధారించుకోవచ్చు.

(1) ఉదా॥ తమిళం

| ఏ.వ. | బ.వ |
|---|---|
| మహత్ : న్ - అవన్ | మహత్ - ర్- అవర్ |
| మహతీ : ళ్ - అవళ్ | మహతీ - స్త్రీ - పుం. సామాన్య బహువచనం |
| అమహత్ : తు - అతు | అమహత్ : వ్ - అవ్ / అవై |

(2) ఉదా॥ తెలుగు

| ఏ.వ. | బ.వ |
|---|---|
| మహత్ : డు - వాడు | మహత్ రు-వారు |
| మహతీ ది - ఆది | మహతీ స్త్రీ పుం. సామాన్య బహువచనం |
| అమహత్ ది - ఆది | అమహత్ వి - అవి |

(3) ఉదా॥ గోండి

| ఏ.వ. | బ.వ. |
|---|---|
| మహత్ ర్ - వోరె | మహత్ ర్ - పూర్ |
| మహతీ ద్ -ఆద్ | మహతీ న్ - అన్ |
| అమహత్ ద్-ఆద్ | అమహత్ న్ - అన్ |

అలాగే వచన విధానం పరిశీలిస్తే, ద్రావిడ భాషల్లో మహద్బహువచన ప్రత్యయం రేఫ (అర్, ఇర్, ఉర్) ఉన్నాయి. కొన్ని భాషల్లో అమహద్బహువచన ప్రత్యయం 'క్'గానూ, మరికొన్ని భాషల్లో 'ళ్' గానూ కొన్ని భాషల్లో 'కళ్'గానూ ఉంది. తెలుగు భాషలో మాత్రం 'లు' వర్ణమే బహువచనంగా పేర్కొనబడింది. వచనంలో తెలుగు భాష మధ్యద్రావిడ భాషలైన పర్జీ, కోలామీ, ఒల్లారి మొదలైన భాషలతో సన్నిహిత సంబంధం కలిగి ఉంది.

ద్వితీయా విభక్తుల విషయంలో తెలుగు మధ్య ద్రావిడ భాషలతో సంబంధం కలిగి ఉంది. ద్రావిడ భాషల్లో కొన్ని పదాలు ద్వితీయ విభక్త్యంగాలుగా కన్పిస్తున్నాయి. నామ ధాతువుకు విభక్తికి మధ్య 'త్' వంటి విభక్త్యుపసర్గలు కొన్ని చోట్ల ఉన్నాయి. తెలుగు, కొండ మొదలైన మధ్య ద్రావిడ భాషల్లో 'తి' అనేది ద్వితీయాది విభక్తిగా ఉంటుంది. తెలుగు భాషను, ఈ విషయాలన్నీ పోలిస్తే మధ్య ద్రావిడ భాషలతో పరస్పర సంబంధం కలిగి ఉందని తెలుస్తుంది. అదేవిధంగా సర్వనామాల్ని పరిశీలిస్తే తెలుగు మధ్యద్రావిడ భాషలైన గోండి, కుయి, కువి, కొండ, భాషలతో సంబంధం కలిగి ఉంది. ఏకార్థక సర్వనామాల్ని చూస్తే తెలుగు, పర్జీ, ఒల్లారి, కోలామి మొదలైన భాషలన్నిటికి సంబంధాలున్నాయని తెలుస్తుంది. అదేవిధంగా క్త్రార్థక ప్రత్యయమైన 'ఇ'లో కూడా తెలుగు మధ్య ద్రావిడ భాషలతో పరస్పర సంబంధ ముందని స్పష్టమవుతుంది. వ్యతిరేక క్త్వార్థకం విషయంలో కూడా ప్రాచీన ద్రావిడంలో 'ఆ' మీద 'క' చేరిన రూపాలు కన్పిస్తున్నాయి. విధ్వర్థక రూపాల విషయంలో కూడా తెలుగు మధ్య ద్రావిడ భాషకే చెందుతుంది. పై విషయాల పరిశీలనలో తెలుగు భాష మధ్య ద్రావిడ భాషకు చెందిందని, తెలుగు భాష మిగిలిన భాషలతో పరస్పర సంబంధం కలిగి ఉందనే విషయం స్పష్టమవుతుంది. తెలుగు భాషకు శబ్దరూప ప్రమాణమే ప్రామాణిక మైనదనే విషయం ఇక్కడ స్పష్టమైంది. దక్షిణ ద్రావిడ భాషతో కూడా తెలుగు భాషకు అక్కడక్కడ కొన్ని విషయాలతో సంబందమున్నా, ఉత్తర ద్రావిడ భాషలతో కొంత వరకూ సంబంధమున్నా కూడా, మధ్య ద్రావిడ భాషతో ముఖ్యంగా సంబంధముందనే విషయం పై పరిశీలనలో స్పష్టమైంది.

**ఆధార గ్రంథాలు :**

1. ద్రావిడ భాషలు - ఆచార్య పి.ఎస్.సుబ్రహ్మణ్యం
2. తెలుగు భాషా చరిత్ర - డా.వెలమల సిమ్మన్న

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# అంతటి నరసింహం అభ్యుదయభావాల ప్రతిబింబం "నిత్య కల్యాణి"

– డా॥. ఎం. హరికృష్ణ, ఎడిటోరియల్ అసిస్టెంట్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వ విద్యాలయం, కుప్పం.

'నాటకం'.. వినోద సాధనాలేవీ అందుబాటులో లేని కాలంలో ప్రజలను సేదతీర్చడానికో, విజ్ఞానవంతులను చేయడానికో, ఉత్సాహాన్ని కల్పించడానికో ఏర్పడిన ఓ కళ. ఇది ఒక శ్రవణ సహిత దృశ్యరూపకం. రాజరికపు కాలంలో ప్రజల వినోదం కోసం ఏర్పడిన ఈ కళారూపం ఆధునిక కాలం వరకూ అత్యంత ఆదరణను కలిగి వుంది. మొదట నాటకం సంస్కృతంలో పుట్టింది. సంస్కృతంలో నాటక రచనకు శ్రీకారం చుట్టింది భానుడు. ఆయన 14 నాటకాలు రచించాడు. వీటిలో మొదటి నాటకం ఏమిటన్నది ఇప్పటికీ తెలియరాలేదు.

సంస్కృత నాటక కర్తలలో భానుడు, కాళిదాసు, భవ భూతి, శూద్రకుడు, విశాఖదత్తుడు, శ్రీహర్షుడు ప్రముఖులు. కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలం కాల్పనీయ కతతో నిండివుండగా, శూద్రకుడి మృచ్ఛకటికం ఆనాటి రాచరిక వ్యవస్థనీ, సమాజ స్థితినీ అద్వితీయంగా చిత్రించిన సాంఘిక నాటకంగా పేరుగాంచింది.

"కావ్యాలు రెండు రకాలు. అవి దృశ్యకావ్యాలు, శ్రవ్య కావ్యాలు, దృశ్యకావ్యాన్ని రూపకం లేదా నాటకం అంటారు. దశరూపకాలలో నాటకం ప్రధానమైనది. తెలుగులో నాటక ప్రక్రియ సంస్కృత వాఙ్మయం నుంచి ప్రవేశించింది. భరతముని రచించిన 'నాట్యశాస్త్రం' నాటక లక్షణాలను వివరించే అతి ప్రాచీన లక్షణ గ్రంథం."

కాగా తెలుగు భాషలోకి నాటక ప్రక్రియ కాస్త ఆలస్యంగా ప్రవేశించినా మంచి ఆదరణను పొందింది. "ఆధునిక నాటక రచన 1860ల్లో ప్రారంభం కాగా, నాటక ప్రదర్శన మాత్రం 1880ల్లో ప్రారంభమైంది. ఆధునిక కాలంలో వెలువడిన తొలినాటకం 'మంజరీ మధుకరీ యము'. దీనిని కోరాడ రామచంద్ర శాస్త్రి 1860 ప్రాంతాల్లో రచించారు. ముద్రణ మాత్రం 1908లో జరిగింది." తెలుగులో నాటకాలు ప్రారంభమైన తొలిదశలో పురాణాలు, కాల్పనికసాహిత్యం తదితరాలు వస్తువుగా వున్నప్పటికీ, అనంతర కాలంలో స్వాతం త్రోద్యమం ప్రారంభమైన అనంతరం ఇవి కొత్త రూపాన్ని స్వీకరించాయి. మూఢాచారాల నిర్మూలన, స్వాతంత్రోద్య మానికి తోడ్పాటు తదితరాలు వస్తువులుగా మారాయి. స్వాతంత్రోద్యమం ఊపందుకోవడంలో నాటకాలు, హరికథలు, బుర్రకథల తోడ్పాటు మరువలేనిది. గురజాడ అప్పారావు1897లో రాసిన కన్యాశుల్కం వితంతు పునర్వి వాహాలను ప్రోత్సహిస్తూ, బాల్య వివాహాలను అడ్డు కోవడంలో ప్రముఖ పాత్ర వహించిందనడంలో సందేహం లేదు. సుంకర- వాసిరెడ్డి సోషలిస్టు భావాలతో రాసిన 'మాభూమి' నాటిక ప్రజలలో చైతన్యాన్ని తీసుకొచ్చాయి. ఇలా నాటకాలు మూఢాచారాల నిర్మూలనలోనూ, ప్రజా చైతన్యంలోనూ తిరుగులేని పాత్ర పోషించాయి. వీటిలో రేడియో నాటకాలు ప్రధానమైనవి. అనాడు విపరీతమైన ప్రజాదరణ కలిగివున్న ఏకైక వినోద సాధనమైన ఆలిండియా రేడియో కూడా ఈ మూఢాచారాల నిర్మూలనకు ఎంతగానో కృషి చేసింది. ఇలా ప్రసారమైన నాటకాలలో 'డాక్టర్ అంతటి నరసింహం' రాసిన 'నిత్య కళ్యాణి' నాటకం కూడా ఒకటి.

డాక్టర్ అంతటి నరసింహం... ముందేకూసిన ఓ కోయిల.. 1980ల్లో ఆంధ్రదేశ సాహితీరంగాన్ని పెను మార్పుకు గురిచేసిన స్త్రీవాదం ఆవశ్యకత గురించి అంతకుముందు చాలాయేళ్ల క్రితమే గొంతెత్తి నినదించిన రచయిత డాక్టర్ అంతటి నరసింహం. మహిళకు ఆర్థిక స్వేచ్ఛ, లైంగిక స్వేచ్ఛలతో పాటు పురుషునితో సమానంగా సంపూర్ణమైన స్వేచ్ఛ అవసరాన్ని గురించి ఆయన తన రచనల్లో ప్రస్తావించారు. స్త్రీపురుషులు ఏరకంగానూ ఎక్కువ తక్కువలు కాదని, సమానమని

ఆయన తేల్చిచెప్పారు. కేవలం రచనలకే పరిమితం కాకుండా తన జీవితంలో కూడా ఆయన ఇవే ఆదర్శాలను అనుసరించారు. తాను ఆదర్శవివాహం చేసుకున్నారు. తన బిడ్డలకు స్త్రీపురుషులన్న తేడాలేకుండా ఉన్నత విద్యను అందించారు. నిరాడంబరమైన జీవితాన్ని గడిపారు.

1925లో కడప జిల్లాలోని వెంకటరాజుపల్లెలో జన్మించిన ఆయన తెలుగులో ఎంఎ, పిహెచ్‌డీ చేశారు. దీనితో పాటు హిందీ విశారద పట్టా కూడా పొందారు. ఆయనపై ఆ కాలంలో ఉధృతంగా వున్న కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావం బలంగా పడింది. దీంతో ఆయన కమ్యూనిస్టు భావజాలమైన పెట్టుబడిదారీ వ్యతిరేక, స్త్రీ స్వేచ్ఛలపై రచనలు చేశారు. సమాజంలోని అంటరానితనం వంటి అనేక రుగ్మతలపై ఆయన విరుచుకుపడ్డారు. సమాజ పురోగమనానికి విద్య అత్యంత ప్రధానమైనదని ఆయన నొక్కిచెప్పారు. కానీ ఆయన రచనలు చాలావరకూ అముద్రితాలుగా వుండిపోయాయి. కొన్ని రచనలు ఆలస్యంగా ప్రచురణలకు నోచుకున్నాయి. కారణమేమిటో తెలియదు కానీ అంత గొప్ప రచనలు చేసిన ఆయనకు రావలసినంత పేరు రాకపోవడమే విషాదకరం. కొన్ని పురస్కారాలు ఆయన అందుకున్నా, ఆయన సామర్థ్యానికి తగిన పురస్కారాలు ఆయన అందుకోలేకపోయారు.

డాక్టర్ అంతటి నరసింహం పలుకావ్యాలు, చారిత్రాత్మక నవలలు, సాంఘిక నవలలు, నాటకాలు, జీవిత చరిత్రలతో పాటు బాల సాహిత్యాన్ని కూడా స్పృశించారు. ఆయన రాసిన నవలల్లో శంపాలత, చీకట్లో కాంతిరేఖలు బాగా పేరుగాంచాయి.

అంతటి నరసింహం నాటకాల్లో ''నిత్యకల్యాణి'' నాటకం ఒకటి. ఈ నాటకంలో ఆయన వితంతు పునర్వివాహం గురించి ప్రస్తావించారు. దీనితోపాటు స్త్రీకి పురుషునితో సమానమైన సంపూర్ణమైన స్వేచ్ఛ అవసరమని ఆయన పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం స్త్రీ చుట్టూ పన్నిన కుట్రను ఆయన ప్రశ్నించారు. సమాజంలో మూఢనమ్మకాలు, మూఢాచారాలకు స్త్రీయే ఎందుకు బలవ్వాలని ప్రశ్నించారు.

నాటకంలో నిత్యకల్యాణి ఓ టైపిస్టు. ఆమె మంచి తనాన్ని, సౌశీల్యాన్ని చూసిన డిప్యూటీ కలెక్టర్ మృత్యుంజయరావు ఆమెను కులాంతర ఆదర్శవివాహం చేసుకున్నాడు. నాలుగైదు నెలలు సంతోషంగా గడిచాయి. ఓ రోజు మృత్యుంజయరావు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాలికి ఇన్‌ఫెక్షన్ సోకడంతో కాలుతీసేశారు. కల్యాణి అతనికి ఎంతో సేవలు చేసింది. అయినా అతనికి తాను కోలుకుంటానన్న నమ్మకం లేకపోయింది. అభ్యుదయవాది అయిన మృత్యుంజయరావు తన తదనంతరం కల్యాణి జీవితం గురించి ఆందోళన పడ్డాడు. కల్యాణి వితంతువుగా మారి ఒంటరిగా దుర్భరజీవితం గడుపుతుందేమోనని భయపడ్డాడు. అందుకే ఒకవేళ తాను మరణిస్తే కల్యాణి పునర్వివాహం చేసుకోవాలని మాట తీసుకున్నాడు. అలాగే మరణించాడు కూడా...

అయితే నిత్యకల్యాణి తండ్రి కపర్ది, మృత్యుంజయరావు తండ్రి చలమయ్య మాత్రం ఆమెను కులాచారాలు, సంఘాచారాల ప్రకారం వితంతువును చేయాలని ఏర్పాట్లు చేశారు. కల్యాణి వితంతువుగా మారడానికి అంగీకరించలేదు. అప్పుడే మృత్యుంజయరావు మిత్రుడు, సంఘసేవకుడు అయిన విద్యానాధ్, సంఘసంస్కర్త, పెద్ద మనిషీ అయిన విశ్వేశ్వర్ రంగప్రవేశం చేసి తండ్రులిద్దరికీ, వచ్చినవారికి ఈ కార్యక్రమం వద్దని, ఇది ఒక మూఢాచారమని నచ్చజెప్పడానికి ప్రయత్నించారు. వీరికి కల్యాణి తమ్ముడు విరూపాక్ష కూడా తోడయ్యాడు. అయినా వారిలో మార్పు రాలేదు. ఎన్నో వాదప్రతివాదాలు జరిగిన అనంతరం చేసేదేమీ లేక విద్యానాధ్, విశ్వేశ్వర్‌లిద్దరూ విరూపాక్ష సాయంతో కల్యాణిని తీసుకుని అక్కడినుంచి తప్పించుకుని వెళ్లిపోయారు. ఇదీ స్థూలంగా ''నిత్యకళ్యాణి'' నాటకం సారాంశం.

అయితే డాక్టర్ అంతటి నరసింహం ఈ నాటకంలో ఎన్నెన్నో మూఢాచారాల ప్రస్తావనలు చేశారు. వాటి గురించి

వీలైనంతవరకూ కూలంకషంగా చర్చించారు. కార్యం చేయడానికి వచ్చిన పురోహితునికి వేదవేదాంగాలపైన అవగాహన లేకపోవడం, వాటికి వక్రభాష్యాలు చెప్పడాన్ని ఆయన చూపించారు. తాము ఎందుకు ఈ మూఢాచారాలను పాటిస్తున్నామో ఎవ్వరికీ అవగాహన లేకపోవడం, అయినాసరే వాటిని పాటించాల్సిందేనని మూర్ఖంగా వాదించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళే మానవ మనుగడకు మూలస్తంభమని గుర్తించిన మనువు తన మనుస్మృతిలో స్త్రీని ఏవిధంగా బానిసనుచేసి బంధించాడో ప్రేక్షకులకు వివరించారు. ఈ మూఢాచారాల వెనుక అసలు రహస్యాన్ని చెప్పడానికి చాలా పెద్ద ప్రయత్నమే చేశారు.

ఈ నాటకంలో తెర తీయకముందే విద్యానాధ్ రంగ ప్రవేశం చేస్తాడు. "మీ ముఖాలూ, మీ చూపులూ చూస్తూ వుంటే ఈ జరగబోయే ఘోర పరిణామాన్ని కుతూహలంతో తిలకించడానికి వచ్చినట్లున్నారే గాని, కాస్తయినా మీ ముఖాల్లో విషాదం కనిపించడం లేదు. మానవత్వం, వుంటే మనమంతా సిగ్గుపడాల్సిన విషయం ఇది." అని ప్రేక్షకులకు చురకలు వేస్తాడు.

నిజమే... సమాజంలో జరుగుతున్నదే ఇది. ఈ ఆచారాలను ఎవరికోసం పాటిస్తున్నామో, ఎందుకు పాటిస్తున్నామో తెలియకపోయినా సరే మనం ఎంతో కుతూహలంతో పాల్గొంటాం. కటువుగా వున్నా సరే మనం ఈ విషయంలో కొంత సైశాచిక ఆనందం అనుభవిస్తున్నామన్నది నిజం. ఎదుటివారి బాధను, ఆవేదనను, దు:ఖాన్ని వారి మానసిక స్థితిని పట్టించుకోకుండా వారిని వితంతువులను చేయడంలో మనకు ఒరిగేది ఏముంది?

నిత్యకల్యాణి అత్త, వితంతువు అయిన సన్యాసమ్మ దీనిని సమర్థించగా, కల్యాణి చెల్లెలు హైమవతి మాత్రం దీనిని తీవ్రంగా అడ్డుకుంది. అక్కను వితంతువును చేయాలన్న తండ్రి, అత్తల మంకుపట్టును ఆమె తీవ్రంగా గర్హించింది. "రమ్మనండి ఆ ముత్తయిదువల్ని ఈ అనాచారాన్నేదో వాళ్ళచేతనే చేయించండి. వాళ్లకు ట్రెయినింగ్ కావాలిగా! రేపు వాళ్ల భర్తలు పోయినపుడు ఈ మూర్ఖాచార ఖడ్గానికి కిక్కురుమనకుండా మెడవంచే ట్రెయినింగ్ కావాలి" అంటుంది.

ఈ నాటకం ప్రథమంగా ప్రచురించబడినది 1996లోనే అయినా అంతకుముందే చాలా ఏళ్ల క్రితమే అంతటి నరసింహం ఈ నాటకం రాశారు. అనాటికే ఆయన ఎంతో అభ్యుదయవాదాన్ని ప్రదర్శించారు. మూఢాచారాలను ఖండించడానికి కఠినమైన పదజాలాన్ని ఉపయోగించడానికి కూడా ఆయన సంశయించలేదు.

ఇకపోతే పురోహితుడి నంగతి. కల్యాణిని వితంతువును చేయించడానికి అవసరమయ్యే క్రతువులో పాల్గొనడానికి వచ్చిన ఆయన అవగాహనా రాహిత్యాన్ని అంతటి బయటపెట్టారు. మరణించినవారు పుణ్యలోకాలకు వెళ్లడానికి భూరిదానాలు చేయాలని, గొప్ప వాళ్లుపోతే దానాలు మరింత ఘనంగా వుండాలని అంటాడతను. విద్యానాధ్, విశ్వేశ్వర్‌ల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక నీళ్లు నములుతాడు.

స్వర్గంలో రంభా, ఊర్వశి, మేనక, ఇంకా చాలామంది అప్సరసలు వున్నారంటాడు. శరీరం లేకుండా స్వర్గంలో ఏమి సుఖపడతామన్న విద్యానాధ్ ప్రశ్నకు, అక్కడ కల్పతరులుంటాయని అవి అనుభవించే ఆత్మనూ, శరీరాన్ని ఇస్తాయని చెబుతాడు.

"మీరు చెబుతూవుంటే నోరూరుతోంది పంతులు గారూ! ఇపుడే చచ్చి స్వర్గానికి పోవాలనివుంది." అన్నాడు విద్యానాధ్ పురోహితునిపై ఆగ్రహాన్ని అణుచుకుంటూ వ్యంగ్యంగా.

"అదేంమాట విద్యానాధ్! సుఖంగా పదికాలాల పాటు వుండాలని మా ఆశీస్సులందుకో." అంటాడు పురోహితుడు.

అదే సమయంలో అక్కడికి వచ్చిన హైమవతి చెమట చిందించకుండా పొందే ఆ స్వర్గసుఖాలను తామూ అనుభవించాలని వుందని, ఆడవాళ్లు కూడా స్వర్గానికి

వెళ్లొచ్చా అని అడుగుతుంది. ఆడవాళ్లు స్వర్గానికి వెళ్లిన దాఖలాలేవీ లేవంటాడు పురోహితుడు.

ఈ వాగ్వివాదంలో మనకు తెలిసిన విషయం ఏమిటంటే అన్ని క్రతువులు జరిపించే పురోహితునికి మనం ఆచారాలుగా పాటించే ఏ విషయంపైనా కనీస అవగాహన లేదన్న సంగతి. వాటిని ఎందుకు చేస్తున్నామో, ఎందుకు చేయాలో కూడా నిర్మాణాత్మకమైన వివరణ ఇవ్వలేక పోవడం కనిపిస్తూ వుంటుంది.

"అలాగే జుట్టుముళ్లు కత్తిరించి, క్రాపులు పెట్టడం మన సంప్రదాయం కాదు. కాఫీలు, సిగరెట్టు త్రాగడం, డిన్నర్లలో బ్రాందీ తాగడం కూడా మన ఆచారం కాదు. ఆడదీ, శూద్రుడూ చదవగూడదని మన ధర్మశాస్త్రాలలో వుండగా, ఈనాడు వాళ్లెందరు చదవడం లేదు. నీవు కూడా నీ కూతుళ్లను చదివిస్తున్నావుగా." అంటాడు విద్యానాధ్ నిత్యకళ్యాణి తండి కపర్దితో..

"మారిన కాలంతో పాటే మనం కూడా" అంటాడాయన.

అంటే అవసరానికి మార్పుచెందడాన్ని అంగీకరించిన ఆయన స్త్రీకి సంబంధించిన ఇలాంటి మూఢాచారాల విషయంలో రాజీపడకపోవడాన్ని రచయిత చెబుతారు.

ఈ సందర్భంగా సంఘం అంగీకరించదు. సంఘానికి ఎదురొడ్డి పోరాడలేనంటాడు కపర్ది.

"సంఘం, సంఘం, సంఘం! సంఘమంటే ఎవరు? మనంగాదా! మనం చేస్తే సంఘం ఆమోదిస్తుంది! ఈనాడు ఆమోదించకపోయినా రేపు ఆమోదిస్తుంది. సంస్కరణలన్నీ ఇలాగే వచ్చినవి కావా?" అంటాడు విద్యానాధ్.

అయితే మూర్ఖుడైన కపర్ది దీనికి అంగీకరించడు.

ఈ సందర్భంగానే మనుస్మృతిని గురించిన ప్రస్తావన వస్తుంది. మహిళకు మనువు పెద్దపీట వేశాడని, వారిని పూజ్యనీయులను చేశాడని "యత్రనార్యస్తు పూజ్యంతే రమంత తత్రదేవతా:" అన్నాడని అంటాడు పురోహితుడు.

"ఆ మనువే స్త్రీని నీచాతినీచంగా చిత్రించాడు. పురుషుని ఆస్తిలో భాగంగా చిత్రించాడు. పిల్లప్పుడు తల్లి దండ్రుల ఆధీనంలో వుండాలనీ, తర్వాత భర్త ఆధీనంలో వుండాలనీ, తర్వాత బిడ్డల ఆధీనంలో వుండాలనీ శాసించాడు. స్త్రీని కేవలం అన్వతంత్రగా చేశాడు. పుట్టినింటిని గూర్చి గర్వించే స్త్రీని అందరి సమక్షంలో కుక్కలను ఉసిగొల్పి చీల్చి చెండాడమన్నాడు. తలవాకిలి దాటి బయటికి పోరాదన్నాడు. అతిథివచ్చి అడిగితే, తనకు ఇష్టం లేకపోయినా అతని కామం తీర్చాల్సిందేనని, దానికి భర్త అనుమతి యివ్వాల్సిందేనన్నాడు. నలుగురిలో నవ్విన ఆడదాన్ని ఘోరంగా శిక్షంచమన్నాడు. ఆడవాళ్లను ఒక వస్తువులాగా కన్యాదానం చెయ్యమన్నారని అందరికీ తెలుసుగదా? భర్త కుంటివాడు అయినా కుష్టురోగి అయినా పాతివ్రత్యం నెరపాల్సిందే అని శాసించారని తెలుసా." అంటాడు సంఘసంస్కర్త విశ్వేశ్వర్.

అంటే స్త్రీ స్వేచ్ఛను అంతటి సంపూర్ణంగా సమర్ధించారు. మనుస్మృతిలో వివక్షను తెగనాడారు. ఆధునిక యుగంలో కూడా వీటిని పాటించాల్సిన అవసరం లేదని ఆయన వాదించారు.

విద్యానాధ్, మృత్యుంజయరావుల మధ్య జరిగిన సంభాషణలో జాతకాలు, ముహూర్తాలు చూసి చేసిన పెళ్లిళ్లు ఎన్ని పెటాకులయ్యాయో వివరిస్తారు. తమకు తెలిసిన ఓ గొప్ప పురోహితుడు తన నలుగురు కూతుళ్లకూ సరిపోయే జాతకులను చూసి మంచి ముహూర్తంలో వివాహం చేశాడని, అయితే సంవత్సరం తిరిగేసరికీ నలుగురూ భర్తలను కోల్పోయారంటాడు. జాతకాలు చూసి పెళ్లిళ్లు చేసినపుడు ఇలాంటి సమస్యలు రాకూడదు కదా! అంటారు. ఈ రకంగా జాతకాల విశ్వసనీయతను ఆయన ప్రశ్నించారు. ఈ విషయం తెలిసి కూడా ప్రజలు అతనితో ముహూర్తాలు పెట్టించుకున్నారంటూ వారి మూర్ఖత్వం, అమాయకత్వం పట్ల జాలిపడతారు.

మగవానికి ముగ్గురు భార్యలు మరణించినా అతను పునర్వివాహానికి అర్హుడవుతాడని, అతనికి పిల్లను

ఇవ్వడానికి తల్లిదండ్రులు ముందుకు వస్తారని, అదే పురుషుడు మరణించి స్త్రీ వితంతువు అయితే ఆమె ఎంత చిన్నవయసులో వున్నాసరే పునర్వివాహానికి అర్హురాలు కాదని, ఈ వివక్ష ఏమిటని అంటారు.

"ఇది ఎంతో వివక్షతో కూడుకున్న దురన్యాయం. ఏకపక్ష దురన్యాయం. వివాహం సెక్స్‌కోసం కానివ్వండి, సంతానం కోసం కానివ్వండి, స్త్రీపురుష భేదం ఎందుకుండాలి?" అంటారు.

ఈరకంగా అంతటి ఈ నాటకంలో స్త్రీ లైంగికస్వేచ్ఛను కూడా ప్రస్తావించారు.

ఇక్కడ స్త్రీని "తాడిత వ్యాఘ్రి" అన్నారు. స్త్రీ చీపురు ఆయుధంగా ధరించి ఈ దురాచారాలన్నింటిని సమూలంగా తుడిచివేయాలని అంటారు.

హేతువాదాన్ని, కులతత్వ నిర్మూలననూ ముందుకు తీసుకెళ్లిన పెరియార్ రామస్వామి గురించి కూడా అంతటి ఈ నాటకంలో ప్రస్తావించారు. పెరియార్‌ను ముందు బ్రాహ్మణ వ్యతిరేకిగా భావించారని, అయితే ఆయన వాదనలో నిజాయతీని గమనించి బ్రాహ్మణులు కూడా ఆయనకు మద్దతునిచ్చారని అంటాడు. కులతత్వం అబ్రాహ్మణులకే కాదు.. బ్రాహ్మణులకూ చెడు చేస్తోందని అంటారు.

కులవ్యవస్థ పునాదులే వేరంటారు అంతటి. "పైకి వర్ణమూ- ఆ తర్వాత కులమూ కనిపించినా, లోలోపల వర్గతత్వంపై ఆధారపడింది. శరీరకష్టం చెయ్యకుండా శ్రమజీవుల శ్రమశక్తిని దోచుకొనే స్వార్థ విద్యాధికులు- ఇహం, పరం; పుణ్యం పాపం; స్వర్గం నరకం- అన్నీ సృష్టించి కులాలూ, కులధర్మాలూ, కుల సంప్రదాయాలూ సృష్టించి, కులభేదాలు పాటించి, అదే స్వార్థదృష్టితో వున్న పరిపాలకులతో అమలు జరిపించి, కులహద్దుల్లో వుండని వాళ్లను, ఎదిరించిన, విమర్శించిన వాళ్లను శిక్షంపజేశారు" అంటారు. ఇలా అన్ని వర్గాలలో భయాన్ని రేకెత్తించి మూఢాచారాల గొడుకు కిందకుతెచ్చి అదుపులో, చెప్పు చేతల్లో వుంచుకున్నారని విమర్శిస్తారు.

"కులవ్యవస్థ నశిస్తేనే ఇవన్నీ అంతరించగలవు. సమాజం విద్యావంతం అయితేనే ఇది జరగగలదు." అంటుంది కల్యాణి తన భర్తకు వైద్యం చేస్తున్న డాక్టరుతో..

అంటే సమాజం మెరుగుపడడానికి, పురోగతి చెందడానికి, అభ్యుదయవాదం వైపుకు అడుగులు వేయడానికి విద్య ఎంతో అవసరమన్న విషయాన్ని ఆయన గుర్తించారు. కేవలం ఈ నాటకంలోనే కాక ఆయన తన అనేక రచనల్లో విద్య ఆవశ్యకతను గురించి పదేపదే ప్రస్తావించారు.

అలాగే రాజకీయాలవల్లనే కులమతాల స్పృహ పెరుగుతోందని హెచ్చరించారు. చదువులకు, ఓట్లకు, ఉద్యోగాలకు కులాలు వర్తిస్తున్నాయని, ఈ రకమైన రాజకీయాలవల్లే కులమతాల స్పృహ, ద్వేషాలూ, యీర్ష్యలూ, దోపిడీలు ఎక్కువపుతున్నాయని విశ్లేషించారు. దూరదృష్టి కలిగిన అంతటి కులమతాల ఆధారంగా సమాజం విడిపోబోతున్నదని ముందుగానే అంచనావేసి హెచ్చరించారు.

కమ్యూనిజమే దీనికి తగిన పరిష్కారమన్నారు. కుటుంబ వ్యవస్థ నిర్మాణంలో మార్పు తీసుకురావాలన్న కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆయన ప్రస్తావించారు. "కుటుంబనిర్బంధం నుండి స్త్రీని విముక్తి పొందించాలి. కమ్యూనిస్టు సమాజాల్లో మొదట జరిగిందదే." అని మృత్యుంజయరావుతో అనిపిస్తాడు. అలాగే ప్రత్యేక ఆస్తిహక్కు అంటూ వుండకూడదని, అదే సమాజ సర్వరుగ్మతలకూ కారణమని విశ్లేషిస్తారు.

మూఢనమ్మకాల విషయంలో మొండిపట్టుమీదుండే సమాజంమీద నమ్మకంలేని మృత్యుంజయరావు నిత్యకల్యాణిని వితంతువును చేయరాదని, ఆమెకు పునర్వివాహం చేయాలన్న తన వాంగ్మూలాన్ని టేప్ రికార్డర్‌లో రికార్డు చేస్తాడు. దానిని కూడా పట్టించుకోకుండా క్రతువును నిర్వర్తించాలనుకొన్న కపర్దిని, చలమయ్యను తప్పించుకుని విరూపాక్ష సాయంతో నిత్య

కల్యాణిని తీసుకుని విశ్వేశ్వర్, విద్యాధర్ అక్కడినుండి వెళ్లిపోవడంతో నాటకం ముగుస్తుంది.

ఈ నాటకం చదివినవారికి అంతటి ఎంత అభ్యుదయవాదో సంపూర్ణంగా అర్థమవుతుంది. ఆయన దార్శనికత, స్త్రీ పక్షపాతం, అర్థంపర్థం లేని ఆచారాల పట్ల నిరసన కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇలా అంతటి తన పలు రచనల్లో ఆ కాలంలో నెలకొని వున్న మూఢాచారాలను తీవ్రంగా ఖండించారు.

**ఆధార గ్రంథాలు :**

1. నవ తెలంగాణ, జులై 2015.
2. వ్యాసమంజూష, సాహిత్య వ్యాసాలు, డా. బి. అరుణకుమారి ఫిబ్రవరి, 1991..
3. తెలుగు నాటక వికాసము, డాక్టర్ పోణంగి శ్రీరామ అప్పారావు, 1960.
4. ఆంధ్రభూమి, డిసెంబర్ 11, 2020.
5. తెలుగు వెలుగు, మార్చి 18, 2013.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# స్త్రీ అభ్యుదయ వాది కందుకూరి

– పెరుగుపల్లి బలరామ్, తెలుగు అధ్యాపకులు, టి.జె.పి.యస్ కళాశాల, గుంటూరు.

స్త్రీలు నేడు సమాజంలో ఇంత గౌరవాన్ని ఇంత సమాన భావనను కలిగి వున్నారంటే అది ముమ్మాటికీ ఎందరో మహానుభావుల కృషే. అలాంటి వారిలో ముందుగా ఎన్నదగ్గ వ్యక్తి, తానే ఒక శక్తి వారే కందుకూరి వీరేశలింగం. పూర్తి పురుషాధిక్య సమాజం నుంచి స్త్రీల అభ్యుదయానికి తన జీవితాన్ని త్యాగం చేసిన పరమ దార్శనికుడు. ఈ క్రమంలో ఎన్ని ఎత్తుపల్లాలను ఎదుర్కొన్నాడో, ఎన్ని అవమానాలను చవిచూశాడో చివరకు ఆయనకన్న కల నేడు ఈ విధమైన స్త్రీ సమూహశక్తిగా మారి సమాజంలో సగభాగం తనదని గర్వంగా చెప్పుకోకల్గుతోంది. అలాంటి ఆ వ్యక్తి చేసిన స్త్రీ సంస్కరణలను గురించి క్లుప్తంగా తెలియజేయుటయే ఈ పత్ర ముఖ్యోద్దేశ్యం.

**కందుకూరి స్త్రీ జనోద్ధరణ :**

ఈ చిన్న వ్యాసంలో వీరేశలింగం స్త్రీలకోసం చేసిన కృషి పోరాటాలు అలాగే దురాచారాలపై ఆయన ధ్వజమెత్తిన తీరును తెలియపంచటమైనది.

కందుకూరి వారి కాలంలో ఒక ఇంటి నుండి వినిపిస్తూ భార్య భర్తల సంభాషలివి.

**భార్య :** ఏమండీ అమ్మాయికి మూడేళ్ళు నిండాయి పెళ్ళి సంబంధాలు వెతకరేం.

**భర్త :** నేనూ ఆ పనిమీదనే వున్నా శంకర్రావుగారి అబ్బాయికి 30 ఏళ్ళు ఉంటాయి. పాతిక తులాల బంగారం పెడతామంటున్నారు. శ్రీరంగంగారి అబ్బాయికి 40 ఏళ్ళు ఉంటాయి. వాళ్ళు 40 తులాల బంగారం పెడతామంటున్నారు. రామావధానికి 60 ఏళ్ళుంటాయి. భార్య చనిపోయింది. 70 తులాల బంగారం పెడతామంటున్నారు ఏ సంబంధం ఖాయం చేయమంటావు.

**భార్య :** 70 తులాల రామాధాని సంబంధమే ఖాయం చేయండి.

"అష్టవర్షా భవేత్ కన్యా' అని ఎనిమిది ఏళ్ళ లోపు వివాహంచేస్తే కన్యాదాన ఫలం దక్కుతుందని అనాటి విశ్వాసం. పెళ్ళి కాకుండా పుష్పావతి అయితే ఆ కుటుంబాన్ని వెలివేసేవాళ్ళు. ఈనాడు వరకట్నం అయితే ఆనాడు కన్యాశుల్కం ఏదైనా బాధితులు మాత్రం స్త్రీలే.

ముక్కు పచ్చలారని వయసులోనే అత్తవారింటికి అలవాటు పడాలని అత్తవారింటికి పంపేవారు. ఆ లేత వయసులోనే అత్త, ఆడపడుచుల ఆరళ్ళు భరించాల్సి వచ్చేది. వాళ్ళ ముందు కుర్చీలో కూర్చోకూడదు. వాళ్ళు నిలబడి ఉంటే అసలు కూర్చోకూడదు. వాళ్ళందరూ భోం చేసిన తరువాత భోజనం చేయాలి.

ముసలి భర్త బ్రతికి ఉండగానే పుష్పావతి అయితే పెద్ద పడుగలాగ నిర్వహించేవారు. వంశాకురాన్ని ఇవ్వటానికి అర్హత వచ్చినట్టే. నేటికీ ఆచారం కొనసాగుతూనే ఉంది.

పుష్పావతి కాకుండానే భర్త మరణిస్తే నష్టజాతకురాలని పుట్టింటి వాళ్ళు అత్తింటివాళ్ళు తిట్టిపోసే వారు. తనేంతప్పు చేస్తే వాళ్ళు తిట్టిపోస్తున్నారో అర్థంకాని పసి వయసు.

శిరోముండనం చేసి, తెల్లచీర నిచ్చి, జాకెట్టు వేసుకోకూడదంటూ, బొట్టూ, కాటుక, పూలు, గాజులు నిషిద్ధం. ఒంటిపూట భోజనం చన్నీళ్ళ స్నానంచేసి పడక. ఉదయాన్నే ఎవరికీ ముఖం చూయించకూడదు. పెళ్ళిళ్ళు పేరంటాలకి పిలవరు. ఆడుకునే వయసులోనే ఇన్ని కట్టుబాట్ల మధ్య బ్రతకాల్సి వచ్చేది. అవమానాలు చీత్కారాలు భరిస్తూ ఇంటెడు బండెడు చాకిరి చేసే జీతం, భత్తెం లేని నౌకరు.

వితంతువని తెలిస్తే తలుపుకి బొట్టుపెట్టేవారు. చిన్నవయసులోనే వైధవ్యం వచ్చినంత మాత్రాన వయసు తెచ్చే అందం ఎక్కడికపోతుంది. వారికి మాత్రం కోరిక లుండవా అలాంటి వారిని గమనించి బయటినుంచి వచ్చిన వారో ఇంట్లోని వారో ఆ స్త్రీలని లొంగదీసుకునే వారు. కన్యాశుల్కం నాటకంలో గిరీశం బుచ్చెమ్మను లొంగదీసుకున్నట్లు తప్ప ఎవరు చేసినా శిక్షమాత్రం స్త్రీలకే.

సావిత్రిబాయిపూలే నిర్వహించిన ఆశ్రమానికి విధవలు బిడ్డల్ని కనడానికి వచ్చేవాళ్ళు. ఈనాటికి కాశీలోని విధవాశ్రమాలలో మగ్గిపోతున్న అబలలెందరో. అప్పుడే కందుకూరి స్త్రీ విద్య అవశ్యకతను గుర్తించారు. ఆలో చించే మనసులో మెదిలితే కారరూపం దాల్చాసిందే. ఆయన తత్వం అది. స్త్రీ విద్య ఆవశ్యకమును గూర్చి అనేక వ్యాసాలు వ్రాసి 'పురుషార్థ ప్రదాయినికి' పంపే వారు. ఆ తరువాత అందరికీ అర్థమయ్యే రీతిలో వచనంలో వ్రాసేవారు. ఈ ప్రచారం ఫలించి ఆయ హెడ్మాస్టరుగా ఉంటున్న ధవళేశ్వరంలోని ప్రజలు చందాలు వేసుకొని ఒక బాలికా పాఠశాలను స్థాపించారు. ఆ రోజులలో బాలికా పాఠశాల అంటే రాజమండ్రిలో వేశ్యల చదువు కూటమని అర్థమట. అటువంటి పరిస్థితులలో బాలికా పాఠశాల స్థాపనకై ప్రజలు ముందుకు వచ్చారంటే పంతులు ఎనలేని కృషే కారణం.

ఆయన ప్రియమిత్రులు సహచరుడు చల్లపల్లి బాపయ్య స్త్రీ పునర్వివావహంపై కృషి చేయమని పంతులుతో చెప్పారు. పంతులు వద్ద అధికారం, డబ్బు రెండూ లేవు. పైగా బక్కపసుచని శరీరం. కరడుగట్టిన ఛాందస వాదులతో ఎంతవరకు నెగ్గగలనా అని సందే హించారు కందుకూరి.

కానీ బాపయ్య పదే పదే ఈ ప్రస్తావన పంతలు వద్ద తెస్తూనే ఉన్నారు. చివరకు వంతులు ఒకరోజు బాపయ్యను అడిగారు. నీ అన్నలు విడిచిపెట్టినా, బంధువులు బాధపెట్టినా, నన్ను విడిచిపెట్టక చివరవరకు నాతోనే వుంటారుగా అని? బాపయ్య అలాగే అన్నాడు. స్త్రీ పునర్వివావహంపై ఏ యే గ్రంథాలలో ఏమేమి వ్రాసి ఉన్నదో పరిశీలించటం మొదలుపెట్టారు. మనుస్మృతి, యాజ్ఞవల్క్య స్మృతి, పరాశరస్మృతి గ్రంథాలను పరిశీలించి తత్వబోధినిలోని వ్యాసం ఒకటి పురుషార్థ ప్రదాయినిలోని వ్యాసం ఒకటి వారికి ఉపయోగపడ్డాయి. ఈ గ్రంథాల సహాయంతో పంతులు తన తొలి వ్యాసం వ్రాశారు. ఈ విప్లవం ఒక యజ్ఞంలా సాగించడానికి సామినేనివారి హిత సూచని తోడ్పడింది.

మొదటి సభ 1879 జూలై 7వ తేదీన రాజమండ్రిలోని విజయనగర మహారాజావారి బాలికా పాఠశాలలలో ఏర్పాటు చేశారు. ఆహ్వాన పత్రికలు వెళ్ళగానే వైదిక వృత్తిలోని వాళ్ళు ధ్వజమెత్తారు. పూర్వాచార పరాయణులు కత్తులు నూరారు. ఆగష్టు 3న ప్రప్రథమ విజ్ఞాపన చదివారు.

1875లో విశాఖపట్టణంలో నివసిస్తున్న పరవస్తు వెంకట రంగాచార్యులు స్త్రీ పునర్వివాహాలు శాస్త్ర సమ్మత మని సమర్థిస్తూ చిన్న గ్రంథాన్ని వ్రాశారు. వీరేశలింగాన్ని సమర్థించేవాళ్ళ సంఖ్య పెరగటం వలన ఛాందసులు అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. అభ్యుదయ భావాలుకల శ్రీమంతులను సంప్రదించారు. అన్నదేవరపేట జమీం దారు పైడా రామకృష్ణయ్య 30వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆర్థిక సహాయం లభిస్తుందనగానే పంతులు విజృంభించారు. వితంతు కన్య దొరికితే తాము వివాహ మాడుతామని అనేకమంది కాలేజి విద్యార్థులు ముందు కొచ్చారు. లొక్కులయిన బ్రాహ్మణులు 30 మంది దాక పెళ్ళిభోజనానికి వస్తామన్నారు సబ్‌జడ్జీలు డిస్ట్రిక్ట్ మునసబులు, న్యాయవాదులు చేయూత నిచ్చారు.

పునర్వివావహ ప్రయత్నాలు ఆపటానికి విరూపాక్ష పీఠాధిపతులు రాజమండ్రిలో దిగారు.పంతులు ఆయన అకృత్యాలను వివేకవర్ధిని పత్రికలో బయటపెట్టారు. స్వామికి భిక్ష పుట్టలేదు. పైగా స్వామివారి ప్రతినిధి అద్దేపల్లి కృష్ణశాస్త్రి సభ ముగింపులో బహుజనులు

అభిప్రాయ పడితే కొత్త నిబంధనలు చేసుకోవచ్చు ఆక్షేపణ లేదు అని ఒప్పుకొని తప్పుకున్నారు. ఈశ్వరచంద్ర విద్యా సాగరుడు, మహాదేవ రనడే వంటి వారితో ఉత్తర ప్రత్యుత్త రాలు జరిపి తన సందేహాలను తీర్చుకునేవారు వీరేశలింగం.

పంతులు 1881 డిసెంబరు 11వ తేదీన ఆంధ్ర దేశంలో మొదటి పునర్వివాహం జరిపించారు. ఈ వివాహం జరిపించడానికి పంతులు ఎన్నో అవరోధాలను ఎదుర్కోవలసి వచ్చింది. పెళ్ళికి కాగడాలను పట్టే చాకలివాళ్ళను, భజంత్రీలను ప్రతికక్షులు బెదిరించారు. వాళ్ళకు డబ్బు ఎక్కువ మొత్తంలో ఇచ్చి కుదిర్చారు. పెళ్లి చేయించాల్సిన పురోహితుడి భార్య గోదాట్లో దూకుతానని బెదిరించారు. పురోహితునికి 100 రూపా యలు సంభావన ఇస్తానని చెప్పి ఒప్పించారు. ఆరోజుల్లో సవర బంగారం ధర పది రూపాయలలోపు ఉండేది. వంట, నీళ్ళు కూర్చే బ్రాహ్మణులను కూడా వందేసి రూపాయలకు కుదిర్చారు. ప్రతినెల 7 రూపాయల జీతం ఇస్తానని వారికి సంవత్సరంపాటు ఉద్యోగానికి కుదుర్చు కున్నారు. పెళ్ళి సమయంలో అదనంగా 4 రూపాయలు ఇచ్చేట్లు మాట్లాడుకున్నారు. తన లక్ష్య సాధనకు పంతులు డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లారు. పెళ్ళి సమయంలో హిందూ రక్షకభటులను కుదుర్చుకున్నారు. ఓర్పుతో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. నేర్పుతో విజ్ఞతతో ఎన్నో ఆటం కాలను అధిగమించారు. ఉద్యమంలో వెంట ఉంటానని చెప్పిన బాపయ్యను, వారి సోదరులు గదిలోపెట్టి తాళం వేశారు. అద్దె ఇంట్లో ఉంటున్న న్యాపతి సుబ్బారావు ఇల్లు ఖాళీ చేయిస్తామని బెదిరించారు. వారు ఏమీ చేయలేని నిస్సహాయతతో పెళ్ళికి రాలేదు.

విధవను వివాహమాడటానికి వరుడు వస్తున్నాడంటే ఛాందసులు బండిని చుట్టుముట్టి ముష్టి ఘాతాలు కురిపించేవారు, రాళ్ళ రువ్వే వారు ఒక్కోసారి వరుణ్ణి రహస్యంగా మండపానికి చేర్చడానికి వారం పట్టేది. ఇలా పాతికేళ్ళలో 55 పెళ్ళిళ్ళు చేయించారు. ఈ యజ్ఞానికి యువశక్తి అండగా నిలిచింది.

ఇంతటి ఈ మహా కార్యక్రమాలను పంతులు నడవడా నికి తన అర్ధాంగి రాజ్యలక్ష్మి కూడా ఎంతగానో సహకారా లను అందించింది. 13వ ఏట కాపురానికి వచ్చిన దగ్గర నుండి పంతుల్ని కంటికి రెప్పలా కాపాడుకుంది. భర్తతో పాటు మూఢ నమ్మకాలకి వ్యతిరేకంగా నిలబడింది. వాళ్ళింట్లో అరటి చెట్టుకి కాండం మధ్యనుంచీ పువ్వు వచ్చింది. అశుభం అన్నారు. ఇవన్నీ మూఢ నమ్మకాలు, ఛాదస్తాలు అని కొట్టి పారేసింది. ఉద్యోగానికి పంతులు అమావాస్యనాడు బయలుదేరిపోతున్నా అదేమని అడగలేదు. పంతులు మొదటి విధవ వివాహం తలపెట్టి నప్పుడు శంకరాచార్యులవారు వెలిపత్రి పంపుతారని పుకారువచ్చినా జంకలేదు, పుట్టింటివారు గోదాట్లో దూకుతామంటే, మా ఆయన చేస్తుంది శుభకార్యం దానికి అడ్డుపడటం దుర్మార్గం. ఆయనమాటే నాకు వేదం అని నిర్మొహమాటంగా చెప్పింది.

మొదటి వితంతువు వివాహితులపేర్లు గౌరమ్మ, గోగులపాటి శ్రీరాములు వధువు గౌరమ్మను చూడటానికి పంతులు ఇంటికి జనాలు విరగబడ్డారు. ఇంటిచుట్టూ పోలీసు పహారా చెన్నపట్నం, బెంగుళూరు, బందరు, బళ్ళారి, గుంటూరు, బరంపురం, బొంబాయి, పూనా, సికింద్రాబాద్‌లలో జరిపించిన ప్రతి వివాహంలో రాజ్యలక్ష్మి గారు పంతులుగారి ప్రక్కన ఉన్నారు.

రాజ్యలక్ష్మి గారు వితంతు వివాహితులతో మీరు పెళ్ళయి అత్తవారింటికి కెళ్ళి అక్కడ మీరెలాగున్నారో మాకు తెలియాలంటే లేదా మీ కష్ట సుఖాలు పంచుకోవా లంటే మాకు జాబులు రాయెదా? అని వారిని చదువు కునేలా చేసేది. చెడుదారిన నడచిన అభాగ్యురాండ్రను అసహ్యించుకునేది కాదు. ఆదరించేది ఒక వితంతువు బిడ్డని కని పారిపోతే ఆబిడ్డను ప్రేమతో సాకింది. 1910వ సం॥ ఆగష్టు 11వ తేదీన ఆమె పరమపదించారు.

స్త్రీ జనోద్ధరణకు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా తుది వరకు అలుపెరగని పోరాటం చేసి, నిబద్ధతగా జీవించారు. తన స్థిర చరాస్తులన్నింటిని వాటికోసమే ఖర్చుపెట్టారు.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# భావకవుల భావ వ్యక్తీకరణ - వైవిధ్యం

- డా॥. సుభాష్ చంద్రబోస్

భావకవిత్వం, నవ్య కవిత్వం, ఆధునిక కవిత్వం అన్నవి దాదాపు ఒకే అర్థంలో వాడబడుతున్న పదాలు. ఆధునిక కవిత్వం అన్న పదం కాలాన్నిబట్టి ఆధునిక కాలంలో వచ్చిన కవిత్వాన్నంతటినీ తెలియజేస్తుంది. నవీన గుణాలతో కొత్తగా వచ్చిన కవిత్వాన్నంతటినీ నవ్య కవిత్వం అంటాం. "20వ శతాబ్ది ప్రారంభంలో వచ్చిన భావ కవిత్వాన్ని నవ్య కవిత్వంగా ఆనాడు పేర్కొన్నారు. అభినవ కవిత, నవ్యసాహిత్య పరిషత్తు, అభినవ కవితా గ్రంథ మందలి అనే మాటల వల్ల భావకవిత్వాన్నే నవ్యకవిత్వంగా భావించినట్లు తెలుస్తున్నది. ఆ కాలంలో భావకవిత్వం, నవ్యకవిత్వం అనే పదాలు రెండూ భావకవిత్వానికే వాడబడ్డాయి. కాని భావకవిత్వోద్యమం తరువాత వచ్చిన అభ్యుదయ కవిత్వం, విప్లవ కవిత్వం వంటివి కూడా నవ్యకవిత్వంలో భాగాలే. భావకవిత్వం అన్నది నవ్య కవిత్వోద్యమాల్లో ఒకటి మాత్రమే కాని నవ్యకవిత్వం అంటే భావకవిత్వం మాత్రమేకాదు. కవిత్వ లక్షణాన్నిబట్టి భావకవిత్వం అనే పేరు వచ్చింది. లిరికల్ పొయిట్రీ, కాల్పానికి కవిత్వం, రొమాంటిక్ పొయిట్రీ అన్నవి అన్నీ భావకవిత్వానికి పర్యాయపదాలే.

20వ శతాబ్దిలో తెలుగు సాహిత్యంలో ప్రవేశించిన ఉద్యమం భావకవిత్వం, గురజాడ, రాయప్రోలు, దేవుల పల్లి కృష్ణశాస్త్రి, విశ్వనాధ, జాషువా, విద్వాన్ విశ్వం, పుట్ట పర్తి నారాయణ చార్యులు, తల్లా వజ్జల శివశంకర శాస్త్రి, దువ్వూరి రామిరెడ్డి, నండూరి సుబ్బారావు, తమ్ముల సీతా రామ మూర్తి, కొడాలి సుబ్బారావు, వెంకట పార్వతీశ్వర కవులు, బసవరాజు అప్పారావు కాటూరి వెంకటేశ్వరరావు మొదలైన వారు భావకవిత్వ ప్రభావంతో అనేక ప్రసిద్ధ ఖండ కావ్యాలను రాశారు.

భావకవిత్వం పై ఆంగ్ల కాల్పనిక కవిత్వ ప్రభావం చాలావరకు ఉన్నప్పటికీ భావ కవులు భావ కవిత్వంలో భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబింపజేస్తూ తెలుగు దనాన్ని నిలిపారు.

"కాల ధర్మానుగతమై జగత్ప్రవృత్తి
మాఱునపుడు వాఙ్మయము మాఱు నిజము"

రాయప్రోలు అన్న విధంగా ఎన్నో పరిస్థితులతో ప్రభావితమై భావకవిత్వం ఉద్యమంగా వచ్చింది. భావ కవిత్వం అంటే ఏమిటి? దేన్ని భావకవిత్వం అనాలి? అనే ప్రశ్నలకు సమాధానాలు భావ కవిత్వాన్ని ఎందరో ఎన్నో విధాలుగా నిర్వచించారు.

విశ్వనాథ సత్యనారాయణ 'కవి యొక్క ఒక అవిస్పష్ట వాంఛాంకురము, ఒక అంతర్నిగూఢ తాపము, ఒక చిన్న కావ్యములో ఊదబడినచో' అది భావ కవిత్వం అన్నారు. దీన్నిబట్టి కవి మనస్సులో అస్పష్టంగా ఉండే భావాలకు ప్రాధాన్యాన్నిస్తూ చేసే రచన భావ కవిత్వం అని విశ్వనాథ వారి అభిప్రాయం అని తెలుస్తోంది. దాదాపు ఇదే భావాన్ని వ్యక్తం చేస్తూ పంచాగ్నుల వారు 'ఏదో ఒక భావాన్ని ఆధారం చేసికొని అల్పావకాశంలో పూర్ణంగా రససిద్ధిని చేకూర్చే యత్నం' కవులు చేస్తారని అన్నారు. చిన్న కావ్యంలో రససిద్ధిని చేకూర్చడానికి కవి చేసే ప్రయత్నాన్నే భావ కవిత్వం అని వీరన్నారు. ఒకే భావాన్ని ఆశ్రయించుకొని ఉండే భావ కవిత్వంలో రససిద్ధిని గూర్చి విశ్వనాథ వారు 'కావ్యములు రస ప్రధానములు, ఖండ కావ్యములు భావ ప్రధానములు. కావ్యములందు ప్రతి పద్యమునందు భావము ఉండవచ్చును. కాని కావ్యము సమిష్టి మీద రసాభిముఖముగా పోవును. ఖండ కావ్యములందును భావములు రస వ్యంజకములు కావచ్చును. కాని ఖండ కావ్యములు ప్రధానముగా ఒక భావమును ఆశ్రయించియే యుండును. అందుచేత

దీనిని భావ కవిత్వము అనవచ్చును. అని అన్నారు. భావ కవిత్వాన్ని గూర్చి వివరణలు నిర్వచనాలు కనబడతాయి, కవి ఆలోచన అనుభూతుల వల్ల కవిలో కలిగిన భావానికి ప్రాధాన్యాన్నిచ్చేది భావ కవిత్వం విమర్శకుల అభి ప్రాయం. భావనా పటిష్ఠతతో పాటు స్వేచ్ఛా ప్రియత్వం కూడా ఉన్నది భావ కవిత్వం అని మరికొందరి విమర్శకుల అభిప్రాయం. కవి తన అనుభూతి వల్ల పొందిన రస స్థాయిని పాఠకునిలో ఆవిష్కరించ కలిగేది భావ కవిత్వం అని వేరొకరి ఉద్దేశం కవి మనస్సులో తాత్కాలికంగా ఉదయించిన ఒక భావాన్ని తన పరిసరాల లోని ప్రకృతితో సమన్వయ పరచి పరవశత్వంతో చెప్పేది భావ కవిత్వం అని కొందరు పరిశోధకుల అభిప్రాయం.

ఈ విధంగా భావకవిత్వంలో ఉండే విశిష్ట లక్షణాలలో ఒక్కొక్కదానికి ప్రాధాన్యాన్నిస్తూ ఒక్కొక్కరు భావకవిత్వాన్ని నిర్వచించారు. ఎవరికి సమంజసంగా తోచిన వివరణను వాళ్ళు గ్రహించారు. వీళ్ళ నిర్వచనాలలో ఏదో ఒక్క నిర్వచనంవల్ల సంపూర్ణంగా భావకవిత్వ సమగ్రరూపాన్ని దర్శించడం సాధ్యపడకపోవచ్చు. భావకవిత్వ విశిష్ట లక్షణాలన్నీ ఒక్క నిర్వచనంలో ప్రతిబింబించకపోవచ్చు. కాని ఈ అందరి నిర్వచనాల సమన్వయ రూపమే భావకవిత్వం. కనుకనేనేమో మాక్సింగోర్కీ ''Several definitions of Romanticism have been brought forward, but till now no precise or exhaustive definition has been envolved that will satisfy all historians of literature'' అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

భావకవిత్వం కొన్ని విశిష్ట లక్షణాలవల్ల నవ్యత్వాన్ని పొందింది. 1.కావ్యపరిమాణం, 2.వస్తువు, 3.శైలి, 4.ఆత్మాశ్రయంవంటి లక్షణాల్లో ప్రాచీన కవిత్వానికి కొంత భిన్నంగా ఇది కనిపిస్తుంది. అయితే ఆ లక్షణాలు పూర్తిగా ప్రాచీన కవిత్వంలో లేని నవ్యగుణాలు కావు. కాని భావ కవిత్వంలో వాటికి కొంత ప్రత్యేకత ఉంది.

**భావకవిత్వ శాఖలు :** 1.ప్రణయ కవిత్వం, 2.ప్రకృతి కవిత్వం, 3.దేశభక్తి కవిత్వం, 4.సంఘ సంస్కరణ కవిత్వం, 5.భక్తి కవిత్వం, 6.స్మృతి కావ్యాలు అనే ఆరు శాఖలు ప్రధానాలు. వీళ్ళు సంయోగ శృంగారంకంటె వియోగ శృంగారాన్ని ఎక్కువగా ఆదరించారు. విషాదంలో మాధుర్యాన్ని దర్శించారు. పైన చెప్పిన లక్షణాలన్నీ రాయప్రోలు సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజులతో పాటు అవధానం చంద్రశేఖర శర్మ కవిత్వంలోనూ కనిపిస్తున్నాయి. ఈ విధంగా అనుభూతి ప్రధానంగా ప్రకృతిని వర్ణించడం ప్రకృతితో తాదాత్మ్యాన్ని ఊహించుకోవడం ప్రకృతిలో లీనం అయి ప్రకృతిని వర్ణించడం వంటి విశిష్ట లక్షణాలు ప్రకృతి కవిత్వంలో కనబడతాయి. దేన్ని ప్రమాణంగా స్వీకరించినా ఏ వస్తువును గ్రహించినా రసపోషకంగా రమణీయకల్పన కావించడం కవి ప్రతిభావిశేషం. చంద్రశేఖరశర్మ దృష్టిలో కరుణ, శృంగారాలు ప్రధాన రసాలు. రసరాజంగా ప్రాచీనులలో కొందరిచేత కీర్తించ బడినది శృంగార రసం, శృంగార రసానికి సంభోగ విప్రలంభ భేదాలున్నా రెండింటికి సంభోగమే పరమావధి. కవులు సంభోగ శృంగారంకంటే వియోగమాధుర్యాన్నే అధికంగా అభిమానిస్తారు. క్షణికమైన సంభోగ శృంగారాన్ని దంపతీ నిష్ఠధర్మంగానే గౌరవిస్తారు.

సాహిత్యంలో రమణీయ కల్పనలకు శోకమే ఆలం బనం అయిందని వీరు భావిస్తారు. కరుణరస ప్రధాన రచనలు హృదయ ప్రక్షాళన గావించగలవి. కరుణరస ప్రధాన రచనలలో అన్నిటా శోకమే ప్రధానం అయినా హృదయ వేదనలో స్వల్పభేదం రసానుభూతిలో విశి ష్టతను చేకూరుస్తుంది అని వారి నమ్మకం. ప్రాచీన లాక్షణికులు లౌకిక సుఖదుఃఖాలు సుఖదుఃఖాలనే కలిగిస్తున్నా కావ్యంలో దుఃఖం కూడా ఆనందాన్నే కలిగిస్తున్నదని అన్నారు. పాఠకులు కావ్యగతమైన దుఃఖవర్ణనలో రసానందాన్నే అనుభవిస్తారు. తీయని కోయిల పాటలో కూడా విషాదం గోచరించింది. అవ ధానం చంద్రశేఖర శర్మ గారికి ఇటువంటి రచనలు

భావకవులు విషాదాన్ని ఎంతగా ప్రేమించారో చూపు తాయి. ఈ విధంగా స్త్రీ అంతరంగ సౌందర్య వర్ణన, వియోగ శృంగారాన్ని విషాదాన్ని ప్రేమించడం వంటి లక్షణాలవల్ల భావకవిత్వంలో ప్రణయ కవిత్వశాఖ ప్రత్యేకతను సంతరించుకుంది.

ప్రకృతి కవిత్వం సాహిత్యంలో ప్రకృతి వర్ణనలు ప్రాచీన కాలం నుంచి ఉన్నాయి. ప్రబంధాల్లోని అష్టాదశ వర్ణనల్లో ప్రకృతి వర్ణనలు కూడా ఉన్నాయి. ప్రకృతి కవిత్వం అన్నది, పూర్తిగా కొత్తదని చెప్పడానికి వీలులేదు. ప్రాచీన సాహిత్యంలోని ప్రకృతి వర్ణనల కంటె భావకవుల ప్రకృతి వర్ణనలు కొంత ప్రత్యేకమైనవి. ప్రాచీన సాహిత్యంలో ప్రకృతి వర్ణనలున్నాయి. వాటిలో ఆ కవుల దృక్పథము లేదు. ప్రబంధకవులు స్పష్టమైన భావంకంటె, క్లిష్టమైన కల్పనకు ప్రాధాన్యాన్నిచ్చారు. ప్రకృతి యథారూపవర్ణన చేశారుగాని ప్రకృతితో సాంగత్యాన్ని అనుభవించి వర్ణించ లేదు. ఏదయినా ప్రబంధాల్లోని ప్రకృతి వర్ణనల్లో కొంత కృత్రిమత్వం వచ్చింది. 'సాల రసాల హింతాలములను వదలి నిమ్మ దానిమ్మలను వర్ణనోజ్జీవితము చేస్తే ప్రకృతి రామణీయకం పుంజుకోదా? నైఘంటికములయిన లతాపుష్పములను విడిచి నిత్య సాంగత్య సుందరము లయిన తీగె పందిళ్ళనూ, పూలపొదలనూ చిత్రిస్తే ఆవరణ సౌందర్యము అనుసంధానము కాదా? అని ప్రశ్నించుకుని భావకవులు తమకు సన్నిహితంగా ఉండే ప్రకృతిని వర్ణించారు. నిత్యపరిచయాలైన చెట్టు చేమలతో స్వభావసిద్ధంగా ఉన్న ప్రకృతిని వర్ణించారు. ఆధునిక కాలంలో కవులను ఆదరించి ప్రోత్సహించే పోషకులు లేకపోవడం మహాకావ్యాల సంఖ్య కొంత తగ్గింది. ఈ కాలంలో కవిత్వం కవుల జీవనభృతికి తోడ్పడలేదు. కవులు తమ జీవనోపాధికి వేర్వేరు ఉద్యోగ వ్యాపారాల్లో ఉండి వృత్తిధర్మ నిర్వహణకు భంగం రాకుండా తీరిక సమయాల్లో కవిత్వరచన సాగించారు. అందువల్ల మహాకావ్య రచనకు కావలసిన దీక్ష, తీరిక వీళ్ళలో కొరవడ్డాయి. అంతేకాక పాఠకుల్లో కూడా అధికశాతం త్వర జీవనానికి అలవాటు పడ్డవారు కావడంవల్ల మహాకావ్యాలను చదివి, ఆకళింపు చేసుకొని ఆనందించే తీరిక కొరిక కోల్పోయారు. దీనికి తోడు భావకవులు ఆంగ్ల సాహిత్యంతో పరిచయంవల్ల ఆ సాహిత్యంలో అధికంగా ఉన్న ఖండకావ్యాలు సమర్థ వంతంగా పాఠకుడికి రసానుభూతిని, ఆనందాన్ని కలిగించి పాఠకుల మెప్పు పొందడం గమనించారు. ముఖ్యంగా కవిత్వ ప్రచురణకు ప్రోత్సాహాన్నిచ్చినవి పత్రికలు. పత్రికల్లో ప్రచురణకు వీలుగా ఉండడం చేత సహజంగానే ఖండ కావ్యాలకు ఆదరణ లభించింది. ఈ కారణాలన్నిటివల్ల భావకవిత్వంలో ఖండకావ్యరచన అధికం అయింది.

ఖండకావ్యం అన్నది తెలుగు సాహిత్యానికి పూర్తిగా కొత్తదికాదు. ఉపకావ్యాలని, లఘుకావ్యాలని, ముక్తకా లని, ఖండకావ్యాలని పేర్కొంటూ వీటి అస్తిత్వాన్ని సంస్కృత కావ్య భేదాల్లో ప్రాచీన లాక్షణికులు చూపు తున్నారు. సర్గబంధంలేని చిన్న కావ్యాలుగా 'ఘటకర్పర కావ్యం', 'బిల్హణకావ్యం' వంటివి పేర్కొనబడ్డాయి. కాళి దాసుని 'మేఘసందేశ' కావ్యం కూడా ఖండకావ్యంగానే చెప్పబడ్డది. ఈ కావ్య ప్రక్రియ ప్రాచీనమైనదే అయినా దానికి ఆనాడు ఉత్తమ కావ్యాలకుండే గౌరవం లేదన వచ్చు. భావకవులు ఆ ప్రాచీన ప్రక్రియను తమ భావ ప్రకటనను సమర్థవంతమని తలచి దాన్ని అధికంగా ఆదరించారు. ఈ ప్రక్రియను గూర్చి- ఇపుడు చిన్న చిన్న పొత్తములు వెడలుచున్నవి. వీనిని ఆంగ్ల మందలి 'లిరికు' కావ్యములననునరించి భావగీతములని పిలుచు చున్నారు. ఇది కేవలము మనవారెఱుంగని పంథా కాదు. లాక్షణికులు వాడుకొనిన ఖండకావ్యము లిట్టివే. పండితులు వీనిని కేవలము విజాతి భాషా సంప్రదాయ ఖండము నుండి మన సారస్వత వనమునందు దింపరాబడినవని నిరసింపనక్కరలేదు. పూర్వలక్షణము లందున్న ఒకానొక కావ్యాంగమునకే ఇపుడు పృథగ్వి కాసము ప్రాప్తించినదని సమరసించుట యొగ్గు" అన్నారు రాయప్రోలువారు.

భావకవులకు భావవ్యక్తీకరణ ప్రధానం. తాము చెప్పేది

నలుగురికీ అర్థం కావడం ముఖ్యం అనుకొని వీళ్ళు భాషా సౌలభ్యాన్ని ఆదరించారు. భావాన్ని సమర్థవంతంగా వ్యక్తం చేయగల చిన్న చిన్న పదాలు. జానుతెనుగు పదాలు, వ్యావహారిక పదాలు, సామెతలు, భావకవిత్వంలో ఆదరణ పొందాయి. పూర్తి వాడుకభాషలో 'యెంకిపాటలు' వంటి రచనలు కూడా వచ్చాయి. భావకవులు పదప్రయోగంలో నవ్యత కనబరిచారు. పదాలు, వాటి అర్థాలు ప్రాచీన మైనవే అయినా వాటి సమ్మేళనంలో గ్రంథనంలో కొత్త దనం ఉంది. ఉపమవంటి అలంకారాలు పాతవే అయినా ఉపమానాలు, వాటి ప్రయోగాలు నవ్యాలు. రచనా విధానంలో నవ్యత్వాన్ని చూపి భావకవులు తమశైలిలో ప్రత్యేకతను నిలుపుకున్నారు.

కవి స్త్రీని పురుషునికంటె ఉన్నతంగా భావించారు. అదే భావాన్ని రచనలలో చిత్రించారు. స్త్రీ గౌరవం వీరి అమలిన శృంగారానికి పునాది. పురుషుల తొందర పాటువల్లనే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి, స్త్రీ అంతరంగాన్ని అర్థం చేసుకోవడంలో పురుషులు విఫలమవుతున్నారని వీరి అభిప్రాయంగా వీరి రచనా ప్రణాళిక స్పష్టం చేస్తుంది. దీనినిబట్టి పురుషులను స్త్రీలకంటె తక్కువగా వీరు భావించారనీ అనవచ్చు. స్త్రీ అధిక్యమే వీరి ఆదర్శం.

ఈ విధంగా వీరిద్దరి ఆలోచనా విధానంలో వైరుధ్యం కనబడుతుంది. అది వీరి ప్రవాసి ఖండకావ్యంలో ప్రతి బింబించింది. ఆ భేదాన్ని క్రింది విధంగా చూడవచ్చు. స్త్రీ ఆకర్షణకు పురుషుడు లోనయ్యే అవకాశం ఉందని స్త్రీ పురుషుల మధ్య స్నేహాన్ని ప్లేటో ప్రోత్సహించలేదు. ఇద్దరు ఒకే లింగానికి చెందిన వ్యక్తులమధ్య ముఖ్యంగా పురుషులమధ్య ప్రేమనే అతడు ఆమోదించినట్లు కనబడుతుంది. ఏకలింగ వ్యక్తులలో ఉండే ప్రేమను అత్యుదాత్తంగా ప్లేటో అభిప్రాయంగా కనబడుతుంది. బాహ్య సౌందర్యానికి ఆకర్షితులై దానిని ఆరాధించడం అధమమయినదిగా, దివ్య సౌందర్యోపాసనపట్ల ప్రేమ అత్యున్నతమైనదిగా ప్లేటో భావించినట్లు కనబడుతుంది.

దివ్య సౌందర్యోపాసనలో, జ్ఞానసౌందర్యాన్వేషణలో ఒకరి కొకరు తోడునీడగా ఇద్దరు వ్యక్తులు సాగడం ప్లేటో ప్రేమతత్త్వంగా చెప్పవచ్చు. ఒకే లింగానికి చెందిన వ్యక్తులు పరస్పర ప్రేమాభిమానాలతో ఆ సత్యాన్వేషణకు కలిసి కృషి చేయడం ఈ ప్రేమతత్త్వ లక్షణంగా కనబడుతుంది. దీనిలో ప్రధానంగా దివ్యసౌందర్య ఔన్నత్యాన్ని గుర్తించి ప్రేమించడం ముఖ్యం. వ్యక్తులను ప్రేమించడం క్రింది దశకు చెందింది. బాహ్య సౌందర్యము, ఆత్మ సౌందర్యము, దివ్య సౌందర్యము దీని మూడు దశలు. ఈ విషయంలో కవి రాయప్రోలు అమలిన శృంగార సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలంగాణ మట్టి మీది వేలిముద్రలు

– డా॥. వెల్దండి శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్.

తెలంగాణ నేలమాళిగను మనసుపెట్టి తవ్వుకుంటూ పోతే ఎన్నో నెత్తుటేర్ల కెరటాలు గుండె గోడలకు తాకి కూలిపోతుంటాయి. మనముందు తరాల బతుకు చిత్రాలు ప్రతి పొరలో చేతికి తాకి మన వారసత్వ మూలాలు నరాలకు చేరి దేహమంతా పౌరుషాగ్నితో ఉప్పొంగుతుంది. ఈ మట్టి మీద జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం (1946-1951) నుంచి నిన్న మొన్నటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం (2001 - 2014) దాకా అనేక పోరాటాల సెగ మన హృదయాన్ని కంపింపజేస్తుంది. తెలంగాణ గడ్డ మీద జరిగిన ప్రతి మూలమలుపునే కాదు ఎన్నో సామాజిక మార్పులను ఇక్కడి కథకులు తమదైన శైలీ, శిల్పాలతో చాలా బాధ్యతతో కథీకరిస్తూ వస్తున్నారు. అట్లా రాసిన ఎన్నో కథలు తెలుగు కథా సాహిత్యానికి జోడింపబడ్డాయి.

జీవితం నిరంతర ప్రవాహిని. అందులోని అనేక జ్ఞాపకాల, అనుభవాల, అనుభూతుల శకలాలను కథలుగా మలిస్తే అవి శీలం భద్రయ్య కథలు. భద్రయ్య నల్గొండ జిల్లా వాసి కావడం వలన సహజంగానే అక్కడి నేల స్వభావం ఆయన కథల్లో తొంగి చూస్తుంది. నల్గొండ అనగానే అనేక ఉద్యమాలతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గుర్తుకువస్తుంది. ఎంతో రక్త చరిత్ర యాదికొచ్చి శరీరమంతా ఒకరకమైన శీతోష్ణస్థితికి గురవుతుంది. గడిచిపోయిన చరిత్రను చరిత్ర పుస్తకాల్లో చదువుతున్నప్పుడు కాసింత బోర్ ఫీలవుతుంటాం. దాన్నే మిత్రునిలాగా కథలుగా కూర్చి చెప్తే ఇప్పటి తరాలు కాస్త ఆసక్తిగా వింటాయి. ఆ గుణాన్ని సొంతం గర్భీకరించున్న కథలు శీలం భద్రయ్య కథలు. ఏ మనిషికైనా తను నివసిస్తున్న నేల మీద మాటల్లో చెప్పరానంత ఆత్మీయత, మమకారం దాగి ఉంటుంది. అది అప్రయత్నంగానే అతని మాటల్లో, రచనల్లో, మూర్తిమత్వంలో వ్యక్తమవుతుంటుంది. అందుకు నిదర్శనం శీలం భద్రయ్య రాసిన ఈ కథా సంపుటి. ఇందులోని 15 కథల్లో ఆరు కథలు ప్రపంచ ఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో రాయదగ్గ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేపథ్యంగా ఉన్న కథలే.

నరరూప రాక్షసులైన రజాకార్ల దాడుల్లో తెలంగాణ కన్నీటి సంద్రమైంది. నెత్తుటి ఉప్పెనయింది. చాలా గ్రామాల్లో అమాయక ప్రజలెంతో మంది బలైపోయారు. 'సంగం' ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో నైనా ప్రజలు తిరుగబడ్డారు. "జనం ఎర్రబారిండ్రు. కాశె కట్టి, గోశె బిగించిండ్రు. బుసకొడుతున్న రజాకార్ల పడగల కొట్టి సంపిర్రు." ఎంతో సాహసోపేతంగా పోరాడి తెలంగాణ నేలకు స్వాతంత్ర్యం తీసుకొచ్చిండ్రు. (బంచెరాయి)

రజాకార్లు గ్రామాలను విధ్వంసం చేస్తూ పోతున్నప్పుడు ప్రజలు ఎవరికి తోచిన రీతిలో వాళ్లు ప్రతిఘటించారు. పిల్లలు కూడా ఆ పోరాటంలో పాలు పంచుకోవడం ప్రజల ఉద్యమ నిమగ్నతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఆనాటి పోరాట స్వరూపాన్ని కళ్లకు కట్టిన కథ 'కోదండం'.

రాత్రికి రాత్రి రజాకార్లు గ్రామాలనన్నింటికీ నిప్పుపెట్టి స్మశానంగా మారుస్తూ వస్తుంటే ప్రజలు 'సంగం'తో చేతులు కలిపి రజాకార్లను మట్టుబెట్టడానికి అనేక ఉచ్చులు బిగించారు. దెబ్బకు దెబ్బతీసి తమ తడాఖా ఏంటో నిరూపించారు. అట్లా కలిసి కట్టుగా రజాకార్లను ఎదుర్కోబట్టే కొన్ని ప్రాణాలైనా మిగిలాయి. లేదంటే తెలంగాణ యావత్తు బూడిదగా మారిపోయేది. (మాయ బారి)

నిజాం ప్రభువుల పీడను, స్థానికంగా దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, పటేలు, పట్వారీల చెరనుండి ఎన్నో విప్లవాత్మక పోరాటాలు చేసి స్వేచ్ఛను పీల్చుకున్న

తెలంగాణ ప్రజలు అధికారాన్ని మళ్లీ ఓ 'కొత్తదొర'కు అప్పగించారు. ఆ దొర ''గడీల కూసోని తిరిగి కుల వృత్తు లను, కట్టుబాట్లను తేవాలని ప్రయత్నం జేస్తుండు. లేక పోతే జనం భూములు కావాలంటరు. నాడు దొరకు తిరగబడ్డట్టు గిప్పుడు భూములకు తన మీద తిరుగబడు తరు. ఇట్లా ఎత్తులకు తెగబడిన కొత్తదొర ముందు జనం ఇంకా చిత్తవుతూనే వుండ్రు. దొరబోయినా దొరతనాన్ని పోగొట్టుకోలేకపోయిండ్రు.'' అని తెలంగాణ విమోచన తరువాతి పరిస్థితిని చిత్రించాడు.

భద్రయ్య కథల్లో వస్తువైవిధ్యం అపారంగా కని పిస్తుంది. గ్రామీణ ప్రాంతంలోని అన్ని పొరల్ని, తెలంగాణ సంస్కృతిని తనదైన కోణంలో ఆవిష్కరించిన కథలివి. అవసరాన్ని ఆసరాగా తీసుకొని ఆడదాన్ని లోబర్చుకునే 'ఇసప్పురుగు'లు అనాదిగా ఉన్నాయి సమాజంలో. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అయినా ఆ ఇసప్పురుగులకు తగిన శిక్ష విధించాల్సిందే. ముంపు గ్రామాల దు:ఖం అక్షరాలకు అందనిది. ఇంటి కిందికి నీళ్ళు నిశ్శబ్దంగా వస్తుంటే ఊరంతా పుట్ట బెదిరినట్టు తలోదిక్కు పొట్టచేత పట్టుకొని పోవుడే. ''ఈడనే పుట్టినం, ఈడనే చస్తమను కున్నం. ఈడ ముందు చచ్చినోళ్లే భాగ్యమంతులు. పుట్టినకాడనే సచ్చే అదృష్టం మాకు లేదాయె. మనుండి చేసేదేముంది. సర్కారుకి ఎదురు బోతమా? పోలేం. ఇగ మన రెక్కల కష్టం గంగపాలయినట్టే. మన బిడ్డల నోట్లె మన్నుబడ్డట్టే'' అని ఏడ్వని మనిషుండడు ముంపు గ్రామాల్లో. (కేంపుచెర్వు)

దేవుని సృష్టిలో అన్ని పూలు సమానమే. కాని మనిషి కొన్ని పూలను అంటరానివిగా భావించి వాటిని అంటడు. ముట్టడు. అలాంటివే 'లొట్టపీసుపూలు'. ఈ కథ కొంత క్రైం స్టోరీలా అనిపించినా కథకుడు పాటించిన గూఢత (సస్పెన్స్) ఆకట్టుకుంటుంది. ఇందులో బొడ్డెమ్మ, బతు కమ్మ పండుగల్ని ప్రస్తావించి వాటి చుట్టు అల్లుకున్న సాంస్కృతిక వైభవాన్ని చెప్పడం సందర్భోచితంగా తోస్తుంది.

నట్టింట్లో రంగులపెట్టె వచ్చి తిష్ట వేసిన తరువాత మన జానపద కళలన్నీ కనుమరుగైపోయాయి. అందులో చిరుతల రామాయణం కూడా ఒకటి. పాత రోజుల్లో ప్రతి నాలుగైదు ఊర్లకొకటైనా మ్యాల్లం ఉండేది. ఎన్నో వీధి బాగోతాలను సాధన చేసి జానపదులకు విజ్ఞాన, వినో దాల్ని అందించేవి. అవన్నీ ఇప్పుడు అటకెక్కిపోయాయి. అలాంటి ఎన్నో జానపద సంగతుల్ని గుర్తుకు తెచ్చే ఊహిం చని మలుపులతో సాగిపోయే కథ 'టముకు'. సినిమా టిక్‌గా సాగిపోయి మానవత్వమే గొప్పదని చెప్పే మరో మరిచిపోని కథ 'వెలుగు చుక్క'.

జీవితాంతం చెమటోడ్చి సంపాదించినదంతా కన్న పేగులకే ధారపోసిన తల్లిదండ్రులు చివరికి ఖాళీ చేతు లతో బతుకు వాకిట్లో నిలబడితే ఏదైనా రోగమొస్తే ఎవరాదుకుంటారు? ఆ రోగమేదో ఒక జీవిని పూర్తిగా నమిలిపారేస్తే మిగిలిన జీవి మాత్రం ఇక్కడ ఒంటరిగా ఉండగలుగుతుందా? ఆఖరుకు ఎవరు గెల్చినట్టు జీవితమా? మృత్యువా? ఇలా ఎన్నో ప్రశ్నలను రేకెత్తించే కథ 'తోడు'.

కరోనా దెబ్బకు సామాన్యుల బతుకులన్నీ 'అగ్గువ బతుకులు' అయిపోయాయి. ఎప్పుడెవరు మృత్యువాత పడుతారో చెప్పలేని పరిస్థితి. ఇంటికాడ ముసలి ప్రాణాలు ఎట్లా ఉన్నాయో! ఏం తిన్నదో! తిన్లేదో! అసలు బ్రతికి ఉందో లేదోనని బెంగపెట్టుకొని వలస కూలీలు, నగర కార్మికులు ఎంతో మంది కాలినడకన రోడ్లపైన నెత్తుటి పాదముద్రలు వేస్తూ, ప్రయివేటు రవాణా మార్గాల ద్వారా ఇల్లు చేరిన దృశ్యాలన్నీ టీవీల్లో చూశాం. ఆదేశ్ రవి పాట కూడా ఎన్నో దు:ఖపు తెరల్ని గుండెకందించి 'కార్జాల'ను కదిలించింది. ఇద్దరు వలస జీవుల, ఒక ముసలి ప్రాణం ధైన్య స్థితిని వాస్తవికంగా చిత్రించిన కథ ఇది.

గత కొన్ని రోజులుగా దేశంలో పరువు హత్యల రుతువు కొనసాగుతోంది. నవలంతటి విశాలమైన వస్తువుని క్లుప్తీకరించి చెప్పిన కథ 'ఖూనీ'. తల్లిదండ్రులు వాళ్ల వైపు

నుంచి మాత్రమే ఆలోచించి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. కాని ప్రేమికుల వైపు నుంచి కూడా ఆలోచిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావేమోననిపిస్తుంది ఈ కథ చదివిన తరువాత.

పిల్లల మనస్తత్వాలను తెల్సుకోకుండా పెద్దలు వాళ్ల వివాహ విషయంలో తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఫలితాలు ఏ విధంగా ఉంటాయో సింబాలిక్‌గా చూపెట్టిన కథ 'శూర్పనఖ'.

ఈ కథా సంపుటిలోని పాత్రలన్ని మన నిత్య జీవితంలో ఎక్కడో చోట తారసపడే పాత్రలు. 'ఇసపురుగు' కథలోని నర్సమ్మ శివసాగర్ సృష్టించిన 'చెల్లి చెంద్రమ్మ' పాత్రను మరిపిస్తుంది. రాజిరెడ్డి, రాఘవయ్య సారు, రాముడు, ఎల్లయ్య పంతులు, సలువమ్మ, బుచ్చయ్య పంతులు, సర్వన్న, రామలింగం, అంజయ్య, పెంటయ్య, లింగమ్మ, ముత్తయ్య, రాములు, రాములమ్మ, మీనాక్షి మొదలైన పాత్రలు కథను మరిచిపోయినా చాలా కాలం పాటు మనల్ని వెంటాడే పాత్రలు.

ఈ సంపుటిలోని 'ఖూనీ', 'శూర్పనఖ' మినహా మిగతా కథలన్నీ తెలంగాణ తెలుగులో అదీ నల్గొండ జిల్లా తెలుగు భాషలో రాసిన స్వచ్ఛమైన, కల్మషం లేని కథలు. ప్రజా జీవితమున్న కథకుల కథలు మిగతా కథల కన్నా విభిన్నంగా ఉంటాయి. అందుకు శీలం భద్రయ్య కథలు ఒక ఉదాహరణ. 'అంగట్లో అరువు తల మీద బరువు', 'చెట్టులేని చేను, చుట్టం లేని వూరు', 'ఉంటె తినాలి లేకుంటే ఎండాలి', 'అయినోనికి ఆకుల్ల, కానోనికి కంచాల్ల', 'రాళ్ల చేనుకు గుంటుకు పోయినట్టు', 'ఎంచ బోయినోనికి మంచమంతా కంతలు దొరికినట్టు', 'నరంలేని నాలుక ఎటైనా మల్తది', 'ఉరికేటోన్ని జూస్తే తరిమేటోనికి లోకువ', 'మతిలేని మాట, శ్రుతిలేని పాట', 'తండ్రి తవ్వినాడని గొయ్యి దుంకితే మున్గవా?', 'తల్లిగండం పిల్ల గండం ఉంటదిగని మంత్రసాని గండ ముంటదా?', 'తలారి పగ తలతో మాత్రమే తీరుతది', 'అయ్య దాసండ్లకు పెడితే అమ్మ జంగాలకు పెట్టేది', 'తాదూర సందులేదంటే మెడకో డోలన్నట్లు', 'ఏరెంత పారినా కుక్కకు గతికినకాడికే నీళ్ళు', 'అలవి మీరితే అదృష్టం విషమైనట్లు', 'నిప్పులబడ్డ ఉప్పుతీర్గ', 'పులి ఎడ్డిదైతే ఎలుక కూడా ఎక్కిరిస్తదట', లాంటి సామెతలు భద్రయ్య లోకానుభవాన్ని, నిశిత పరిశీలనను, గ్రామాలతో రచయితకున్న మమేకత్వాన్ని పట్టి చూపుతాయి.

కవులైన వాళ్లు కథలు రాస్తే వాళ్ల కథలు ఒక ప్రత్యేక గాఢతతో నగిషీ చెక్కినట్లుగా రూపొందుతాయి. ఎన్నో కొత్త కొత్త పదచిత్రాలు పాఠకుల మదిని దోచేస్తాయి. ఈ కథల్లో కూడా ఆయా సందర్భాలలో భద్రయ్య కవితా శక్తి బయటపడి కథ గాఢతను పెంచాయి. 'దర్వాజ పచ్చనాకులు తొడుక్కుంది', మల్లెపూలు ముఖం మాడ్చినయి', 'గుడిసెలన్నీ గుబులు పట్టినయి', 'బంచెరాయిపై కన్నీటి వాన కురిసింది', 'ఏడ్పు బజారంతా పర్సుకుంటూ..', 'అగ్గిబుక్కినట్లు', 'చెర్వుకు నోరుంటే', 'ఊపిరి కూడా బర్ఫయితంది', 'రెక్కలముక్కొని'లాంటి కవితాత్మక వాక్యాలు ఎంతో సాధారణ వచనాన్ని, లోతును కడుపులో దాచుకున్నాయి.

శీలం భద్రయ్య కథలు ఆసాంతం చదివితే మనం నిర్మించుకున్న నిఘంటువుల వెలుతురు గ్రామీణ జీవితంలోకి చొరబడలేకపోయిందని అర్థం అవుతుంది. 'కతువ', 'కుడుగ్గు', 'తక్తు', 'తమసం', 'కోదండం', 'పుర్రచేయి', 'మంగులం', 'ఇగి', 'లగ్గం కోటు', 'మాయ బారి' లాంటి పదాలు అందుకు ఉదాహరణగా నిలుస్తాయి.

భద్రయ్య తన కథల్లో శిల్పపరంగా కొత్త ప్రయోగాలేమీ చేయకున్నా ఇవన్నీ ఒక సరళ శిల్పంలో సాగిపోయే కథలు. కథాకథనం, శైలీ పరంగా ప్రత్యేక ముద్రను కల్గిన కథలుగా కనిపిస్తాయి. గత డెబ్భయి అయిదేళ్లుగా ఎన్నో మలుపులను, సామాజిక మార్పులను, సంక్షోభాలను, సంఘర్షణలను, విధ్వంసాలను ఒరుసుకుంటూ ప్రయాణిస్తున్న తెలంగాణ సమాజ నదిలో దిగి తనను ఉక్కిరి బిక్కిరి

చేసిన కొన్ని జీవిత శకలాలకు కథా రూపమిస్తూ కొంత దూరం ప్రయాణించిన శీలం భద్రయ్య భాషోపాధ్యాయుడిగా తరగతి గదిలో నిరంతరం విద్యార్థులకు సాహిత్య పాఠాలు బోధిస్తున్నవాడు. అందుకే అతని కథలకు ఎవరి 'యోగ్యతా పత్రం' అవసరం లేదు. భవిష్యత్తులో తన కథల స్థాయిని తానే మదింపు చేసుకోగలడు. అయినా తొలిపంట మాధుర్యం మాటల్లో చెప్పలేనిది. భద్రయ్య రాబోయే కాలంలో మరిన్ని మంచి కథల్ని రాసి తెలుగు కథా సాహిత్యాన్ని మరింత పరిపుష్టం చేస్తాడని ఆశిస్తున్నాను.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# భాగవత దశమ స్కంధం - శ్రీకృష్ణావతార లీలలు

- కళ్యాణం అన్నపూర్ణ

శ్రీ కృష్ణావతార లీలా విశేషములు, రుక్మిణీ కళ్యాణం, కుచేలోపాఖ్యానము మొదలైనవి ఈ స్కంధంలో చెప్ప బడ్డాయి. పోతనగారు 'పరమేశ్వర కరుణా కలిత కవితా విచిత్రులు'. తండ్రి, తల్లి, అక్కగారు శైవాచార సంపన్నులు. అందువల్లనే పోతనగారు అవకాశం వచ్చినపుడల్లా హరి హరుల అభేదాన్ని కావలెనని అభివర్ణిస్తూ ఉంటారు. గ్రంథారంభంలోనే 'చేతులారంగ శివుని పూజింపఁడేని, నోరు నొవ్వంగ హరికీర్తి నుడువఁడేని' అంటూ తన అద్వైత భావాన్ని వెల్లడించారు. ఇప్పుడు వ్రేపల్లెలో నందుల వారి గుమ్మం ముందు దుమ్ములో ఆడుకుంటున్న బాలకృష్ణుణ్ణి వర్ణించబోతున్నారు. ఆ నీలకంఠుడికి, ఈ బాలగోపాలుడికి అభేదం చెప్పాలని ఆయన సంకల్పం, ఎలా కుదురు తుంది? ఒకరు తెల్లనివారు. మరొకరు నల్లనివారు. అందుకోసం బాలకృష్ణుడి ఒంటినిండా తెల్లనిదుమ్ము కొట్టుకున్నట్లు అందువల్ల నల్లనివాడు తెల్లనివాడుగా మారినట్లు పోతనగారు కల్పించారు.

'తనువున నంటిన ధరణీ పరాగంబు
పూసిన నెఱభూతి పూఁత గాఁగ
ముందఱ వెలుఁగొందు ముక్తా లలామంబు
తొగల సంగడికాని తునక గాఁగ
ఫాలభాగంబుపైఁ బరఁగు కావిరిబొట్టు
కాముని గెల్చిన కన్నుగాఁగ
గంఠమాలికలోని ఘన నీల రత్నంబు
కమనీయమగు మెడకప్ప గాఁగ
హారవల్లు లురగహారవల్లులు గాఁగ
బాలలీలఁ బ్రౌఢబాలకుండు
శివుని వగిది నొప్పె శివునికిఁ దనకును
వేరులేమిఁ దెల్ప వెలయునట్లు.'

బాలకృష్ణుడికి ఆ భావం ఉందో లేదో కాని శివుడికి, కృష్ణుడికి భేదం లేదని తెల్పాలనే ఉత్సాహం, ఉత్కంఠ సహజ పాండిత్యులవారికి ఉన్నదనటంలో సందేహం లేదు.

భాగవత కథాశ్రవణ పరాయణుడైన పరమ భాగవతోత్త ముడు పరీక్షిన్మహారాజు కథాకథన రక్షుడైన శు కయోగీంద్రునకు నమస్కరించి, వినయ వినమిత శీర్షంతో: వ్యాసనందనా! ఇంతవరకూ మీరు సూర్య, చంద్ర వంశాల చరిత్రలు వినిపించారు. పురుషోత్తముడైన నారాయణుడు యదువంశంలో ప్రభవించి నడిపించిన విశేషాలు సమగ్రంగా వినిపించండి. ఆయన అనుగ్రహం వల్లనే నేను రక్షణ పొంది ఈ జీవితం సాగించగలిగాను. ఆ జగద్రక్షకుని గాథ మీ నోట వింటుంటే అన్నపానాల మీదకు దృష్టి పోదు! గాథ పవిత్రం.

మీ వాక్కు పరమ గంభీర మధురం. నా జన్మ చరి తార్థం కావడానికి ఇంతకంటే ఏం కావాలి. అని అర్థించాడు. చిరునవ్వు జల్లుల మోముతో శుకయోగీం ద్రుడు:

రాజా! మహావిష్ణువును స్మరించి, ఆయన కథలు వినడం, ఆయన యందే మనసు లగ్నం చేయడం కంటే మానవజన్మకు మరో అవసరం లేదు. ఆ నారాయణుడు కృష్ణావతారం ధరించి నడిపించిన లీలలు వినిపిస్తాను, సావధానంగా విను.

## శ్రీకృష్ణలీలలు - వివిధ కవుల రచనలు :

శ్రీకృష్ణ సౌందర్యాన్ని సహృదయ హృదయంగమంగా సంస్కృతంలో మహాకవులు వర్ణించారు. శుభాకృతులైన ఆ కృతులలో జయ దేవుని 'గీతగోవిందం', లీలాశుకుని 'శ్రీకృష్ణకర్ణామృతం', నారాయణ తీర్థులవారి 'శ్రీకృష్ణ లీలాతరంగిణి' ప్రధానంగా చెప్పుకోదగ్గవి. ఇక తెలుగులో

శ్రీకృష్ణుని లీలావిలాసాలను ఎఱ్ఱన మహాకవి తన హరి వంశంలో సుమనోజ్ఞంగా చిత్రించాడు. తరువాత బమ్మెర పోతనగారి భాగవత దశమస్కంధం కృష్ణావతార వైభవాన్ని అత్యంత హృదయంగమంగా, అద్వితీయంగా, అనన్య సామాన్యంగా అభివర్ణించింది. ఒక విధంగా చెప్పాలంటే దశమ స్కంధం 'మహానందాంగనా డింభకుని' 'లీలా సర్వస్వ'ను భావించవచ్చు. దేవకీ గర్భస్థుడైన భగవంతుని బ్రహ్మాది దేవతలు ఈ విధంగా ప్రార్థిస్తారు.

'ముచ్చిరియున్నది లోకము
నిచ్చలు కంసాది ఖలులు నిర్దయ లేఁచన్;
మచ్చికఁ గావఁగ వలయును
విచ్చేయుము తల్లి కడుపు వెడలి ముకుందా!

ఆ తరువాత దేవదేవుని దేవకీదేవి ప్రసవించిన శుభసందర్భంలో

పాడిరి గంధర్వోత్తము,
లాడిరి రంభాది కొంత, లానందమునన్
గూడిరి సిద్ధులు, భయములు
వీడిరి చారణులు, మొరసె వేల్పుల భేరుల్.'

అతి ప్రసన్నుడైన వెన్నుని కన్న దేవకి, పున్నమినాడు షోడశ కళాప్రపూర్ణుడైన చంద్రుని కన్న ప్రొద్దిశవలె చెలువొందిన దంటారు పోతన్నగారు.

## శ్రీకృష్ణ జననం - బాల్యం :

దేవకీదేవి ఏడవమారు గర్భం ధరించగా, శ్రీమన్నారాయణుడు యోగమాయను పంపి ఆ గర్భంలోని బాలుని నందవ్రజంలో రహస్యంగా కాలం గడుపుతూన్న వసుదేవుని మరొక భార్య రోహిణి గర్భంలో నిక్షేపింపజేశాడు. ఆమె ప్రసవించిన బాలుడే బలరాముడు. ఇక్కడి వారందరూ దేవకీదేవికి గర్భం పోయిందనుకున్నారు. కంసుడు సంతోషించాడు. కొంతకాలానికి దేవకి ఎనిమిదవమారు గర్భవతి అయింది, నెలలు నిండుతున్నాయి. కంసుని గుండెలో మృత్యుభీతి సుడులు తిరుగుతున్నది.

'తిరుగుచు కుడుచుచు త్రాగుచు
అరుగుచు కూర్చుండి లేచు చనవరతంబున్
హరి తలచి తలచి జగమా
హరిమయ మని చూచె ంకసు డారని యలుకన్'

ద్వేషంతో వున్న కంసునికి ఏం చేస్తున్నా శ్రీమన్నారాయణుడే కనిపిస్తున్నాడు. హృదయానికి శాంతిలేదు, మనస్సు ప్రశాంతంగా వుండదు. ఏ క్షణంలో యెటు నుంచి ఏ రూపంతో లక్ష్మీనాథుడు తనను సంహరిస్తాడో అనే భయమే! దేవకీదేవికి నెలలు నిండుతున్న వేళ బ్రహ్మాది దేవతలు కారాగారంలో ప్రత్యక్షమై గర్భస్థుడై వున్న మహావిష్ణువును పరిపరి విధాల ప్రార్థించి దేవకిని అశ్వాసించి వెళ్ళారు.

నెలలు నిండాయి. క్రీ.పూ.3228 జులై 19 శ్రావణ బహుళ అష్టమీ తిథి, రోహిణీ నక్షత్రంలో అర్ధరాత్రి శ్రీమహావిష్ణువు ఆవిర్భవించాడు. ఆసమయంలో- పాడిరి గంధర్వులు, వర్షించిరి పూలవాన అమరగణాలు. ఆడిరి రంభాది అప్సరసలు. ఆనందనాట్యం చేశారు సిద్ధులు. హాయిగా విహరించారు చారణులు. పరమ సంతోషం పొందారు సజ్జనులు. సంకట హృదయులయ్యారు రాక్షసులు. తన కడుపు పంటను చూసి, సంతోషంతో దేవకీదేవి భగవంతున్ని వేడుకుంది.

విష్ణువును ప్రసవించిన దేవకీదేవి శరీరం మెరుపు తీగలాగ దేదీప్యమానంగా ప్రకాశించింది. ఆ పుట్టిన బిడ్డడు చిరునవ్వులు చిందిస్తూ సమస్త కళామయ మూర్తిగా ఉన్నాడు. ఆ సమయంలో పూర్ణిమనాడు పదహారు కళలతో నిండిన చంద్రుని ప్రసవించిన తూర్పు దిక్కులాగా దేవకీ దేవి ప్రకాశించింది.

ఇది ఇలా ఉండగా, అక్కడ వ్రేపల్లెలో నందుడు తనకు కొడుకు పుట్టాడని విని మహానందం పొందాడు. సమర్థులు వేదం తెలిసిన వారు అయిన బ్రాహ్మణులను పిలిపించాడు. తాను స్నానంచేసి శుచియై అలంకరించుకున్నాడు. ఆ బ్రాహ్మణులచేత స్వస్తివాచకాలు,

శుభాశీస్సులు, పుణ్యాహవచనాలు చేయించాడు. బాలునికి పుట్టినప్పుడు చేయవలసిన శుభకర్మలు చేయించాడు. పితృదేవతలకు తృప్తిగా పూజలు చేశాడు రెండులక్షల పాడి ఆవులను ఆభరణాలతో అలంకరించి, దూడలతో సహా బ్రాహ్మణులకు దానాలు చేశాడు. బంగారు చెంబులు, ఆభరణాలు, నూతన వస్త్రాలు సమర్పించాడు. పెద్దకొండలవంటి నువ్వులరాసులను కూడా బ్రాహ్మణులకు దానం చేశాడు.

'ఈ యాభీరకుమారుఁడు
శ్రీయుతుఁడై వీరవైరిజేతయునై దీ
ర్ఘాయుష్మంతుం డగు నని
పాయక దీవించి రపుడు బ్రాహ్మణజనముల్.'

ఆ బ్రాహ్మణులందరూ 'ఈ నందగోప కుమారుడు సమస్త సంపదలతో తులతూగుతూ, శత్రువిరులను జయించి, దీర్ఘాయుష్మంతుడు కాగలడు' అని దీవించారు.

'దుందుభులు మొరసె; గాయ
సందోహము పాడె; సూతసముదాయముతో
వందిజనులు కీర్తించిరి
క్రందుగ వీతెంచె భద్రకాహళరవముల్.'

ఆ వ్రేపల్లెలో దుందుభులు మ్రోగించారు. గాయకులు ఆనందంతో పాటలు పాడారు. సూతులు వందిజనులు స్తోత్రాలతో కీర్తించారు. రక్షణను, క్షేమాన్ని సూచించే బాకాల మ్రోతలు చెవుల కింపుగా వినిపించాయి.

'చప్పుడు సేయకుండు మని జంకెయొనర్చిన నల్గిపోవఁగా
నప్పుడు బార సాఁచి తనయర్మిలి విందులు వచ్చిరంచు న
వ్వొప్పఁగఁ జీరు తల్లి దెస కొత్తిలి కృష్ణుఁడు రంతు సేయుచు
న్నెప్పటి వచ్చి చ న్గడుచు నిం పొలయన్ మొలగంట మ్రోయఁగన్.'

తల్లి అల్లరి చేయవద్దని బెదిరిస్తే, కోపగించి దూరంగా వెళ్ళిపోతాడు. యశోద అది చూచి 'నా కన్నతండ్రి వచ్చేశాడు ఏడీ?' అంటూ చేతులు సాచి నవ్వుతూ పిలవగానే పరుగెత్తుకుంటూ తల్లి దగ్గరకు వచ్చి అల్లరిచేస్తూ ఎప్పటిలాగా దలుబాలు త్రాగుతాడు. అలా అల్లరిచేస్తూ అటూ ఇటూ పరుగెత్తుతూ ఉంటే మొలత్రాడుకు కట్టిన గంట ఘల్లు ఘల్లున మ్రోగుతుంది. ఆ అల్లరి ఎంతో అందంగా ఉంటుంది. ఆ కృష్ణుడు బాలకులందరిలోనూ చాల ఉత్తముడు. బాల్యక్రీడలు అతనికి లీలలేగాని నిజమైనవి కావు. అతడు దొంగలాగా రకరకాల అల్లరి పనులు చేస్తూ క్రీడిస్తూ ఉన్నాడు. నల్లనయ్య అల్లరి ఆటలు చూచి గోపికలకు ఓర్పు నశించి పోయింది. వారు యశోద దగ్గరకు వచ్చి ఈ విధంగా చెప్పుకున్నారు.

క. 'ఓ యమ్మ! నీ కుమారుఁడు
మాయిండ్లను బాలుఁబెరుఁగు మననీఁ డమ్మా!
పోయెద మెక్కడి కైనను
మాయన్నల సురభులాన మంజులవాణీ!'

ఇదిగో తల్లీ! నీ బిడ్డడు మా ఇండ్లలో పాలూ, పెరుగూ బ్రతకనివ్వడం లేదమ్మా! మా అన్న గారు నందప్రభువుల వారి ఆవుల మీద ఒట్టు. మమ్మల్ని మెత్తని మాటలతో సర్దిపుచ్చాలని చూస్తావేమో! ఇక ఈ వాడలో ఉండలేము. ఊరు విడిచి పోవలసినదేగాని మాకు మరోగతి లేదు.

శా. 'అమ్మా! మన్ను దినంగనేశిశువనో? యాఁ
కొంటినో? వెఱ్ఱినో?
నమ్మం జూడకు వీరిమాటలు మదిన్; న
నీన్నవు గొట్టంగ వీ
రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు; కాదేనిన్
మదీయాస్యగం
ధమ్మాఘ్రాణము సేసినా వచనముల్ దప్పైన
దండింపవే.'

'అమ్మా! మన్ను తినడానికి నేను పసిపాపనా? ఇప్పుడేకదా, నేను పాలుత్రాగి వెళ్ళాను, ఆకలి వేసిందను కోవడానికి? లేకపోతే నేనేమైనా వెర్రివాడననుకొన్నావా?

వీళ్ళమాటలు నమ్మబోకమ్మా! నీ చేత నన్ను తన్నించాలని వీళ్ళు ఈ ఎత్తు వేశారు. పోనీ, నామాట నమ్మకపోతే నా నోరు వాసన చూడు. నే చెప్పింది అబద్ధమైతే అప్పుడు దండించవచ్చు. ఈ విధంగా తల్లిని మెత్తని మాటలతో శాంతింప చేశాడు కృష్ణుడు. సర్వలోకాలకు ప్రభువైన ఆ లీలామానుష వేషధారి తల్లికి తన నోరు తెరచి చూపించాడు.

మ. 'కలయో! వైష్ణవమా యయో! యితర
సంకల్పార్థమొసత్యమో
తలఁవన్ నేరక యున్నదాననొ!
యశోదాదేవిఁగానో!పర
స్థలమో! బాలకుఁడెంతయీతని ముఖస్థంబై
యజాండంబు ప్ర
జ్వలవై యుండుట కేమిహేతువొ!
మహాశ్చర్యంబు చితింపఁగన్!.'

ఆమె విభ్రాంతురాలై ఇలా అనుకొన్నది. 'నేను కల గనలేదు గదా? లేకపోతే ఇది విష్ణువుయొక్క మాయ కాదు గదా? దీనిలో మరేదైనా అర్థముందా? లేకపోతే ఇదే సత్యమేమో? నా బుద్ధి పనిచేయడం లేదా? అసలు నేను యశోదనేనా? ఇది అసలు మా యిల్లేనా? లేకపోతే ఈ కుర్రవాడు ఎంత? వీని నోటిలో ఈ బ్రహ్మాండమంతా వెలుగులు చిమ్ముతూ ఉండడం ఎంతటి వింత? ఆలోచించి చూచిన కొద్దీ ఇదంతా ఎంతో ఆశ్చర్యంగా ఉన్నది.

'ఇంత చిన్న కుర్రవాడి నోటిలో, ఈ బ్రహ్మాండ మంతా ఎలా ఇమిడి ఉంటుంది? పసివానిలాగ కనిపిస్తూ ఉన్నాడు గాని ఇతడు సర్వాత్మకుడైన విష్ణువే అయి ఉంటాడు. ఇదే ముమ్మాటికీ నిజం!'.

**ముచికుందుడు :**

**శుకయోగి :**

మహారాజా! ఇక్ష్వాకు వంశీయుడైన మాంధాత పేరు విన్నావు కాదా! ఆయన కుమారుడే ముచికుందుడు. ఈయన దేవతలకు రాక్షసుల వల్ల నిరంతరం కలిగే బాధలను తొలగించడానికి దీక్షపూని, కొన్ని సంవత్సరాల పాటు రాక్షస సంహారమే తన కర్తవ్యంగా నడిచాడు. దేవతలకు రాక్షసబాధ తగ్గింది. అప్పుడు వారందరూ ఆయనను చేరి, నమస్కరించి: స్వామీ! మీ అనుగ్రహం వల్ల మేమందరం ఆనందంతో జీవించ గలుగుతున్నాం. లోక కల్యాణ కాంక్షతో మీరు యింత కాలం మీ సంసార విషయాలే చూడలేదు. మీ వంశీయులందరూ ఈ మధ్య కాలంలో దేహయాత్ర చాలించారు. అందుకు విచారించవలసిన పనిలేదు. ఏమంటే పుట్టిన ప్రాణికి చావు తప్పదు కాదా!

ఇప్పుడింక మా యందు అనుగ్రహించి మీకు కావలసిన వరం కోరుకోండి. మోక్షం దప్ప ఏదయినా మీకివ్వగలం, అన్నారు. అప్పుడు ముచికుందుడు: నాకు గాఢ నిద్ర యివ్వండి, అన్నాడు. వారు అంగీకరించి వెళ్ళారు. అది మొదలు ముచికుందుడు ఆ కోండ గుహలో నిద్రిస్తూనే వున్నాడు. కాలవశాన కాలయవనుడు ఆ గుహలో ప్రవేశించి భస్మమయ్యాడు. అప్పుడు ఎదురుగా వున్న వాసుదేవుని చూచి ముచికుందుడు చేతులు జోడించి: మహానుభావా! నీవెవరవు! శివుడవా! ప్రజాపతివా! చక్రధారివా! నాకు నీ సేవ చెయ్యాలని వుంది, అని అర్థించాడు. వాసుదేవుడు నవ్వురాజిల్లెడు మోముతో ఓ రాజనందనా! నేనెవరినని చెప్పను. ఇప్పుడు రాక్షస సంహారార్థం వాసుదేవ నామంతో వసుదేవ నందనుడుగా నా లీల నడుపుతున్నాను. ఆది నుంచీ నీవు నా భక్తుడవని ఎరుగుదును. అందుకే నిన్ను అనుగ్రహించడానికి యిలా వచ్చాను. ఏంకావాలో కోరుకో, అనగా ముచికుందుడు పరమ సంతోషంతో: పురుషోత్తమా! నీకిదే నా నమస్కారం. ఈ ప్రపంచంలో మానవులందరూ భార్యా బిడ్డలతో, సంపదలతో తులతూగాలనే మత్తులో పడి క్లేశానుభవిస్తారే కాని నీ నామస్మరణమే సర్వోత్కృష్ట ఫలదాయిని అని యెరుగురు కదా! ఆ వ్యామోహంలో చిక్కుకుని యేమేమో భోగాలు వాంఛిస్తూ ఆ వలయంలో కొట్టు మిట్టాడుతుంటారు.

నా అదృష్టవశాన నీ దర్శన భాగ్యం లభించింది. నాకే కోరికా లేదు. నీవే నాకు శరణు, అని తలవంచి నిల బడ్డాడు. వాసుదేవుడు: మహారాజా! నీ జన్మ ధన్య మయింది. ఒక్కమాట, ఎవరయినా కర్మఫలం అనుభ వించక తప్పదు కనుక, ఈ జన్మలో నువ్వు వినోదంగా వేటాడి జీవహింస చేసిన పాపం వుంది. తపస్సుతో ఆ పాపం ప్రక్షాళన చేసుకొని మరొక జన్మలో ఉత్తమ సంస్కారం పొంది నన్ను చేరుతావు. అనగా ముచి కుందుడు సంతోషించాడు. గుహ వెలుపలకు వచ్చి చూశాడు. మనుష్యులు, పశువులు, పక్షులు అన్నీ చిన్నిచిన్ని దేహాలతో కనిపించాయి. ఓహో! కలియుగం వస్తున్నది కాబోలు, అల్పప్రాణులు పుడుతున్నాయి. అని బదరికాశ్రమానికి పోయి తపోదీక్ష వహించాడు మహా మహుడు ముచికుందుడు.

ముచికుందుని అనుగ్రహించి వాసుదేవుడు తిరిగి వచ్చే సరికి జరాసంధుని సేన మధురా నగరాన్ని ముట్ట డించి వుంది. అది చూసి కృష్ణుడు బలరామ సమేతం భయపడిన వాని వలె పరుగు ప్రారంభించగా జరా సంధుడు వెంట తరుముతూ: ఓ పిరికి పందలారా! మీరెక్కడ దాగినా మిమ్ము సంహరించి తీరుతాను, అని సేనతో సాగుతున్నాడు. అన్నదమ్ములిద్దరూ తీవ్ర గమనంతో పోయి పోయి ప్రవ్రవణగిరి శిఖరం యెక్కి నిలబడ్డారు. వారెక్కడ దాగినదీ గ్రహించలేక జరాసంధుడు ఆ కొండ గుహలలో యెండు కట్టెలు గడ్డి దట్టించి నిప్ప పెట్టించాడు. అంతతో పర్వతం నిండా మంటలు బయలుదేరాయి. ఆ వేడికి పర్వతం మీద నివసించే సర్వ ప్రాణికోటి మండిపోయింది. అదే సమయంలో బలరామ కృష్ణులిద్దరూ శత్రువుల కంట బడకుండా కొండ చివర నుండి దూకి ద్వారకా నగరం చేరుకున్నారు. మంటలో వారిద్దరూ భస్మమయ్యారని సంతోషించి జరాసంధుడు తన నగరానికి వెళ్ళాడు.

**కుచేలుడు :**

కటిక దారిద్ర్యంతో బాధపడుతున్న భక్తుడు, స్నేహితుడు అయిన సుధాముడిని అనుగ్రహించడం కోసం అతడికి సర్వ సంపదలు బాసగి కృతార్థున్ని చేసిన ఆస్వామి మహాత్మ్యము, అనుగ్రహము మనకు కుచేలో పాఖ్యానంలో కనిపిస్తుంది. భగవంతుని అనుగ్రహం కోసం భక్తులు పడే పాట్లను, ఎప్పటికప్పుడు గమనిస్తూ అనుగ్రహిస్తూనే ఉంటాడని భాగవంతంలోని దశమ స్కంధంలోని కుచేలోపాఖ్యానం తెలుపుతున్నది. సుధాముడు శ్రీకృష్ణుని బాల్య స్నేహితుడు. సాందీప మహర్షుల వద్ద ఇద్దరూ కల్సి విద్యాభ్యాసం చేస్తారు. పెద్దవారైన తర్వాత సుధాముడికి కుటుంబ భారం మీద పడుతుంది. కడుపేదరికాన్ని అనుభవిస్తూ కుటుంబ భారం మోయలేక, భార్య ప్రోద్బలంతో, ద్వారకా నగరమునకు శ్రీకృష్ణుని దర్శించుటకు వెళతాడు. కృష్ణ పరమాత్మ తన చిన్ననాటి మిత్రుని ఆగమమునకు సంతోషించి ఉచిత సత్కారములు చేసి అతడు తెచ్చిన పిడికెడు అటుకులకే ఆనందించి అష్టైశ్వర్యములు ప్రసాదించి తన స్నేహభక్తి శీలతను చాటుకొంటాడు. ఆత్మీయులు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదరించి తగిన రీతిన సత్కరించుట మానవ ధర్మమని భగవంతుడు ఈ కథ ద్వారా ప్రబోధించాడు.

నా ఈ వ్యాసంలో ప్రస్తావించిన పాత్రలు, కథలు, సంఘటనలే కాకుండా భగవదనుగ్రహాన్ని చాటి చెప్పే అనేక అద్భుత లీలలు భాగవత పురాణంలో అనేకం గోచరిస్తాయి. కాని సమయాభావం, స్థలాభావం వల్ల వాటిని ఇక్కడ క్లుప్తంగా తెలియజేస్తున్నాను. బాల్యంలోనే కృష్ణ పరమాత్మ కాత్యాయనీ వ్రతం ఆచరించిన గోపికలను అనుగ్రహించిన విధానం, గోకులంలో గోవర్ధన గిరినెత్తి ఇంద్రుడి గర్వ భంగ మొనర్చి, గోపాలురను అనుగ్రహిం చిన విధానం, మాయా మోమితుడైన బ్రహ్మ దేవునకు జ్ఞానోపదేశము కలిగించుటకై తానే గోవుల, గోపకుల వేషములను ధరించి తన విశ్వరూపాన్ని చాటి బ్రహ్మ దేవుని అనుగ్రహించిన విధానం, కంసుడు మరణ భయంతో అనేక దుర్మార్గాలను కావించినను అతడిని

అనుగ్రహించిన విధానం, శిశుపాల దంత వక్రాదులు ద్వేషించి కూడా అనుగ్రహం పొందిన విధానం. భక్తిని ఆశ్రయించిన నారదాదులకు కలిగిన భగవదనుగ్రహ భాగ్యం, స్నేహంతో ధర్మరాజాదులకు భగవదనుగ్రహం లభించిన విధానం, భగవదనుగ్రహంతో ఉద్ధవాదులు భక్తిని ఆశ్రయించిన విధానం, ఇలా అనేక కథలు భగవదనుగ్రహంతో ఉన్నవి భాగవత పురాణంలో కనిపిస్తాయి.

సత్యభామ నరకాసురునితో యుద్ధం చేయుట

రణరంగంలో రాక్షసుల ఔద్ధత్యాన్ని అణచివేయడానికి సిద్ధమై వచ్చిన సత్యభామను చూచి యాదవశ్రేష్ఠుడైన మాధవుడు సరసంగా సంభాషించాడు.

'లేమా! దనుజుల గెలువఁగ
లేమా? నీ వేల కడఁగి లేచితి? విటు రా
లే మాను మాన వేని
లేమా విల్లందికొనుము లీలం గేల.'

భామా! రాక్షసులను గెలువలేనూ? నీ వెందుకు యుద్ధానికి సిద్ధపడ్డావు? ఇలారా! యుద్ధప్రయత్నం మాను. మానదలుచుకోకపోతే విలాసంగా ఇదుగో ఈ విల్లు అందుకో.

ఈ విధంగా పలికి శ్రీకృష్ణుడు దేవతలకు సంతోషాన్నీ, రాక్షసులకు సంతాపాన్నీ కలిగించుతూ, శత్రువుల గర్వాన్ని అణచివేసే ధనుస్సును సత్యభామ చేతికిచ్చాడు.

**రుక్మిణీ కల్యాణం :**

'నమ్మితి నా మనంబున సనాతనులైన యుమా మహేశులన్
మిముమఁ బురాణదంపతుల మేలు భజింతు గదమ్మ! మేటి పె
ద్దమ్మ దయాంబురాశివి గదమ్మ హరిం బతి సేయుమమ్మ నిన్
నమ్మినవారి కెన్నఁడును నాశము లేదు గదమ్మ యీశ్వరీ!.'

అప్పుడు రుక్మిణి భవానిని ఇలా ప్రార్థించింది. అమ్మా గౌరీ! శాశ్వతులూ ఆదిదంపతులూ అయిన పార్వతీ పరమేశ్వరులను మిమ్ము మదిలో నమ్ముకొని ఉన్నాను. భక్తితో కొలుస్తున్నాను. అమ్మలలో నీవు మేటివి. దయకు సముద్రమువంటి దానవు. వెన్నుని నాకు విభుని గావించు తల్లి! నిన్ను నమ్ముకొన్న వారికి ఎన్నటికినీ నష్టమనేది లేదు గదా!

ఇటువంటి పోతనగారి పద్యాలు పసిపాపల పాల బుగ్గల్లాగా మెత్తమెత్తగా హృదయానికి హత్తుకొంటాయి. వెన్నెల్లో ఆడుకొనే కన్నెపిల్లల్లాగా ఒయ్యారాలు వొలక బోస్తాయి. చెంగు చెంగున గంతులు వేసే బాలతురంగాల లాగా పరుగులు తీస్తాయి. మందార మకరంద మాధుర్యాలను చిందిస్తాయి. నిర్మల మందాకినీ వీచిక లలో పఠితల హృదయాలను ఓలలాడిస్తాయి. పోతనగారి ఊహలు పూలవానలు - పోతనగారి భావాలు తేనె సోనలు.

భాగవత కథలలోని పాత్రలు ఈ ప్రపంచంలో ఎలా నడుచుకుంటే లోకంలో సుఖము శాంతి వర్ధిల్లుతాయో తెలియజేసాయి. ప్రపంచంలో ధర్మాన్ని కాపాడేందుకు విష్ణుమూర్తి అనేకసార్లు ఈ భూమిమీద జన్మించాడు. సంస్కృతి పరిరక్షణ కోసం ప్రతి యుగంలో శ్రీహరి సమరభేరి మ్రోగించాడు. సనాతన సమాజ సంఘటికుడైన కృష్ణుడు ఎందరో దుర్మార్గులను అణచివేశాడు.

నాకు తగిన సమర్థత ఉంది అనుకుంటే అది ఆత్మ విశ్వాసం. సమర్థత ఉంది కనుక నేను ఏంచేసినా చెల్లు బాటు అవుతుందనుకుంటే అది అహంకారం. అహంకారం పెరగడానికి ఎవరికైనా ఇంద్రియాలే కారణాలు. అహం కారం యొక్క విజృంభణను నియంత్రించడమే పరమాత్మ దశావతారాలు కాలయవనుడు, శిశుపాల దంతవక్త్రులు, పౌండ్రక వాసుదేవుడు వంటి నీచుల అహంకారాన్ని అణచి భారతీయ సమాజాభ్యున్నతి కోసం కృషి చేసిన మహా నీయుడు శ్రీకృష్ణుడు.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలంగాణా కళారూపాల్లో సుద్దాల ఆట - పాట

- కందుల శకృష్ణ , పరిశోధక విద్యార్థి, సుద్దాల హనుమంతు సాహిత్యం.

ప్రజా ఉద్యమ పోరాటాలలో వాసికెక్కి, కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టినది తెలంగాణా రైతాంగ సాయుధపోరాటం. ప్రజలే నాయకులు, గాయకులు. ఈ పోరాటాన్ని ముందుకు నడిపించింది, దశా, దిశలను నిర్ణయించినవి 'ఆట-పాట'లే. ఈ ఆట (కళారూపాలు), పాట (పోరాట పాటలు)కు రథసారథులుగా సుద్దాల హనుమంతు, తిరునగరి రామాజనేయులు, సుంకర సత్యనారాయణ, థాశరది, వాసిరెడ్డిలను చెప్పుకోవచ్చు. వీరిలో విశిష్ట ప్రతిభ కనపర్చి ఆశువుగా ఆట, పాటలకు నిలువెత్తు రూపంగా నిలిచింది సుద్దాల హనుమంతు.

తెలంగాణ రైతాంగ పోరాటంలో సుద్దాల హనుమంతు ప్రజల్ని చైతన్యపరచడానికి ఎన్నుకున్న ప్రజా కళారూపాలు ప్రజాక్షేత్రంలో వాసికెక్కినవి.

1) పాములవాడివేషం
2) లత్కోరు సాహెబ్ (పిట్టలదొరవేషం)
3) దండగానం
4) రాజకీయ సాదువేషాలు
5) గొల్లసుద్దులు
6) యక్ష గానం

"దిగుదిగునాగన్న
దిగరాదిగరానాగన్నో
మూడు శిరసులవాడా
బోడినాగన్నో...
బుసకొట్టి దేశాన విషంగక్కేవూ
కనబడ్డజనులెల్లా కాటేసినావు
దేశమే నీ మీద ఈసుబూనింది
ప్రజలెల్లా నీ మీద పగబూనినారూ (దిగు)
పాములవాడి వేషం

పాలుపోసి పెంచిన పాము కాటువేసినట్టు ప్రజలు ఇచ్చిన అధికారం అనుభవిస్తూ ప్రజల్ని హింసించే నైజాం నవాబుపై విసరిన ఈటె ఈ పాట. 'పాములవాడి వేషం' ప్రదర్శిస్తూ ఊరూరా నైజాంనవాబు అతని తొత్తులు చేసే అకృత్యాలను వివరించేది ఈ పాట. నైజాంనవాబును మూడు శిరసులతో పోల్చాడు. అవి 1) ఆడంబరత 2) దోపిడివిధానం 3) అధికారం ఈ మూడింటిని దూరం చేయడమే ప్రజాలక్ష్యమని నినదించినాడు.

చెక్క తుపాకీ, నెత్తిమీదటోపి, కాకిచొక్క, కాకీపాంటు వేసుకొని, కుడికాలి పాంటు మోకాలివరకు మడిచి, భుజానికి జోలెవేసుకొని ప్రజలంతా చేరినచోట మాటలతో కోటలుగడుతూ, తన అసహనాన్ని, అసమానతల్ని ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించేవాడే పిట్టలదొర (లత్కోర్ సాహెబ్). ఒక్కో ఊరికో ఒక్కో ప్రత్యేకత చెపుతూ ప్రజల కష్టసుఖాల్ని తనమాటలతోనే అనునయిస్తూ, ప్రజా ద్రోహులను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ఉద్యమాన్ని సజీవంగా ఉంచిన కళారూపం పిట్టలదొరవేషం.

ప్రజలలో ఉద్యమాన్ని రగిలించి, యుద్ధక్షేత్రానికి నడిపించడానికి, ప్రజలు మీసంమెలివేసి, రణక్షేత్రానికి నడిపించే కళారూపం 'దండగానం' ఇది ఫకీరులపాట కంటే భిన్నంగా ఉంటుంది.

ఇద్దరు వ్యక్తులు కోయవేషంవేసి అమ్ములు ధరిస్తారు. నల్లబనీన్లు ఎర్రరంగులుంగీలు, నడుముకు తెల్లని పంచెలు, మోకాలి వరకు కొంగులు జీరాడేటట్లు కట్టుకొంటారు. కోరమీసాలతో మెడలో ఫకీరుపూసలు ధరించి, తలకు ఎర్రనిరిబ్బను ఒకటే వరుసకట్టి, కుడిముంజేతికి ఇత్తడి గాజులు వేసుకొని, రూలుకర్ర పొడవుగల దండని పట్టుకొని తాళం వేస్తూ చేతికున్న గాజులకు తగిలేటట్లు మోగిస్తారు. ఎడమచేత్తో ఎర్రరుమాలు కట్టుకొని మధ్య మధ్య మీసం మెలివేస్తూ ప్రజల్లో ఆవేశాన్ని రగిలించే కళారూపం దండగానం.

"ఓ భారతీయులారా మీరు బాగావినండీ
భారత కాంగ్రేసు రాజ్యమిదండీ
నేవాలుగాను వ్రాసితి నొక పూట వినండీ
అపార్థము చేయకుడి అంతరాత్మ నడుగడీ
నిష్పక్షపాత దృష్టితోడి నిజమెరుగండీ
వేషభాషలన్ నమ్మి మోసపోవలదండీ
యిలయే ప్రజాప్రభుత్వ మొచ్చెననుచు వినండీ
కలలు కన్నట్టీ ప్రజాకడగండ్లు గనండీ"

॥ఓ భారతీయులారా॥

సుమారుగా 200 సం॥రాలు పరిపాలించిన బ్రిటీషు ప్రభుత్వాన్నెదిరించి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కోసం ఎందరెందరో ప్రాణత్యాగాలు చేస్తే వచ్చిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను మళ్ళీ భూస్వాముల, పెత్తందార్ల 'చేతికి' అధికారమిచ్చిన కాంగ్రేసు పార్టీ ప్రజల్ని అనేకానేక కష్టాలకు గురిచేస్తుంది. వేషభాషలను నమ్మిమోసపోవద్దు. నిష్పక్ష పాత దృష్టితో ఓటు హక్కు వినియోగించుకొని ప్రజలు కలలు కనే స్వాతంత్ర్యం చేజిక్కించుకోవాలి. లేకుంటే ఇబ్బందుల పాలవుతామని వివరించింది ఈ కళారూపం.

సాధువేషదారియై తత్త్వం బోధిస్తూ ప్రజల్ని వంతలుగా మారి వీరబ్రహ్మంగారు చెప్పిన తత్త్వగతిలో సాగుతుంది ఈ కళారూపం రాజకీయ సాదువేషం.

శివగోవింద గోవింద
భజగోవింద గోవింద
"బూటకపుమాటతో ఓటుకాజేశారు
కోట్లాది ప్రజల నోట్లో మన్ను పోశారు
గొప్ప కోటీశ్వరుల కొమ్ముకాస్తున్నారు
దేశమీనాడు ఏ దిశకేగుచున్నదో
దేశభక్తులు కండ్లు దెరచి చూడాలండీ
దేశద్రోహులు పెట్టుబడిదారి పాలకులు
దేశమ్మునే అమ్మజూపేరయా" ॥శివగోవింద॥

ఎన్నికలు రాగానే అనేక వాగ్దానాలు చేసి, ఓట్లు వేయించుకొని పేదోడికీ పంగనామం పెట్టి, పెద్దోడికీ జై కొట్టిన ఘనత రాజకీయ నాయకులది. ఆ రాజకీయ నాయకులకు కర్రుకాల్చివాత పెట్టినట్లుగా ఓటుహక్కు వినియోగించుకునే దేశభక్తులారా, దేశాన్ని అమ్మే నాయకులని కాకుండా దేశాన్ని నమ్మే వారిని ఎన్నుకోండి. దేశాభివృద్ధికి పాటుపడండి అంటూ 'రాజకీయ సాధు వేషం' ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాడు సుద్దాల హనుమంతు.

తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో అతి ముఖ్య మైన ప్రజాకళారూపం గొల్ల సుద్దులు. ఒక కథకుడు, ఇద్దరు వంతలతో ప్రదర్శించే కళారూపం. కథకుడు చదువు కున్న వాడు ఏ రాజకీయ పార్టీ కార్యకర్తనో, నాయకుడై ఉంటాడు. ఎర్రని అంచుగల పంచె కట్టుకొని, మోకాళ్ళ వరకు మడిచి, భుజం మీద గొంగళి వేసుకొని, కాళ్ళకి గజ్జెలు కట్టుకొని, మీసాలు మెలివేస్తూ ప్రదర్శిస్తుంటాడు. వంతకు కథకునిలాగా పంచెకట్టు ఉంటుంది. నడుముకు బిల్లలమొలతాడు ఉంటుంది. రెండో కథకుడు ప్రేక్ష కుడిలో ఒకడిగా ఉంటాడు.

లింగన్న (కథకుడు) మల్లన్న (వంత) ఎల్లన్న (రెండో వంత) పాత్రలతో అలరిస్తారు.

రారో మల్లన్నా రైతు సంఘం ముందజేర
రారో మల్లన్న అంటూ కథకుడు అనగానే
రానురో లింగన్నా రైతు సంఘంజోలికి అంటాడు
వంత

**గోత్రాలు :**

గొఱ్ఱెలగోత్రాలు గొల్లోల్లకెరుక
గొల్లోల్ల గోత్రాలు గొఱ్ఱెలకెరుకో
వారివీరి గోత్రాలు తోడెళ్ళకెరుక
పటేండ్ల గోత్రాలు పటువార్లకెరుక
పటువార్ల గోత్రాలు పటెండ్లకెరుక
వారివీరి గోత్రాలు రెవిన్యూ యినస్పెక్టరుకెరుకో
జమిందారు గోత్రాలు జాగీర్దారుకెరుక
జాగీర్దార్ గోత్రాలు జమిందారుకెరుక

వారివీరిగోత్రాలు జనసంఘానికికెరుకో
నైజాం రాజుగోత్రాలు బూర్గులకెరక
బూర్గుల గోత్రాలు నైజాముకెరక
వారివీరిగోత్రాలు రావినారాయణరెడ్డికెరుకో.

- అంటూ కొనసాగే గొల్లసుద్దు కళారూపం ప్రతీ ఒక్కరి జీవితంలోని మంచిచెడులను గురించి ప్రస్థావించిందనే చెప్పొచ్చు. గొప్పె స్వభావం గొల్లవారికీ తెలుసు, గొల్లవారి గుణం గొప్పెకు తెలుసు. నాటి గ్రామీణ వ్యవస్థలో పట్వారీ విధానం ఉండేది. పటేండ్లుగా పిలవబడేవారు పేద ప్రజలకు అవసరాలకు డబ్బు, ధాన్యమిచ్చి, వారిపొలాలను స్వాధీనం చేసుకొనేవారు. అందుకే పటేండ్ల గోత్రాలు, పట్వారులకు, పట్వారీ గోత్రాలు, పటేండ్లకు, వీరిగోత్రాలు గిర్థావరీ (ఆర్.ఐ)లకు తెలుసని చెప్తుండు. జమిందార్, జాగీర్థార్‌ని నమర్థిస్తే, జాగీర్థార్ జమిందార్‌ని కాపాడుతాడు. వీరి నుండి ప్రజల్ని జనసంఘం, కమ్యూనిష్టు పార్టీ కాంగ్రేసు నుండి, నైజాం నుండి రక్షిస్తాయని ప్రజలకు భరోసా కల్పిస్తున్నాడు ఈ కళారూపంద్వారా.

## వీర తెలంగాణ యక్షగానం :

వీధినాటకం, వీధిభాగోతం అనే పేర్లు కూడా యక్షగానానికి ఉన్నాయి. ప్రజాజీవనానికీ దగ్గరగా ఉంటూ పల్లెసాహిత్యం, సంగీతం నృత్యం మొ॥న వాటితో ఇది కూడుకొని ఉంటుంది. ద్విపదలు, దరువులు, కందర్థాలు, వాద్యం మొ॥ అన్ని అవసరాలకు అనుగుణంగా వాడుతారు. సూత్రధారుడు ముఖ్యం, పాత్రలు వారికి వారే పరిచయం చేసుకుంటారు. ఇది కొంచెం తాళయుక్తంగా, నృత్యాభినయాలతో రంగప్రవేశం చేస్తారు పాత్రదారులు. వీధినాటకాన్ని సంస్కృతికరించి, ఒకప్రత్యేక ప్రదర్శనా రీతిని కూచిపూడి భాగవతులు ఏర్పాటు చేశారు. అందుకే వీధిభాగోతం అనే పేరు వచ్చింది.

సుద్దాల హనుమంతు 'వీరతెలంగాణ' యక్షగానం 1954 సం॥లో మొదలు పెట్టి కొంత భాగం రాసి వదిలివేశారు. దానిని పెద్దకుమారుడు అశోక్‌తేజ పూర్తిచేశారు. 1988వ సం॥లో ఈ యక్షగానంలో సూత్రధారుడు, అన్నపూర్ణ, మంజరి - శేతయ్య శేతుసింది, స్వామిరావు, రామిరెడ్డి, నారిగాడు మొ॥న పాత్రలు ఉన్నాయి.

"శ్రీలక్ష్మినిన్నెపుడు
సేవించువారము భరతమాత
పాలించవే మమ్ము భరతమాత"

- అంటూ మొదలుపెట్టిన యక్షగానం 'రామిరెడ్డి' దొర (రామపురం), కరణం పంతులయ్యల ఆకృత్యాలకు ఊరు ఎలా గగ్గోలు పెడుతుందో వివరించారు.

"రామాపురదొరవచ్చేను - రయమున భీతి
గ్రామమంతట హెచ్చేను
వెనుకముందర హరిజనులన్ ఉరికించుచు
తానుకచ్చరమెక్కినన్,
ఘనమైన జతమువ్వల్ / ఘల్లుఘల్లున మ్రోగ...
రైతులందరికి నేనే
రాజును వినరాఒరే
పాతగుడ్డిగవ్వకైనా
పనికిరారు నాయెదుట"

అంటూ రామిరెడ్డి ఊరిలో ప్రజలపై పెత్తనం కొనసాగిస్తుంటాడు. తనకు ఎదురుతిరిగినవారిని, తనమాట ధిక్కరించిన వారిని చంపుతుంటాడు తన కిరాయి మనుషుల ద్వారా. అటువంటి రామిరెడ్డి ఆటలు కట్టించడానికి రైతు సంఘాలు ఊరూరా ఏర్పటు చేసి భూస్వాముల, పెత్తందార్లను గుత్పల సంఘం ద్వారా బుద్ధి చెప్పినారు కమ్యూనిష్టు నాయకులు, ప్రజలు. ప్రతి ఊల్లో బాలసంఘం, లేవీ వ్యతిరేఖ సంఘం, గుత్పల సంఘం, సాయుధ పోరాట దళాలు ఏర్పాటు చేసే బాధ్యతను తనభుజాల కెత్తుకున్నారు సుద్దాల హనుమంతు.

కళ కళకోసం కాదు ప్రజల కోసం, బానిసవిముక్తి కోసం, హక్కుల రక్షణ కోసం, ప్రతీ పల్లెలో ఈ కళారూపాలను ప్రదర్శిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తూ, ప్రజానాలుకలపై పాటగా, కళారూపంగా నిలిచిపోయినాడు సుద్దాల హనుమంతు. ఆటకు, పాటకు చిరునామా సుద్దాల.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలంగాణ కథాసాహిత్యంలో యశోదారెడ్డి కథలు - మాండలిక వైవిధ్యం

- కిరణ్మయి

తెలంగాణ యాస భాషలకు పట్టం కట్టిన రచయిత్రి, కవయిత్రి పాకాల యశోదారెడ్డి, ఆమె రాసిన 'మా ఊరి ముచ్చట్లు' ఎందరినో ఆకట్టుకుంది. మా ఊరి ముచ్చట్లు కథా సంపుటిలో 1920-40 మధ్యకాలం నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రించారామె. ఆమె 'ఎచ్చమ్మ కథలు' పేరుతో కథా సంపుటిని 1999లో వెలువరించారు. ఈ కథా సంపుటిలోని కథలు 1950-70 మధ్యకాలం నాటి తెలంగాణ సంస్కృతి ప్రతీకలుగా నిలిచాయి. 'ధర్మ శాల' కథా సంపుటిని 2000 సంవత్సరంలో వెలువరిం చారు. ఈ సంపుటిలో 1980-90 మధ్యకాలం నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులను చూపించారు. ఆమె దాదాపు వంద కథలు రాశారు. ఈ కథలలో తెలం గాణ భాషను, యాసను, సంస్కృతిని, తెలంగాణ సామా జిక జీవితాలను చూపించారు. ఆమె రాసిన చాలా కథల్లో పాలమూరు జిల్లా మాండలికాన్ని ఉపయోగించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పాకాల యశోదారెడ్డి ఆగస్టు 8, 1929న పాలమూరు జిల్లా (నేటి నాగర్ కర్నూలు జిల్లా) బిజినేపల్లి గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగు, సంస్కృ తాలలో ఎం.ఏ. డిగ్రీలు పొందారు. ఆమె 1955లో లెక్చ రర్‌గా వృత్తిలోకి ప్రవేశించి ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేశారు. యశోదారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ''తెలుగులో హరివంశాలు'' అనే అంశంపై పరిశోధనచేసి పి.హెచ్.డి. పొందారు. 1990-93 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులుగా సేవలందించారు. ఆమె చేసిన సాహిత్య కృషిని గుర్తించి ఆగ్రా విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌లో సత్కరించింది. భాగవత సుధ, నారదీయం వంటి రచనలు ఆమె కీర్తిని రెండింతలు చేశాయి. ఆమె భర్త పాకాల తిరుమలరెడ్డి చిత్రకళా రంగంలో పేరుగాంచారు. యశోదారెడ్డి పి.హెచ్.డి పూర్తయిన తరువాత అలీఘర్ విశ్వవిద్యాలయం నుంచి డి.లిట్ అందుకున్నారు. తెలుగు, సంస్కృతం, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతోపాటు జర్మన్ భాషలో డిప్లమా పొందారు. యశోదారెడ్డి కథలతో పాటు ఎన్నో వ్యాసాలు రాశారు. అలాగే ఉగాదికి ఉయ్యాల, భావిక వంటి వచన కవితా సంపుటాలను వెలువరించి ప్రతిభ చాటుకున్నారు. ఆమె నిత్య అధ్యయనశీలిగా ప్రాచీన, ఆధునిక సాహిత్యా లను నిశితంగా పరిశీలనా దృష్టితో అధ్యయనం చేశారు. ఆమె కొంతకాలం కల్పనాశ్రీ పేరుతో రచనలు చేశారు. ఆమెపై ఆమె గురువు ఆచార్య దివాకర్ల వేంకటావధాని ప్రభావముంది. ఆమె సాహిత్య విమర్శలో నిక్కచ్చితనంగా వ్యవహరించేవారు. ఆమె రచనలలో తెలంగాణ పలుకు బళ్ళు, సామెతలు ఉపయోగించేవారు.

"ఆమె పరిశోధనగావించిన "తెలుగులో హరివంశాలు" వంటిది మరొకటి లేదు. ఈ గ్రంథం ఉత్తమ పరిశోధనా గ్రంథంగా పండితులచే ప్రశలందుకుంది. "మా ఊరి ముచ్చట్లు" పేరుతో వెలువరించిన కథా సంపుటిలోని కథలన్నీ దక్కన్ రేడియోలోను, ఆల్ ఇండియా రేడియో లోను ప్రసారమయ్యాయి. ఆమె కథను ప్రారంభించే తీరు, కథను నడిపించే తీరు ముగింపు అన్నీ ఆకట్టుకునే విధంగా ఉంటాయి. 'గంగిరేగి చెట్టు' అనే కథను ఇలా ప్రారం భిస్తారు యశోదారెడ్డి."

"ఎచ్చమ్మ నుదుటిన దేవుడు రాత సరిగ్గా రాయలేదని అందరూ అనుకునే వారు. ఆపిల్ల పుట్టడమే పాడు నక్షత్రంలో పుట్టింది. పుట్టాక తల్లిని కబలించింది. తండ్రి కాశిరెడ్డికి అందుకనే కూతురంటే రోత, భయం, అసహ్యం. కాని తన కడుపునేగా పుట్టింది, అందుకనే బావిలో

పడేయలేక పాలమూరులో తెలిసిన వాళ్లు పెంచుకుంటా మంటే ఇచ్చాడు. ఇంకో పెళ్ళి చేసుకున్నాడు. బిజినేపల్లిలో పెత్తనం చెలాయిస్తూ ఉన్నాడు. ఇలా ప్రారంభించి కథను నడిపిస్తారు. ప్రతి సంక్రాంతికి కాశిరెడ్డి చెల్లెలు ముత్యాలమ్మ తన కొడుకు రఘునాథరెడ్డిని తీసుకొని వచ్చి నెలరోజులు అన్న ఇంట్లోనే ఉండిపోతుంది. వచ్చిన ప్రతిసారి 'అన్నా మనది రక్తసంబంధం. ఈ సంబంధం కొనసాగాలె. నీ బిడ్డల్లో ఒక దాన్ని నా కొడుక్కు యివ్వు అంటుంది.

ఎచ్చమ్మకు తొమ్మిదేళ్ళు వచ్చేసరికి తండ్రి నోట్లోంచి ఊడిపడినట్లు తయారైంది. ఈసారి వచ్చినప్పుడు ఏమనుకుందో ఏమో పిల్ల తండ్రి దగ్గరకు వెళ్ళి భుజాలు పట్టుకొని ఊపుతూ 'నాయనా'... అని ప్రేమగా పిలిచింది. అంతే తండ్రి మనసు నీరయింది. నింక నిన్ను వదిలి ఉండనమ్మా ఎచ్చాలు అని వెంట తెచ్చుకున్నాడు. చెల్లెలు కొడుక్కి ఎచ్చమ్మనిస్తే బాగుంటుందనుకున్నాడు. చెల్లెలు ఈ నిర్ణయానికి మొదట కలవరపడింది. పాడు నక్షత్రంలో పుట్టిన పిల్లను నా కొడుక్కి ఇచ్చి చేస్తాడంటున్నాడేంది కాశి రెడ్డన్న అనుకుంది మనసులో. కాని అన్న అధికారంతో, డబ్బు, హోదాతో తనకు పని. పిల్లతో ఏం పని అని సర్ది చెప్పుకుంది. ఎచ్చమ్మ పాలమూరులో ఇంగ్లీషు చదువుకుంది. ఎచ్చా నాకు అంగ్రేజీ నేర్పవే అని బావ అడుగుతాడు. మొదట కొడుకు ఇంగ్లీషు నేర్చుకుంటుంటే నంబరవడింది ముత్యాలమ్మ. అంతలోనే అనుమానమొచ్చింది. వేలడంత లేదు పోరి అని కలవరపడింది. అన్నా ! నీకు, నీ సంబంధానికి దండం. నీ సంబంధం మాకొద్దు అంటూ కొడుకును తీసుకొని వెళ్ళిపోయింది ముత్యాలమ్మ. కాశిరెడ్డి మనసు విరిగిపోయింది. దీంతో ఎచ్చమ్మను మళ్ళీ పాలమూరు పంపడానికి నిర్ణయించుకుంటాడు. ఈ సంబంధం వద్దు ఎచ్చాల్ని మళ్ళీ పాలమూరు పంపించెయ్యి అని భార్యకు చెప్పి కాశిరెడ్డి బయటకు పోతాడు. అలాగని నిర్ణయం అయిపోయింది. అయితే 'ఆ ఒక్క నిర్ణయంతో ఆ పిల్ల భవిష్యత్తులో శుభోదయం' అంటూ కథను ముగిస్తారు యశోదారెడ్డి. ఇలా ఒక పద్ధతి ప్రకారం కథను నడపడంలో ప్రతిభ చూపించారామె.

తెలంగాణ కథా సాహిత్యంలో బండారు అచ్చమాంబ, సురవరం, వట్టికోట, బాస్కరభట్ల, నెల్లూరు కేశవస్వామి, బూర్గుల రంగనాధరావు, నందగిరి ఇందిరాదేవి, ఇల్లెందుల సరస్వతి, సురమౌళి, జి.రాములు, గూడురు సీతారాం ఇలా ఎందరో కథానిక రచనల్లో విశిష్టతను గడించారు. వీరిలో పాకాల యశోదారెడ్డి తన కథా సాహిత్యంతో పుట్టిన నేల రుణం తీసుకున్నారు. వీరి కథానికల్లో తెలంగాణ మాండలిక భాష అన్నిటా కన్పిస్తుంది.

యశోదారెడ్డి కథారచన 1950 దశకంలో ఆరంభమై 1956 తర్వాత 1960,70 దశకాల్లోనే ఎక్కువగా సాగిందని చెప్పాలి. ఆమె మొదట కథల సంపుటి "మా ఊరి ముచ్చట్లు" 1973లో అచ్చయింది. ఆ తర్వాత ఆమె 1999లో "ధర్మశాల", 2000లో "ఎచ్చమ్మ కతలు" అచ్చు అయ్యాయి. పబ్లిషర్లు ఎక్కువగా మార్కెట్టున్న నవలలను అచ్చు వేసినట్లుగా కథలను వేయటానికి ముందుకు రాలేదు. ఆమె సొంతంగానే కథలను అచ్చు వేసుకోవలసి వచ్చింది. కాబట్టి ఆమె కథలు తెలంగాణా కథకులందరి కథల్లాగానే ఆలస్యంగానే పుస్తక రూపంలో వచ్చాయి. కాని రేడియోలో చదవటం చేత, ఆంధ్రప్రభ, జ్యోతి, స్వాతి, ప్రజాతంత్ర వంటి పత్రికల్లో ఆమె కథలు అంతకుముందే అచ్చు కావటం చేత 1960ల నాటికి ఆమె కథా రచయిత్రిగా పేరు సంపాదించుకుంది. "మా ఊరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కతలు"లోని కథల్లో కథనం సంభాషణలు అంతా మాండలికంలో వున్నాయి. "ధర్మశాల" కథలు ప్రామాణిక భాషలో వున్నాయి. ఆమె "విచ్చిన తామరలు" మాండలికంలో వ్రాయలేదు, ఆ కథలో మాండలికం వాసనలు లేవు. కాని 1956 నుంచి ఆమె కథలను ఆద్యంతం అచ్చమైన తెలంగాణ మాండలికం లోనే వ్రాసారు.

యశోదారెడ్డి రచించిన కథల్లో వస్తువు ఇతివృత్తం కన్నా కథనం పాఠకుల్ని ఎక్కువ ఆకర్షిస్తుంది. కథలో ఒకొకసారి వస్తువుకు ప్రాధాన్యం లేదన్నట్లనిపిస్తుంది. కథలో వస్తువు వున్నా సన్నివేశాలు, సంఘటనలు తక్కువగా వుంటాయి. కథనం, వర్ణనలు ఎక్కువగా వుంటాయి. పాత్రల మనోగత భావాల వర్ణనలు స్వగతాలు చాలా దీర్ఘంగా వుంటాయి. కథల్లో కథనం ఎక్కువగా రచయిత్రి చెప్పటమే అంటే సర్వసాక్షి కథనమే ఎక్కువగా వున్నా "ముమ్మైకత" వంటి కొన్ని కథల్లో పాత్రల ఆలోచనల స్వగతం రూపంగా, కథనం సాగించటం కనిపిస్తుంది. "కోడలమ్మ ఎతలు" కథలో ఇంట్లో కోడలికి స్వాతంత్ర్యం స్వేచ్ఛ తనదైన వ్యక్తిత్వం తనదైన ఆలోచనలు వుండవు. ఏది చేసినా ఇంట్లోవాళ్ళు తప్ప పడ్తారు. ఈ కథ కోడలమ్మ ఆలోచనలు స్వగతం రూపంగా కూసుంటె నడిచింది.

కోడలు తన పరిస్థితిని గురించి ఇట్లా అనుకుంటుంది. తప్పులేస్తే తప్పు అయ్యో! దేవుడా! కూసున్కం లేస్కం అట్లవెట్టి నానెత్తి నేను దువ్వుకున్నా తప్పే! దువ్వుకోకుంటే అంత కన్న తప్పు. తుమ్మిన తప్పే దగ్గిన తప్పే!" కోడలు పడే కష్టాలను రచయిత్రి చాలా సహజంగా వాస్తవికంగా చిత్రించారు. "ముమ్మైకత"తో అమ్మణి పాత్ర కథ చెప్పినట్లుగా పాత్ర దృష్టి కోణంతో ఉత్తమ పురుషలో కథనం నడిచింది.

సర్వసాక్షి కథనంలో మధ్య మధ్య పాత్రల మనస్సులో సాగే ఆలోచనల రూపంగా కథనం నడిపిన సందర్భాలు ఎక్కువగా వున్నాయి. ఉదాహరణకు "మ్యానరికం" కథలో మొదటి రెండు పేజీలు కమలమ్మ పాత్ర ఆలోచనలు, స్వగతం రూపంగా కథ సాగుతుంది. తర్వాత సర్వసాక్షి కథనం కనిపిస్తుంది. పాత్రలకు పేర్లు పెట్టేటప్పుడు కూడా తెలంగాణలో వుండే పేర్లను లేదా తెలంగాణ ఉచ్చారణలో వుండే పేర్లను యశోదారెడ్డి తీసుకున్నారు. కమలమ్మ అనుకుకుండా 'కముులమ్మ' అనటం, 'రాధమ్మ' అనకుండా 'రాదమ్మ' అనటం, 'చెన్నబసప్ప' అనకుండా 'శెన్నబసప్ప' అనటం 'శివమ్మ బదులుగా 'శివ్వమ్మ' అనటం అట్లా కథలో వాతావరణాన్ని సృష్టించటానికి ఆమె తెలంగాణ ప్రాంతపు ఉచ్చారణలతో వున్న పేర్లనే వాడారు.

రచయిత తన అనుభవాలు నిశిత దృష్టితో చూసిన విషయాలను "మెదడులో వో మూల స్థిరనివాసాన్ని ఏర్పరచుకుంటాయి. ఆ అనుభవసారమే రచయితకు నిగూఢ నిధిలా ఉపకరిస్తుంది" అని ఆమె గుర్తించారు. అందుకేనేమో యశోదారెడ్డి చాలా కథల్లో ఆమె చిన్ననాటి పల్లెటూళ్ళు, అక్కడి మనుసులు, పేర్లు, అప్పటి జీవితం సంస్కృతి ప్రతిబింబించి కనిపిస్తాయి.

యశోదారెడ్డి రచనారంభ కాలంలో వ్రాసిన "నాగి, ముమ్మైకత, మా పంతులు" కథల్లో ఆమె బాల్య జీవితం బాల్యానుభవాలు ప్రతిబింబించాయి. నాగి పేదరికం, ఆకలితో దొంగగా మారుతుంది. అల్లరి చిల్లరగా తిరుగుతుంది. పట్నంలో చదువుకొని చాలించుకొని వచ్చిన రాంరెడ్డి నాగిని చూసి బాధపడ్తాడు. ఆ పిల్లను చేరదీసి "పొట్టనిండ అన్నం బెడ్త, పై నిండ బట్టలిస్త ఆ దొంగతనం గింగతనం మాని పనిజేస్తవ?" అని అడుగుతాడు .నాగి బువ్వబట్ట దొరికింతర్వాత బుద్ధిమంతురాలవుతుంది. మనిషి మీద పరిసరాల ప్రభావం వుంటుందని నిరూపించే కథ ఇది. "ముమ్మైకత" ఒక చిన్న పిల్ల తన చిన్ననాడు ఎత్తుకొని ఆడించిన అమరుసింగును చూసి గుర్తుపట్టక వాడు తనను కాలే నూనెలో వేసి "ముమ్మై" అంటే "మోమ్" మైనం చేసేవాడని భయపడుతుంది. తర్వాత అమరసింగు ఇంటికి వచ్చి తనను పరిచయం చేసుకోవటంతో ఆ పిల్ల భయం వదులుతుంది. సామాన్యంగా చిన్న పిల్లల్లో ఇటువంటి ఎత్తుకుపోతారని, జోలెలో వేసుకొని పోతారని, కుక్క పిల్లలుగా జేసుకొని వెంట తీసుకుపోతారని భయాలు చోటుచేసుకుంటాయి. అట్లా భయపడే ఒక చిన్నపిల్ల వృత్తాంతాన్ని యశోదారెడ్డి ఈ "ముమ్మైకత"లో చెప్పారు. అది ఆమె చిన్ననాటి స్వానుభవం స్వానుభూతుల నుంచి వచ్చిన వృత్తాంతమేమో! "మా పంతులు" కథలో ఒక చిన్న బడి పంతులు గురించి

బడిలో రోజూ జరిగే విషయాల గురించి యశోదారెడ్డి కండ్లకు కట్టేటట్లుగా వర్ణించింది. నిజాం కాలంలో తెలుగుబడులు- అంటే తెలుగు నేర్పే బడులు తక్కువ. నిజాం పాలన పోయి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత న్యూక్లియస్ను అప్‌గ్రేడు చేసి ఊరిమనిషి టీచరుగా పనికిరాడని తెలుగురాదని తెలుగుబాగా వచ్చినోడు కాదని ఏరవతలోడిని టీచరుగా నియమిస్తారు. అమాయకులైన పిల్లలు ''పంతులూ! అనుకుంటూ కడ్పుదాటి ఎంట ఉర్కటంతోటి రచయిత్రి కథను ముగించింది. ఈ కథలో 1930, 40ల్లో ఊరిబడులు వీధి బడులు ఎట్లా వుండేయి, తెలుగు పాఠాలే మేమి చెప్పేవాళ్ళ చాలా విషయాలను తెల్పారు రచయిత్రి.

''మ్యానరికం'' కథలో తల్లి తన కొడుక్కు అన్న కూతురును చేసుకోవాలని కోరుకొని అన్న ఇంటికి కొడుకును తీసుకొనిపోతుంది. ఆమె అన్నకు తన కోరిక చెపుతున్నప్పుడే మేనకోడలు తన కొడుకు తల మీదున్న తిరుపతి వేంకటేశ్వరుని మొక్కయిన పొడువైన వెంట్రుకలను కత్తిరించడం చూసి అలిగి నీ కూతురు సంబంధం ఒద్దని వెళ్ళిపోతుంది. ఇదే ఇతివృత్తం ''గంగిరేగిచెట్టు'' కథలో వుంది. ఆ కథలో మేనగోడలు ''ఎచ్చమ్మ'', ''ఎచ్చమ్మ'' అంటే ఏశమ్మ, యశోదయే. అంటె చిన్ననాటి యశోదారెడ్డియే. ఎచ్చమ్మ గంగిరేగి చెట్టు మీదికి వంగిన బావ వీపు మీద కాలు పెట్టి ఎక్కి దిగుతుంది. ఈ దృశ్యం చూపిన ఎచ్చమ్మ మేనత్త ఈ పిల్ల ముందు ముందు తన కొడుకు మీద పెత్తనం చలాయిస్తుందని అటు వంటిది తనకు కోడలుగా పనికిరాదని కోపంతో వెళ్ళి పోతుంది. రెండు కథల ఇతివృత్తం ఒక్కటే అయినా రెండు కథలను పూర్తిగా వేరు వేరు భాషతో యాసతో పాత్రలతో సంభాషణలతో వాతావరణంతో శిల్పంతో నడపటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఈ రెండు కథల్లో పాటించిన యశోదారెడ్డి కథా నిర్వహణ నైపుణ్యాన్ని మెచ్చుకోకుండా ఉండలేము!

''పీర్ల పండుగ'' కథలో హిందువులు కూడా భక్తి నిష్ఠలతో పీర్లను ఎత్తుకుంటారు. మత వైషమ్యం లేకుండా ఒకే మతస్తులుగా మెదులుతుంటారు అనే ఇతివృత్త ముంది. ''జతగాళ్ళు'' కూడా హిందూ ముస్లింల సఖ్యతను చెప్పే కథనే. సీతక్క రాదమ్మ స్నేహితులు. సీతక్క కొడుక్కు మొగుళ్ళ రోగం వస్తే తురక ఫకీరును ఆశ్రయిస్తుంది. కొడుక్కు నయం కావటంతో ఆమె ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో దర్గాకు పోతుంటుంది. తురక మతాన్ని సీతక్క విశ్వసించటం రాదమ్మకు ఇష్టముండదు. ఇద్దరి స్నేహం బీటలు వారుతుంది. ఒకరోజు రాదమ్మ కొడుకు గోపాల్ తన తురక దోస్తు రహీంను వెంట దీసుకొని ఇంటికి సెలవుల్లో వస్తాడు. రహీం సత్ప్రవర్తన చూసి తన కొడుకు అతనితో వున్న స్నేహానంబంధం చూసి రాదమ్మ హృదయం పశ్చాత్తాపానికి గురవుతుంది. సీతక్కను అనరాని మాటలంటి. ''ఇంత కుంపటి నాతండ్రి నా ఇంట్లో వెడ్తడని నాకు దెల్వకపాయె. గిట్లని ఎర్క ఉంటే కులం తలం ఈడూ జోడూ మాటమన్నిక గలిసిన పిల్ల సీతక్క బిడ్డను వొద్దనకపోదును గదా!'' అనుకొని మళ్ళీ సీతక్కతో స్నేహం కడ్తుంది. ఆమె కూతురును తన కొడుక్కు చేసుకోవటానికి ఒప్పుకుంటుంది.

''జోగుళయ్య'' కథ ఒక శైవ కుటుంబానికి చెందింది. జంగం శెన్నబసప్ప పెద్ద కొడుకు నాగప్పకు బంగు అలవాటు వుంటుంది. దాంతో అతడు ఒకసారి పోయి పోయి సాధువుల్లో కలిసిపోయి నాగయోగి అవుతాడు. మఠంల ఒక్కరోజు పెద్ద యోగిని తనకు సన్యాసం ఇప్పించమని అడుగుతాడు. అప్పుడు పెద్ద యోగి ''నీవు నీ ఇంటికి పోయి వారం రోజులు గడిపిరా. వచ్చినంక ఆలోచిస్తామని'' అంటాడు. నాగయోగి ఇంటికిపోయి తల్లిదండ్రులను భార్యను చూసి మళ్ళా కుటుంబమోమంలో పడిపోతాడు.

''ఎంకన్న'' కథ ఒక విచిత్రమైన కథ. సీతక్క అనే ఆవు మందలో వున్నా ఏ కోడెను దగ్గరికి రానీయదు. కడ్డ లేదు. ఈ ఊరి ఎంకట్రాంరెడ్డి ఒక కోడెల జతను కొనుక్కొస్తాడు. ఒక కోడెను నాగిరెడ్డి అడిగితే

అతనికిచ్చేస్తాడు. మిగిలిన కోడె ఎంకన్న. ఎంకన్నను చూసి సీతమ్మ సీతమ్మను చూసి ఎంకన్న ఇష్టపడత్తారు. సీతమ్మ లక్ష్మిని కంటుంది. ఈ కథలో యశోదారెడ్డి సీతమ్మ ఎంకన్నల పశువుల ప్రేమను ఒక స్త్రీ పురుషుల మధ్య వుండే ప్రేమగా వర్ణించి రక్తి కట్టించారు.

"మురారి" కథలో ఒక సాధువు ఒక ఊరికి వచ్చి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఊరిని అభివృద్ధి చేస్తాడు. ఏ ప్రలోభాలకు లొంగడు. కథ చివర రచయిత్రి ఆ సాధువు ఆ ఊరి పెద్ద రామచెంద్రయ్య. అతని చెల్లెలు శాంతమ్మ. ఆమె పట్నంలో చదువుతున్నప్పుడు ఆమెను మురారి ప్రేమిస్తాడు. కాని శాంత సన్నిపాత జ్వరం వచ్చి చనిపోతుంది. ఆమె మీది ప్రేమతో ఆమె మరణం తరువాత మురారి విరాగియై ఆమె పుట్టిన ఊరికి వచ్చి సమాజసేవ చేస్తున్నాడనీ కథ చివర తెలుస్తుంది. వస్తువులో విశేసం లేకున్నా సాధువుగా మురారి చేసిన మంచి పనులను, సాధువును చూసి ఆ ఊరి కన్యలు ప్రేమలో పడిన తీరును రచయిత్రి చక్కని శైలిలో వర్ణించారు.

**మాండలిక పదాలు :**

యశోదారెడ్డి అప్రయత్నంగానే ఎన్నో తెలంగాణాలో ప్రజల నోళ్ళల్లో ఆడే అచ్చమైన తెలుగు నుడికారాలను పలుకుబడులను తన కథల్లో వాడారు- ఆ సారిసెకే పోతుండ, మిటికెళ్ళన్ని ఇరుస్త, ఆకు మరుగు పిందోలె, ఊరిచ్చి ఊరిచ్చి చెప్తున్న, కావలిచ్చుకొని, మీకంత కష్టమైనా దుర్ల, నాకొడ్కు మీ కండ్లకానంది మీ ఇంట్ల నేనెందుకు, ముద్దిచ్చుకున్నది, మళ్ళా కాపిరం జేస్తవని నాకోర్కె, సామాను పెట్టుకొనికె తనబ్బీలుండేవి, ఏగిర్తవడ లేదు, వొణ్కలేదు. గేరొచ్చి బాటల సుట్కపడేవు, కట్టున కదిలింది (గుంపుగా నడిచింది), నా సాతాగ జూసిన, ఎవరి ఎచ్చులు వాళ్ళవి, సెరిసగం రాత్రి దాంక, తెల్లారెట్యాళ్ళకు, పోయెస్త పదిలం ఇల్లు, కంట్ల కనుపాపను దీసినట్లు, మిర్రెక్కి కూసున్నది, తన రక్త సమందం మీద గుంజదా, నెయ్యి గారంగ గార్వంగ పెంచె మరి, బూమికి మొగులుకు అంటకుండ యాళ్ళాడ్తలేమంట, కాపిరం కంపల వడ్డది, మిర్గం బూనకముందె లగ్గం గావాలె, పారజూసింది, మనమెవ్వరం ముడేసేటందుకు ఇడ్సెటం దుకు, సిగ్గూ శరము పురాగ సిట్టెడు గుగ్గిళ్ళ కమ్మినట్లు సాండవు, ఏడిసిన కన్ను దుడ్సినట్లు, మన ఎల్తోటి మన కండ్లు వొడిసే కాలం, ముదురుకొని గంగెద్దోలె నెత్తి ఊపింది వంటి ఎన్నో తెలంగాణ నుడికారాలను యశోదా రెడ్డి తన కథనశైలిలో పాత్రల సంభాషణల్లో వాడారు.

తెలంగాణాకే పరిమితమై తెలుగులో "శిలాజాలు" "ఫాసిల్"గా నిలిచపోయిన అచ్చమైన తెలుగు పదాలను యశోదారెడ్డి తమ కథల్లో అడుగడుగునా ప్రయోగించారు. ఆపతి, తిప్పలు, కులం తలం (కులం హెూదా), కడ్పుమ సిలి, నెత్తురుకండ (రక్త సంబంధంగల) ఎన్క కట్టువడ్తరు, ఆరివారం (ప్రేమ), జోలి, బింకి (లొట్టి), అంగీ, గునియుట, ముర్క సూసుడు, పొంటి, యాడివి, యాడ, కుండేరు, శమ్ల (తలపాగ), తండ్లాడు (బాధపడు) కుత్కె, గదుమ, దొర్కిచ్చుకొని, పాటిచ్చిచూ,ఇ తనబ్బి, యారాలు, ఒక్కపారె, నీల్గుడు (గర్వం), కాపాయం (పొదుపు), మైదులోడు (మత్తుచల్లి ఎత్తుకపోయేవాడు), పెబ్బ (పెద్ద), గాసీం, రివాజు, పొర, లొల్లి, తస్తరి (పళ్ళెం) ఎక్కటేసింది, సారికె, గొల్క (చెవులకు ముక్కుకు వేలాడే లోలకు), వాలాయించి, ఏలంతపోరి, యాజ్జేస్త, కాకరొడ్లు, (బాస్మతి), వైనాలు, బుగులు, వయి (పుస్తకం), యాట, కీస, నాదాని (తలవంపు), అరుసుకొనుడు బర్కి (దుస్సి), దూప, గిర్క, బర్తి (బరువు), ఉర్కినం, తోల్కరమ్మని, బర్రు, మెత్త, తీరుమాణం (తీరికగా) దీరాలు (సాధింపులు), తేరువాటుగ, ఎచ్చులు, మిడికి, (బాధపడి0, రంతు-వంటి ఎన్నో తెలంగాణాలో ప్రజల నోళ్ళల్లో ఆడే తెలుగు పదాలను యశోదారెడ్డి కథల్లో వాడారు. యశోదారెడ్డి పుట్టిన పాలమూరు జిల్లా బిజినేపల్లి గ్రామం ప్రాంతంలో వుండే యాసతో కూడిన పదాలను నుడికారాలను ఆమె చాలా చోట్ల కథల్లో ప్రయోగించారు. ల్యాక (లెక్క)

ఆడివిల్ల, కాపిరం, సాళ్లె, ఇంగ, యాది (ఏది), ఎతకత (మంచిచెడ్డ), ఇనవస్తి, నోట్ల్య దుసిపడ్డట్లు, న్యాల సెనక్కాయ, ఇంకా ప్రాణవార్తికం (ప్రేమ), తుర్తుల (తురంత్=తొందరగా) తిర్కం (తిరగటం), వొస్తుండరు, కదుల్కం మెదుల్కం చేయకున్కి మొదలైన ఎన్నో పాలమూరు యాసతో కూడిన పదాలు యశోదారెడ్డి కథల్లో చోటు చేసుకున్నాయి.

యశోదారెడ్డి కథల్లో వస్తువు, కథనం, కథనశైలి, పాత్రలు, సంభాషణలు, స్వగతాలు, ప్రకృత్యాది వర్ణనలు అన్నీ విలక్షణంగా వుంటాయి. ఆమె ఇతర ప్రాచీనమైన గాని సమకాలికమైనగాని కథారచయితల రచనలను కథల తీరుతెన్నులను గమనించినట్లుగాని వాటి చేత ప్రభావితమైనట్లుగా గాని కనిపించదు. ఆమె తనకు నచ్చిన, తను చూసిన తనకు తెలిసిన సమాజాలను, మనుషులను, సంఘటనలను, వృత్తాంతాలను తీసుకొని కథలుగా వ్రాసారు. ప్రతి పాత్రను ప్రతి సన్నివేశాన్ని పాఠకుల కండ్ల ముందు నిల్చేటట్లుగా చిత్రిక కట్టేటట్లుగా వర్ణించింది. సంఘంలోని దురాచారాలను వ్యతిరేకిస్తూ తన కథలతో ఒక సందేశాన్నిస్తూ సాహిత్య సృజనగావించిన పాకాల యశోదా రెడ్డి అక్టోబర్ 7, 2007న కన్నుమూశారు.



BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# భారతీయులకు వేద ప్రమాణం రామాయణం

- సుమతి కురెళ్ల

మన సమాజం గురించి, మన జీవితాలుగురించి, మన బుద్ధులుగురించి కవిత్వం చెప్తుంది. మన ప్రవర్తనలు ఎలా ఉన్నాయో, ఎలా ఉండాలో మాత్రమే కాదు - ఎలా ఉండగూడదో చెప్పేది కవిత్వం. "లోనారసి" అనే సుగుణం వుంటే కవిత్వ సముద్రంలో చాలా రత్నాలు దొరుకుతాయి. కవిత్వంవల్ల కొంత సంస్కారం, కొంత శాంతి కాముకత, మరికొంత మానసికోల్లాసం, ఇంకొంత మంచితనం - కాస్తంత క్రమశిక్షణ, ఇంకాస్త సక్రమ మనఃస్థితి, మరికాస్త భావుకత... అలవడతాయి. ఇవన్నీ మానవజీవితానికి రాచబాటలవుతాయి.

వేదవేద్యుడూ, పరమపురుషుడూ అయిన ఆ పర మాత్మ దశరథ సుతుడు శ్రీరామునిగా అవతరించాడు. ఆ పరతత్వాన్ని వెల్లడి చేయడానికి వాల్మీకి సాక్షాతూ వేదాన్నే రామాయణ రూపంలో అందించాడు. భారతీయు లకు వేదమే ప్రమాణం. ఆ వేదమే రామాయణ రూపంలో అవతరించడం మన భాగ్యం. వేదాధ్యయనానికి అధికారం గాని, పాండిత్యంగాని లేని వాళ్ళు రామాయణం పఠనంతో తరిస్తారు. అటువంటి రామాయణాన్ని రచించి భారతీ యుల్ని పునీతుల్ని చేసిన తపస్వి వాల్మీకి మహర్షి. వేల సంవత్సరాల నుండి వాల్మీకి లనే గిరి నుండి ప్రభవించిన రామాయణ గంగ నిరంతరం ప్రవహిస్తూ ఈ జాతిని పునీతం చేస్తూనే ఉన్నది.

కవితా శాఖను అధిరోహించి మధురంగా రామ నామాన్ని ఆలాపించిన ఆకోకిల వాల్మీకి మధురగానానికి, రామనామానికి యుగయుగాలుగా భారతీయులు పరవశిస్తూనే ఉన్నారు. రామాయణం భారతీయుల జీవన విధానానికి దర్పణం. సాక్షాత్తు పరమపురుషుడే మాన వునిగా అవతరించి మానవధర్మాన్ని లోకానికి చాటాడు. శ్రీరామచంద్రుడు మానవుని మనుగడ ఏ విధంగా ఉండాలో తన ప్రవర్తన వల్లనే ఉపదేశించాడు. లోక గమనాన్ని నిర్దేశించి, ఆదర్శప్రాయంగా నిలిచాడు. మహాపురుషులు ఏది ఆచరిస్తారో ఇతరులు కూడా దానినే ఆచరిస్తారు. వాళ్ళు దేనిని ప్రమాణంగా గ్రహిస్తారో దానినే లోకులంతా ప్రమాణంగా గ్రహిస్తారు. అందువల్లనే యుగాలు మారినా, కాలానుగుణమైన మార్పులు ఎన్ని సంభవించినా ఈనాటికీ ప్రజలు గ్రాంథస్థ్య జీవితంలో సీతారాములనే ఆదర్శంగా స్వీకరిస్తున్నారు. రామరాజ్యాన్నే కోరుతున్నారు. ఈ విధంగా ప్రజలందరికీ శిరోధార్యమైంది. రామాయణం. తెలుగులో వెలసిన రామాయణా లన్నింటిలో మొదటిది రంగనాథ రామాయణం. ఇది ద్విపద కావ్యం. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం "పాఠ్యగేయేచ మధురమ్" అదే విధంగా ఈ ద్విపద రామాయణం కూడా పఠనానికీ, గానానికీ కూడా యోగ్యమై తెలుగువారి ఆదరాభిమానాలను చూరగొంది. దేశి ఛందమైన ద్వీపదలో రచింపబడటం, లోకంలో ప్రచారంలో ఉన్న అవాల్మీక వృత్తాంతాల్ని స్వీకరించటం ఈ రామాయణ ఖ్యాతికి ముఖ్య కారణాలు. తెలుగులో వెలసిన ఈ తొలిరామాయణం పండిత, పామర వివక్ష లేక ఆదరణ పొందింది.

" తెలుగున నొప్పగ ద్విపద రూపమున॥
నలిబూర్వరామాయణము మున్నుజెప్పి ॥ "

కాబట్టి ఈ గ్రంథాన్ని రంగనాథరామాయణం అని అనటానికి కారణం. దీని కర్త రంగనాథుడు. కావటమే అని, రంగనాథుడే ఈ రామాయణాన్ని రచించాడనేదివారి వాదం. ఈ గ్రంథం రంగనాథుడనే కవి రచించలేదనే వాళ్ళు ఈ విధంగా చెపుతున్నారు. పండితులకు కూడా ఈ గ్రంథం ప్రీతిపాత్రం కావటానికి ఇదొక కారణం. మరో కారణం ఇందులోని కవితా సౌందర్యం, అడుగడుగునా

గోచరించే బుద్ధారెడ్డి పాండిత్యం. ఈ విధంగా తెలుగులో వెలసిన ఈ మొదటి రామాయణం పండితులకు, పామరులకు కూడా ప్రీతిపాత్రమైంది.

తెలుగులో చంపూకావ్యంగా వెలసిన తొలి రామాయణం భాస్కర రామాయణం. ఈ రామాయణ రచన కూడా ఒక చేతిమీదుగా జరగలేదు. హుళక్కి భాస్కరుడు, మల్లికార్జున భట్టు, కుమార రుద్రదేవుడు, శాకల్య అయ్యలార్యుడు అనే నలుగురు కవులు ఈ రామాయణాన్ని రచించారు. ఇందులో బాల, కిష్కింధ, సుందర కాండలు భాస్కరుని కుమారుడైన మల్లికార్జున భట్టు రచించాడు.

భాస్కరుని శిష్యుడైన కుమార రుద్రదేవుడు అయోధ్యా కాండను రచించాడు. యుద్ధకాండ ఉత్తరభాగాన్ని అయ్యలార్యుడు రచించాడు. అరణ్యకాండ, యుద్ధకాండ పూర్వ భాగం - ఈ రెండింటినీ భాస్కరుడు రచించాడు. ఈ విధంగా అనేకమంది రచించినా ఈ గ్రంథానికి భాస్కరుడి పేరు మీద భాస్కర రామాయణమనే ఖ్యాతి కలిగింది. భాస్కర రామాయణాన్ని భాస్కరుడు, మల్లికార్జునభట్టు కుమార రుద్రదేవుడు, అయ్యలార్యుడు అనే నలుగురు కవులు రచించారు. కవిత్వ విషయంలో ఈ నలుగురు కవుల్లో మేటి భాస్కరుడు. కాబట్టి అతని పేరుమీదే ఈ రామాయణం ప్రసిద్ధమైంది. భాస్కరరామాయణ రచన వాల్మీకి రామాయణాన్ని అనుసరించే సాగింది. అయినా రంగనాథ రామాయణంలో ఉన్నట్లు ఇందులోను కొన్ని అవాల్మీకాలైన అంశాలు చోటు చేసుకొన్నాయి.

వాల్మీకి, నారదుల సంభాషణల్లో వెల్లడైన రాముడి గుణాలు లోకోత్తరమైనవి. రాముడు గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యవాక్పాలకుడు, దృఢసంకల్పుడు, మంచి నడవడి కలవాడు, సర్వప్రాణులకు హితం చేసేవాడు, విద్వాంసుడు, సమర్థుడు, ప్రియదర్శనుడు, ధైర్యవంతుడు, క్రోధాన్ని జయించిన వాడు, కాంతివంతుడు, అసూయ లేనివాడు, కోపం వచ్చినప్పుడు దేవతలను కూడా భయకంపితుల్ని చేయగలవాడు. వాల్మీకి ప్రశ్నలకు సమాధానంగా నారదుడు "బహవో దుర్లభాశ్చైవ - వయా కీర్తితా గుణాః" అంటాడు. ఈ సుగుణాలు సాధారణ మానవునిలో దొరకవని దీని భావం. అంటే మానవాతీతుడు, పరమ పురుషుడు అయిన శ్రీ మన్నారాయణుడిలోనే ఈ గుణాలుంటాయని నారదుడు చెప్పక చెప్పినట్లయింది. రాముడి దైవత్వం ఇక్కడ వాచ్యంగా లేకపోయినా ధ్వని రూపంలో బోధపడుతూనే ఉంది. నారదుడు చెప్పిన గుణాలను బట్టి రాముడు నియతాత్ముడని తెలుస్తోంది. అంతేకాదు పరాక్రమవంతుడు, ద్యుతిమంతుడు, ధైర్యవంతుడు, ఇంద్రియ నిగ్రహం ఉన్నవాడు.. నియతాత్ముడు అంటే నిశ్చితమైన స్వభావం ఉన్నవాడు. ఈ నిశ్చితమైన స్వభావం ప్రతి వ్యక్తికీ అవసరం. చంచల స్వభావమున్న వ్యక్తి తాను బాధపడతాడు ఇతరులనూ బాధపెడతాడు. వాల్మీకి రాముడిని ఆదర్శ మానవుడిగా తీర్చాడు. అందుకే రాముడి ఒక్కొక్క గుణం మనం శ్రమపడి అలవరచుకోవలసినదే ! మనిషి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపాలి అందుకు నిర్దుష్టమైన మార్గాన్ని ఎంచుకోవాలి. తన జీవిత లక్ష్యమేమిటో నిర్ణయించుకోవాలి. దానికి తగినట్లుగా ప్రవర్తించాలి. అప్పుడే ఎటువంటి ప్రలోభాలకు, వ్యామోహాలకు, చాంచల్యానికి లొంగడు. ఆదర్శవంతమైన జీవితాన్ని గడప గలుగుతాడు. రాముడి ఈ గుణం అతని జీవితంలో అనేక సందర్భాల్లో మనకు కనిపిస్తుంది!

శ్రీరాముడు అందరిలాకాక తన ధర్మాన్ని తాను ఆచరించి చూపాడు. అందువల్లనే ఈ నాటికీ మానవజాతికి అతడు ఆదర్శం. ఇంకా వాల్మీకి రాముడికి చెప్పిన విశేషణాలు - సర్వలోకప్రియః, సాధుః, అదీనాత్మా, విచక్షణః, సర్వదాభిగతఃసద్భిః, ఆర్యః, సర్వసమః, సదైక ప్రియదర్శనః, సముద్ర ఇవ గాంభీర్యే, ధైర్యేణ హిమవానివ మొదలైనవన్నీ ఆదర్శవంతుడైన, ఉత్తముడైన మానవుని లక్షణాలే!

రామాయణం భారతీయుల జీవన విధానానికి

దర్పణం. సాక్షాత్తు పరమపురుషుడే మానవునిగా అవతరించి మానవధర్మాన్ని లోకానికి చాటాడు. శ్రీరామ చంద్రుడు మానవుని మనుగడ ఏ విధంగా ఉండాలో తన ప్రవర్తన వల్లనే ఉపదేశించాడు. లోక గమనాన్ని నిర్దేశించి, ఆదర్శప్రాయంగా నిలిచాడు. మహాపురుషులు ఏది ఆచరిస్తారో ఇతరులు కూడా దానినే ఆచరిస్తారు. వాళ్ళు దేనిని ప్రమాణంగా గ్రహిస్తారో దానినే లోకులంతా ప్రమాణంగా గ్రహిస్తారు. అందువల్లనే యుగాలు మారినా, కాలానుగుణమైన మార్పులు ఎన్ని సంభవించినా ఈనాటికీ ప్రజలు గ్రార్హస్థ్య జీవితంలో సీతారాములనే ఆదర్శంగా స్వీకరిస్తున్నారు. రామరాజ్యాన్నే కోరుతున్నారు. ఈ విధంగా ప్రజలందరికీ శిరోధార్యమైంది. రామాయణం.

తెలుగులో వెలసిన రామాయణాలన్నింటిలో మొదటిది రంగనాథ రామాయణం. ఇది ద్విపద కావ్యం. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం "పాఠ్యగేయేచ మధురమ్" అదే విధంగా ఈ ద్విపద రామాయణం కూడా పఠనానికీ, గానానికీ కూడా యోగ్యమై తెలుగువారి ఆదరాభిమానాలను చూరగొంది. దేశి ఛందమైన ద్విపదలో రచింపబడటం, లోకంలో ప్రచారంలో ఉన్న అవాల్మీక వృత్తాంతాల్ని స్వీకరించటం ఈ రామాయణ ఖ్యాతికి ముఖ్య కారణాలు. తెలుగులో వెలసిన ఈ తొలిరామాయణం పండిత, పామర వివక్ష లేక ఆదరణ పొందింది.

"తెలుగున నొప్పగ ద్విపద రూపమున॥
నలిబూర్వరామాయణము మున్నుజెప్పి ॥ "

కాబట్టి ఈ గ్రంథాన్ని రంగనాథరామాయణం అని అనటానికి కారణం. దీని కర్త రంగనాథుడు. కావటమే అని, రంగనాథుడే ఈ రామాయణాన్ని రచించాడనేదివారి వాదం. ఈ గ్రంథం రంగనాథుడనే కవి రచించలేదనే వాళ్ళు ఈ విధంగా చెపుతున్నారు. పండితులకు కూడా ఈ గ్రంథం ప్రీతిపాత్రం కావటానికి ఇదొక కారణం. మరో కారణం ఇందులోని కవితా సౌందర్యం, అడుగడుగునా గోచరించే బుద్ధారెడ్డి పాండిత్యం. ఈ విధంగా తెలుగులో వెలసిన ఈ మొదటి రామాయణం పండితులకు, పామరులకు కూడా ప్రీతిపాత్రమైంది.

తెలుగులో చంపూకావ్యంగా వెలసిన తొలి రామాయణం భాస్కర రామాయణం. ఈ రామాయణ రచన కూడా ఒక చేతిమీదుగా జరగలేదు. హుళక్కి భాస్కరుడు, మల్లికార్జున భట్టు, కుమార రుద్రదేవుడు, శాకల్య అయ్యలార్యుడు అనే నలుగురు కవులు ఈ రామాయణాన్ని రచించారు. ఇందులో బాల, కిష్కింధ, సుందర కాండలు భాస్కరుని కుమారుడైన మల్లికార్జున భట్టు రచించాడు.

భాస్కరుని శిష్యుడైన కుమార రుద్రదేవుడు అయోధ్యా కాండను రచించాడు. యుద్ధకాండ ఉత్తరభాగాన్ని అయ్యలార్యుడు రచించాడు. అరణ్యకాండ, యుద్ధకాండ పూర్వభాగం - ఈ రెండింటినీ భాస్కరుడు రచించాడు. ఈ విధంగా అనేకమంది రచించినా ఈ గ్రంథానికి భాస్కరుడి పేరు మీద భాస్కర రామాయణమనే ఖ్యాతి కలిగింది.

భాస్కర రామాయణాన్ని భాస్కరుడు, మల్లికార్జునభట్టు కుమార రుద్రదేవుడు, అయ్యలార్యుడు అనే నలుగురు కవులు రచించారు. కవిత్వ విషయంలో ఈ నలుగురు కవుల్లో మేటి భాస్కరుడు. కాబట్టి అతని పేరుమీదే ఈ రామాయణం ప్రసిద్ధమైంది. భాస్కరరామాయణ రచన వాల్మీకి రామాయణాన్ని అనుసరించే సాగింది. అయినా రంగనాథ రామాయణంలో ఉన్నట్లు ఇందులోను కొన్ని అవాల్మీకాలైన అంశాలు చోటు చేసుకొన్నాయి.

వాల్మీకి, నారదుల సంభాషణల్లో వెల్లడైన రాముడి గుణాలు లోకోత్తరమైనవి. రాముడు గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యవాక్పాలకుడు, దృఢసంకల్పుడు, మంచి నడవడి కలవాడు, సర్వప్రాణులకు హితం చేసేవాడు, విద్వాంసుడు, సమర్థుడు, ప్రియదర్శనుడు, ధైర్యవంతుడు, క్రోధాన్ని జయించిన వాడు, కాంతివంతుడు, అసూయ లేనివాడు, కోపం వచ్చినప్పుడు దేవతలను కూడా భయకంపితుల్ని

చేయగలవాడు. వాల్మీకి ప్రశ్నలకు సమాధానంగా నారదుడు "బహవో దుర్లభాశ్చైవ - వయా కీర్తితా గుణాః" అంటాడు. ఈ సుగుణాలు సాధారణ మానవునిలో దొరక వని దీని భావం. అంటే మానవాతీతుడు, పరమపురుషుడు అయిన శ్రీ మన్నారాయణుడిలోనే ఈ గుణాలుంటాయని నారదుడు చెప్పక చెప్పినట్లయింది. రాముడి దైవత్వం ఇక్కడ వాచ్యంగా లేకపోయినా ధ్వనిరూపంలో బోధపడు తూనే ఉంది. నారదుడు చెప్పిన గుణాలను బట్టి రాముడు నియతాత్ముడని తెలుస్తోంది. అంతేకాదు పరాక్రమవంతుడు, ద్యుతిమంతుడు, ధైర్యవంతుడు, ఇంద్రియ నిగ్రహం ఉన్నవాడు..

నియతాత్ముడు అంటే నిశ్చితమైన స్వభావం ఉన్న వాడు. ఈ నిశ్చితమైన స్వభావం ప్రతి వ్యక్తికీ అవసరం. చంచల స్వభావమున్న వ్యక్తి తాను బాధపడతాడు ఇతరులనూ బాధపెడతాడు. వాల్మీకి రాముడిని ఆదర్శ మానవుడిగా తీర్చాడు. అందుకే రాముడి ఒక్కొక్క గుణం మనం శ్రమపడి అలవరచుకోవలసినదే ! మనిషి ధర్మ బద్ధమైన జీవితాన్ని గడపాలి అందుకు నిర్దుష్టమైన మార్గాన్ని ఎంచుకోవాలి. తన జీవిత లక్ష్యమేమిటో నిర్ణ యించుకోవాలి. దానికి తగినట్లుగా ప్రవర్తించాలి. అప్పుడే ఎటువంటి ప్రలోభాలకు, వ్యామోహాలకు, చాంచల్యానికి లొంగడు. ఆదర్శవంతమైన జీవితాన్ని గడప గలుగు తాడు. రాముడి ఈ గుణం అతని జీవితంలో అనేక సందర్భాల్లో మనకు కనిపిస్తుంది!

శ్రీరాముడు అందరిలాకాక తన ధర్మాన్ని తాను ఆచరించి చూపాడు. అందువల్లనే ఈ నాటికీ మానవ జాతికి అతడు ఆదర్శం. ఇంకా వాల్మీకి రాముడికి చెప్పిన విశేషణాలు - సర్వలోకప్రియః, సాధుః, అదీనాత్మా, విచక్షణః, సర్వదాభిగతఃసద్భిః, ఆర్యః, సర్వసమః, సదైక ప్రియదర్శనః, సముద్ర ఇవ గాంభీర్యే, ధైర్యేణ హిమ వానివ మొదలైనవన్నీ ఆదర్శవంతుడైన, ఉత్తముడైన మానవుని లక్షణాలే! విశ్వామిత్రుని యాగసంరక్షణకు సిద్ధమైన రామలక్ష్మణులను గూర్చి చెపుతూ వాల్మీకి

"దేశకాల జ్ఞే రాజపుత్రా వరిన్ధమౌ
దేశకాలే చ వాక్యజ్ఞే " అంటాడు.

అంటే ఏ దేశంలో, ఏ కాలంలో ఎలా మసలుకోవాలో తెలిసినవాళ్ళు, శత్రుసంహారంలో సమర్థులు, ఏ దేశంలో, ఏ కాలంలో ఎలా మాట్లాడాలో తెలిసినవాళ్ళు అని అర్థం. ఇది రాముడి జీవితాన్నుండి మనం నేర్చుకోవాల్సిన ముఖ్య మైన గుణాల్లో ఒకటి. ప్రతి వ్యక్తి తానున్న ప్రదేశానికి, సమయానికి తగినట్లుగా మాట్లాడాలి; ప్రవర్తించాలి. అప్పుడే తాను సుఖ, శాంతులతో జీవిస్తాడు. ఇతరులకి కూడా సుఖ, శాంతులను కలిగించగలుగుతాడు.

"శ్రుత్వా తజామదగ్న్యస్య - వాక్యం దాశరథిస్తదా।
గౌరవాద్యనైత కథః - పితూ రామ మధాబ్రవీత్ ॥

ఈ మాటల్ని బట్టి రాముడి పితృభక్తి తెలుస్తోంది. తండ్రి మీదున్న గౌరవానికి తగినట్లుగా ప్రవర్తించటమే కాకుండా పరశురాముడు పితృఋణం తీర్చుకున్నందుకు అతడిని అభినందించాడు. పరశురాముడు తనను పరాక్రమహీనుడిగా భావించటం ధీరోదాత్తుడైన రాముడికి ఆగ్రహం కలిగించింది. కాని రాముడు ధర్మం తప్పనివాడు. నిగ్రహానుగ్రహసమర్థుడు. అందువల్లనే బ్రాహ్మణుడు, విశ్వామిత్రుని బంధువు అయిన పరశురాముడి మీద బాణ ప్రయోగం చేయలేదు.

హనుమంతుడు సుగ్రీవుని ఆదేశంతో రామలక్ష్మణుల దగ్గరకు వచ్చి వారిని గురించి ప్రశ్నిస్తాడు. ఆ ప్రశ్నలకు సమాధానంగా లక్ష్మణుడు తమను గూర్చి చెపుతాడు. రాముని గుణాలచేత ఆకర్షింపబడి తానతనికి దాసుడనయ్యానంటాడు. లక్ష్మణుడు రాముడికి సేవకుడై అన్నివేళలా అతన్ని అంటి పెట్టుకొని ఉండటానికి కారణం రాముడు తనకు అన్న అవటమే కాదు. అతని గుణాలే అందుకు కారణం. రాముని గుణాలు ఎంత ఆకర్షణీయ మైనవో లక్ష్మణుని మాటల వలన తెలుస్తోంది.

"అహ మస్యావరో భ్రాతా - గుణైర్దాస్యముపా గతః।
కృతజ్ఞస్య బహుజ్ఞస్య - లక్ష్మణో నామ నామతః ॥"

(నేను ఇతని తమ్ముడను. ఇతడు కృతజ్ఞుడు; అనేక విషయాలు తెలిసినవాడు అందువల్లనే ఇతని గుణాల చేత ఆకర్షింపబడి నేనతనికి దాసుడనయ్యాను. నా పేరు లక్ష్మణుడు.)

ఋషులు ప్రార్థించకపోయినా వాళ్ళని పాలించటం తన ధర్మమంటాడు. విశేషించి వాళ్ళు ప్రార్థించిన తరువాత ప్రతిజ్ఞ చేసి విడవటం క్షత్రియధర్మం కాదని నొక్కి చెపుతాడు. తన నిర్ణయాన్ని ఖచ్చితంగా చెప్పినా సీత నొచ్చుకోకుండా ఎంతో నేర్పుగా, మృదువుగా చెప్పటం ఇక్కడ విశేషం.

"మమ స్నేహాచ్చ సౌహార్ధాదిదముక్త త్వయానమే
పరి తుష్ట్యో స్మృహం సీతే నహ్యనిష్టో శిష్యతే"

(దోష రహితురాలవైన ఓ సీతా ! నీకు నా మీద ఉన్న స్నేహం చేత, నువ్వు మంచి హృదయం ఉన్నదానివి కావటంచేత ఇలా పలికావు. చాలా సంతోషిస్తున్నాను. ఇష్టుడు కానివాళ్ళకి ఎవరూ ఉపదేశం చెయ్యరుకదా !)

మహర్షులు తపోనిష్టులు. వాళ్ళు తమ తపశ్శక్తితో రాక్షస సంహారం చేయటానికి సమర్థులు. అయినా తపఃక్షయం చేసుకోవటం ఇష్టంలేక, క్షత్రియుడు కాబట్టి రాముడిని ప్రార్థించారు. వాళ్ళని రక్షించటానికి పూనుకొన్న రాముడిక్కడ ఒక రాజుగా, సత్య వాక్పరిపాలకుడిగా కనిపిస్తాడు. అంతకుమించి ధర్మనిరతుడు, మృదు స్వభావుడైన ఒక మనిషి "శ్రేయాంసి బహువిఘ్నాని" అన్నట్లు సత్కార్యాచరణలో అనేక విఘ్నాలు కలుగుతాయి. అది సహజం. ఒక్కొక్కప్పుడు ఆత్మీయులు కూడా స్నేహాతిశయంతో కార్య విముఖుల్ని చేయటానికి ప్రయత్నిస్తారు. అటువంటి సమయాల్లో ధర్మాచరణలో స్థిరచిత్తులైన వాళ్ళు ఆత్మీయుల మనస్సు నొప్పించకుండా ఒప్పించాలి. అలా ఒప్పించి తమ మార్గాన్ని సుగమం చేసుకోవటం జీవనకళ. సాధ్యమైనంత వరకు ఇతరుల్ని నొప్పించకుండా, తాను నొవ్వకుండా ప్రవర్తించేవాళ్ళకి కార్య సాఫల్యం తప్పకుండా కలుగుతుంది. ఇది మానవుడి సుఖజీవనానికి ప్రాతిపదిక. ఈ రహస్యం తెలిసిన వాడు కావటంవల్లనే రామచంద్రుడు ఆదర్శవ్యక్తి అయ్యాడు.

సీత మీద రాముడికి అమితమైన ప్రేమ. అందువలనే హనుమంతుడు లంకలో సంచరిస్తూ సీత కనిపించనందుకు దుఃఖిస్తాడు. తాను సీత జాడ తెలుసుకోలేక తిరిగి కిష్కింధకు వెళితే రాముడు తప్పక మరణిస్తాడని భావిస్తాడు.

"పరుషం దారుణం క్రూరం - తీక్ష మిధ్రియ తాపనమ్
సీతా నిమిత్తం దుర్వాక్యం - శ్రుత్వాసన భవిష్యతి"

(సీత కనపడలేదు అనే దుర్వాక్యం రాముడికి చాలా పరుషమైంది. భయంకరం, క్రూరంబీ; తీక్షణమైనది. ఇంద్రియాలను తపింపజేసేది. అట్టి వాక్యం వినగానే అతడింక జీవించడు.

ఆంజనేయుడు నీతారాములు అన్నివిధాలా ఒకరికొకరు తగినవాళ్ళని అనుకొంటాడు.

"తుల్యశీల వయో వృత్తం-తుల్యా భజన లక్షణామ్।
రాఘవో అర్హతి వైదేహీం-తం చేయమసితేక్షణా॥"

తనతో సమానమైన శీలం, వయస్సు, ప్రవర్తన, సద్వంశం మొదలైన ఉత్తమ లక్షణాలున్న ఈ సీతకు రాముడే తగిన భర్త. అట్టి రాముడికి సీతే తగిన భార్య.

మానవుడికి అన్నిటికంటే ముఖ్యమైనది మనఃస్థైర్యం. అది లేని వ్యక్తి ఎంతటి వీరుడైనా, బలపరాక్రమ సంపన్నుడైనా ధనం, రూపం, కులం మొదలైనవి ఎన్ని ఉన్నా, ఎంతగొప్పవాడైనా ప్రయోజనం లేదు. గుండె దిటవు గల మనిషి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తన మనఃస్థైర్యాన్నే ఊతగా చేసుకొని కష్టాలనెదుర్కొగలుగుతాడు.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# నవలాత్రయంలో ద్రౌపది పాత్ర చిత్రణ

– యం. అనిత, పరిశోధకురాలు, తెలుగు & తులనాత్మ సాహిత్యశాఖ, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం.

భారతీయ వాఙ్మయంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకొన్నకావ్యం మహాభారతం. ఈఉద్గ్రంథాన్ని సంస్కృతంలో వేదవ్యాస మహర్షిరాశాడు. దానిని నన్నయ, తిక్కన, ఎర్రనలు ఆంధ్రీకరించారు. ఇందులో తత్వం ఉంది, నీతి ఉంది, ధర్మబోధ ఉంది, జ్ఞానబోధ ఉంది, సత్య బోధన ఉంది, లోకనీతి రీతి ఉంది. ఇది అనేకుల సర్వమూ అందులో ఉంది. అందుకే పండితులు దీనిని పంచమవేదంగా పేర్కొన్నారు. ఈ గ్రంథ ఔన్నత్యాన్ని గూర్చి సంస్కృత భారతం ఇలా అంటున్నది.

శ్లో॥ ధర్మేచార్థే చ కామేచ మోక్షేచ భరతర్షభ।
యదిహా-స్తి తదన్యత్ర యన్నేహా-స్తి నతత్ క్వచిత్॥

(వ్యాసభారతం - 18-5-50 శ్లోకం)

భరతకులశ్రేష్ఠా! ధర్మార్థకామ మోక్షములను చతుర్విధ పురుషార్థ విషయమున ఇందేమి గలదో అదియే ఇతరత్రా గలదు. ఇందులేనిది మరి ఎచ్చోటనూ లేదు. భారతము సకల వేదాంత తత్వములకు కాణాచి. అష్టాదశ ద్వీప వృత్తాంత సమన్వితమై అష్టాదశ పర్వములతో వెలుగొందెడు ఈ దివ్యప్రబంధము చతుర్విధ పురుషార్థ వితతితో విరాజిల్లు పారిజాత ద్రుమము. ఇందులో ఎన్నో స్త్రీ పురుష పాత్రలున్నాయి.

మహాభారతానికి గుండెవంటిది ద్రౌపది పాత్ర చిత్రణ. ఈ పాత్ర ఆదిపర్వం మొదలు మహాప్రస్థానిక పర్వం వరకూ అక్కడక్కడ తారసపడుతూనే ఉంటుంది. యుద్ధ పంచకం, శాంతి పర్వం, మౌసల పర్వం వంటి వాటిల్లో ద్రౌపది పాత్ర కనిపించదు. అయినా ఆ పర్వాల వృత్తాంత నడకకు హేతువు మాత్రం ద్రౌపది పాత్రయే. ద్రౌపది పాత్రపై పరిశోధకులు, పండితులు వివిధ చర్చలు చేశారు. వారి వారి కోణాల్లో తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. వీటిలో కొన్ని ప్రజలకు నచ్చినవి, నచ్చనివి కూడా ఉన్నాయి. చాలామంది పరిశోధకులు ద్రౌపది పాత్రను బాధిత స్త్రీ పాత్రకు ప్రతినిధిగానే భావించాలని పేర్కొన్నారు. ఇంకొందరు ఈ పాత్రను హేతు దృక్పథంతో తర్కించారు. ఆ తర్కాంశాలను కొందరు నవలా రూపంగా మలిచారు. అలా తర్కించి చర్చించిన వారిలో ప్రముఖులుగా కన్నడ రచయిత డా॥ఎస్.ఎల్.భైరప్ప, ఒడియా రచయిత్రి ప్రతిభారాయ్, తెలుగు రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌లను పేర్కొనవచ్చు. వీరు విభిన్న దృక్కోణంతో ద్రౌపది పాత్రను నవలా రూపంలో చిత్రించారు.

**పర్వ :**

ఈ నవలను ఎస్.ఎల్.భైరప్ప రాశారు. ఇందులో మహాభారత వృత్తాంతం మొత్తం నవలా రూపంలో ఉంది. అందులో ద్రౌపదిపాత్ర స్వల్ప పరిధిలోనే ఉంది. కన్నడంలో ఉన్న ఈ నవలను ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ ఆంధ్రీకరించారు. భారతంలోని ద్రౌపది సాధ్వీమణి. అయితే పర్వాలలోని ద్రౌపది చతుర వచో విలాసిని. ఈమె భీమునితోనే ఎక్కువ సాహచర్యం కలిగియున్నట్లు ఈ రచయిత పేర్కొన్నాడు. ఒకచోట భీమద్రౌపది సంభాషణను రచయిత ఇలా తెలిపాడు.

"చూడవే కృష్ణా! సాలకటంకటికి మొదట నా మీద మోహం పుట్టింది. నాకేమి పుట్టలేదు. అమ్మ ఒత్తిడితో ఆమెతో జత కలిపి రుచి మరిగాక ఆమెను వదలి పెట్ట లేనంత పిచ్చి. అయితే నీ విషయం అలాకాదు. స్వయంవరం భవనంలో చూసిన తక్షణమే నా మనస్సు వశం తప్పింది. ఎందుకనో ఇప్పటికీ తెలియడం లేదు. నీ రూపమా? రంగా? నీదేమంత తెలుపు. మెరిసిపోయే రంగు కాదు కదా! అయినా ఊహూ నాకే తెలియడం

లేదు'' అంటాడు భీముడు. అపుడు ద్రౌపది తనలో ఇలా అనుకుంటుంది. ''పెళ్లయిన కొత్తలో చాలా దినాలు సాలకటంకటి పేరు చెబుతూనే ఉన్నాడు. ఊ ఊరికే మాటల మధ్యలో ఆమెతో పోలిక. పోలిక అంటే బలమైన కట్టు. ఈ యల్లునికి ఆడదానిలో కావలసింది బలం. ఒంటి బిగువులే. అయినా తనపై ఏదో అర్థం కాని ఆకర్షణ ఆట. ఆడవాళ్ళతో ఏది మాట్లాడకూడదో తెలియని మొద్దు తనం'' అనుకుంటుంది. ఈ సంభాషణలు, భావనలు భారతంలో కనిపించవు. రచయిత బైరప్ప నేటి స్త్రీ లౌకిక తత్వానికి అనుగుణంగా ద్రౌవది పాత్రను అలా చిత్రించాడు. ఈ విధమైన సంభాషణలు, ఆలోచనలే ఇతర పాత్రలతో ద్రౌపది చేసింది. ఇవన్నీ రచయిత దృష్టికోణాలే తప్ప ద్రౌపదివి కావని చెప్పవచ్చు.

**యాజ్ఞసేని :**

ఈ నవలను ఒడియా భాషలో ప్రతిభారాయ్ రాశారు. దీనిని జయశ్రీ మోహన్‌రాజ్ తెనిగించారు. యాజ్ఞసేని అన్నది ద్రౌపదికి పుట్టుకతో పెట్టిన పేరు. యాజ్ఞసేని స్త్రీత్వానికే మారుపేరు. కర్మ, జ్ఞానం, శక్తి మూర్తీభవించిన దేవి. ప్రపంచంలో యాజ్ఞసేనివలే యాతన, అవమానం, మానసిక సంఘర్షణ, యనుభవించి స్త్రీ మరొకరు లేదనుటలో అతిశయోక్తి లేదనవచ్చు.

కామాంధులైన పురుషల చేత సుందరీమణులు యుగయుగాలుగా బాధపడి అవమానాలకు గురవు తున్నారు. కానీ అన్నదమ్ముల వివాదంలో ఈర్ష్యాసూయాల మధ్య కలిగి, అయిన వారి మధ్య జ్ఞానులు, గుణ వంతులు, గౌరవనీయులైన పురుషుల సమక్షంలో స్త్రీని వివస్త్రను చేయడం. అందరూ నిరత్తరులై వివత్ర అయిన స్త్రీ లింగ విన్యాసాలను చూస్తూ ఉండేటటువంటి కళం కిత అధ్యాయ ఇప్పటి వరకు ప్రపంచ చరిత్రలోనే లేదు. ఇటువంటి ఘోరమైన ఉదంతంలో చిక్కుకున్న స్త్రీ ఏకావ్యం. కవిత, కథల్లోను కనిపించదు. అంతేకాదు. అప్రయత్నంగా అత్తగారినోటి వెంటరాలిన మాటను కాపాడడానికై రాజనందిని కృష్ణ అయిదుగురు భర్తలను స్వీకరించాల్సి వచ్చింది. పురాణంలో ఇలాంటి దృష్టాం తాలు వున్నా సభ్యమానవసమాజంలో ఇది ఒక అపూర్వ ఘటన. తనపతీత్వం, ఉత్తమత్వం వలన కృష్ణ పేరు (ద్రౌపది) ప్రాతఃస్మరణీయమైనా పంచపతులను వరిం చడం వలన కౌరవుల ద్వారా, కర్ణుడి దృష్టిలోనూ బహు పురుషభోగ్యరాలిగా, భోగం స్త్రీగా అడుగడుగునా అవమానాలకు గురి కావలసివచ్చింది. అయినా పంచ పాండవుల సుఖ దుఃఖాలలో నిరంతరం పాలుపంచు కుంటూ దుఃఖాలకు లోనవుతూ కూడా కృష్ణ తన మనోబలాన్ని కోల్పోలేదు. ఆఖరికి హిమాలయంలో మేరుగిరి పర్వత శ్రేణువుల్లో కాలుజారి స్వర్గారోహణం చేయలేక పోయింది. ఏకాంతంగా, నిస్సహాయురాలిగా, తన శరీరాన్ని త్యజించింది.

రచయిత్రి ప్రతిభారాయ్ ఈ నవలను యాభై నాలుగు భాగాలుగా విభజించి రచించింది. ఇందులో వస్తువు మొత్తం ద్రౌపది పాత్ర ఆధారంగానే సాగింది. రచయిత్రి ఈ నవలను హేతుదృక్పథంతో రాసింది.

పంచపాండవులకు తాను భార్య కావలసిన స్థితి ఎదురైనపుడు ద్రౌపది తనలో ఇలా అనుకున్నట్లు రచయిత్రి తెలిపారు. ''నేను పంచసోదరులనూ కలిపి ఉంచే ఒకే ఒక సూక్ష్మబంధంగా మిగిలిపోయాను. నన్నెరూ చూడలేరు. పరికించలేరు. తెలుసుకోలేరు. నా దుఃఖాన్ని బాధనూ ఎవరూ గ్రహించలేదు. వివా హోత్సవాలు అయిదు రోజులు జరిగాయి. రాజ పురో హితుడు ధౌమ్యుడు. నా హస్తాన్ని అయిదుగురు సోదరుల హస్తాలతో ఒక్కొక్కసారీ ఉంచాడు. అయిదుగురితోనూ ఒక్కొక్కరిగా నేను అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్నాను. అయిదుసార్లు విడివిడిగా ప్రతిజ్ఞ చేశాను. మనోవాక్కాయ నేను నీదాన్ని, నీకుమాత్రమే స్వంతం, నేను నీ వద్ద అస్తయ కూడను. అవిశ్వాసం చూపను. ఇది సత్యం, సత్యం, ముమ్మాటికీ సత్యం.

మనస్సులో అనుకున్నాడు? ఇదెలా సంభవం? ఇది సత్యమా లేక ఆత్మవంచనా?'' - అని పరిపరివిధాలుగా

తన స్థితిని తలచుకొని తర్కించుకుంటుంది. మూల భారతంలోగానీ, కవిత్రయ భారతంలో గానీ ద్రౌపది ఇలా భావించినట్లు కనిపించదు. రచయిత్రి ఇందులో ద్రౌపది పాత్రను చైతన్యశీలిగా చిత్రించారు. అయితే తిరుగుబాటు మాత్రం చేయించలేక పోయారు. కానీ అలా చిత్రించడమే గొప్ప విప్లవంగా పేర్కొనవచ్చు.

**ద్రౌపది :**

ఈ నవలను ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ గారు రాశారు. ఇందులో యాభై అధ్యాయాలున్నాయి. "ప్రధానంగా గత రెండు జన్మలలో తీరని కామోప భోగేచ్ఛను, సంసార సుఖాన్ని తీర్చుకోవటానికే ద్రౌపది జన్మించిందని భారతంలో చెప్పబడింది. అయితే ఈ జన్మలో ద్రౌపదిగా ఏ కోరికలు ఈడేర్చుకోవడానికి పరమ శివుని వర ప్రసాదంగా జన్మించినదో, ఆ కోరికలు ఈ జన్మలో తీరాయో లేదో అనే విషయం చర్చిస్తూ ద్రౌపది మహోన్నత వ్యక్తిత్వాన్ని, ప్రశంసనీయమైన ఆమె ఆత్మవిశ్వాసాన్ని, మహిళాలోకానికే మకుటాయమానంగా నిలిచిన ఆమె సౌశీల్యాన్ని, కుమార్తెగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, శ్రీకృష్ణుని సఖిగా, మహారాణిగా, రాజనీతిజ్ఞురాలిగా, విదుషీమణిగా, ఉత్తమ ఇల్లాలిగా, గృహిణిగా వివిధ రూపాలలో పరిఢవిల్లిన ఆమె గరిమను వివరించుటయే నా యీ నవలా రచనోద్దేశ్యము" అని రచించి విస్పష్టంగా పేర్కొన్నారు. ఈ నవల అనేక విమర్శలను ఎదుర్కొన్నది. ద్రౌపది పాత్రను వక్రీకరించారని చాలామంది మండిపడ్డారు. అయినా రచయిత ఆ విమర్శలన్నింటిని తోసిపుచ్చుతూ, తన దృక్పథాన్ని గట్టిగా బలపరుస్తూ వచ్చారు.

అత్తవారింట్లో తొలిరోజు ద్రౌపది తనభర్తలైదుగురికి భోజనం వడ్డించిన తీరు, అప్పటి స్థితిగతులను రచయిత ఇలా చిత్రించాడు. "అయుదుగురికి ఆమె వడ్డిస్తుంటే అలనాడు మోహిని దేవతలకు అమృతం పంచి పెడుతున్నట్లే అనిపించింది. వారు భోజనం చేస్తున్నారా ఆమె అందాన్ని ఆరగిస్తున్నారా వారికే అర్థం కాలేదు. ద్రౌపదికి కూడా ఇది కొత్త అనుభవం. పాండవులకొక కొత్త అనుభూతి. భోజనం వడ్డిస్తూ ద్రౌపది అటు ఇటు తిరుగుతుంటే ఆమె చీరల రెపరెపలు, పాదాల గజ్జెల ధ్వనులకు వారి మనసులు నర్తిస్తున్నాయి. తమ కామోద్దీపాన్ని వారు ప్రయత్నపూర్వకంగా చల్లార్చుకున్నారు." అంటాడు రచయిత. ఈ భావజాలాన్ని సంప్రదాయ వాదులు జీర్ణించుకోలేక పోయారు. తాము పవిత్రంగా చూసుకునే ద్రౌపది పాత్రను ఇలా చిత్రించడంతో ఆవేదనకు గురయ్యారు. అయినా ముగ్గురు నవలా రచయితలు విమర్శలను అస్సలు పట్టించుకోలేదనవచ్చు. తమ వాదనే సత్యమని వివిధాధారాలతో గట్టిగా సమర్థించుకున్నారు. అందువల్ల 'లోకోభిన్నరుచిః' అన్నట్లు ఎవరి అభిప్రాయాలు వారివి అని భావించడం సమంజసంగా ఉంటుంది. హేతు, స్త్రీ దృక్కోణంలోంచి చూస్తే ముగ్గురు నవలా కారుల అభిప్రాయాలు సబబుగానే తోస్తాయి. మూలకథాధారంగా చూస్తే సంప్రదాయ వాదుల అభిప్రాయాలు సమ్మతమైనవిగా తోస్తుంది. ఏది ఏమైనా విజ్ఞులైన పాఠకులదే తుది తీర్పు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. వ్యాసభారతము - గీతాప్రెస్, గోరఖ్‌పూర్
2. మహాభారత సారసంగ్రహము -పుల్లెల శ్రీరామచంద్రుడు
3. యాజ్ఞసేని - ప్రతిభారాయ్
4. పర్వ - ఎస్. ఎల్. భైరప్ప
5. ద్రౌపది - ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలంగాణ నవల వికాసం - కులవృత్తుల జీవనచిత్రణ

- రాముడుగు రమాదేవి

సాహితీ ప్రక్రియల్లో బహుళ ప్రజాదరణ పొందిన ప్రక్రియ నవల. ఇతర సాహితీ ప్రక్రియలైన కవిత్వం, నాటకం, వ్యాసం, లేఖలు మొదలైన వాటినన్నిటిని తనలో ఇముడ్చుకోగల్గిన శక్తి నవలకున్నది.

ఒకప్పుడు కావ్యాలు సాహిత్యంలో ఎంతటి ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయో ఆధునిక యుగంలో నవల అంత ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. 15వ శతాబ్దంలో ముద్రణాయంత్రాన్ని కనుగొనడంతో పుస్తకాల ముద్రణ చాలా సులభతరమైపోయింది. అలాగే చదువుకున్న వాళ్ళ సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. కావ్యాలు పండితులకు మాత్రమే ఆస్వాదయోగ్యంగా ఉండేవి తప్ప సామాన్య పాఠకులకు అర్థమయ్యేవికావు. అందువల్ల ఆధునికయుగంలో సామాన్య పాఠకులు చదువుకొని ఆనందించటానికొక నూతన ప్రక్రియ అవసరమయ్యింది. ఆ నూతన ప్రక్రియే నవల. కవిత్వం మీద వచనం చేసిన తిరుగుమాటే నవల ఆవిర్భావానికి కారణం అంటాడు వల్లంపాటి వెంకటసుబ్బయ్య. రాచరిక వ్యవస్థ అంతమై పోవడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలేర్పడటం లాంటి విప్లవాత్మక మార్పుల కారణంగానే నవల లాంటి ఒక నూతన ప్రక్రియ ఆవిర్భవించింది.

1990 నుండి గత ఇరవైయ్యేడు యేళ్ళలో ఎన్నో మంచి నవలలు తెలంగాణ నుండి వెలువడ్డాయి. ఇందులో ఎక్కువ నవలలు రాసినవారిలో అంపశయ్య నవీన్, కాలువ మల్లయ్య, పి.చంద్ యాదగిరి, పెద్దింటి అశోక్ కుమార్, బోయ జంగయ్య మొదలైనవారు ప్రముఖంగా పేర్కొనవచ్చు. వీరిలో చాలామంది దళిత బహుజన జీవితాలను అనేక కోణాల్లో చిత్రించారు.

కాలువ మల్లయ్య నవలలన్నీ ఇందుకు ఉదహరించవచ్చు. బోయ జంగయ్య 'జగడం' స్వాతంత్ర్యానంతరం విద్యా ఉద్యోగ అవకాశాలతో ఎదిగిన దళితుల క్రమాలను మహోన్నతంగా చిత్రించింది. 'పుట్టుమచ్చ' నవలలో బోయ జంగయ్య దళిత మహిళల ఎదుగుదల క్రమంలో రాజకీయాలు, సామాజిక పరిణామాలు, లైంగిక సంబంధాల అనివార్యత భాగమైన తీరు చక్కగా చిత్రించారు.

పెద్దింటి అశోక్ కుమార్ 'జిగిరి' నవల ఎలుగు బంట్లను ఆడిస్తూ బతికే జీవితాన్ని చిత్రించింది. వేముల ఎల్లయ్య, 'కక్క', 'సిద్ధి' నవలల్లో దళితుల భాషను, సంస్కృతిని జీవితాలను అపూర్వంగా చిత్రించారు. భూతం ముత్యాలు తన నవలల్లో దళితుల జీవితాలను పొందుపర్చారు. ముదిగంటి సుజాతారెడ్డి మంగలి జీవితాలను 'సంకెళ్ళు తెగాయి' నవలలో చిత్రించారు. జాజుల గౌరి (వొయనం'' నవలలో దళిత స్త్రీలు వ్యవసాయ వృత్తిలో, కుటుంబంలో ఎదుర్కొనే ప్రత్యేక పరిస్థితులను, అవమానాలను, జీవితాన్ని, కష్టాలగుండా దాటుతూ పిల్లలను ఎదిగించిన తీరును చిత్రించారు.

ననమాస స్వామి 1994 లో 'మోహిని' అనే నవలను బిఎస్పీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినట్టు ఊహిస్తూ రాశారు. శాంతి ప్రబోధ (నిజామాబాద్) 'జోగిని' నవల-వార్త దినపత్రిక సీరియల్‌గా వచ్చింది. నల్లగొండ జిల్లాకు చెందిన భూతం ముత్యాలు 'ఇగురం', 'సూర', 'పురుడు' నవలలు ప్రచురించారు. కౌముది 'తెలంగాణ పల్లె' (1996) అనే నవలను ప్రచురించారు. వేముల ఎల్లయ్య 'కక్క', 'సిద్ధి' అనే నవలలు ప్రచురించారు. పరవస్తు లోకేశ్వర్ నలాం హైదరాబాద్' అనే నవల బాగా ప్రాచుర్యం పొందింది. అనేక ముద్రణలు వెలువడింది. నేరెళ్ళ శ్రీనివాసగౌడ్ 'బతుకుతాడు' నవలలో కళ్ళుగీత కార్మికుల జీవితంతో పెనవేసుకొన్న రాజకీయాలు,

సంస్కృతి, సామాజిక పరిణామాలు చిత్రించాయి. చేనేత కార్మికుల మొదటి తరం ఉద్యోగులుగా, విద్యావంతులుగా ఎదిగిన క్రమాన్ని ఆ తర్వాత వారి పిల్లలు గ్లోబలైజేషన్లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న యువతరం గురించి కాలువ మల్లయ్య 'గువ్వలచెన్నా అనే నవలలో చిత్రించారు. కాలువ మల్లయ్య 'భూమిపుత్రుడు', 'సాంబయ్య చదువు', మాట్లాడే బొమ్మలు' అనే మూడు నవలలు ఆయన ఆత్మకథాత్మక నవలలే. అలాగే 'గువ్వలచెన్నా' నవలను అతని మిత్రులు బొద్దుల లక్ష్మయ్య, బి.ఎస్.రాములు కుటుంబాలను, జీవితాలను పరిశీలించి చిత్రించిన జీవిత చరిత్రలే.

ఇలా అంపశయ్య నవీన్, కాలువ మల్లయ్య, నేరెళ్ళ శ్రీనివాస గౌడ్, జాజుల గౌరి, వేముల ఎల్లయ్య, బోయ జంగయ్య, భూతం ముత్యాలు రాసిన నవలలు కేవలం నవలు మాత్రమే కాదు. అవి సామాజిక చరిత్రను నిక్షిప్తం చేసుకున్న దళిత బహుజనుల జీవిత చరిత్రలు కూడా. ఇలా తెలంగాణ నవలల్లో దళిత బహుజన నవలలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. అంతదాకా చిత్రించిన జీవితాలు, కోణాలు, సంస్కృతి భాష, కులవృత్తి, మొదలైనవి 1990నుండి విరివిగా కథల్లో, నవలల్లో చిత్రించబడ్డాయి. అదే క్రమం ఆ తర్వాతి దశాబ్దంలో కూడా కొనసాగుతూ వచ్చింది.

ఇరవయ్యవ శతాబ్దిలో తెలంగాణలో కులవృత్తుల ప్రాధాన్యంతో నవలలు కూడా వచ్చాయి. అస్తిత్వం కోసం తెలంగాణ సాహిత్యంలో ఎన్నో ప్రయోగాలతో కథలు, కవితా సంపుటాలు వెలువడినప్పటికీ నవలా సాహిత్యం తనవంతు ప్రాముఖ్యతను సంతరించుకొంటూనే ఉన్నది. ఇరవైయవ శతాబ్ది ఆరంభంలోనే డా॥ కాలువమల్లయ్య గారి 'బతుకు పుస్తకం' వెలువడింది. 'ఆటా-వార్త99' నవలల పోటీలో మొదటి బహుమతి పొందిన నవల యిది. తెలంగాణ బ్రతుకు చిత్రాన్ని సజీవచిత్రంగా అద్దం పట్టి చూపించిన నవల. పల్లెటూళ్ళలోని మట్టి పరిమళాల మాధుర్యాన్ని, ఆస్వాదనలలోని ఆనందాన్ని పల్లె అందాలను.... అంతరించి పోతున్న కులవృత్తులను వాటి పర్యవసానాలను, భవిష్యత్పరిణామాలను విశ్లేషించిన తీరు ప్రతీ పాఠకుడినీ ఆకట్టుకుంటుంది.

పద్మశాలీల బతుకుచిత్రాన్ని అద్భుతంగా చిత్రించిన మరొక నవల 'గువ్వల చెన్నా, వెలివిద్యలెన్నియైనను కులవిద్యకు సాటి రావు గువ్వల చెన్నా, అనే పద్య పాదంలోని ప్రశస్తికెక్కిన మాటను నవలకు పేరుగా నిర్ణయించడంలోనే ఔచిత్యం బోధపడుతుంది. సాలెల మగ్గాలు... నేడు పట్టించుకొనే నాధుడులేక దయనీయమైన స్థితిలో మూలకు పడియున్న వైనం, చేనేత కార్మికుల బతుకువెతలను, మెతుకు కరువై చితికిపోయిన బతుకులు చితిమంటలలో తెల్లారిపోతున్న వైనాన్ని నవలలో చూపించిన తీరు పాఠకులను ఆలోచింపచేస్తుంది. "గ్లోబలైజేషన్ పేరుతో పల్లెటూళ్ళలోకి వచ్చే ఫ్యాషన్ డిజైనింగ్లు పేదబతుకులను ఎలా కడతేర్చుతున్నదీ చక్కగా తెలియజేశాడు. రోజుకో రకమైన ఫ్యాషన్ మార్కెట్లోకి ప్రవేశించినపుడు, వాటిని అందుకోలేని దౌర్భాగ్యం దరిద్రంతో చేనేత కార్మికులు అప్పులపాలై అసువులు బాయడం మనసున్న పాఠకులకు కంటతడి పెట్టించక మానదు. అగ్గిపెట్టెల్లో చీరలు విదేశాలకు సైతం పంపించగల నైపుణ్యం ప్రపంచీకరణ భూతానికి కనుమరుగైపోతుండటం ఈ నవలలో చూస్తాం. ఇరవయ్యొకటవ శతాబ్ది మొదటి దశాబ్దంలో గౌడ్ల అస్తిత్వంపై పూర్థి స్థాయిలో వచ్చిన నవల బతుకుతాడు. ఇది నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ రచన. మరొక ఏడాదిలోనే 'కల్లుమండువ' పేరుతో నల్లగొండ జిల్లా సూర్యాపేటకు చెందిన (కె.వి.ఎల్. వెంకటేశ్వర్లు) నవల రాసి ప్రచురించాడు. 2005లో మొదటి నవల 'బతుకు, వెలువడగా 2006లో కల్లు మండువ వెలువడింది. ఒకే కులవృత్తి నేపథ్యంగా రెండు నవలలు వెంటవెంటనే రావడం నవలాసాహిత్యంలో కులవృత్తుల నేపథ్యంగా రావలసిన పుస్తకాల (నవలల) అవసరాన్ని తెలియజేస్తుంది.

తెలంగాణ సామాజిక, రాజకీయ, ప్రజా జీవిత పరిణామక్రమాన్ని ఆ తర్వాత దాశరథి రంగాచార్య చిత్రించారు. ఆయన రాసిన చిల్లరదేవుళ్లు, మోదుగుపూలు, జానపదం తెలంగాణ సామాజికమార్పులను చిత్రిస్తాయి. దాశరథి రంగాచార్య రాసిన 'చిల్లరదేవుళ్లు', 'మోదుగు పూలు', 'మాయాజలతారు', 'జనపదం' నవలలు తెలంగాణ ప్రజల జీవితమూ, పోరాటమూ వస్తువుగా వెలువడినవి. ఆయన 'రానున్నది ఏది నిజం', 'మాన వత', 'శరతల్పం' నవలలు కూడా రాశాడు.

పోరాటం వస్తువుగా 'వసంతగీతం' అనే నవలను అల్లం రాజయ్య రాశాడు. 'సరిహద్దు', 'రాగో నవలలు సాధన రాసినవి. భూమి సమస్యే ప్రధానంగా ఈ నవలలు సాగుతాయి. అకాల మృత్యువాత పడిన-పులుగు శ్రీనివాస్ విప్లవోద్యమ నేపథ్యంలో తెలంగాణ ప్రజాజీవితాన్ని 'అన్నలు, అనే నవలలో చిత్రించారు. వసంతరావు దేశ పాండే 'అడవి', 'ఊరు' నవలలు రాశారు. 'అడవి' నవలలో గిరిజన పోరాటాన్ని ఆయన చిత్రించారు. తెలం గాణలోని గ్రామీణ వ్యవసాయిక, భూపోరాటాలను చిత్రించిన నవలకు కొనసాగింపుగా కార్మికోద్యమ నవలలు వచ్చాయి. నిర్దిష్ట కార్మికపోరాటాలను చిత్రిస్తూ బి.యస్. రాములు ''బతుకుపోరు', రఫోత్తమరెడ్డి 'నల్లవజ్రం' నవలలు వచ్చాయి. 'బతుకుపోరు' నవలలో బీడీ కార్మికులపై జరుగుతున్న దోపిడీ, అణచివేత అని వార్యంగా పోరాట రూపం ఎలా తీసుకున్నాయో వర్ణి స్తుంది. 'నల్లవజ్రం' నవల సింగరేణి కార్మికుల జీవితా లను చిత్రిస్తుంది. తెలంగాణలో బీడీ పరిశ్రమ తెలంగాణ మహిళలను తనలో ఇముడ్చుకుంటే, సింగరేణి బొగ్గు పరిశ్రమ పురుషులను తనవైపు లాక్కుంది. ఈ రకంగా తెలంగాణలో ఈ రెండు పెద్ద పరిశ్రమలుగా విస్తరిల్లాయి. వాటిలో ఇమిడిపోయిన కార్మికుల జీవితాలను ఈ రెండు నవలలు చిత్రించాయి. కె.వి. నరేందర్ బొగ్గు గని కార్మికుల జీవితాలపై 'నల్ల సముద్రం' అనే నవల రాశారు. జాతశ్రీ 'సింగరేణి మండుతోంది' అనే నవల రాశారు. బీఎస్ రాములు సారాంశం అనే నవల రాశాడు.

అల్లం రాజయ్య, సాహు కలిసి రాసిన 'కొమురం భీం' నవలను. భూమి కోసం, తమ అస్తిత్వం కోసం నైజాం కాలంలో కొమురం భీం అనే గిరిజన నాయకుడి నేతృత్వంలో జరిగిన పోరాటాన్ని ఈ నవల చిత్రించింది. కొమురం భీం భార్య సోంబాయిపై పులుగు శ్రీనివాస్ ఒక జర్నలిస్టుగా 'అడవితల్లి' అనే నవల రాశారు. పి.చంద్ సింగరేణి పరిశ్రమలో మొదలైన కార్మిక ఉద్యమాన్ని 'శేషగిరి' నవలలో చిత్రించారు. శేషగిరి' నవలను అల్లం రాజయ్య, సింగరేణి కార్మికుల గత వర్తమాన భవిష్యత్ చరిత్రగా అభివర్ణించారు.

భూపాల్ 'పట్నమొచ్చిన పల్లె' నవలలో వర్తమాన తెలంగాణ గ్రామీణ వ్యవస్థను చిత్రించారు. జ్వాలాముఖి వేలాడిన మందారం అనే నవల రాశాడు. బోయజంగయ్య 'జగడం', వేముల ఎల్లయ్య 'కక్క, 'సిద్ధి' నవలలు దళిత చైతన్య విస్తృతిని పట్టిస్తాయి. భూతం ముత్యాలు 'సూర', 'పురుడు' నవలలు కూడా ఈ కోవలోకి వస్తాయి. ఈ రచనలు భాష, అభివ్యక్తి, భావప్రసారాల్లో నూతనత్వాన్ని సాధించాయి. కదిరె కృష్ణ వెదురుపొదలు అనే నవల రాశాడు. కాలువ మల్లయ్య ఇటీవలి కాలంలో మాదిగోడు, అస్పృశ్య కోయిల అనే దళిత నవలలు రాశాడు. అంతకు ముందు ఆయన నీ బాంచన్ కాల్మొక్తా, మాల పంకిడి గాడు, మాదిగ జీవితం, అంటరాని కోకిలమ్మ అనే నవలలు రాశాడు. ఈ నవలల్లో దళిత జీవితాల చిత్రణ జరిగింది. ముదిగంటి సుజాతారెడ్డి 'సంకెళ్లు తెగాయి' నవలలో కులవైరుధ్యాల చిత్రీకరణ జరిగింది. బోయి జంగయ్య నవల 'జాతర గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలంగాణ నుంచి స్రీవాద నవలలు వస్తే ఏ రూపంలో వుంటాయె ఈ నవల తెలియజేస్తుంది. ముదిగంటి సుజాతారెడ్డి 'ఆకాశంలో విభజన రేఖల్లేవు' రాడికల్ ఫెమినిజాన్ని వివేచిస్తూ రాసిన నవల. ననుమాసస్వామి 'మోహిని' అనే నవలను రాశారు. కులాంతర, వేదికా

వివాహాలను ప్రోత్సహించేందుకు మోహిని, చైతన్యలకు రచయిత వివాహం చేశాడు. ఈ నవలలో గీత కులవృత్తికి చెందిన మోహిని చైతన్యవంతురాలై అభివృద్ధిని అందుకుని నలుగురికి ఉపయోగపడే సమాజ సేవకు రాలిగా రూపు దిద్దుకుంటుంది. ఈ క్రమంలో రచయిత తెలంగాణ సామాజిక జీవనాన్ని చిత్రించారు. కె.వి.నరేందర్ పెళ్లి చూపుల్లోని దగాను ఎత్తిచూపుతూ 'అత్తారింటికి దారేది' అనే నవల రాశారు.

గీతాంజలి 'ఆమె అడవిని జయించింది' అనే స్త్రీవాద నవల రాశారు. అనిశెట్టి రజిత మట్టిబంధం అనే నవల రాసింది. జాజుల గౌరి రాసిన "వొయినం' నవలను దళిత స్త్రీవాద రచనగా చెప్పవచ్చు. ఇది 2012లో వచ్చింది. బోయ జంగయ్య రాసిన పుట్టుమచ్చను దళిత స్త్రీవాద కథగా చెప్పవచ్చు. ముహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాదిరెడ్డి సులోచన 1960-70 ప్రాంతంలో పుంఖాను పుంఖంగా నవలలు రాశారు. మాదిరెడ్డి సులోచన రాసిన తొలి నవల జీవనయాత్ర. మాదిరెడ్డి సులోచన అగ్నిపరీక్ష, పూలమనుసులు, భిన్నధృవాలు, పంతులమ్మ, చంద్రగుప్త, వీడని నీడ, జననీ జన్మభూమిశ్చ, తదితర నవలలు రాసింది. వృత్తిని ఇతివృత్తంగా తీసుకుని ఆమె రాసిన నవల సుషుప్తి. కుమ్మరి వృత్తిని ప్రధానం చేసుకుని ఆమె ఆ నవల రాసింది. ఆశయాల ఆఖరి మెట్లు నవల అప్పటి పేద, దళిత కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రయత్నించే క్రమంలో ఎదురయ్యే సమస్యలను, పేదరికాన్ని చిత్రించింది. ఎంబిబిఎస్ సీట్లు వచ్చి చదువు పూర్తి చేయడానికి ప్రయత్నించే క్రమంలో జీవితాలు ఛిన్నాభిన్నమైన అన్నాచెల్లెళ్ల కథ ఇది. ఉపకారవేతనాలు సకాలంలో విడుదల కాక ఇబ్బందుల పడే దీనస్థితిని ఆమె ఈ నవలలో చిత్రించారు. అప్పులు చేసి ఫీజులు కట్టి మెడిసిన్ కోర్సుల్లో చేరితే వారికి ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులేమిటో ఆమె రాసింది. ఉన్నత విద్యను పూర్తి చేయాలనే సంకల్పంతో కడుపు కట్టుకుని చదువుతూ వచ్చిన చెల్లె ఆకలిమంటలకు ఆహుతి అవుతుంది. యమ యాతన పడి వైద్యం పూర్తి చేసిన అన్న జీవితం కూడా ఆశయానికి దూరమే అవుతుంది. ఈ నవలలో కూడా తెలంగాణ ఉద్యమ సంఘటనలు ఉన్నాయి. ఎంబిబిఎస్ చదువుతున్న యువకుడి తమ్ముడు బుల్లెట్ తగిలి ప్రాణాలు కోల్పోయిన ఘటన ఈ నవలలో ఉంది.

శాంతిప్రబోధ 2005లో జోగిని అనే నవల రాశారు. జిగినుల దుర్భర జీవితాలకు ఆమె ఈ నవలలో చిత్రిక కట్టింది. నిజామాబాద్ కు చెందిన అమృతలత సృష్టిలో తీయనిది అనే నవల రాసింది. ఇందులో ఆమె కుటుంబ జీవితాన్ని చిత్రించింది. 1977లో ఈ నవల ఆంధ్రజ్యోతి వారపత్రికలో ధారావాహికగా వెలువడింది. కాలువ మల్లయ్య 'భూమిపుత్రుడు', 'సాంబయ్య చదువు', 'మాట్లాడే బొమ్మలు', బతుకుపుస్తకం' అనే నవలలు రాశారు. ఈయన నవలల్లో తెలంగాణ సామాజిక పరిణామ క్రమం చిత్రితమైంది. దళిత, బహుజన దృక్కోణం నుంచి కాలువ మల్లయ్య నవలలు నడుస్తాయి. కాలువ మల్లయ్య ఊరంటే, గువ్వల చెన్నా, దు:ఖం దు:ఖం, చీకట్లో చిరుదీపం, తెలంగాణ దేవదాసు, తపస్సు, మాయమౌతున్న పట్నం, విధిఘ్రాత, చదువుకొనబడును మొదలైన నవలలు కూడా రాశాడు. జగిత్యాలకు చెందిన ఎవి నరసింహారెడ్డి 1962లో ప్రేమజీవుల ఆదర్శ త్యాగాలు అనే నవల రాశాడు.

ప్రభుత్వ దమననీతికి తిరుపతయ్య రచయితగా బలై పోయాడనే అనిపించింది. అయితే ఆయన చాలా కాలానికి 1987లో 'బతుకు' అనే నవలను రాశారు. ఆ తర్వాత రెండు దశాబ్దాలకు 'జీవన సమరం' అనే నవలను మనకందించారు. తెలంగాణలోని దళిత బహుజనుల జీవన వాస్తవికతను ఆయన తన నవలల్లో ప్రతిబింబించారు.

పెద్దింటి అశోక్ కుమార్ 'ఎడారి మంటలు' అనే నవల రాశారు. తెలంగాణ పల్లెల అరిగోస చెప్పనలవి కాదు. నీటి కోసం తెలంగాణ ప్రాంతం నోరు తెరుచుకుని ఎదురు చూస్తున్న చకోరపక్షిలా వుంటుంది. అదే

సమయంలో భూగర్భ జలాలు కూడా అడుగంటిపోతు న్నాయి. ఈ సమస్యను తీసుకునే ఈ రచయితనే 'దాడి' అనే నవల రాశారు. ఎలుగుబంటు మనిషితో చేసే సహవాసాన్ని ఇతివృత్తంగా తీసుకుని ఆయన 'జిగిరి' అనే నవల రాశారు. ఇది అమెరికాలోని ప్రవాసాంధ్రుల సంస్థ ఆటా నిర్వహించిన పోటీలో బహుమతి అందుకుంది. అశోక్ కుమార్ 2005లో ఊరికి ఉప్పలం, 2010లో సంచారి అనే నవలలు రాశాడు. ఆయన 2001 నుంచి ఎడారి మంటలుతో నవలా రచనను ప్రారంభించాడు. ఖమ్మం జిల్లాకు చెందిన దిలావర్ సమిధలు అనే నవలను, జాతశ్రీ మట్టిబంధం అనే నవలలను రాశారు. నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ బ్రతుకుతాడు. అనే నవల రాశాడు. గౌండ్ల జీవితాన్ని ఆయన ఈ నవలలో చిత్రించాడు. దశరథ్ శతాబ్దాల నిశబ్దం, తెగిపడిన సంకెళ్లు అనే నవలలు రాశాడు. వీటిని విశాలాంధ్ర సంస్థ ప్రచురించింది. ఈ నవలల్లో ఆయన లంబాడీల జీవితాలను చిత్రించారు. తిరుకోవలూరు శశిరేఖ కాలానికి సమాధి అనే నవల రాశారు. ఈ నవలా వస్తువును పరిశీలించాల్సి ఉంది. ప్రముఖ సాహితీవేత్త సామల సదాశివరేవతి అనే నవలను రాశాడు. ఇది అముద్రితమని , రావులపాటి సీతా రామారావు 1968లో బ్రతుకుబొంగరం అనే నవల రాశాడు. ఆయన లక్షల్లో ప్రేమ, ఊరు మారిపోయింది, హృదయ వేదం అనే నవలలు కూడా రాశాడు. ఇది ఆంధ్రప్రభ నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందింది. ఐతా చంద్రయ్య ఇసుకగోడలు, ఆడపిల్ల, తల్లిభారతి, పడమటి సూర్యోదయం, సంధ్యావందనం, సత్తికొండ, దేశభక్తి అనే నవలలు రాశాడు. ఆయన 1990 నుంచి 2006 మధ్యకాలంలో ఈ నవలలు రాశాడు. కసిరెడ్డి వెంకటరెడ్డి మంగళ సూత్రం, రాగజ్వాల, సంకర జాతికి నీతి ఉన్నదా, వయసు పిలుపు, మాపల్లె, సుడిగుండాల్లో సూరీడు, బ్రహ్మముడి అనే నవలలు రాశాడు. వీరిద్దరు కూడా హిందూ సనాతన సంప్రదాయా నికి చెందినవారు.

ఎస్.ఎం.ప్రాణ్ రావు 1995లో డ్రీంబాయ్ అనే పిల్లల నవల రాశాడు. 1996లో రాసిన వెన్నెలలో కోనేరు అనే నవల రాశాడు. ఇందులో వేశ్యవృత్తిలోని దీనస్థితిని చిత్రించాడు. 1994లో రాసిన నీలిపాప అనే నవలను పర్యావరణం ఇతివృత్తంగా రాశాడు. సిరులయ్య అనే నవల రాసి పోటీలో బహుమతి పొందాడు. నీలాంబరి నవలలో దొంగ బాబాల గురించి, వారి రహస్యాలు గురించి రాశాడు. రిజర్వేషన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నీటి నీడ అనే నవల రాశాడు. వసంతరావ్ దేశ్‌పాండే 'భూమి గుండ్రంగానే ఉండాలి అనే నవల కూడా రాశాడు. డా॥ శంకరయ్య పడమటి కోటలు అనే నవల సపిబ్రౌన్ అకాడమీ నవ్య తెలుగు వారపత్రిక సంయుక్తంగా నిర్వహించిన నవలల పోటీలో లక్ష రూపాయాల బహు మతిని అందుకుంది. అది నవ్య వారపత్రికలో ధారా వాహికగా ప్రచురితమైంది. తెలంగాణ భాషా నుడికారంతో రాసిన నవల ఇది.

ఖమ్మంజిల్లాకు చెందిన కె,రామచంద్రమూర్తి కాల మేఘం అనే నవల రాశాడు. అమెరికా విధానాలు ప్రపంచవ్యాప్తంగా ఏవిధమైన ప్రభావాలు చూపుతున్నాయ నేది ఈ నవల ఇతివృత్తం.

సిద్దిపేటకు చెందిన చొప్పదండి సుధాకర్ బిజినెస్ అనే నవల రాశాడు. ఇది వార్త దినపత్రికలో ధారావాహికగా ప్రచురితమైంది. గూడ అంజయ్య 2010లో పాలిమేర అనే నవల రాశాడు. ఎమర్జెన్సీ కాలంలో ఉద్యమకారుల జీవితాలను, నిర్బంధాలను, ప్రేమలను, జైళ్ల పరిస్థితులను ఆయన ఈ నవలలో చిత్రించాడు. ఎలికట్టె శంకరరావు దేవుని రాజ్యం అనే నవలను, గుండెపంగు రవికుమార్ మహిళ అనే నవలలను రచించారు. అన్వర్ జమీలాబాయి అనే నవలను ఇటీవల రాశాడు. బెజ్జారపు రవీందర్ రాసిన తాటక అనే నవల ఇటీవల వచ్చింది.

మై గరీబ్ హూ' నవలను డా.అఫ్సర్ తెలంగాణ ముస్లిం జీవతతొలి నవలగా నిర్వచించాడు ముస్లింవాద నవలల్లో స్కైబాబ, 2015లో రాసిన 'ఆపా' నవల మాత్రమే

కన్పిస్తున్నాయి. ఇంకా ముస్లింవాద నవలలు రావల్సే ఉంది. అంపశయ్య, ముళ్లపొదలు, అంతస్రవంతి నవలలు తెలంగాణలో కొత్తగా ఆవిర్భవించిన మధ్య తరగతి జీవితాలను చిత్రిస్తాయి. ఈ మూడు కూడా సీక్వెల్ నవలలు.

తెలంగాణ అస్తిత్వ ఉద్యమం సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో బలంగా వ్యక్తమవుతున్న ప్రస్తుత తరుణంలో వచ్చిన నవల లోకేశ్వర్ 'సలాం హైదరాబాద్'. తెలంగాణ చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ ప్రత్యేకతలను, నిర్దిష్టతలను ఈ నవల ప్రతిబింబిస్తుంది. తెలంగాణ అస్తిత్వ ఉద్యమ నవలగా దీన్ని పరిగణనలోకి తీసుకోవచ్చు. మొత్తంగా తెలంగాణ నవల ఇటీవలే ప్రారంభం కాలేదని, తెలుగు నవల ఆవిర్భావానికి తెలంగాణ నవలలో కూడా బీజాలున్నాయని మనం అర్థం చేసుకోవచ్చు. అలాగే గ్రామీణ జీవితాన్ని, ఉద్యమాలను, ప్రజా సంఘర్షణలను ఈ నవలలు చిత్రించాయి. ప్రజల నుంచి దూరం కాని తెలంగాణ నవల తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ వస్తున్నది. ఇదే సమయంలో మధ్యతరగతికి సంబంధించిన నవలలు ఇంకా విస్తృతంగా రావాల్సే వుంది. ఇప్పుడు రచయితలుగా, మేధావులుగా, కవులుగా ఎదిగిన తెలంగాణవారు తమ తమ ఆత్మకథలు నవలారూపంలో రాస్తే తెలంగాణ సామాజిక, సాంస్కృతిక చరిత్ర మన ముందు నిలబడుతుంది.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# స్నేహితుల్ని హత్తుకున్న స్మృతి కవిత్వం

- సుంకర గోపాలయ్య, తెలుగు శాఖాధ్యక్షులు, పీఠికాపురాదిస ప్రభుత్వ కళాశాల, కాకినాడ.

తెలుగు కవిత్వంలో అనేక ఉద్యమాలు ఉన్నాయి. అందులో భావకవిత్వం ఒకటి. భావకవిత్వంలో 6 శాఖల్ని డా. సి. నారాయణరెడ్డి గారు గుర్తించారు. అందులో 'స్మృతి కవిత్వం ఒకటి' మిత్రుల్ని కోల్పోయిన కవులు స్మృతి కవితల ద్వారా వారిని తల్చుకున్నారు. ఇందులో సమాజ తీరును, ధోరణిని తెలిపే అంశాలు కూడా ఉన్నాయి.

మనకు రక్తం పంచిన వాళ్ళు రక్త సంబంధికులు కుటుంబం నుండి బయట అడుగు పెట్టాక మనతో నడిచేవాళ్ళు ఉంటారు. మనల్ని నడిపే వాళ్ళు అంటారు. మన వెంట ఉంటారు. స్ఫూర్తి ప్రదాతలు ఉంటారు. వాళ్ళు మిత్రులుగా ఉండవచ్చు. గురువులు అయి ఉండవచ్చు. మన మనస్సుకు దగ్గరగా ఉంటారు. వారిమే మనం ప్రేమగా ఆత్మీయులుగా భావిస్తాం. కుటుంబ సభ్యుల నుండి ఆదరణ లేకపోయినా 'ఆత్మీయులు' మనల్ని ఆదరిస్తారు. ప్రేమతో సాయపడతారు. మన ఎదుగుదలలో భాగం అవుతారు. అలాంటి ఆత్మీయుల్ని కల్పోయిన కవులు వారిని కవిత్వంలో జ్ఞాపకాలుగా తల్చుకున్నారు. ఆత్మీయుల స్మృతి గురించి చర్చించు కుందాం.

**మిత్రులు :**

మిత్రుడు, స్నేహితుడు, చెలికాడు, ఏ పదమైన ఈ మాట ఒక భరోసా. మంచి ఓదార్పు. స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అన్నాడు ఓ సినీకవి. బాల్యం నుండి మన వెంట ఉండి నడిచే వ్యక్తి కావొచ్చు, పాఠశాలలో మనతో చేరవచ్చు, కళాశాల చదువులో చేయి కలపవచ్చు. ఇలా రెండు మనస్సులు, భావాలు కలసిన వారు స్నేహితులు. ఒకొరికొకరు సహకరించుకుంటూ జీవితాల్లో వంతెనలు అయిన మిత్రులు ఎందరో ఉన్నారు. స్వార్థం లేని చెట్టు లాంటి మిత్రుడు దొరకడం గొప్ప అదృష్టం. నిజమైన మిత్రుడికి మించిన ఆస్థిలేదు. స్నేహానికి రక్త సంబంధాలు ఉండవు. స్నేహం ఒక అనుభూతి. తల్లిదండ్రులకు పంచుకోలేని విషయాలను మిత్రులతో పంచుకుంటారు. గుండె బరువు దించుకుంటారు. స్నేహం ఒక ఆత్మబంధం. "ఓ ఉత్తమ స్నేహితుడు, వంద ఉత్తమ గ్రంథాలతో సమానం" అంటారు కలాంగారు. ఎడారిలో ఒయాసిస్సు లాంటిది స్నేహం.

అలాంటి మిత్రులను కోల్పోయిన కవులు, వారిని తల్చుకుంటూ, కవితలు రాశారు. స్నేహాన్ని సాహిత్యంలో నిలుపుకున్నారు మిత్రుల్ని కోల్పోయి, కవిత్వంలో ఓదార్చుకున్న కవుల కవితల్ని పరిశీలిద్దాం.

శ్రీశ్రీ తన మిత్రుడు కొంపెల్ల జనార్ధనరావు మరణించినపుడు ఓ కవిత రాశారు. మహాప్రస్థానాన్ని మిత్రునికి అంకితం ఇచ్చారు. జనార్ధనరావు శ్రీశ్రీకి ఆప్తమిత్రుడు, కవి, విమర్శకుడు కూడా అయిన జనార్ధనరావు ఉదయిని పత్రికను నడిపారు క్షమ వ్యాధివల్ల ఆకస్మికంగా మరణించారు. ఆ బాధ నుండి తేరుకోవడానికి శ్రీశ్రీ ఈ ఎలిజి రాశారు. ఈ కవిత 103 పాదాలు ఉంటుంది. కొంపెల్ల, శ్రీశ్రీని కాబోయే మహాకవిగా గుర్తించిన వ్యక్తి.

తల వంచుకు వెళ్ళిపోయావా, నేస్తం
సెలవంటూ తీ లోకాన్ని వదిలి...
తలపోసిన వేవీ కొనసాగక పోగా
పరివేదన బరువు బరువు కాగా
అటుచూస్తే, ఇటు చూస్తే ఎవరూ
చిరునవ్వు, చేయూతా ఇవ్వక
మురికితనం, కరుకుతనం నీ
సుకుమారపు హృదయానికి గాయం చేస్తే
... ... ... ... ... ...
వెక్కి వెక్కి ఏడుస్తూ వెళ్ళిపోయావా నేస్తం

తలవంచుకు వెళ్ళిపోయావా నేస్తం

(మహాప్రస్థానం, పుట.76)

జనార్ధనరావు బాగా చదువుకున్న వాడు. ఏవేవో సాధించాలనే తపన కలవాడు. అభ్యుదయ భావాలు మెండుగా ఉన్నాయి. ఉదయిని పత్రికకు మంచి పేరు వచ్చింది. అయినా కవులు రచనలు పంపేవారు కారు. చందాలు బొత్తిగా లేవు. అందుకే శ్రీశ్రీ మురికతనం, కరుకుతనం లాంటి మాటలు వాడారు. తన మిత్రునికి అడుగడుగున శత్రువులు, వంచనలు కనుకనే కవి ఈ ధూర్తలోకంలో, మిత్రుడు నిలబడలేక పోయాడని అంటున్నాడు. ఇద్దరూ కలసి ఎన్నో చేద్దామనుకున్నారు. కానీ నేస్తం వేళ్లిపోయాడు.

దేన్ని వెతుక్కుంటూ వెళ్ళావోయ్ నేస్తం
ఎంత అన్యాయం చేశావోయ్ నేస్తం
ఎన్ని ఆశలు నీ మీద పెట్టుకొని
ఎన్ని కలలు నీ చుట్టు పోగు చేసుకొని
అన్నీ తన్నే వేశావా నేస్తం !
ఎంత దారుణం చేశావమ్మా నేస్తం

(మహాప్రస్థానం, పుట.18)

ఈ కవితలో అడుగడుగున మిత్రుని మీద ఉన్న అపారమైన ప్రేమ వెల్లడవుతుంది. ఇద్దరూ సాహిత్యం సమస్తం అనుకున్నారు. ఊళ్ళుతిరిగారు. ఉదయిని సంచికలు పట్టుకు తిరిగారు. మిత్రుడు గుర్తుకు వచ్చినప్పుడల్లా కవి కదిలిపోతున్నాడు. మృత్యువు చేసిన మోసాన్ని నమ్మలేకున్నాడు. తన మిత్రుడు మరణించినా లోకం మామూలుగానే ఉంది. ఎవరి పనుల్లో వాళ్ళు ఉన్నారు. తను, మరో ఆరుగురు మిత్రులు తప్ప ఎవరు దుఃఖించలేదని, మిత్రుని పట్ల సానుభూతి లేని లోకాన్ని గురించి కవి నిర్మొహమాటంగా చెప్పాడు. తన నేస్తాన్ని కనబడని ఊహ కబళించిందని తీవ్రవేదనకు గురై య్యాడు. కానీ కవి తేరుకున్నాడు. మిత్రుని స్ఫూర్తిని కొనసాగిస్తానని గట్టిగా అనుకున్నాడు.

లేదు, నేస్తం! లేదు
నీ ప్రాభవం మమ్మల్ని వదల లేదు
నిరుత్సాహాన్ని జయించడం
నీ వల్లనే నేర్చుకుంటున్నాము
ప్రతికూల శక్తుల బలం మాకు తెలుసు
భయం లేదులే అయినప్పటికీ
నీ సాహసం ఒక ఉదాహరణ
నీ జీవితమే ఒరవడి
నిన్న వదిలిన పోరాటం
నేడు అందుకొనక తప్పదు

(మహాప్రస్థానం, పుట.20)

మిత్రుడు ఆశయాలను ముందుకు తీసుకెళ్లగలమని కవి ఉత్సాహంగా చెప్పుకున్నాడు. మిత్రుని సాహసాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన వదిలిన పోరాటాన్ని అందు కుంటానని కవి ప్రకటించాడు.

కావున ఈ నిరాశామయలోకంలో
కదన శంఖం పూరిస్తున్నాను !
ఇక్కడ నిలబడి నిన్ను
ఇవాళ ఆవాహనం చేస్తున్నాను
... ... ... ... ...
ఇలా చూడు నీ కోసం
ఇదే నా మహాప్రస్థానం

(మహాప్రస్థానం, పుట.76)

ఇలా మిత్రునికి, శ్రీశ్రీ ఘనమైన నివాళి అర్పించాడు. తన చిన్ననాటి మిత్రురాలు 'దొండపాటి మీరాబాయి" చనిపోయినపుడు శిఖామణి "ఎందుకొస్తావే జ్ఞాపకానికి మీరా" అంటూ స్మృతికవిత రాశారు. ఇది గొప్ప ఎలిజి. మీరాబాయి జ్ఞాపకాలు కవిని చుట్టుముట్టాయి. ఏమీ పాలుపోవడంలేదు. స్మృతులు వెల్లువలా వస్తున్నాయి. ఆ దగ్గరితనం గుర్తొచ్చింది. దూరమైన తనం మెలి పెడుతోంది. ఈ కవితలో శిఖామణి అక్కడక్కడ జీవితం ఆడే ఆట గురించి వ్యాఖ్యానాలు చేశారు.

ఒక్కోసారి ఏమీ చాతకాదు
పుత్త జ్ఞాపకానికి తెచ్చుకోవడం తప్ప
చానాళ్లయింది కదా చనిపోయి
ఎందుకొస్తావే జ్ఞాపకానికి మీరా
ఈశాన్య పవనమై
కాళహస్తి కొమ్మబొమ్మవై
అమ్మలేనినా చీకటి బాల్యాన్ని వెలిగించావు
(నల్లగేటూ నందివర్ధనంచెట్టు, పుట.127)

కవి తన స్నేహితురాల్ని, అమ్మగా భావించాడు. అమ్మ లాంటి తోడుగా భావించాడు. తల్లిలేని పిల్లాడైన శిఖా మణి, ఆమె కుంకుడు పులుసుతో తలంటి స్నానం చేయించేది. తలదువ్వేది. ఇద్దరూ పేట సందుల్లో హాయిగా ఆడుకునే వాళ్ళు. ఒకొకికొకరు ఉడికించుకునేవారు.

వీరీ వీరీ గుమ్మడి పండు ఆటలో
పంచాతి పిడకల గూడులో దాక్కున్నప్పుడు
తేలు కుట్టి నేనేడుస్తుంటే
నన్ను చూసి నాకంటే నువ్వే ఎక్కువ ఏడ్చావు గుర్తుందా
ఇప్పుడు ఎవరి ఏడ్పులు వారివే తప్ప
ఇతరుల కోసం ఏడ్చే మనుషులేరి మీరా!
(నల్లగేటూ నందివర్ధనంచెట్టు, పుట.76)

ఇలా ఇద్దరూ కలసి దొంగా పోలీసు, పచ్చాకుబైరాకు, దూదూపుల్లా దుక్కుడుపుల్ల ఆటలు ఆడుకున్నారు. అన్నీ ఆటల్లోను ఆమె గెలిచేది. కానీ "జీవితం పెద్దపులికి" తన మిత్రురాలు దొరికి పోయిందని కవి కన్నీళ్ళు పెట్టు కున్నాడు. అయినా కవి మీరా జ్ఞాపకాలను, ఇప్పటికీ తల్చుకుంటూనే ఉన్నాడు.

చిన్నప్పుడు
భుజాలమీద చేతులేసుకుని
పంటచేలో పరిగెలేరుకున్నట్టు
ఎండాకాలంలో ఏటివార
ఉప్పు డొంకల్లో
ఎండు పుల్ల లేరుకున్నట్టు
పొద్దు తిరుగుతున్న వయస్సులో
మీరా ఇప్పుడు నీ జ్ఞాపకాలేరుకుంటున్నాను
(నల్లగేటూ నందివర్ధనంచెట్టు, పుట.76)

బాల్యంలో తనకో ఆసరాగా ఉన్న మీరా, ఇలా వెళ్ళిపోవడం కవిని తీవ్రంగా కలచివేసింది. పొద్దు తిరుగుతున్న వయస్సులోకవి పసిమనసుల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు. డా ఎన్.గోపి తన మిత్రుడు "వైసివీ రెడ్డిగారు" మరణించిన సందర్భంలో "వైసీవీరెడ్డిగారూ" అంటూ ఓ స్మృతి కవిత వెలువరించారు. వైసివీరెడ్డి సొంత ఊరు కడప. కవికి కుటుంబ మరియు సాహితీ మిత్రుడు. కవితో ఆయనకు మంచి అనుబంధం ఉంది. మిత్ర బంధం ఉంది.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# మధుర జ్ఞాపకాలు మన యాదిలో "గ్రామీణ ఆటలు పరిశీలన"

- నాగజ్యోతి సూరేపల్లి, స్కాలర్, తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్.

నాటి కాలంలో కనిపించిన పిల్లల ఆటలు నేటి తరంలో కనుమరుగవుతున్నాయి. వాటి కారణాలు ఏమైనా ఉన్నాయి. మానవుని పరిణామ క్రమంలో తొలిపొద్దు జీవితంలో అమ్మ మాటలు తొలిజ్ఞానం అయితే రెండవది ఆటలనే చెప్పవచ్చు. బడివెట్లకు ముందే నందు, గొందులల్లో ఇల్లు వాకిట్లల్లో పిల్లలందరూ ఒక తరం నుంచి మరొక తరం వరకు మార్పు, చేర్పులతో అడుకునే వాళ్ళు అవి గ్రామీణ ఆటలు జనం మధ్యలోనూ జన పదాలుగా మరుపురాని, మచ్చలేని మనుషుల మధ్యలో మరిచిపోలేని మధుర జ్ఞాపకాలు మన యాదిలో గ్రామీణ ఆటలు అందులోని కొన్నింటిని పరిశీలిస్తే ...

**గ్రామీణ ఆటలు :**

వాతావరణం, ప్రజల జీవన విధానంలో నగరాల కంటే గ్రామీణ జనపదాలు దేశ నిర్మాణానికి పట్టుకొమ్మలు, వారి యొక్క సంస్కృతి సంప్రదాయాలు, విభిన్నమైన ఆచారాలు, వ్యవహారాలతో కూడికొని ఉంటాయి. అందులో మన చిన్నతనంలోని గ్రామీణ వాతావరణం చాలామందిని అలుముకొని ఉంటుంది. వాటికి వెన్ను ముకలవంటివి పిల్లల ఆటలు అవి ...

**ఒంగుడు - దూకుడు :**

ఎంత మంది అయినా ఆడవచ్చు. ఆడేవిధానం : ఒక్కరు దొచ్చ (దొంగ) అవుతారు. దొచ్చయిన వారు ఒంగుతారు పూర్తి భూమికి రెండు చేతులు పెట్టి ఉం టాడు. మిగిలిన వారు ఆయన మీద చేతులు పెట్టి అతని వీపుపై నుంచి దూకుతారు, దొచ్చ అయినవారు ఒకసారి నేలపైన చేతులు పెడితే మిగతా వారు అతనిపై నుంచి దూకుతారు. ఇంకోసారి (దొచ్చ అయిన వ్యక్తి) పాదాలపై చేతులు పెడతారు. తరువాత మోకాల్లపై చేతులు పెడితే దూకుతారు. తరువాత తొడలపై చేతులు పెడితే అతని పైనుంచి దూకుతారు. ఇలా దొచ్చపెట్టిన వారు రెండు జానలు ఎత్తు నిలబడతారు. అతనిపైనుంచి దూకినాక రెండు మూరలు ఎత్తుమళ్ళీ పెడితే అతనిపై నుంచి దూకుతారు. తర్వాత ఒక పంగదూరం పెడతారు పై నుండి దూకితే ఏమీకాదు (ఐ జంపు) దూకకపోతే, దూకని వారు దొచ్చ (దొంగ) పెడతారు. ఒకవేళ దూకితే ఒక్కొక్క పంగ, మూర పెరుగుతూ దొచ్చవ్యక్తి నిలబడ తాడు. ఇలా దొచ్చవారి పైనుంచి దూకితే గెలిచినట్టుగా పిల్లలు సెలవు రోజుల్లో లేదా సాయంత్రం పూట ఆడుతారు.

**పెండపుర్రు రాయిపుర్రు :**

బడికి సెలవు వచ్చిన రోజు స్నేహితులందరూ ఆటల గురించి ఆలోచిస్తారు. అందులో పెండపుర్రు. రాయిపుర్రు ఆడే విధానం, అవసరమగు వస్తువులు పెండా (పచ్చిది, ఎండినా) రాయి, రాప్ప, చిన్నకర్ర (అడుగు), పెద్దకర్రలు (3 నుంచి 5 అడుగుల పొడుగు ఉంటుంది). ఈ ఆట ఆడేందుకు చాలా స్థలం కావాలి. వీధిలో కూడా ఆడ వచ్చును. మొదలు పెట్టెస్థానంలో ఒక చిన్న గుండ్రంగా గీతలు గీసి ఉండాలి. ఆ గుండ్రంలో చప్పట్లు వేసి అందులో ఓడిపోయిన వారు దొంగ, దొంగ అయిన వాడు ఆ గుండ్రంలో చిన్న కర్రను రెండుచేతులతోపైకి ఎత్తి నిలబడాలి. మిగిలినవారు ఎవరో ఒక్కరు అతని చేతిలోని కర్రను తన దగ్గర కర్రతో గట్టిగా తన వెనక్కు చిమ్మాలి (నెట్టాలి) నెట్టుకుంటూ వెళ్తుండగా అక్కడ, చుట్ట ప్రక్కల వారు వారి పొడుగు కర్రతో ప్రక్కల కనిపించేపెండ, రాయి జాయింట్ కర్రపై పెట్టి ఉంచాలి. లేదా అంటే దొంగ, పెండ, రాయిపై కర్రను పెట్టాలి ఆ వ్యక్తి పెద్ద కర్రని రాయిపై పెట్టకపోతే చోర్ పెట్టే వ్యక్తి అంటుకుంటే అతడు దొంగ అవుతాడు. లేదా ఐదుగురిలో ఒకడు ఔట్ అయితే

ఇంతకు ముందు ఔట్ అయిన వ్యక్తి కర్రను కుడి, ఎడమ కాళ్ళ మధ్య పెట్టుకొని, కుంటు, కుంటూ మొదట గీసిన గుండ్రంలో వేయాలి. వేస్తే ఔట్ అయిన వ్యక్తి దొంగ మొదలు పెడుతాడు మధ్య బి.సి. లేదా చిన్నకర్ర క్రింద పడితే ఆ వ్యక్తి దొంగగా మళ్ళీ మొదలు పెడతారు.

ఇలా పెండపుర్రు, రాయి పుర్రు, దొంగ కాని వారి కర్రరాయి రప్ప, పెండ, ఇతరుల కర్రపైనా పెట్టి ఆడుతూ ఉండాలి.

**ఉప్పుబెద్దలు :**

గణపవరం గ్రామంలో పెద్దలందరూ వారి వారి పనులకు పోతారు. బడిపిల్లలు అందరూ ఎవరి ఇంటి దగ్గర వారు ఉన్నారు. సుప్రియ, రేణుక, యమున, ఉమా, రమాదేవి, త్రివేణి, కవిత, దేవి స్వాతి ఇలా కొద్దిమంది కలిసి ఉప్పుబెద్దలు ఆడుకుంటున్నారు. ఆటలో రెండు టీమ్‌లు (బృందాలు) ఉంటాయి. ఉదా : పదిమంది ఆడితే, ఐదుగురు ఒకవైపు, మరో ఐదుగురు ఇంకొవైపు. ఐదు గీతలు 14 అడుగుల దూరం తయారు చేసుకుంటారు. ఒక్కోగీత మీద ఒక్కొక్కరు కాపలా ఉంటారు. మిగిలిన ఐదుగురు ఐదు మందికి కాపలా వారిని, అటు ఇద్దరు ఇటు ఇద్దరు నిలబడి ఉంటారు. ఐదో వ్యక్తి కాపల వ్యక్తి చేతి మీద కొడితే లాగ్ తీసినట్లు అలా ఒక్కొక్కరు కాపలా వారిని తప్పించుకొని చివరి ఐదో వ్యక్తి దగ్గరకి దాటి ఉప్పు తీసుకోవాలి (క్రిందమట్టి), అప్పుడు ఉప్పు పేలంది అంటారు. అప్పుడు ఐదుగురు కాపలా వారు ఒక్కసారిగా అందరూ దిక్కులు (ఉత్తరం నుంచి, దక్షిణం లేదా పడమర నుంచి తూర్పు) దిక్కులు మారితే తప్పించుకునే వాళ్ళు ఎవరు అంటుకోవద్దు, అంటించుకుంటే ఐట్ అవుతారు. టీమ్ (బృందం) మొత్తం, అంటుకోకుండా అంటించుకుంటే ఒక్కొక్క వ్యక్తి ఉప్పు ఇస్తూ మొదటి వ్యక్తి కాపలా వ్యక్తి దాటితే ఉప్పు వెళ్ళిందంటూ ఒక్కో టీమ్ ఒక్క విజయం అయిన్నట్లు, ఇలా మొదటి సారి లాగే మళ్ళీ ఆట మొదలవుతుంది.

**కోతి కొమ్మచ్చి :**

అందరూ చప్పట్లు వేసి, ఒకరిని దొంగ అనుకుంటారు. దొంగ వ్యక్తి చెట్ల దగ్గర 3 అడుగులు గుండ్రంగా గీత గీసి అందులో నుంచి దొంగకాని వ్యక్తులు ఒక్కరు తన కాళ్ళుపైకి లేపి అందులోంచి చిన్నకర్రను (1 అడుగుకర్ర) దూరంగా విసురుతారు. దొంగ అయిన వ్యక్తి కర్రను తీసుకొని వచ్చేలోపు అందరు చెట్టుకొమ్మల మీదకు ఎక్కుతారు. దొంగ వ్యక్తి కర్రను గుండ్రంలో వేసి చెట్టు మీద వ్యక్తులను అందుకుంటాడు. ఆలోపు ఎవరో ఒకరు ఆ చివరి ఈ చివర నుంచి కిందికి దూకి ఆ కర్రను పట్టుకుంటే ఆట మళ్ళీ మొదటి నుంచి ఆడాలి ఆ కర్రను పట్టుకునే లోపు దొంగ వ్యక్తి అంటుకుంటే అతను దొంగ అవుతాడు. లేదా ఆట అయిపోయి మళ్ళీ మొదటి నుంచి ఆడుతారు. కోతిలాగే కొమ్మలు ఎక్కుతూ, దూకుతూ ఆడే ఆట కోతికొమ్మచి చెట్లు ఎక్కువగా ఉన్నదగ్గర ఆడుకుంటాము.

**చిట్లంకి :**

రెండు బృందాలు, సరిసమానంగా, ఒక బృందం ముందుగా ఆడుతారు. 10 అడుగులు అటూ ఇటూ రెండు బృందాలు ఉంటాయి. మధ్యలో 7 రాళ్ళు. ఒక రాయిపైనా ఒకటిగా పేరుస్తారు. అవరోహణ క్రమంలో రాయి లేదా బెచ్చా, కుండపెంకులు 7 ఒక దాని పై ఒకటిగా మిద్దె లాగా పేరుస్తారు. గుండ్రంగా, బంతి ఆకారంలో ఉండేలా రబ్బరు బంతిని ఒక్కో బృందం ఒకరి తర్వాత ఒకరు వాటిని కింద కూల్చడం జరుగుతుంది. లేదా ఒక్కో బృందం అందరూ బంతిని విసిరితే రాళ్ళు పడకపోయినా అందరివి బంతులు డైరెక్ట్‌గా ఒక్క స్టెప్‌గా బంతి పట్టుకుంటే వారి బృందం అందరూ ఔట్ మరొక బృందం వారు ఇలా ఆడుతారు. ఒకవేళ చిట్లంకి (7 రాళ్ళు) బంతి తగిలి పడిపోతే ఆ బంతితో కూల్చిన బృందం వారు బంతి తగలకుండా ఆ రాళ్ళు కూలకుండా పేర్చాలి. పేర్చిన తర్వాత ఆ బృందం చిట్లంకి, చిట్లంకి అనుకుంటూ అరుస్తూ, చప్పట్లు కొడుతారు అప్పుడు ఆ బృందం వారిని విజేయులుగా భావిస్తారు. ఒకవేళ బంతి

తలిగితే మరొక బృందం వాళ్ళు ఆట మొదలుపెడుతారు. ఇలా చిట్లంకి ఆడ ఆడుతారు.

**మా తాత ఉత్తరం :**

ఉత్తరం ఎక్కడికి పోయింది ఇందులో చాలామంది ఆడుతారు. అందరూ గుండ్రంగా కూర్చోవాలి. కర్చీప్ (రుమాలు) తీసుకుని మధ్యలో ఉంచి గుండ్రంగా చుట్టి తిరుగుతూ మా తాత ఉత్తరం అంటూ తిరగాలి. కూర్చున్న వాళ్ళు ఎక్కడికి పోయింది అంటారు. ఇలా అంటూ తిరుగుతూ ఒకరి దగ్గర కర్చీప్ వేస్తారు. కర్చీప్ వేసిన వాళ్ళు అక్కడ ఉన్నవారి స్థలం దగ్గర కూర్చోకపోతే వేసిన వాళ్ళు వెనకగా వెళ్ళి కొడుతారు. తర్వాత కర్చీప్ వేసిన వాళ్ళు అంటించుకోవాలి. వారు ఔట్ కాకుండా వాళ్ళ స్థలంలో కూర్చోవాలి. మళ్ళీ కర్చీప్ వేసి వాళ్ళు అలా ఆడుతూ ఉంటారు. ఔట్ అయిన వాళ్ళు ఇలా మా తాత ఉత్తరం ఆట మొదలు పెడుతారు.

**గోళీల ఆట :**

చిన్నతనంలో చేతిలో గోళీ పట్టుకుండాఉండని వారిని ఊహించుకోలేము. గోళీలలో రకాలు (తిరూలు) : డిమ్మ్, త్రిభుజం, సవాల్, బొంబాయి, గుంటలో గోళీలు, సుడ్డు, జానబేత్త, తగిలితే ఒకగోళి మొదలైనవి రకాలు. డిమ్మా (దీర్ఘచతుర్రం ఆకారం గీసి మధ్యఒక గీత గీయాలి. ఆ గీతపైన గోళీలు వరస క్రమంలో పెట్టాలి. మన ముందు డిమ్మిలో గోళీలు పెట్టి మనం డిమ్మి నుంచి 8 ఆడుగుల దూరంలో ఒకటి బారుగా గీత గీసి ఆ గీత దగ్గరకు ఆడే వాళ్ళు అందరూ డిమ్మి నుంచి కొట్టు గోళీలతో గీత వైపు విసుర్తారు. అది గీత దాటితే చివరగా లేదా గీతకు దగ్గరగా ఉన్న వారు 1, 2, 3, 4 ఇలా నిర్ణయించుకుంటారు.ఆ తర్వాత మొదటి వారు డిమ్మిలోనికి గోళీలను విసురు తారు. తగిలితే ఆస్, లేదా డిమ్మి ఉన్నదానికి బదులు పైన్ కింద ఒక గోళీ కూడా కొట్టకపోతే ఔట్ అయినట్లు, ఒకవేళ ఇర్రుకటితే ఆడుతాడు. మళ్ళీ ముందు నుంచి గోళీ వరసక్రమం వేస్తారు. ఇలా ఆటమొదలైతే ఒక్కొక్కరి ఆస్‌తో లేదా డిమ్మిలో గోళీలు అన్ని బయటకు వెళ్లి తీసుకోవచ్చు కొట్టుడు గోళీతో లేదా చివరి ఇద్దరు మిగిలితే సమానంగా పంచుకొంటారు లేదా ఎవరో ఒకరు ఔట్ అవుతారు. ఇలా గోళీలు రకాలు ఒక్కొక్క తీరులో ఆడుతారు. గోళల బదులు, రూపాయి బిళ్లలు ఆడుతారు. గోళీల ఆటలు పది రకాలకు పైగా ఆడుతారు.

ఇలా ఎన్నో గ్రామీణ ఆటలు, వీధికో, పల్లెకో, గూడెంకో, ప్రాంతంకో, గ్రామానికో, పాత, కొత్త ఆటలు ఉన్నాయి. మట్టిలో మాణిక్యాలని వెలుగు తీయాల్సిన తరుణం మన ముందు ఉంది.

**ముగింపు :**

నేటి కాలంలో ఆటలు చిన్నగదిలోనే కంప్యూటర్స్ లోనో, ఆంగ్ల ఆటలతో సమయం వృదా చేస్తున్నారు. అమ్మ భాషలు, జన సంబంధాలు లేకుండా ఉంటున్నారు. అమ్మ మధుర జ్ఞాపకాలు మన యాదిలో లేకుండా నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యక్తి అభివృద్ధిలో భాగంగా పిల్లలను పరుగులు తీయిస్తూ, సమయం, స్థలం లేకపోవడం గ్రామీణ వాతావరణంలో మందిని చూడక పోవడం, వలన దాదాపు రెండు తరాలు జనపదులు, గ్రామీణ ఆటలు మరిచిపోతున్నారు. ఈ ఆటలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కోతీరు, కొన్ని మార్పు చేర్పులతో ఆడు తారు.



BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# జాతరల్లో గ్రామ దేవతలను ఆరాధించే విధానం - విశ్వాసాలు, ఆచారాలు

- పి. రమేష

జానపదుల జాతర్లలో మంత్రకంటే తంత్రానికి ఎక్కువ ప్రాధాన్యత వుంటుంది. గ్రామ దేవతలను అలంకరించి గుగ్గిలం, సాంబ్రాణి ధూపం వేస్తారు. భక్తులు వారి వారి ఇష్టం మేరకు అమ్మవారికి ఆరగింపులు తెస్తారు. జాతర రోజు అమ్మవారి మందిరాన్ని వేప, మామిడి ఆకులతో అలంకరిస్తారు. భక్తులు జాతరకు దూర ప్రాంతాల నుండి బండ్లు కట్టుకొని వస్తారు. మొక్కులున్న వాళ్ళ బోనం సమర్పిస్తారు. కోడిని, వేటను బలిగా సమర్పించే సంప్రదాయం నడుస్తోంది. జాతర రోజులలో భక్తులు గొర్రెలతో బండ్లు లాగిస్తూ ఆ బండ్లపై అమ్మవారి ప్రతిమవుంచి సాంబ్రాణి ధూపంతో అమ్మవారి గుడి చుట్టూ తిప్పుతారు. జాతరరోజు సాయంత్రం అమ్మవారి రథోత్సవం జరుగుతుంది. అదేరోజు రాత్రి అన్నంవండి అమ్మవారి ఎదుటపోసి దానిపై కుంకుమచల్లి ఆరగింప చేసి ఆ అన్నాన్ని గ్రామ సరిహద్దులలో చల్లుతారు.

జాతర రెండవరోజు రంగం అనే కర్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పెళ్ళికాని అమ్మాయి పచ్చి కుండపై నిలిచి భవిష్యద్వాణి చెప్తుంది. ఈ భవిష్యద్వాణి చెప్పె అమ్మాయికి వివాహబంధం వుండదు. ఆమెకు గుడివాళ్ళఉ ఏడాది, ఏడాది గ్రాసం కొలుస్తారు. లేదా డబ్బు యిస్తారు. జాతరలలో చివరి కార్యక్రమం 'గావు' ఈ కార్యక్రమంలో పూర్వకాలంలో అయితే జంతువు కొరికి పోతురాజు తలను మొండేన్ని వ్యతిరేక దిశలో గుడిముందు విసిరేస్తాడు. అక్కడితో జాతర కార్యక్రమం విజయవంతంగా ముగుస్తుంది. అయితే ఈనాడు ఆనప కాయను కొరికి పారవేయడం గమనించవచ్చు.

తెలంగాణ విఖ్యాతికి దోహద పడున్న శక్తి జాతర్లను, ఆయా శక్తి దేవతల పురాణ గాధను, శక్తి ఆకృతిని, జాతరాంశాలను పరిశీలనాత్మకంగా అన్ని కోణాల్లో విశదం చేశాను. ఈ పరిశోధనాత్మక అధ్యయనంలో సాహిత్యం , లభ్యమైన ఆధారాలు, వ్యక్తుల ద్వార సేకరించిన పాటలు, విశేషాలతో పాటు సాంకేతిక పరంగా వస్తున్న ఆధారాలను పరిగణనలోనికి తీసుకున్నాను. అంతేకాక మతసామరస్యానికి ప్రతీకగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్తూ మెదక్ జిల్లాలో సహజీవనం సాగిస్తున్న అనేక మతాల వారు వారి జీవన సంస్కృతిలో భాగమైన ఉత్సవాలు, జాతర్లను అధ్యయనం చేయడం జరిగింది. ప్రతిజాతికి, దేశానికి ఆద్యమై అవ్యాహతంగా సాగివచ్చు ప్రత్యేక ఆచారాలు, సంప్రదాయాలు కొన్ని కలవు. ఆయా ప్రజల మానసిక దృక్పథం, వారి వారి జీవిత పరిధుల ననుసరించి ఆచారాలు రూపొందును. అవి ఒక్కొక్క దేశానికి, జాతికి విభిన్న ములై ఆయా దేశాల మరియు జాతుల ప్రత్యేకతలను యెత్తి చూపును. తెలుగువారిలోనే జానపదుల కొన్ని ఆచారాలు నాగరికుల ఆచారాలకంటే భిన్నమై తమ ప్రత్యేకతను ఆది నుండి నిలబెట్టుకొన్నవి. శైవ, వైష్ణవ మతాలతో బాటు జానపదుల గ్రామదేవతారాధన పల్లెల్లోను, పట్టణాల్లోను ప్రక్కప్రక్కనే సమాంతర రేఖలవలె వేటికవే స్వతంత్ర ప్రతిపత్తితో ప్రాచీనకాలం నుండి మనుడగ సాగిస్తున్నవి. అగ్రవర్ణాలవారు గ్రామదేవతలు, క్షుద్ర దేవతలుగా పరిగణించినా, ఆపదలు కలిగినపుడు, అంటువ్యాదులు వ్యాపించినపుడు వారు కూడా గ్రామ దేవతలకు మ్రొక్కుదురు. ఆ మ్రొక్కులను తీర్చెదరు. గ్రామదేవతలకు మొక్కులు మ్రొక్కుదురు. ఆ బుక్కులను తీర్చెదరు. గ్రామదేవతలకు మ్రొక్కులు మొక్కుదురు. ఆ బుక్కులను తీర్చెదరు. గ్రామదేవతల పండుగలు, ఉత్సవాలు, జాతరలలో అగ్రవర్ణాలవారు

అగ్రస్థానం వహించకపోయినా, ధన ధాన్య సహాయాన్ని జేయుదురు. ఉత్సాహంతో వార ఉత్సవాలలో పాల్గొందురు. శైవ, వైష్ణవ మత ప్రభావం గ్రామదేవతారాధన పైసను, గ్రామదేవతారాధన ప్రభావం శైవ వైష్ణవ మతారాధనలపైసను కొంతవరకు ప్రసరించినవి. మన దేశం అనేక విదేశీయుల విజాతీయుల దాడికి గురైనను, అనేక మతాలు, మత ప్రవక్తకులు పుట్టి గిట్టినను, మనుగడను సాగిస్తున్నను అనేక వేల సంవత్సరముల నాటి గ్రామ దేవతలకు వారి ఆరాధనకు క్షతి సంభవించలేదు.

ఆశ్వయుజ దశమినాడు విజయదశమి పండుగను, ఆశ్వయుజ బహుళ చతుర్ధశినాడు నరకచతుర్ధశి పండుగను, మాఘ బహుళ చతుర్ధశినాడు మహాశివరాత్రిని సంవత్సరానికొక మారు నిర్ణీత దినాలలో జరుపుకుంటాము. కాని సాధారణంగా గ్రామదేవతల పండుగలకు నిర్ణీత దినం నిర్ణయించలేదు. గ్రామదేవతల పండుగలను సంవత్సరానికొకమారైనను 2,3,5,7 సంవత్సరముల కొకమారైనను జరుపుతారు. సామాన్యంగా పంటలు పండిన తర్వాత విశ్రాంతి సమయాలలో జరుపుతారు. అంటువ్యాధులు, పశురోగాలు ప్రబలినపుడు, కరువు కాటకా లేర్పడినపుడు, గ్రామ దేవతల కాగ్రహం కలిగిన దని భీతిచెందినపుడు జానపదులు దేవతలకు బలుల నిచ్చి పండుగలను చేస్తారు. జాతర, ఉత్సవం, సంబరం, తిరునాళ్ళు, పండుగ ఇత్యాదివన్నియు సమానార్థకాలే. వీని ప్రస్తావన ప్రాచీన గ్రంధావలందు కూడ గోచరించున జాతర ప్రస్తావన పాండురంగ మహాత్మ్యం మహాభారతంలందు కన్పడును.

'అత్తటి దన్నగరీపతి
జాతర చాటించె బశువిసరమని తరసా
ధ్యాతత పాతా మయని
ర్హతాహతి దూలగాలి గంగల కెల్లన్ 1

(తెనాలి రామకృష్ణుడు -
పాండురంగమహత్మ్యం-1, 14.ప)

జాతర సేయగా వలయు సర్వజనంబులు నంబురాశి కిన్. మహాభారతంన సంబరం గురించి కూడా ప్రస్తావన కలదు. 'గోవింద సంబరం సంభావింపు ' జాతరనే 'పరస' అని కూడా అందురు. ఈ 'పరస' పదాన్ని పాల్కూరికి సోమన, శ్రీశైల యాత్రోత్సవం పరంగా ప్రయోగించెను. ఈదెమ్మ కథలో 'పరస' పదం అమ్మవారి జాతరకు పర్యాయంగా వాడెను.

ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క గ్రామదేవత ప్రాముఖ్యం వహించునట్లుగా వివిధ ప్రాంతాలలో వివిధ ఆచారాలు ఆచరిస్తారు. ఈ ఆచారాలలో సాధారణ అంశంగా కన్పడు విషయం బలి, బలి జంతువుగా దున్నోతునుగాని, గొట్టెనుగాని, మేకనుగాని, కోడిని గాని దేవతక సమర్పిస్తారు. జంతు బలులు నిషేదించడం వల్ల జంతువులకు మారుగ గుమ్మడికాయలను పగులగొట్టుదురు. నలభై, యాభై సంవత్సరాలకు పూర్వం దున్నపోతులను బలిగానిచ్చెడి ఆచారం ప్రచురంగా నుండెను. నేడది అరుదుగా కన్పించస్తుంది. జానపదులు జంతువులలో సామన్యంగా దున్నపోతును, మేకను బలినొసంగుటలో ప్రాచీన కాలం నుండి వారికి ప్రాముఖ్యం కలదని విదిత మగును. కాళికాదేవి మహిషాసుర మర్ధిని, గ్రామదేవతలకు మహిషంనే బలినిచ్చుట గమనించదగిన అంశం. ప్రపంచ పర్యాప్తంగా వ్యాపించిన బలినిచ్చే ఆచారం ఎప్పడెచ్చట ఎందుకు ఏర్పడినదను అంశము నేటికీ వివాదస్పదమే. బలినిచ్చే ఆచారంలోని మొదటి దశ నరబలి. ఈ నరబలి మన భారతదేశంలో ఆర్యుల ఆగమనానికి పూర్వమే సింధు నాగరికతయందే ప్రచారంలో నుండెనని హరప్పా, మొహంజోదారో అవశేషాల వల్ల నిరూపితమైంది. శిధిలాల్లో లభించిన ఒక ఫలకం పైన పురుషుడు కత్తిని చేతిలో ధరించి యుండగా, స్త్రీ వంగి తన చేతులను పైకి లేపినట్టున్న చిత్రం బలిని సూచిస్తుంది.

శతపథ బ్రాహ్మణంలో, సంస్కృత పురాణములందు నరబలి ప్రసక్తి కనబడుతున్నది. భాగవతమందు

శునశ్శేపుడు హరిశ్చంద్రునికి యాగపశువుగా తండ్రి చేత అమ్మబడెను. యాగపశువుగా యూప స్తంభమునకు కట్టి వేయబడిన శునశ్శేపుడు బ్రహ్మాది దేవతల వినుతి సేయుచు మెప్పించి, పితృదేవతలచే విముక్తుడయ్యెను.

రామాణమందు కూడా శునశ్శేపుడు విశ్వామిత్రుడు పదేశించిన మంత్ర ప్రభావంచే విముక్తుడయ్యెను. పురాణకాలమందు రాజులు తమ కోరికలు నెరవేరుటకు, దేవతల అనుగ్రహాన్ని పొందుటకు యాగఫలమునకు నరబలుల నొసంగు సంప్రదాయ ముండెడిదని ఈ కథల ద్వారా స్పష్టమగుచున్నది. వివిధ మేధాలలో జానపదుల కథల యందు కూడా నరబలి తరచుగా కనపడును.

నిర్జీవాలైన నదులు, నిధులు, కోటలు, భవనాలు, తటాకాలు, నూతులు నరబలులను కోరును.

జానపద కథలలోని నరబలులకు సంబంధించిన కథలలో ఎక్కువగా గర్భిణీ స్త్రీలను కోరుటలో సఫలతా ప్రాధాన్యం గోచరిస్తుంది. జపాన్, ఆఫ్రికా, గ్రీకు, పాలినేషియా, ఫిజి దేవాలలో పూర్వం నరబలులు, జంతు బలులుండేవి. ఖురాన్లో కూడా నరబలి ప్రసక్తి కలదు. కెల్టిక్ జాతివారు భగవంతుని రిక్తహస్తాలతో పూజించిన అతనికి ఆగ్రహం కలుగునని భయబడతారు. ప్రళయం, కరువుకాటకాలు, ఆపదలు, భగవంతుని నిర్లక్ష్యం కావించుట వల్ల సంభవించునని భావించి, భగవదను గ్రహం కొరకు బలులనిస్తారు. ఒక ప్రాణమునకు మారుగ మరియొక ప్రాణమునిచ్చినప్పుడే భగవంతుడు తృప్తి జెందునని వారి విశ్వాసం. మన వల్లె వ్రజలు అంటువ్యాధులు వ్యాపించినపుడు దేవతల కాగ్రహం కలిగిందను భ్రమతో బలులనిచ్చిన విధంగా, కెల్టిక్ జాతి వారు ప్లేగు మొదలగు వ్యాధులను నిర్మూలించుటకు బలి నిచ్చేవారు.

ఆత్మనివేదన వలన భగవంతుని అనుగ్రహాన్ని పొందె దమను విశ్వాసం ప్రాచీనులలో ప్రబలెను. నవవిధ భక్తి మార్గాలలో ఆత్మ నివేదనయందు ప్రాణి భగవంతుని శరణ్యమనే భావన మన హిందూమతమందు కలదు. కాలక్రమేణ తనను తాను భగవంతునికి అర్పించు కొనుటకు మారుగ మరియొక ప్రాణిని బలిగానిచ్చిన కోరికలు ఈడేరునని భావన ప్రాచీన మానవుని మనస్సులో జనించి వుండవచ్చును. ఈ భావనయే నరబలికి మారుగా జంతుబలిగా రూపొందింది. ఈ భావనకు ఉపబలకంగా శతపథ బ్రాహ్మణంలో 'తొలుత దేవతలకు మనుష్యుని బలిగా నొసంగిరి. వాడు బలిగా నొసంగినపుడు యజ్ఞ తత్త్వము వారి నుండి వెడలి ఎద్దుయందు ప్రవేశించెను. అప్పుడు వారు ఎద్దను బలినిచ్చిరి. దానినుండి యజతత్త్వము గొట్టెలోనికి, గొట్టెనుండి పుడమిని జేరి అచ్చట నుండి వరి, యవలలో ప్రవేశించను. అని బలులలో వచ్చిన పరిణామాలను పేర్కొనిరి. ఒకదానికి బదులుగా మరొక దానిని సమర్పించే సంప్రదాయం ముఖ్యంగా క్రైస్తవ మతంలోను. యూదుమతంలోను మనకు ప్రస్తుటంగా కనపడును. ఈ సంప్రదాయమునకు అంకురార్పణ బాబిలోనియాలో దేవతలకు గొర్రెలను బలి నిచ్చినప్పుడు పఠించు మంత్రంలో కనబడును. ఆ మంత్రార్థం 'మానవునికి బదులుగా ఈ గొర్రెను మీకు నివేదనగా సమర్పిస్తున్నాము. తన ప్రాణమునకు బదులుగా గొర్రెప్రాణమును నీకు సమర్పిస్తున్నాను అని కలదు. జానపద సాహిత్యమందు కూడా నరబలి నిషేధిం చిన తర్వాత జంతుబలి ప్రచారంలోనికి వచ్చినదను అంశం స్పష్టం చేయుకథ ఒకటి కలదు. పురాణ కాలంలో కలరా నగరమంతటా వ్యాపించి యువకులను, వృద్ధు లను మృత్యుదేవత గొని పోతుండెను. ఆ రాజ్యపు ప్రభువు అమ్మవారికి బలినివ్వగూడదని నిషేదించెను. అమ్మ వారాగ్రహంతో, రాజు స్వప్నంలో కన్పించి, 'నాకొక నరబలి నిచ్చి, వరమును తీసుకొనుము. లేనిచో నిన్ను చంపి వేయుదును' అని ఆదేశించెను. రాజు పూజారిని, నీవు దేవతకు బలికావలెనని ఆజ్ఞపించెను. అతను రేపు రాత్రికి వస్తానని మాట యిచ్చెను. పూజారి దేవతను 'నేనిన్ని రోజులు తప్పింపలేమని ప్రత్యుత్తరమిచ్చెను. పూజారి చేసేది లేక మాటప్రకారము రాజు కడకు వెళ్ళెను. రాజు

పూజారిని దేవతకు బలినివ్వగానే, ఆమె సంతసించి, ఏదైన వరమును కోరుకొమ్మనెను. రాజు పూజారిని పునర్జీవితును చేయమని వేడెను. దేవత పూజారిని బ్రతికించెను. కాని భక్తులు జంతుబలిని ఒసంగిని అభ్యంతరం జెప్పకూడదని శాసించెను. నాటి నుండియే నరబలికి మారుగ జంతుబలి ప్రచారంలోనికి వచ్చెను. జైన, బౌద్ధ మత ప్రచార ప్రభావములచేత హిందు మతంలో జంతుబలి అణచివేయబడింది. జంతుబలి స్థానములో కొబ్బరికాయలు, గుమ్మడికాయలు ప్రవేశించినవి. మానవుని ఆలోచనా సరణిని అనుసరించి ఆచారంలో కూడా మార్పు సంభవించునని ద్యోతక మగును.

బలి పుట్టుకను గూర్చి పలువురు పలుధాలైన అభి ప్రాయాలను వెల్లడించిరి. సెన్సర్ ప్రాజ్ఞానపుడు చని పోయిన వారి సమాధుల ముందు నీరు, ఆహారమును పెట్టెడి ఆచారమే దేవతలకు బలినివ్వడమను ఆచా రముగా రూపొందినదని భావించెను. వైట్ హెడ్ ప్రాచీన మానవుడు బలికి ఇచ్చుటలోని ముఖ్యోద్దేశం భగ వంతునితో సంబంధం పెట్టుకోవాలనియే. కాని భగ వంతునికి కానుక నిచ్చుట కాదని వివరించెను. రాబర్ట్ స్మిత్ 'భగవంతుని విగ్రహము కడ నివేదించిన మాంసం లేదా ఫలమును ఆరగించుట వలన, భగవంతునితో సంబంధము పెట్టుకొనినానని ఆదిమ మానవుడు భావించెడివాడు. అని తన అభిప్రాయాన్ని ప్రకటించెను. మానవశక్తికి అతీత శక్తికి మధ్య సంబంధం కల్పించునది బలి అను తలంపు ప్రాజ్ఞానవుల కుండెడిదని పలు మానవశాస్త్రవేత్తలు భావించిరి. ప్రాచీనుల ఆలోచనా విధానం మనకు స్పష్టం కాకపోయినను, నేటి జానపదులు మాత్రం భగవంతుడు తమ కోరికలను తీర్చినచో బలులనిచ్చెదమని మ్రొక్కుకొని మొక్కులు తీరుస్తారు.

బలులు గణవ్యవస్థ కాలములో జన్మించినవని వైట్ హెడ్ వివరించెను. ప్రాజ్ఞానవుని జీవితములోని జంతు ప్రాధాన్యం, గణసంకేతాలుగా జంతువుల నేర్పరచు కొనుట మూలకారణమైంది. కొంతకాలం గడిచిన తర్వాత గణ సంకేతంగా గుర్తింపబడిన జంతువు గణదేవతా ప్రతీకయైనది. గణదేవతా ప్రతీకతో సంబంధాన్ని కల్పించు కొనుటకే ప్రాచీనులు బలినిచ్చెడి వారని వైట్ హెడ్ ప్రతిపాదించెను. బలికి ముందు జంతువును పసుపు కుంకుమలతో అలంకరించుట, ఊరేగించుట, ఊరేగించునపుడు ప్రతి ఇంటి ముందు దాని కాళ్ళపైన నీరు పోయుట మొదలగు ఆచారాలు పూజా విధానాలకి ఉపబలకంగానున్నవి. కనుక ప్రాచీన కాలములో బలిగా ఇవ్వబడే జంతువు, గణదేవతా ప్రతీకగానే ఎంచబడెదను అంశము ఉపపాదకంగా ఉన్నది. జంతువును బలినిచ్చు విధానాన్ని గూర్చి జానపదులలో ఒక కథ కలదు. పూర్వకాలంలో పంచమ జాతీయుడొకడు వేదపఠనము గావించు ఒక గ్రామమునకు పోయెను. అతను బ్రాహ్మ ణుడు, పండితుడని ఆ గ్రామ పెద్దలు భ్రమించి, గ్రామ కరణము కూతురినిచ్చి పెళ్ళి చేసిరి. ఆ దంపతులకు సంతానము కూడా కలిగెను. కొన్ని సంవత్సరాలు గడచిన తర్వాత పంచమ యువకుని మోసమును తెలుసుకొని బ్రాహ్మణ యువతి సజీవదహనమయ్యెను. మరణము నకు పూర్వము బ్రాహ్మణయువతి, గ్రామస్థులను తన భర్త తలను ఖండించి, అతని నోటిలో మోకాలును పెట్టవలయుననియు, తలపైన దీపమును వెలగించ వలయుననియు ఆదేశించెను. మరణానంతరము ఆ విప్ర యువతి దేవతయై వెలసెను. గ్రామ పెద్దలు బలి నొసంగిన పంచమ యువకుడు, మరుజన్మలో దున్న పోతుగా జన్మించెను. నాటినుండియు దున్నపోతును దేవతకు బలినిచ్చుట, దాని కుడి మోకాలిని నరికి, శిరస్సు ఖండించి నోటియందు మోకాలిని పెట్టుట ఆచారముగా మారింది. కన్నడ దేశమందు కూడా ఈ ఆచారము కనబడుచున్నది. అచ్చట ప్రచారంలో నున్న కథ తెలుగు దేశమందు వ్యాప్తిలో వున్న కథను పోలివుంది. ఒక చండాల జాతివాడు బ్రాహ్మణుడుగా వ్యవహరించి, శాస్త్రముల నభ్యసించి, బ్రాహ్మణ కన్యను పరిణయ

మాడెను. కొన్ని సంవత్సరములకు గడిచిన అనంతం ఒకనాడు చండాల జాతివాడు తెగిపోయిన పాత చెప్పును కుట్టుకొనుట అతని కుమారుడు జూచి తల్లికి తెలిపెను. తల్లి తన తపశ్శక్తి చేత జరిగిన మోసమును గ్రహించి, తాను 'మారి' దేవతగా వెలుస్తానని తెలిపి, తన భర్త దున్నపోతుగ ననుసరించి అనాటి నుండియే మారిదేవత ఉత్సవములందు, దున్నపోతును బలియిచ్చి దాని కుడి మోకాలును నోటియందు పెట్టుదురు.

మోకాలును ఖండించి నోటిలో పెట్టు ఆచారములోని అంతరార్థమును గూర్చి మహారాజా వి.యస్. రంగారావు ఒక అభిప్రాయయాన్ని వెలిబుచ్చిరి. హీనజాతివారు గ్రామ పెద్దను క్షమార్పణలు కోరుటకు వెళ్ళునపుడు గడ్డిపరకను అడ్డముగా నోటిమీద పెట్టుకొందురు. పశువుల వలె చేసిన తప్పును, ఈ చర్య సూచించును. గడ్డిపరక లభించనిచో కుడిచేతి చూపుడు వ్రేలును నోటిమీద అడ్డముగా పెట్టుకొందురు. భగవంతుని ముందు తప్పులను క్షమించ మని తమ వ్రేలిని నోటిమీద పెట్టుకొనుటకు మారుగ జంతువు కుడి మోకాలును నోటియందు పెట్టదరని రాజాగారు తెలిపినట్లుగా వైట్ హెడ్ పేర్కొనెను, ఎల్మోర్ పండితుడు ఈ ఆచారము జయింపబడిన శత్రువును క్రూరముగా శిక్షించు విధానమును సూచించుచున్నదని భావించెను. దున్నపోతు మెడలో హారమును వేసి ఊరేగించుట 'శత్రువును చంపుటకు ముందు విజయాన్ని ప్రదర్శించుట ను సూచిస్తుందని అతడు ఉల్లేఖించెను. ఈ జంతుబలి కార్యక్రమము సూచిస్తున్నదని ఎల్మోర్ పండితుడు ప్రవచించెను. కాని ఆర్యులు భారతదేశం లోనికి అడుగిడుక మునుపే అనార్యులలో బలినిచ్చు ఆచారం ఉండడిదని హరప్పా మొహెంజదారో శిథిలా శేషముల వలన విదితమగుచున్నది. కనుక ఎల్మోర్ పండితుని అభిప్రాయం అసమంజసమను వచ్చును.

విద్వాంసులనేకులు జంతుబలిని సఫలతా కర్మ కాండలకు ప్రతిగా భావించిరి. బలిగా ఇవ్వబడు జంతువు సస్య ప్రతీక దానిని భూమికే అర్పితము గావించిన ఆమె సఫలతాశక్తి అధికమగునని ప్రాజ్ఞానపుని భావన కావ చ్చును. ఈ ఆచారము ప్రి హిలినిక్ డైనమిషన్ పండుగ లను తలపిస్తుంది.

జంతువును బలిగా దేవతకు సమర్పించు సమయాన రక్తమును నైవేద్యపు టన్నములోనికి పట్టి దానిలో వేపాకు, పసుపు కలిపి ఆ మిశ్రమాన్ని ఇళ్ళ పైనను, పొలాల్లో చల్లుతారు. బీరప్ప పండుగకు గొల్లవారు తమ సంపద యైన గొట్టెలమందపైనను రక్తమును చల్లుతారు. రక్తమును జల్లు సమయమున నోటిలో బలియైన జంతువు కాలేయమును నిమ్మకాయ దోషహారిణియని జానపదుల నమ్మకము.

గుండె, మెదడు, కాలేయము మొదలగు వానిలో నాత్మయుండునన్న భావనయే బలిపశువు చంపినపు డాయా యంగములే ప్రత్యేకముగా దేవతల కాహార భూతములగుటకు కారణమని డా. కృష్ణకుమారి గారి ప్రవచించిరి.

17 వ శతాబ్దంలో ఒక పర్షియా వేదాంతి శరీర నిర్మాణ ప్రథమ భాగములు - ఆత్మకాధారాలైన, మేధస్సు, కాలేయము, హృదయము అని తెలిపెను. సిలోన్ లోని వెడ్డా తెగవారు, ఇండో చైనాలోని వివిధ తెగలు, ఆఫ్రికా లోని బకోంగో, ఉత్తర అమెరికాలోని మిక్ మ్యాక్ ఇండి యన్స్ వధింపబడిన తమ శత్రువుల కాలేయాన్ని తిన్నచో వారి ధైర్యం బలం, తమకు సంక్రమించునని విశ్వసిస్తారు. ఎస్కిమోలు ప్రతీకారవాంఛ తగ్గునను నమ్మకము కలదు. ప్రాచీన ఆరాధనా విధానాలలో లివర్ డివినేషన్ కూడా ఒకటి. మట్టితో, రాతితో చేసిన కాలేయములు పురాతత్వ శాస్త్రజ్ఞులచేత కనుగొనబడినవి. ఈ ప్రాచీన విశ్వాసాలు ఆచారాల వలన ప్రాజ్ఞానవ మతం నుండి కలదని స్పష్ట మగుచున్నది. వైట్ హెడ్ పండితుడు ప్రతిపాదించిన సిద్ధాంతం ననుసరించి గణదేవతా ప్రతీకగా భావింప బడుచున్న జంతువు శక్తి కాలేయము ద్వార సంక్రమించు నను ప్రతీకగా భావింపబడుచున్న జంతువు శక్తి కాలేయము ద్వార సంక్రమించునను నమ్మకం నాధారం

జేసుకొనియే ఈ ఆచారం ఏర్పడవచ్చును. బీరప్ప పండుగ సందర్భంలో బలిగా నిచ్చిన గొట్టెల యొక్క కాలేయాన్ని నూనెలో వేయించి ఆ ముక్కలను ప్రసాదంగా ఇస్తారు.

బలి జంతువు యొక్క రక్తముతో మిశ్రమమైన అన్నాన్ని బలి అన్నమని అందురు. దీనిని ఇళ్ళపైన, పొలాలపైన జల్లినచో దేవత వానిని రక్షించునని గ్రామస్థుల విశ్వాసం, వైట్ హెడ్ రక్తాన్ని జల్లుట ప్రేగులను మెడలో వేసు కొనుట, కాలేయాన్ని నోటిలో పెట్టుకొనుట, ఈ చర్య లన్నియు గణదేవతతో సంబంధం పెట్టుకున్నానను ప్రాచీన విశ్వాసాన్ని ప్రకటిస్తుందని ప్రవచించెను. ఈ భావనకు ఉపపాదకంగా ఆఫ్రికాయందుగల అనేక ఆటవిక తెగలలోని ఆచారాలని వివరించెను. ఆఫ్రికాలోని మమ్బెట్టర్ తెగవారు పరస్పరంగా గాయాలు చేసుకొని గాయాల నుండి స్రవించు రక్తాన్ని పీలుస్తారు. యున్యోరల కౌన్లీ లోని ప్రజలు రెండు కాఫీ బెర్రీలను రక్తంలో ముంచి తింటారు. సందేహ్ తెగవారు ఒకకరు గాయంలోని రక్తాన్ని మరొకరి గాయంలోనికి ప్రసరింపజేస్తారు. రక్తసంబంధం చేత విభిన్న తెగల మధ్యన సంబంధం, బంధుత్వ మేర్పడునను విశ్వాసం పైన పేర్కొనిన తెగ ప్రజలలో కలదు. అదే విధంగా గణదేవతయైన జంతువు రక్తంను త్రాగుట వలన, ఇళ్ళపైన, పశువులపైన, పొలాలపైన జల్లుట వలన, దేవతకు వానికి మధ్యన సంబంధ మేర్పడునను విశ్వాసం ప్రాచీన మానవులకుండెడిదని స్పష్టమగుచున్నది. ప్రేగులు జంతువుల ప్రాణాలకు ముఖ్యమైనవి గనుక వానిని ధరించుట. గణదేవతతో సంబంధము పెట్టుకొనుటేనని ప్రాచీనుల విశ్వాసమై ఉండవచ్చు. రక్తం ప్రాణంనకు ప్రతీకగా పురాణకాలం నుండి పరిగణిస్తున్నారు. పురాణాలలో రక్త బీజుని కథలో అతని రక్త బిందువులు ధరణిపై పడగానే వానినుండి రాక్షసులు ధ్వవించిరి. దేవి నాలుకను భూమిపై పరచి రక్తము నంతయు త్రాగెను. జానపద సాహిత్యంలోని గ్రామ దేవతల కథలలో, పౌరాణిక గాథలలో రక్తపు బిందువుల నుండి రాక్షసులు, వీరులు జనించినట్లుగా వర్ణితం. రక్తం సఫలతకు చిహ్నమను రక్తం ప్రవహించుట, దానిని అన్నంత, మట్టితో కలుపుట సపళత కొరకు జరిపే ప్రార్థనలని, ఈ ఆచారమంతయు వ్యవసాయ ప్రధానమైన దని జానపదుల నమ్మకం.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# నెమలికన్ను చీర కథా సంపుటి - మానవతావాదం

- యస్.చంద్రయ్య, పరిశోధక విద్యార్థి, ప్రాచ్యపరిశోధనసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

తెలుగు సాహిత్యంలో ఆధునికకాలంలో రకరకాల ప్రక్రియలు, కొత్తకొత్త అంశాలపై తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. తెలుగు కథా సాహిత్యం కూడా మానవుని యొక్క సమస్త జీవనవిధానాలు, సమాజికతలు, స్వభావాలు, ఆశానిరాలు, స్థితిగతులు మొదలగువాని అన్నిటిపైనా దృష్టిని సారించింది. ఈ క్రమంలో గురజాడ మొదలు ఇటీవలికాలంలో జ్ఞానపీఠ్ పొందిన రావూరి భరద్వాజ్ వరకు అనేకమంది కథారచయితలు మానవుని కేంద్ర బిందువుగా చేసుకొని కథలు అల్లుకుంటూ వచ్చారు. ఈ క్రమంలో భాగంగా రాచపూటి రమేష్ అనే కథా రచయిత మానవుని కేంద్రబిందువుగా చేసుకొని రకరకాల కథాసంపుటాలని వెలువరించడం జరిగింది.

రాచపూటి రమేష్ చదివింది ఎం.ఏ. ఇంగ్లీషు అయినప్పటికీ ఆయన ఐదు కథాసంపుటాల్ని ప్రచురించి చక్కటి మానవసంబంధాల్ని ప్రతిబింబింపజేసే రచయితగా ప్రసిద్ధిపొందాడు. 'గాలిగోపురం', 'అందమైన అపద్దం', 'నిర్ణయం', 'నెమలికన్ను చీర', 'మైత్రీవనం', 'వలయం' వంటి కథాసంపుటాల్ని రాసిన ఈ రచయిత ఒక్కొక్క కథాసంపుటంలో ఒక్కో రకమైన మనస్తత్వాలను అంచనా వేస్తూ వచ్చారు. 'నిర్ణయం'లో మధ్యతరగతి ప్రజల యొక్క మనస్తత్వాన్ని అంచనా వేయగా, 'నెమలికన్ను చీర' కథా సంపుటంలో చేనేత కార్మికుల యొక్క వ్యథల్ని చిత్రిస్తూ వారి యొక్క సమస్యల్ని మానవతా దృష్టితో వ్యాఖ్యానిస్తూ వచ్చారు. 2018 మార్చిలో విడుదలైన ఈ పుస్తకం నిండా చేనేత కార్మికుల మనస్తత్వాలు, జీవితాలు స్పష్టంగా కనిపిస్తాయి. 'నెమలికన్ను చీర', 'సాలెగూడు', 'పులి మేక ఆట', 'మల్లన్న పాగ', 'ఉసురు', 'అనురసంధ్య', 'అవశేషం', 'వలస పక్షులు', 'నేతగాడి స్వప్నం', 'వలయం', 'తాతకో నూలుపోగు', 'రుణానుబంధం', 'కాలకూటం', 'అంపశయ్య', 'ఆలి కోరిన చీర', 'వెంకటగిరి జరీచీర', 'ఆదిశక్తి' అనే పద్నాలుగు కథల్లో పరిపూర్ణంగా మానవతా వాదాన్ని వినిపించాడు ఈ రచయిత.

ముఖ్యంగా బ్రిటీషువారు రావడంతోటే భారతదేశంలో చేతివృత్తులు దివాలా తీసిన సందర్భాన్ని మనమొకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. అప్పటి వరకు అగ్గిపెట్టెలో ఇమడ్చగలిగినటువంటి నేతచీరను అల్లిక చేసే నేత కారుల నైపుణ్యం మంట కలసింది. యాంత్రిక విధానంలో భాగంగా, పారిశ్రామిక విప్లవం ఫలితంగా భారతదేశ మంతటా చేనేత కార్మికుల యొక్క వెన్ను విరగడం జరిగింది. బ్రిటీషువారు యంత్రాలతో తయారు చేసిన సిల్క్ చీరల ముందు మన నేతన్నల యొక్క చీరలు వెలవెలబోయాయి. దానితో వారి జీవితాలు కూడా వీధిన పడ్డాయి. వారిని కనీసం మనిషిగా చూసేటటువంటి పరిస్థితి కూడా లేని సందర్భాలు అనేకచోట్ల రచయిత గుర్తించాడు. వీటినన్నిటినీ ఇతివృత్తాలుగా మలచి కథల్లో చొప్పించాడు. ఈ కథల్లో ఆయన మానవతా వాదాన్ని ఎంత వరకు ప్రతిబింబింపజేశాడో తెలుసుకోవడం ఈ వ్యాసోద్దేశం.

మానవతను గురించి ప్రతి సందర్భంలోనూ సామాజిక రచయితలు మాట్లాడుతూనే ఉన్నారు. బానిసల యుగంలో బానిసల పక్షాన నిలబడి మాట్లాడారు. జమీందారీ వ్యవస్థలో రైతు కూలీలు, కూలీల పక్షాన మాట్లాడారు. పారిశ్రామిక వ్యవస్థలో శ్రామికుడి పక్షాన నిలబడి మాట్లాడారు. ఈ విధంగా రచయిత ఎప్పుడూ మానవతావాదిగా సమాజ పక్షాన వహిస్తాడు. అదే క్రమంలో మనకి గోపీచంద్ రాసిన కథల్లోగానీ, తిలక్ రాసిన కథల్లోగానీ మానవతా ఛాయలు స్పష్టంగా కనిపిస్తాయి. మూగజీవిని జీవితకాలమంతా వినియోగించుకొని తరువాత కబేళాలకు

అమ్మేసేటటువంటి రైతు మానవతా రాహిత్యమున్నటు వంటి వ్యక్తిగా గోపీచంద్ రాసిన 'అర్రు కడిగిన ఎద్దు' కథలో కనిపిస్తాడు. అదే విధంగా మనిషికాకపోయినప్పటికీ జీవితకాలం ఉపయోగపడినటువంటి తుమ్మచెట్టును నిర్దాక్షిణ్యంగా యజమాని కొడుకు కొట్టేస్తుంటే ఆ చెట్టు పడినటువంటి వేదనను మానవతావాదం కిందనే లెక్కించుకోవచ్చు. ఈ విధంగా మనం చెప్పుకుంటూపోతే అనేకమంది రచయితలు రాసిన కథల్లో మానవతావాదం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. వారి మార్గంలో పయనించినటువంటి రాచపూటి రమేష్ కూడా ఈ కథా సంపుటంలో మానవతావాద అడుగుల్ని వేగంగా వేశాడని చెప్పవచ్చు. అనేక కథల్లో ఈ ఛాయలు మనకు స్పష్టంగా కనిపిస్తాయి.

ఒకరోజు కన్యాశుల్కం గురించి మాట్లాడుతూ తర్వాత వరకట్నం గురించి మాట్లాడటం ఆ తర్వాత స్త్రీవాదం, దళితవాదం, మైనార్టీవాదం గురించి మాట్లాడాం. ఇప్పుడు మానవతావాదం గురించి మాట్లాడుకుంటున్నాం. చేనేత కార్మికుల దృష్ట్యా మానవతావాదం ఎలా ఉండాలి? వారిపట్ల ఎలాంటి మానవ ధర్మాన్ని ప్రదర్శించాలి అనేటటువంటి విషయాన్ని అనేకచోట్ల రచయిత ప్రదర్శించాడు. ఆయన రాసినటువంటి శీర్షికా కథ 'నెమలికన్ను చీర'లో ఆయన యొక్క మానవతావాదం స్పష్టంగా కనిపిస్తుంది. 'నెమలికన్ను చీర'లో బిడ్డలు తమ స్వార్థంతో మానవత్వాన్ని మరచి వేదించుకొని తినడమనే దానిని రచయిత ఆవిష్కరిస్తాడు. ఉత్తముడైన తండ్రి బిడ్డలకు తనకున్న వృత్తి నైపుణ్యాన్ని నేర్పించగలడు. ఎలా బ్రతకాలో చెప్పగలడు. ఎదగటానికి మార్గాన్ని సూచించ గలడు. అంతేగానీ, బిడ్డల కోరికలకు అనుగుణంగా తండ్రి త్యాగాలు చేయలేడు. అదొక స్వార్థపూరితమైన భావన. పశుపక్ష్యాదులు కూడా తమ పిల్లలకు రక్షణగా ఉంటాయి. ఆ తరువాత ఎవరి జీవనం వారు కొనసాగిస్తారు. కానీ, కొన్ని మధ్యతరగతి కుటుంబాల్లో పిల్లలు తమ తల్లి దండ్రుల్ని ఆస్తిపాస్తుల విషయంలో ఇబ్బంది పెడుతూం టడం చూస్తూ ఉంటాం. అదే విషయాన్ని చేనేత కుటుంబాల్లో కూడా గమనించిన రచయిత 'నెమలికన్ను చీర'లో ఆవిష్కరించాడు. గొప్ప నేతగాడైన తండ్రి నారా యణ మంచి ఇల్లు కట్టించలేదని కొడుకు సుధాకర్ దెప్పి పొడవడం, ఇల్లు కట్టడానికి గడువును నిర్దేశించడం, ఇంట్లో నుంచి వెళ్లిపోవడం జరుగుతుంది. తండ్రి కొడుకు చెప్పిన ప్రకారం ఇల్లు కట్టాలని నిర్ణయించుకొని ఊరంతా తిరిగి అప్పు పుట్టక చివరికి ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. ఇటువంటి సంఘటనల వెనుక మాన వత్వం లోపించిన పరిస్థితులే కారణం అంటాడు రచయిత. తండ్రిని, అతని చేనేత ప్రతిభను లోకమంతా పొగుడుతున్నా దాన్ని గుర్తించలేకపోవడం ఆ కొడుకుల యొక్క అసహాయత, చేతగానితనం. డబ్బు, అంతస్తు లేని ప్రతిభ వ్యర్థమని భావించడం వంటివి మానవ రాహిత్య చేష్టలు అని రచయిత చెప్తాడు. చివరికి తండ్రి యొక్క పనితనాన్ని తెలుసుకొని ఆ కొడుకులు సిగ్గుతో తల వంచుకొని తండ్రికి చేదోడుగా ఉండిపోతారు. అంటే మనిషిలో ఉన్నటువంటి ప్రతిభకంటే, మానవత్వకంటే అతని దగ్గర డబ్బే అవసరమని భావించేటటువంటి సమా జాన్ని రచయిత ఈ 'నెమలికన్ను చీర' కథలో ఆవిష్క రించాడు.

అలాగే, రాచపూటి రమేష్ రాసినటువంటి 'సాలెగూడు' కథలో చేనేతకారుల యొక్క జీవితం సాలీడులో చిక్కుకొన్న పురుగులాగ మారిపోయిందని, మానవత్వం మరచిపోయి డబ్బు చుట్టూ తిరిగే కొందరి స్వార్థపరుల వల్ల చేనేతవృత్తివారు నివసించడానికి కూడా కొంప లేకుండా జీవనం సాగిస్తున్నారని అంటాడు రచయిత ఈ కథలో. 'జీవితమే సాలెగూడులో చిక్కుకుపోయింది, ఈ పోగుల్లో చిక్కు ఒక లెక్కా!' అనే మురళీ మాటల వెనుక సగటు మనిషిపడే ఆవేదన అర్థమౌతుంది. ఒకవైపు మగ్గం నేసేటప్పుడు వచ్చే దుమ్మును పీల్చి దాని వల్ల సంపా దించిన ఆయాసమనే రోగం, ఆర్థిక ఇబ్బందులతో వచ్చే గుండెదడ మరొకవైపు చేనేతకూలీ జీవితంలో సుడి గుండంలా చుట్టేస్తున్నాయని అంటాడు రచయిత. ప్రభుత్వాలు అలాగే తోటివారు మానవత్వంతో చేనేతవారి

గురించి ఆలోచించకపోతే వారి జీవితాలు అలాగే సాలీడులో చిక్కుకున్న పురుగులా అంతమైపోతాయని వ్యాఖ్యానిస్తూ ఈ కథను ముగిస్తాడు ఈ రచయిత. అంటే, సమాజంలో అనేకమంది నివశిస్తున్నటువంటి క్రమంలో పక్కన ఒక తెరగా, పొరగా వస్తున్నటువంటి చేనేతకార్మికుల యొక్క జీవన స్థితిగతులను కూడా మానవత్వంతో అర్థం చేసుకోవాలంటాడు రచయిత.

అదేవిధంగా 'పులి మేక ఆట' అనే కథలో చేనేతవృత్తిని నమ్ముకొని బ్రతికే వారిలో కొందరు ఆర్థిక పరిపుష్టిని సంతరించుకున్నవారు కూడా ఉన్నారని, అయితే, రంగుల రాట్నంలాగ వారి జీవితమనేటటువంటిది కిందకి మీదకి మారే విధంగా తయారైందని అంటాడు రచయిత. దానికి కారణం కరెంటు యంత్రాలు రావడం వల్ల మేకను పులి మింగినట్లు చిన్న వ్యాపారస్థులను కరెంటు యంత్రాలు కలిగిన పెద్ద వ్యాపారస్థులు మింగేస్తున్నారని అంటాడు రచయిత. ఈ క్రమంలో తండ్రి వారసత్వంగా వచ్చిన మగ్గాలను అమ్మేసి ఏదో ఊరు వెళ్ళిపోదామని భావించిన శీనప్ప చివరకు మానవత్వంతో ఆలోచించి తన యొక్క నిర్ణయాన్ని వాయిదా వేసుకుంటాడు. పూర్తిగా తన నిర్ణయాన్ని మానేస్తాడు. ఎందుకంటే ఎన్నో ఏళ్ళుగా తనను నమ్ముకొని తన కింద బ్రతికే కొద్దిమంది చేనేత వృత్తికారుల కోసం తన బట్టల దుకాణం అమ్మేసి, అమ్మగా వచ్చినటువంటి ఆ డబ్బులను తీసుకొని, బండిమీద బట్టలు పెట్టుకొని ఊరూరా తిరిగి అమ్మాలని నిర్ణయించుకుంటాడు. చేనేత కూలీలకు నాలుగు మెతుకులు పెట్టడం కోసం పాత నేతమగ్గాలని కొనసాగించాలని నిర్ణయించుకోవడం శీనప్పలోని మానవత్వానికి నిదర్శనం. ఆ యజమాని నిర్ణయంతో అతన్ని నమ్ముకున్న చేనేతకారులంతా నంతోషించడం ఈ కథలో శ్రమైక జీవన సౌందర్యంగా మనకు కనిపిస్తుంది. అంటే, ఒక చేనేత వృత్తికారుడు సాదకబాధకాలు తెలిసినటువంటి వృత్తికారుడు మానవత్వంతో ఆలోచించి సాటివారికి సాయపడాలేకానీ, వారి రక్తాన్ని పీల్చి అమ్ముకొని పదిరూపాయలు డబ్బు చేసుకోవాలని ఆలోచించకూడదనే విషయాన్ని ఈ కథ సంపూర్ణంగా వివరిస్తుంది.

మానవత్వం అంటే చుట్టూ ఉన్న తిర్యక్కులు - పశు పక్ష్యాదులని, ప్రకృతిని అన్నిటినీ కూడా స్నేహ స్వభావంతో చూడటం. వాటికి కూడా ప్రాణం ఉందని, అవి కూడా తమలాగానే ఉంటాయనే ఒక దృష్టి కలిగి ఉండటం కూడా మానవత్వమే. 'అసుర సంధ్య' అనే కథలో రాచపూటి రమేష్ ఇలాంటి మానవతాభావం లోపించి నటువంటి ఒక వ్యక్తి పడిన కష్టాలను వివరించే ప్రయత్నం చేశాడు. ఈ కథలో చేనేతపని చేసే వెంకటేశ్ ఏదో రెక్కాడితేగానీ డొక్కాడని పరిస్థితుల్లో జీవనం సాగిస్తుంటాడు. ఆ క్రమంలో వచ్చినదాంతో సరిపోతున్న క్రమంలో నీసు(మాంసం) తినాలనేటటువంటి ఆలోచన కలుగుతుంది. తనకున్న ఆర్థిక పరిస్థితులపల్ల అది కుదరక పోవడంతో తన ఇంటి దగ్గర రావిచెట్టు మీదున్న పావురాన్ని చంపి తింటాడు. చివరకు అతని భార్య వద్దంటున్నా ఆ పావురాన్ని కాల్చి తినేస్తాడు వెంకటేశ్. ఆ విధంగా దాన్ని చంపి తినడాన్ని గమనించిన సహచర పావురం రోదించడాన్ని చూసి అతని మనసు ధ్రవీకరిస్తుంది. ఆ తర్వాత అతని మనసు పరిపరి విధాలుగా పోతుంది. అప్పటి నుండి తాను చేసినటువంటి ఏ పని కూడా కలసిరాదు. అతను లక్ష రూపాయలు పెట్టి కొన్న ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోతాడు. తాను వేరే ఆసామి దగ్గర యాభైవేలు అడ్వాన్స్ తీసుకొని పనికి కుదురుకుంటాడు. కానీ, అతని భార్యకు ఆరోగ్యం సరిలేక, సరైన సమయంలో డాక్టరుకు కూడా చూపించలేనటువంటి పరిస్థితుల్లోకి వెళతాడు. చివరకు భార్య అనారోగ్యంతో మరణించడంతో ఆ యజమాని నుండి తప్పించుకొని భార్య అస్థికలను గోదారిలో కలపడానికి బయలుదేరి భయపడుతూ భయపడుతూ రైల్వేస్టేషన్ చేరుకుంటాడు. అక్కడి నుంచి యజమాని మనుషుల నుంచి తప్పించుకోవడానికి పడేటటువంటి బాధల్ని రచయిత మానవతాదృష్టితో పాఠకుల్ని ఆకట్టుకునే విధంగా కథని నడిపిస్తాడు. అంటే మనిషి కేవలం తన జీవనం కోసం సాటి జీవుల్ని విచక్షణా రహితంగా, శక్తికి

మించి లెక్కకుమించి చంపుకుంటూ పోవడమనేది మానవతావాదం కాదని, అన్నిటినీ ఆహారం అవసరమై నంత వరకే తీసుకోవాలని మరీ అరాచకంగా పోకూడదనే విషయాన్ని వివరిస్తూ రచయిత ఈ కథను ముగిస్తాడు.

అలాగే, ఈ రచయిత రాసిన 'అంపశయ్య' అనే కథలో చేనేత కళాకారుల యొక్క జీవనం అంపశయ్యమీద పడుకున్నట్లు ఉందని నర్మగర్భంగా చెప్పడానికి ఈ శీర్షికను ఎంచుకున్నాడు. ఎందుకంటే చేనేతకార్మికుల బిడ్డలు కాస్తోకూస్తో చదువుకున్నా వారు ఏదోక పనిలో ఇమిడిపోవాలనుకుంటే సమకాలీన సమాజంలోని భూర్జువాలు దానికి సహకరించడంలేదని, వాళ్ళు ఎప్పుడూ తమ అడుగుజాడల్లోనే, తమ కాళ్ళ కింద చెప్పుల్లా ఉండాలని ఆలోచన చేస్తున్నారని తెలియజేయడానికి ఈ కథను రాశాడు రచయిత. డిగ్రీ పూర్తి చేసిన మోహన్ బి.ఇ.డి. చేయాలనుకొని అప్పటిదాకా ఖాళీగా ఉండటం ఎందుకని జిరాక్స్ మిషన్ తెచ్చుకొని పెట్టుకోవాలనుకుంటాడు. అందుకు బ్యాంకు లోన్ ఇప్పించమని అక్కడ కాస్త ఆర్థికంగా స్థిరపడ్డ కేశవుల్ని అభ్యర్థిస్తాడు. కేశవులు అలాగే బ్యాంకు మేనేజరుతో మాట్లాడతానని, అయితే, జాతరకి అమ్మవారికి చీరను నేయిస్తే ఖచ్చితంగా లోను ఇప్పిస్తానని చెప్తాడు. మోహన్ తన తాత సహాయంతో అద్భుతంగా చీర నేసి ఇచ్చిన తరువాత కేశవులు లోను విషయంలో తన మాట మారుస్తాడు. అద్భుతంగా చీన నేసిచ్చావు. ఐదారు నెల్ల తర్వాత కనిపించమని వాయిదా వేస్తాడు. ఆ మేధావి కేశవులు కింద ఉన్న పనివాళ్లు చక్కగా చీర నేసిచ్చాడు కదా! అతనికి తప్పకుండా సాయం చేసుంటే బాగుండేది అని అన్నప్పుడు వెంటనే 'ఇలాంటి వాళ్ళు ఎప్పుడూ కూడా మన వెంటే తిరుగుతూ ఉండాలి, ఏదోక సాయంకోసం వస్తూనే ఉండాలి. ఈ లేనివాళ్ళని ఎదగనివ్వకూడదు. వాళ్ళు పైకి వస్తే మన గౌరవం తగ్గిపోతుందం'టూ మోహన్‌ను, అలాగే ఎదగనివ్వకుండా చేయలనేటటువంటి ఒక అమానవీయమైన దృష్టి కలిగిన వ్యక్తిగా కేశవులు ఈ కథలో మనకు కనిపిస్తాడు. శక్తి ఉన్నవారు ఎలాగైనా ఎదుగుతారు. ఇలాంటి కుట్రలు ఎన్ని చేసినా వారిని ఎవరూ అడ్డుకోలేరనే సందేశాన్నిస్తూ రచయిత ఈ కథని ముగిస్తాడు.

ఈ విధంగా రాచపూటి రమేష్ కథాసంపుటియైన 'నెమలికన్ను చీర'లో అనేక కథల్లో మానవత్వపు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా చేనేతకార్మికులు నాయకుల నిర్లక్ష్యం వల్ల, అలాగే ప్రభుత్వ పథకాల్లోని డొల్లతనం వల్ల తమ యొక్క వృత్తిని, కళని కోల్పోతున్నారని అలాంటివారిని మానవత్వంతో ఆలోచించి నాయకులు, ప్రభుత్వాలు, తోటి సమాజంలోని ఉన్నటువంటివారు అర్థంచేసుకోవాలని కోరుకుంటాడు. అలాగే, 'తాతకో నూలుపోగు' అనే కథలో తొగటపల్లిలో ఒంటరిగా మగ్గం నేస్తూ మనుమరాలికి చేదోడు వాదోడుగా ఉంటున్న తాతకు ఆ ఊరికి వచ్చిన ఒక ఉద్యోగి పట్టణంలో అతని సరుకు అమ్మి పెడతానని హామీ ఇచ్చి, పూర్తిగా మరచిపోతాడు. చివరికి రెండు నెల్ల తర్వాత మరలా అదే పల్లెకి వచ్చి చూసినప్పుడు ఆ తాత తనకోసం చూసి చూసి మరణించాడని తెలుసుకుంటాడు. తాను ఒక మనిషిగా మానవత్వాన్ని మరచిపోవడం వల్ల ఆ తాతకి సరైన సమయంలో సహాయం చేయకపోవడం వల్లనే అతను చనిపోయాడని ఆ ఉద్యోగి గుర్తిస్తాడు. అయినప్పటికీ ఆ తాత మరణించాడు. ఆ మనుమరాలు అనాథై పోయింది. ఇలా ఈ కుటుంబం వీధిన పడటానికి మానవత్వం మరచిపోయిన తానే కారణమని ఆ ఉద్యోగి పశ్చాత్తాపపడతాడు. ఇలాంటి సంఘటనలు కలిగినటువంటి అనేక కథలు ఈ 'నెమలికన్ను చీర' కథాసంపుటంలో రాచపూటి రమేష్ ఆవిష్కరించారు. మానవతా విలువలు గుభాళింపజేస్తూ ప్రతీ ఉద్యోగి, ప్రతీ కుటుంబీకుడు, ఇరుగు పొరుగువారు మానవత్వ సంబంధాలు కలిగి ఉండాలని, ఆర్థిక,యాంత్రిక సంబంధాలు కొనసాగిస్తే కుటుంబాలు ముందుకు సాగవని, ఏ సమాజమూ ఎక్కువ రోజులు నిలువదనే విషయాన్ని తన కథాసంపుటంలో సందేశం ద్వారా వివరించాడు రచయిత.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ఆచార్య కొలకలూరి ఇనాక్‌గారి 'కీ' నాటకంలో చారిత్రక నేపథ్యం-విశ్లేషణ

- ఆచార్య కె. ఆశాజ్యోతి

పర్యవేక్షకులు, శాఖాధ్యక్షులు, తెలుగు అధ్యయన శాఖ, బెంగుళూరు విశ్వవిద్యాలయం, బెంగుళూరు.

- కె. చిదెనంద

పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, బెంగుళూరు విశ్వవిద్యాలయం, బెంగుళూరు.

"నానాభావోప సంపన్నం నానావస్థాంతర కృతమ్
లోక వృత్తానుకరణం నాట్యమ్ తన్మయా కృతమ్."

(భరతముని - నాట్యశాస్త్రం).

అనేక భావాలతో కూడుకున్నదీ, అనేక అవస్థలతో నిండిఉన్నదీ, లోకవృత్తిని అనుకరించేది అయిన నాటకం నాచే రచింపబడిందని భరతముని నాట్యశాస్త్రంలో చెప్పారు.

తెలుగు సాహిత్యంలో నాటక ప్రక్రియకు ఒక ప్రత్యేక స్థానముంది. నాటకం సమాజాన్ని సంస్కరించేది. సమాజం లోని సుఖదుఃఖాలకు అద్దంపట్టేది. పండితుని మొదలు పామరుని వరకు రంజింపజేసేది. సమాజంతో పాటు పరుగెడుతూ, సమస్యలను ప్రస్తావిస్తూ సంఘర్షణను చూపెడుతూ, పరిష్కార మార్గాన్ని కళ్ళముందు సాక్షాత్కరింపజేసేది. మానవ ప్రవృత్తులకు నిలువెత్తు నిదర్శనమైనది నాటకం. నటీనటులు నటనచే మానవ జీవితాన్ని ప్రతిబింబింపజేస్తారు. ప్రపంచానికి ఒక చైతన్యవంతమైన దారిని చూపిస్తారు. అందుకే సాహిత్య ప్రక్రియలన్నింటిలో నాటకానికి ప్రతిష్టాత్మకమైన స్థానముంది.

## నాటక రచనా నేపథ్యం :

'కీ' నాటకం రాయడానికి ప్రధానంగా మూడు కారణాలు కన్పిస్తాయి. 1. ఈ శతాబ్దం 1950-1970 సంవత్సరాల మధ్య 'సినిమారంగానికి' ఎందరో వచ్చారు. కొందరు వ్యక్తులు తీసిన సినిమాలు విజయవంతం కావడంతో ప్రతివారూ నటులు కావాలనీ, నిర్మాతలూ దర్శకులూ కావాలనీ ఈ విధంగా చేస్తే సులభంగా ధనార్జన చేయవచ్చని ఎగబడ్డారు. ఈ స్థితికి అద్దం పట్టడం రచయిత ప్రధానోద్దేశం కావచ్చు. 2) భారతదేశంలో భీమాపథకం స్వతంత్రం రాకముందు నుంచే ఉంది. ఎన్నో కంపెనీలు ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలలో వ్యాప్తి తెచ్చాయి. 1956వ సంవత్సరం నుండి జీవిత భీమా సంస్థను ప్రభుత్వం రూపొందించి ఇదొక వృత్తిగా నిలదొక్కుకుంది. భీమా ఏజెంట్లు పడేపాట్లు చిత్రీకరించడం ఆచార్య ఇనాక్ మరో ఉద్దేశం. 3) బ్రతుకు తెరువుకోసం 'కవి' పడేపాట్లను విశదీకరించడం కూడా నాటక రచనకు గల కారణాలలో ఒకటి.

## 'కీ' నాటక ఇతివృత్తం :

'కీ' నాటకంలోని గోపీకృష్ణ యువకుడు. సత్యరమణమూర్తి కుమార్తె హేమలతతో పరిచయం పెంచుకున్నాడు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కానీ గోపీకృష్ణ బీదవాడు కావడంతో సత్యరమణమూర్తి, హేమలతా గోపీకృష్ణల ప్రణయాన్ని పరిహసించాడు. గోపీకృష్ణ ప్రేమలో పడి ఎలాంటి దిక్కూ మొక్కూ తోచక 'రవికాంత్' దగ్గరకు వచ్చాడు.

సత్యరమణమూర్తి, పల్లెటూరివాడే. నగరం చేరుకుని నాగరికత అలవాట్లు నేర్చుకున్నవారు. అడ్డదారుల్లో అమాంతంగా ధనవంతుడై పోవాలని కలలు కన్నవాడు. తొందరగా ధనవంతుడు కావడానికి సినిమా తీయడం ఒక్కటే మార్గమని అనుకునే బాపతు. అతనికి సుందరంతో పరిచయం ఏర్పడింది. సుందరంలోని చలాకీతనం

మూర్తికి నచ్చింది. అతణ్ణి డైరక్టరుగా ఎన్నుకున్నాడు. అన్ని బాధ్యతలు అతనికే అప్పగించాడు. చివరకు తన కుమార్తె, హేమలతను కూడా సుందరానికే ఇచ్చి పెళ్లి చేయాలను కున్నాడు.

సుందరం కూడా యువకుడే, సినీ ప్రపంచంలో అప్పుడప్పుడే ఎదుగుతున్న వ్యక్తి. అయినా అతణ్ణి నమ్మేవారు తక్కువ. అంచేత సినిమా తీయాలనే సంకల్పంతో వచ్చిన 'మూర్తి'ని పట్టాడు. మూర్తితో పరిచయం పెంచుకున్నాడు. అతణ్ణి బాగా నమ్మించాడు. తాము తీయబోయే సినిమాకు నటులు కావాలని, రచయితలు కావాలని ప్రకటనలు కూడా వేశాడు. ఈ ప్రకటనలు చూసి వచ్చిన వారే రవికాంత్, జగన్నాథం.

రవికాంత్ ఒక నటుడు. పల్లెటూర్లో నివాసం. ఒకటి రెండు నాటకాల్లో వేషం వేసినవాడే. తన నటనమీద ఎంతో విశ్వాసం ఉన్నవాడు. పత్రికలో సుందరం ప్రకటన చూశాడు. తండ్రి వడ్లమ్మిదాచిన డబ్బు తీసుకుని పట్టణం చేరుకున్నాడు. 'రవికాంత్'ను చూడగానే సుందరానికి అతని చిరునామా అంతా తెలిసిపోయింది. అతని చేత డైలాగ్స్ చెప్పించడానికి ప్రయత్నించాడు. రవికాంత్‌కు ఉత్సాహమైతే ఉందిగానీ నటనకు అవసరమైన హంగులు లేవని సుందరానికి తెలిసిపోయింది. అదీగాక సినిమా తీయాలంటే చాలా డబ్బుకావలి. డైరక్టరుగా తనకు వచ్చిన ఈ ఒక్క అవకాశఅన్ని సుందరం జారవిడుచుకోదలచుకోలేదు. అందువల్ల మూర్తి 'కొడుకు'గా నటించమన్నాడు. రవికాంత్ దత్తతకు మూర్తిని ఒప్పించాడు. రవికాంత్ పేర రెండు లక్షల రూపాయలు ఇన్యూరెన్స్ చేయించి మూర్తి చేతనే చంపించాలని కూడా పథకం వేశాడు.

జగన్నాథం మారుపేరు జగ్గు. ఇతడు కవి కలంపేరు శనిశ్రీ. 'సుందరం' ప్రకటన చూసి పట్టణం చేరుకున్న వాడు. ముందు రవికాంత్‌తో పరిచయం ఏర్పడింది. రవికాంత్ 'సుందరాన్ని' జగన్నాథానికి పరిచయం చేశాడు. సుందరాన్ని చూడగానే జగన్నాథానికి అతడెవరో తెలిసిపోయింది. సుందరం, జగన్నాథం ఒక ఊరివాళ్లే. తానెవరో తెలియకుండా సుందరం జాగ్రత్తపడ్డాడు. జగన్నాథానికి తాను ఎవరో తెలియనట్టే నటించాడు. ప్రస్తుతం కవి అవసరంలేదని, సేవకుడు కావాలని, సేవకుడుగా చేరడానికి ఇష్టపడితే ఉండవచ్చని సుందరం జగన్నాథాన్ని ఆదేశించాడు. తరువాత సినిమాలో చేరడానికి అవకాశం ఉంటుందని కూడా ఆశచూపాడు. జగన్నాథం చేసేదేమీ లేక సత్యరమణమూర్తి ఇంట్లో సేవకుడయ్యాడు.

రవికాంత్ పిచ్చివాడుగా సత్యరమణమూర్తి ఇంట్లో చేరాడు. పిచ్చివానికి శుశ్రూషలు చేసేపనీ, మందులిచ్చే పనీ జగన్నాథానికి సుందరం అప్పచెప్పాడు. అందుకు జగన్నాథం నిరాకరించాడు. సుందరం తమ చిన్ననాటి చిలిపి చేష్టల్ని ఏకరువుపెట్టి జగన్నాథాన్ని ఒప్పించాడు. స్నేహితునికోసం రవికాంత్‌కు విషం ఇవ్వడానికి జగన్నాథం సిద్ధపడ్డాడు. ఒక వేళ హంతకుడుగా నిర్ణయమైతే తాను జైలుకు వెళితే తన భార్యాపిల్లల్ని ఆదుకోవాలని కూడా సుందరం దగ్గర భరోసా పుచ్చుకున్నాడు.

తన ప్రేమ విఫలం కావడంతో గోపీకృష్ణ రవికాంత్ దగ్గరకు వచ్చాడు. ఒకరి సంగతులు మరొకరికి తెలిశాయి. వీళ్లిద్దరూ ముచ్చటించుకుంటూ వుంటే జగన్నాథం పాలగ్లాసు తెచ్చాడు. రవికాంత్‌ను పాలు తాగమని జగన్నాథం మరీ బతిమిలాడాడు. అయినా గోపీకృష్ణ అలసట గుర్తించిన రవికాంత్ పాలగ్లాసు అతనికందించాడు. గోపీ పాలు తాగాడు. ఈ తతంగమంతా గమనిస్తున్న సుందరానికి మతిపోయింది. ఈ లోగా సత్యరమణమూర్తి రానే వచ్చాడు. రవికాంత్‌కు ఇవ్వకుండా గోపీకృష్ణకు పాలల్లో విషం ఇవ్వడమేమిటని నిలదీసి అడిగాడు. ఈ లోగా తాను 'విషం' కలపలేదని జగన్నాథం స్పష్టం చేశాడు. సుందరం విషం ఇచ్చిన క్షణాన ఇన్యూరెన్సు ఏజెంటు రామారావుకూ, పోలీసులకూ ఫోన్ చేశానని జగన్నాథం చెప్పాడు. మధుకర్, గోపీకృష్ణలు కవికి తమ కృతజ్ఞతలు ప్రకటించుకోవడంతో నాటకం పూర్తవుతుంది.

**'కీ' నాటకం - పాత్రచిత్రణ :**

'కీ' నాటకంలో సుందరం, జగన్నాథం, రవికాంత్, గోపీకృష్ణ, రామారావు, సత్యరమణమూర్తి, పాత్రలు.

**సుందరం :**

'కీ' నాటకంలోని పాత్రలన్నింటికి సూత్రధార ప్రాయంగా రూపొందింపబడ్డ పాత్ర సుందరం. నాటకంలోని అన్ని పాత్రలలోను ఈ పాత్రకు ప్రత్యక్ష సంబంధం ఉంది. ఇతని ఆలోచనకు అనుగుణంగానే తక్కిన పాత్రలన్నీ కూడ వ్యవహరించడం గమనార్హం.

సినిమా పరిశ్రమ ఆకర్షణకు గురై విపరీతమైన వ్యామోహంతో వచ్చే వాళ్ల బలహీనతను కొందరు సొమ్ము చేసుకోవడం నాడు, నేడు ఉన్నదే. ఎవరి బలహీనతను ఎలా తమకు అనుకూలపరచుకోవాలో బాగా తెలిసిన వాళ్లలో సుందరం ఒకడు. ఇతని తెలివిని Perverted Inteligence అంటే అతిశయోక్తి కాదు.

రవికాంత్ సినిమాలలో నటించాలనే బలహీనత కలవాడు. దాన్ని పసిగట్టి ఆశ చూపి అంతం చేసి అతని ద్వారా Insurance డబ్బు రాబట్టాలని సుందరం తలపోశాడు.శ్రీ శనిశ్రీ జగన్నాథం సినిమాకు పాటలు, మాటలు రాయాలనే ఆరాటంతో వచ్చాడు. పైగా గంపెడు పిల్లలు కలవాడు. పూట గడవని కవి. అందువల్ల సినిమాలో ఛాన్స్ ఇప్పిస్తానని ఆశచూపి సుందరం అతని ద్వారా తన కుట్ర నెరవేర్చుకోవాలనుకున్నాడు.

ప్రేమికుడైన గోపీకృష్ణ బలహీనతను ఉపయోగించుకుని అతన్ని అక్కడే ఉంచుకుని జరగబోయే హత్యకు సాక్షిగా వాడుకోవాలని సుందరం భావించాడు. పై అంశాల వల్ల, ధర్మచింతన, పాపభీతిలేనినవాళ్లు ఎలాంటి అకృత్యానికైనా ఏమాత్రం వెనకాడరని తమకు వచ్చే ఏ చిన్న వకాశాన్నైనా ఇట్టే ఉపయోగించుకుంటారని రచయిత ధ్వనింపజేశారు.

**సత్యరమణమూర్తి :**

'కీ' నాటకంలోని ప్రధాన పాత్ర సత్యరమణమూర్తి. ఈ నాటకంలోని ఇతర పాత్రలకు సన్నివేశాల దృష్ట్యా సన్నిహిత సంబంధం కన్పిస్తుంది.

సత్యరమణమూర్తిలో అసలు రంగు కంటే కూడా పూసుకున్న రంగులే ఎక్కువగా కన్పించడం ఒక ప్రత్యేకత. పల్లెటూరి వాడైనా నవనాగరకుడుగా కనిపించాలని తాపత్రయపడడం వేషానికి సంబంధించిన విషయం. కష్టపడి చెమటోడ్చి ఫలసాయాన్ని అందుకొనే గ్రామీణ హృదయానికి భిన్నంగా తేలికగా అడ్డదారుల్లో అమాంతం కుబేరుడై పోవాలనే అత్యాశ ఉండడం రమణమూర్తి మననుకు సంబంధించిన విషయం. ఒక ఒరలో రెండుకత్తులిమడలేనట్లు వైవిధ్యపూర్ణమైన దృక్పథాలు ఒకచోట ఇమడలేక పూసుకున్న రంగు తేలిపోగా అసలు రంగుతో కన్పించే అవతారం సత్యరమణమూర్తి.

**రామారావు :**

రామారావు ఇన్సూరెన్స్ ఏజెంటు. అణుకువ మాటకారి తనం అతని సహజ గుణాలు. మాటలతో ఎదుటివారిని ఆకట్టుకుని వాళ్లను తనకనుకూలంగా తిప్పుకోవడానికి అతను ప్రయత్నించాడు. అందుకే అందంగా మాట్లాడాడు. అతని మాటలకు ముగ్ధుడై సుందరం చెప్పిన మాటలు ఇక్కడ అనుసంధించుకోదగి ఉన్నాయి.

Fine Fine గొప్ప ఉపన్యాసం. Wonderful గొప్పగా చెప్పేశారు. మీరు ఈ ఘస్త్రవత్ గాని కాకపోయినట్లైతే మహాకవిగానో, మంచి రాజకీయ నాయకుడుగానో political leader గానో చెలామణి అయి వుండేవాళ్లు! (పుట.12)

తన వైఖరిని సూచిస్తూ రామారావే ఇలా అన్నాడు. మండుటెండలో మంచుముక్కైనా కరగదేమోకానీ, ఈ ఏజెంట్ వస్తే కరగంది ఎవరి హృదయమండీ! (పుట.15)

ఇన్సూరెన్స్ ఏజెంట్ అంటే ఇలా ఉండాలి అని సూచించడమే రామారావుకు మాటకారితనం అంట కట్టడం రచయిత ఉద్దేశ్యం.

**రవికాంత్ :**

నూనూగు మీసాల నూత్నజవ్వనంలో అనేక రకాల

ఆకర్షణలకు గురికావడం అన్ని కాలాల్లోను ఉంది. ఇలాంటి ఆకర్షణలు యువతను సముచితమార్గంలో పయనింపజేయడం కన్నా అపమార్గం పట్టించడమే అధికం. సినిమా వ్యామోహం దాదాపు అన్ని వయస్సుల వారికున్నా యువతలో మోతాదు కాస్త ఎక్కువే. సినిమా చూడాలన్న ఆరాటం అత్యధికుల్లో ఉన్నా సినిమాలో చేరి నటించి వెండితెరమీద ప్రపంచానికి పరిచయం కావాలన్న తపన ఉన్న యువత సంఖ్య కూడా ఉపేక్షింపదగిందేమీ కాదు. చదువుకో తాము చేస్తున్న మరేదైనా పనికో స్వస్తి చెప్పి సినిమాల్లో నటించాలనే తీవ్రమైన ఆకాంక్షతో యువత పట్టణాలవైపు పయనిస్తుంది. అడ్డమైనవారిని నమ్మి మోసపోతుంది. ఉన్నది పోగొట్టుకుని ఊరికి వెనుదిరుగుతుంది. కొందరు మతిని మరికొందరు ప్రాణాలను కూడా పోగొట్టుకునే ప్రమాదం ఉంది. ఇలాంటి యుతను దృష్టిలో పెట్టుకునే కొలకలూరి వారి రవికాంత్ రూపుదిద్దుకున్నాడు.

**జగన్నాథం :**

కలం పట్టిన వాడల్లా కవిత్వం రాయాలనుకోవడం హాబీ లేదా ఉబలాటం అని అనుకుంటే కవిత్వం రాసే వాడల్లా వెండి తెరమీద తన నామాక్షరాలు చూసుకోవాలనుకోవడం, అవి నలుగురి నాలుకల్లోను నర్తిస్తుంటే విని మురిసిపోవాలనుకోవడం కొంత అతిశయమనీ, ఆరాటమనీ అనుకోక తప్పదు. చలన చిత్ర పరిశ్రమకు కావాల్సిన తక్కిన అందరిలాగే కవులను కూడా మాటలు, పాటలు రాసి మాన్యత పొందాలనే మక్కువ కాసాగింది. పర్యవసానంగా పెట్టె, బేడా పట్టుకెళ్లి మద్రాసులో మకాం వేశారు. నానా అగచాట్లు పడ్డారు. ఛాన్సు ఏ కొందరికైతే దొరికిందేమోగాని చాలామంది చేదుజ్ఞాపకాలతో తిరుగు ముఖంపట్టారు.ఈ అంశాలను దృష్టిలో ఉంచుకునే ఆచార్య కొలకలూరి ఇనాక్ సినీకవి జగన్నాథం (శనిశ్రీ) పాత్ర సృష్టించారు.

ఈ 'కీ' నాటకం అక్రమార్జనా సమస్యకు 'కీ'గా కనిపించే నాటకం అడ్డదారులకు స్వస్తి చెప్పి కష్టించి జీవించాలని ఉద్బోధించే నాటకం. మోసాలు భ్రమలు కలకాలం నిలువలేవని చాటి చెప్పే నాటకం. మానవతా విలువల్ని మంటగలపాలనుకోవడం హాస్యాస్పదమే కాగలదని హెచ్చరించే నాటకం.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# దేవదాసి, జోగినీ వ్యవస్థ : పరిశీలన

- డా॥. శిరీష ఈడ్పుగంటి

భారతదేశం భిన్న సంస్కృతులకు నిలయం. పూర్వ కాలం నుంచి మనం అనేక ఆచార వ్యవహారాలను పాటిస్తున్నాం. మన దేశంలో స్త్రీలను గౌరవించాలి. స్త్రీలు ఉన్నచోట దేవతలు పూజింపబడతారని అంటారు. ప్రస్తుత రోజుల్లో స్త్రీలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ ఉంటున్నారు. అయినప్పటికీ నేటికీ కొన్ని ప్రాంతాలలో స్త్రీలు ఆచారాల పేరుతో ఎంతో బాధపడుతున్నారు. మూఢనమ్మకాల దురాచారానికి బలిఅవుతున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఈ దురాచారాలున్నాయి. వీటిని కొంతమంది సంఘసంస్కర్తలు, ప్రభుత్వం నిర్మూలించినప్పటికి ఇంకా అక్కడక్కడ కనిపిస్తున్నాయి.

సమాజంలో ఈ దురాచారాలకు మూలకారణం మనిషికి చదువులేకపోవడం, దారిద్ర్యం, స్వార్థం, మూఢనమ్మకం. వీటివలన స్త్రీలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మూఢనమ్మకాలతో కూడిన దురాచార వ్యవస్థలను రెండింటిని ఇక్కడ పేర్కొంటున్నాను. అవి దేవదాసీ వ్యవస్థ, జోగినీ వ్యవస్థ. ఈ రెండు వ్యవస్థలలో బలి అయ్యేది స్త్రీలే. ఈ వ్యవస్థలలో చిన్నచిన్న తేడాలున్నప్పటికి రెండింటిలోనూ అమ్మాయిల్ని దేవతలకు సమర్పించడం అనే సంప్రదాయమే కనిపిస్తుంది. ఇది కాకతీయుల కాలం నుంచి ఉంది. కాకతీయ రాజులు దేవదాసీలను రాజదాసీలుగా నియమించుకునేవారు. వారిని భోగపత్నులుగా చేసుకునేవారు. కేవలం రాజులు మాత్రమే దేవదాసీలను అనుభవించేవారు. కాని దీని తర్వాత వచ్చిన జోగినీ వ్యవస్థలో జోగినులను ఉన్నత కుటుంబాలు, నిమ్న కుటుంబాలు అందరూ తమ లైంగిక సంతృప్తి కొరకు ఉపయోగించుకునేవారు. కాలక్రమంలో దేవదాసీలు, జోగినులు ఇద్దరు కూడా పెత్తందార్లు, భూస్వాములు, ధనవంతులు అన్ని వర్గాల వారి నుండి లైంగిక దోపిడికి గురైనవారే.

## దేవదాసీ వ్యవస్థ :

'దేవదాసీ అనే సంస్కృత పదానికి దేవుడి సేవకురాలు అని అర్థం. గుడిలోని దేవుని ఉత్సవాలలో నాట్యసేవ చేస్తూ జీవితాంతం అవివాహితగానే ఉండే స్త్రీ.' దేవదాసీగా మారిన అమ్మాయి దేవాలయాన్ని సంరక్షించే బాధ్యతలను చూసుకుంటుంది. భరతనాట్యం, సంగీతం వంటి కళలలో ప్రావీణ్యం సంపాదించి దేవాలయంలో ప్రదర్శిస్తుంది. దేవతలతో వివాహం జరిగిన అమ్మాయిలు నిత్యసుమంగుళులు అవుతారు. వారిని అన్ని ఉత్సవాలకు, పెళ్ళిళ్ళకు శుభదాయకమని పిలుస్తారు. సమాజంలో ప్రజల చేత ఈమె కూడా దేవతగా చూడబడుతుంది. సామాన్య ప్రజలు ఈమెకు తమ సమస్యలు చెప్పి పరిష్కారం కోరుతుంటారు. 'కాళిదాసు మేఘదూతంలో దేవదాసీల ప్రస్తావన ఉంది. ఉజ్జయిని మహాకాళి దేవాలయంలో పూజాసమయంలో వీరు నాట్యం చేసేవారు. పురాణాలలో కూడా దేవదాసీలను నృత్యకారులుగా అభివర్ణించారు'. ఒడిషాలోని పూరీ జగన్నాథ దేవాలయంలోని దేవదాసీలకు పూర్వం ఎంతో విలువ ఉండేది. ఒకప్పుడు దేవదాసీలన్నా, దేవదాసీ కుటుంబాలన్నా ఎంతో గౌరవం ఉండేది. తర్వాత కాలంలో 'దేవాలయాల పై దాడులు జరిగి వీరి ఆలన పాలన కరువైంది. దారిద్ర్యం చేత దేవదాసీలు పోషణ నిమిత్తం వేశ్యావృత్తిని చేపట్టారు. దాంతో ఈ దేవదాసీ వ్యవస్థ దురాచారంగా మారింది. కాలక్రమంలో పెత్తందారీ విధానాల వలన దేవదాసీలను భోగవస్తువులుగానే పరిగణించడం మొదలైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది'. అయినప్పటికి ఇది ఇంకా కొన్ని చోట్ల కొనసాగుతూనే ఉంది.

**చారిత్రకంగా చూస్తే..**

దేవదాసీలు రాజులు ఇచ్చిన మాన్యాలతో పొట్టపోసుకుంటూ నిరాడంబర జీవితం గడిపేవారు. కాలక్రమంలో వీరి నృత్యం ఆలయం నుంచి రాజాస్థానానికి మారింది. ఫలితంగా రాజులు వీరిని రాజనర్తకిలను చేసుకున్నారు. రాజనర్తకిలు రాజసభలలోనూ, అంత:పుర మందిరాలలోను నృత్యం చేసేవారు. రాజుకు దాసీలుగా (ఉంపుడుగత్తెలుగా) ఉండేవారు. దాంతో వీరి జీవనవిధానంలో మార్పు వచ్చింది.

విలాసాలకు, సౌఖ్యాలకు అలవాటు పడ్డారు. రాజ్యాలు, జమీందారీ వ్యవస్థ అంతరించిన పిదప దేవదాసీల పరిస్థితి దుర్భరమైంది.

**మతపరంగా చూస్తే..**

'వైష్ణవమత సంప్రదాయం ప్రకారం సమాజంలో మొట్టమొదట వచ్చింది దేవదాసీ వ్యవస్థ. బ్రాహ్మణులు తమ ఆడపిల్లలనే దేవుళ్ళకు అంకితం చేసేవారు. తరువాత వచ్చిన వీరశైవమతం మానవులంతా సమానమే అని, అందరికి సమాన గౌరవం ఉండాలని ప్రతిపాదించింది. వీరశైవం కొన్ని విషయాలలో వైష్ణవమతాన్ని అనుసరించినట్లు తెలుస్తుంది. అలా అనుసరించిన విషయాలలో ఒకటి దేవదాసీ పద్ధతి. ఈ పద్ధతిలో బ్రాహ్మణులు తమ ఆడపిల్లలనే దేవుళ్ళకు అంకితం చేస్తే వీరశైవంలో శూద్రులు తమకంటే వెనుకబడి ఉన్న అంటరాని వారి నుంచి ఆడపిల్లలను దేవతలకు అంకితం చేసేవారు. వీరు కొలిచే గ్రామ దేవతలు ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ మొదలైన ఆడదేవతలకు అమ్మాయిల్ని సమర్పించేవారు. వైష్ణవమతంలో దేవదాసీ వ్యవస్థను అనుసరించి వీరశైవంలో వచ్చిన ఆచారమే జోగిని వ్యవస్థ'. ఈ వ్యవస్థలోని జోగినులు రానురాను సెక్స్ వర్కర్లుగా మారారు. దీనికి గలకారణం శూద్రులు అనుసరించిన విధానం. వారు తమ ఆడపిల్లలనే జోగినులుగా చేసి ఉంటే దేవదాసీ వ్యవస్థకు ప్రారంభంలో ఉన్న ప్రాధాన్యత జోగినీ వ్యవస్థకు కూడా ఉండేది. అలాకాకుండా మాల, మాదిగ కులాలకు చెందిన స్త్రీలను జోగినీలుగా చేయడం, వారిని దైవత్వానికి దాసీలుగా చేస్తున్నామనే పేరుతో ఊరికి ఉంపుడుగత్తెలుగా చేశారు. అంతేగాకుండా శైవ సంప్రదాయంలో శివుణ్ని కొలవడంచేత శవయాత్రలో శ్మశానం వరకు జోగినుల చేత నృత్యం చేయిస్తారు.

**జోగిని వ్యవస్థ :**

కొంతమంది స్వార్థపరులు లైంగిక సంబంధాన్ని కొనసాగించడానికి పెట్టుకున్న మూఢాచార సంప్రదాయం జోగిని వ్యవస్థ. ఒకప్పుడు గ్రామంలోని భూస్వాములు లేదా ధనవంతులు భార్యతో కాకుండా ఇతర స్త్రీలతో కూడా లైంగిక సంబంధాన్ని కలిగి ఉండేవారు. ఆ ఇతర స్త్రీలే జోగినిలుగా మార్చబడిన అమ్మాయిలు. ఈ సంబంధాన్ని కుటుంబపరంగా గాని, ఊరిపరంగాని ఎవరూ తప్పు పట్టేవారుకాదు. ఎందుకంటే అమ్మాయిని దేవతకు సమర్పించటం అనే జోగిని వ్యవస్థ మూఢనమ్మకంతో కూడిన దురాచారం. ఈ విషయం గ్రహించని తల్లి దండ్రులు, మిగిలినవారు అమ్మాయిల్ని జోగినులుగా చేసి భూస్వామికి దాసిని చేస్తున్నారు. పురుషుల వివాహేతర సంబంధానికి బానిసలు ఈ జోగినులు. వీరు వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా పిలువబడుతున్నారు. మాతంగి, బసవి, మురళి, మరియమ్మ, భావిని మొదలైన పేర్లతో వీరిని పిలుస్తున్నారు. కేరళలో మహారి, అస్సాంలో నాటి, మహారాష్ట్రలో మురళి అని అంటారు. మనరాష్ట్రంలో రాయలసీమలో బసవి, మాతంగులు, తెలంగాణలో జోగిని, బసివినులు, కరీంనగర్ జిల్లాలో పార్వతీ, నెల్లూరు చిత్తూరులో మాతమ్మ లేదా తామమ్మ, మారికొన్ని ప్రాంతాల్లో మాతంగి, పార్వతి అని వివిధ రకాల పేర్లతో పిలుస్తున్నారు. ఈ దురాచారంలో స్త్రీని దేవతకు అర్పిస్తున్నారు. ఇక్కడ స్త్రీ అనడం కంటే అమ్మాయి అనడం బాగుంటుంది. ఎందుకంటే వీరి వయసు ఆరు నెలల నుండి ఉంటుంది. ఒక్కొక్కసారి గర్భస్థ శిశువు కూడా, అంటే తల్లి కడుపులో ఉండగానే ఆడపిల్ల పుడితే జోగినిగా చేస్తాం అని మొక్కుకుంటారు. శిశువు జన్మించిన

తరువాత ఒక మంచిరోజు చూసి జోగినిగా మారుస్తారు. కొంతమందిని నెలల వయసులోనూ, మరికొంతమందిని ఆరు, ఏడు, ఎనిమిది సంవత్సరాల వయసులోను జోగినులుగా చేస్తారు. వారికి ఆ వయసులో ఏమి జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి.

### అమ్మాయిని జోగినిగా మార్చే కార్యక్రమం :

ఎందరో అమాయిక స్త్రీల కన్నీటి గాథ జోగిని వ్యవస్థ. అమ్మాయిని గ్రామదేవతకు సమర్పించటమే జోగిని. ఒక మంచిరోజు చూసి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో రెండు ఘట్టాలు ముఖ్యమైనవి. జోగుపట్టం, మైలపట్టం. జోగుపట్టంలో అమ్మాయిని పసుపుతో ముంచి, పసుపు పచ్చని చీరకట్టి, తలనిండా పూలు, నుదుటున ఎర్రటిబొట్టు పెట్టి నవ వధువుగా అలంకరిస్తారు. గ్రామపెద్దలు ఈ వివాహానికి అనుమతిస్తారు. పోతురాజు (బ్రాహ్మణేతర పూజారి) ఎల్లమ్మ పాదాలతో కూడిన తోలుబిళ్ళతో మంగళసూత్ర ధారణ చేస్తాడు. అనంతరం గావుపట్టు అనే కార్యక్రమం కూడా చేస్తాడు. మేకనుగానీ, గొర్రెనుగానీ, కోడిపెట్టను గానీ పంటితో ఒకే ఒక్కసారి చటుక్కున కొరికి మొండెం నుంచి తలను వేరు చేస్తాడు. ఇది అత్యంత హేయమైన చర్య. ఈ విషయంలో పోతురాజు ఒక్కొక్కసారి ప్రాణాలు కూడా కోల్పోవచ్చు. వివాహానంతరం మద్యపాన విందులు, ఇతర జోగినుల నృత్యాలు మొదలైనవి ఉంటాయి. దీనితో జోగినిగా మారిన అమ్మాయి నిత్యసుమంగళి అవుతుంది. ఇంక ఏ ఇతర పురుషులను ఈమె వివాహం చేసుకోకూడదు. ఒకవేళ చేసుకుంటే ఆ పురుషుడు మరణిస్తాడు అనే మూఢనమ్మకంతో ఉంటారు. దీనితో మొదటి ఘట్టం పూర్తవుతుంది. ఇక రెండవ ఘట్టంలో జోగినిగా మారిన అమ్మాయిని ఒక మంచిరోజు చూసి మైలపరుస్తారు. గ్రామపెద్దతోగాని, భూస్వామితోగాని, అమ్మాయిని జోగినిగా మార్చడానికి అయిన ఖర్చును భరించిన వ్యక్తితో గాని సమాగమం జరిపిస్తారు. ఆ వ్యక్తి జోగినితో ఇష్టమున్నంతకాలం ఉండవచ్చు. లేదా ఒక్క రోజుతోనే వదిలేయవచ్చు. తరువాత జోగిని ఊరందరికీ ఉంపుడు గత్తెగా మారుతుంది. ఈ దురాచార వ్యవస్థలను తెలిపే సాహిత్యరచనలు, చలనచిత్రాలు తెలుగులో ఈ వ్యవస్థ లపై అనేక రచనలు, సినిమాలు ఉన్నాయి. వీటిల్లో వి.ఆర్. రాసానిగారు రాసిన మట్టిమనుషులు రచన ఒకటి. ఇందులో భూస్వాములు గ్రామాలలో అట్టడుగు వర్గాల్లోని స్త్రీలను మాతంగినులు, బసివినులుగా మార్చి తమ కామానికి ఎలా బలి తీసుకుంటారో రాశారు. మాతమ్మ అచారంపై మట్టిబతుకులు, ముద్ర, మాత, అక్షింతలు అనే కథల్ని రాశారు. బసివి పేరుతో ఊరుమ్మడి వేశ్యల్ని తయారుచేసే దుష్ట సంప్రదాయాన్ని ఎండగట్టిన రచన లివి. అలాగే మరొక రచన బోయ జంగయ్య రాసిన జగడం నవల. ఇందులో దళిత స్త్రీలను జోగినులుగా మార్చిన విధానాన్ని ఆయన చిత్రించారు. చలనచిత్రాల విషయానికి వస్తే గంగ, వీరంగం చిత్రాలు ఈ దురాచారాల్ని బట్టబయలుచేస్తున్నాయి. నిజజీవితంలోని ఒక జోగిని శ్యామలాదేవి వీరంగం చిత్రంలో జోగిని పాత్ర పోషించారు. లక్ష్మీకాంత మోహన్ ఎల్లమ్మ కథ 1984, శాంతిప్రబోధ రచించిన "జోగిని : తరతరాల దురాచారం పై సమగ్ర కథాత్మక రచన - 2004. వకుళాభరణం లలిత రాసిన జోగిని వ్యవస్థ రచన 2007, జె. సుజనమల్లిక బసవీవిధానం గూర్చి సిద్ధాంతవ్యాసంగా పరిశోధన చేశారు. ఈ వ్యవస్థల పై తెలుగులోనే కాకుండా ఇతర భాషలలో కూడా అనేక రచనలు ఉన్నాయి.

### ప్రభుత్వం, సంఘ సంస్కర్తలు - సంస్థలు :

స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచి ఉన్న ఈ వ్యవస్థలలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కొంతమార్పు కనిపిస్తుంది. ప్రభుత్వం వీటి నిర్మూలనకు కొన్ని చర్యలు చేపట్టింది. ఈ దురాచార బాధితులకు కనీస వసతులు కల్పించింది. తిండి, బట్ట, నివాసం, ఉపాధి మొదలైన సౌకర్యాలు కల్పించింది. జీవనభృతి సమకూర్చింది. జోగినుల పిల్లలకు చదువుకునే అవకాశాలు చూపించింది. అందుకుగాను తగిన సహాయం చేసింది. 1988లో స్వర్గీయ నందమూరి

తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ దురాచారాన్ని మన రాష్ట్రంలో నిషేధించారు. స్వాతంత్ర్యం తరువాత దేవదాసీ వ్యవస్థ చాలావరకు నశించింది. కాని జోగిని వ్యవస్థ మాత్రం ఇంకా కొన్ని గ్రామాలలో కొనసాగుతూంది. కొంతమంది సంఘసంస్కర్తలు జోగినుల కోసం ప్రత్యేక సంస్థలను నెలకొల్పి ఈ వ్యవస్థను రూపుమాపడానికి ప్రయత్నించారు. ముఖ్యంగా హేమలతా లవణం దంపతులు ఈ వ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేశారు. సంస్కార్ నిలయం, చెల్లి నిలయం, వర్ధి నిలయం వంటి సంస్థలను నెలకొల్పారు. ఎంతోమంది జోగినులకు ఆ సంస్థలలో ఆశ్రయం ఇచ్చారు. జోగినులలో చైతన్యాన్ని కలిగించారు. విద్య పట్ల ఆసక్తిని కలిగించి చదువుకునేటట్లు చేశారు. మంచిచెడులు ఆలోచించుకునే శక్తిని కలిగించారు. చిన్నచిన్న ఉద్యోగ అవకాశాలు కల్పించారు. కుట్లు, అల్లికలు వంటివి నేర్పించారు. ఎవరైనా అమ్మాయిల్ని జోగినులుగా మారుస్తున్నారని తెలిస్తే చాలు వెంటనే వెళ్ళి ఆపేవారు. అంతేగాకుండా జోగినులకు వివాహాలు కూడా జరిపించేవారు. ఆరోగ్యం బాగోలేని జోగినులకు వైద్యసౌకర్యాలు అందించేవారు. ఇన్ని రకాలుగా కృషి చేసినప్పటికి ఈ వ్యవస్థ ఇంకా కొన్ని గ్రామాల్లో కొనసాగుతూనే ఉంది.

## ముగింపు :

ఈ దురాచారాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం, కొంతమంది సంఘసంస్కర్తలు కలిసి ప్రత్యేక సంస్థలను స్థాపించి కృషిచేశారు. కొంతవరకు నిర్మూలించగలిగారు. అయినప్పటికీ ఎక్కడో ఒకచోట ఇంకా ఇవి జరుగుతున్నాయి. ఈ విషయం వార్తాపత్రికలు, మీడియా మొదలైనవి కూడా వెల్లడిస్తున్నాయి. వైజ్ఞానికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న మన సమాజంలో ఎన్నో యేళ్ళ క్రితం ఏర్పడిన ఈ జోగినీ వ్యవస్థ నేటికీ అక్కడక్కడ కొన్నిచోట్ల కొనసాగుతుండటం బాధాకరమైన అంశం.

## ఉపయుక్త గ్రంథసూచి :

1. రామకృష్ణ, నటరాజ. 1987. రుద్రగణిక. పేరిణి ఇంటర్ నేషనల్ ప్రచురణ, హైదరాబాద్.
2. లలిత, వకుళాభరణం. 2007. జోగిని వ్యవస్థ. జనచైతన్య వేదిక ప్రచురణ, ఆంధ్రప్రదేశ్ కమిటీ. హైదరాబాద్.
3. శాంతిప్రబోధ, వి. 2007. జోగినీ దురాచారం - సంస్కరణ, (వజ్రభారతి 1947- 2007). కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రచురణ, విజయవాడ.
4. TELUGU SEVAKA, 2005 July. నర్తనశాల. language engineering.blog spot. com.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# జనామోద నవలల ప్రత్యేక లక్షణాలు

- డా॥. వెంకటరామయ్య గంపా

పాపులర్ అనే ఆంగ్ల పదానికి తెలుగులో పలు అర్థాలున్నాయి. బ్రౌణ్య ఇంగ్లీషు-తెలుగు నిఘంటువులో సాధారణమైన, సామాన్యమైన, జననమ్మతమైన, లోకరంజకమైన అనే అర్థాలున్నాయి. బూదరాజు రాధాకృష్ణ గారి ఆధునిక వ్యవహార కోశంలో లోకప్రియ, జనప్రియ, జనరంజక, ప్రజాదరణగల, ప్రచలిత, వ్యాప్తిలోవున్న అనే అర్థాలున్నాయి. ఆక్స్‌ఫర్డ్ ఆంగ్ల నిఘంటువులో పాపులర్ అనే పదానికి "Belonging to the people; intended for or suited to the ordinary people, designating literature and ephemeral publication intended for a general readership".(Simpson J.A. and Esc Weiner. Oxford English Dictionary.125)" అనే అర్థాలను పేర్కొన్నారు. మరొక నిఘంటువు "Collins Dictionry of English Languageలో పాపులర్ అనే పదానికి "appealing to the general public; widely favored or admired favored by an individual or limited group" (Patrick Hanks. Collins Dictionry of English Language.1140) అని నిర్వచించారు. పై రెండింటిలోనూ పాపులర్ అనే పదానికి తెలుగులో సామాన్య జనం లేదా సామాన్య పాఠకులు అని పేర్కొన వచ్చు. ఆచార్య కె.కె. రంగనాథాచార్యులగారి సంపాదకత్వంలో వెలువడిన పుస్తకంలో దేవీప్రియ పాపులర్ అనే పదానికి జనామోదవాదం లేక ధోరణి అనే పదాన్ని ఉపయోగించారు. ఆ పేరుతోనే వ్యాసం కూడా రాశారు.

ఏవి జనామోద రచనలు (Popular writings or popular literature) అని ప్రశ్నించుకున్నప్పుడు, ఆ ప్రశ్నకు సమాధానం చెప్పడం కొంత కష్టమే అవుతుంది. అయితే ఆంగ్ల నిఘంటువులో కింది విధంగా పేర్కొన్నారు. "Popular literature in English is writing which has shown wide and continued acceptance, measured by sales, frequent imitation, adaptation to other cultural forms and general commercial success. The word "popular" is meant as a synonym for "successful," not as an antonym for "serious."(Canadian Encyclopedia)

ఇంకా పాపులర్ రచనల లక్షణాలను గురించి నిఘంటువుల్లో కింది విధంగా పేర్కొన్నారు.

1. "Popular literature includes those writings intended for the masses and those that find favor with large audiences. It can be distinguished from artistic literature in that it is designed primarily to entertain. Popular literature, unlike high literature, generally does not seek a high degree of formal beauty or subtlety and is not intended to endure." (Encyclopedia of Britannica)
2. "Popular literature can be defined as what the unsophisticated reader has chosen for pleasure" (Victor E Neuburg. Popular Literature a History and Guide. P.11).
3. "The most obvious way to define popular literature doubtless is quantitatively; if many persons read a particular kind of literature, it is popular. Cheaper cost and more readers - have resulted in the production of a vast amount of written material that the most part is intended for and consumed by ordinary persons." (William F. Hansen, Anthology of Ancient Greek Popular Literature. xii-xiii).
4. "The basic aim of popular literature is to provide readers with easy, immediate, and unbroken engagement while demanding little of them. Works of popular literature that are aimed at groups of readers such as less-educated or less-affluent persons may

contain themes such as anti-intellectualism and fantasies such as the acquisition of great personal power that are intended to appeal particularly to these groups, but these features are accidental, not necessary, qualities of popular writings".(ibid.)

పాపులర్ సాహిత్యానికి పాఠకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. పాఠకులు మానసిక ఆనందం కోసం మాత్రమే ఇటువంటి రచనలను చదువుతారు. పుస్తకం ధర కూడా చాలా తక్కువగా ఉంటుంది. దీని వలన ఎక్కువ మంది కొనుక్కునే సౌలభ్యం ఉంటుంది. సీరియస్ పాఠకులు ఈ రచనలకు ఎక్కువ ప్రాముఖ్యత నివ్వరు.

## భారతీయ భాషల్లో జనామోద సాహిత్యం :

జనామోద సాహిత్యం పాశ్చాత్య సాహిత్య పరిచయం ద్వారా భారతీయ భాషల్లోకి ప్రవేశించిందనేది అందరికీ తెలిసిన విషయమే. జనామోద సాహిత్యానికి ముద్రణ యంత్రాలు ఆధారం. అక్షరాస్యత పెరగటం వలన జనామోద సాహిత్య పాఠకుల సంఖ్య కూడా పెరిగిందని చెప్పుకోవచ్చు. ఆంగ్ల భాషకున్న వ్యాప్తి వలన ఆ భాష రచయితలు వారి రచనలను లక్షల సంఖ్యలో అమ్ముకోగలరు. భారతదేశంలో కూడా ఆంగ్లభాష రచయితలు వారి రచనలను ఎక్కువ సంఖ్యలోనే అమ్ముకున్నారు. కానీ ఇదే లక్షణం భారతీయ భాషలకు అన్వయించినప్పుడు కొంత కష్టమవుతుంది. భారతదేశంలో ప్రాంతీయ భాష మాట్లాడేవారి సంఖ్య ఆంగ్ల భాష మాట్లాడేవారి సంఖ్యతో పోల్చిచూసినప్పుడు చాలా పరిమితంగా ఉంటుంది. ఆ విధంగా చూసినప్పుడు ప్రాంతీయ భాషల్లో చాలా పాపులర్ అయిన రచనలు అమ్ముడుపోయిన సంఖ్య కేవలం కొన్ని వేలల్లో మాత్రమే ఉంటుంది. కాబట్టి వీటిని అమ్మకాల విషయంలో ఆంగ్ల రచనల విక్రయంతో పోల్చడం సరికాదు.

కానీ ఆంగ్లసాహిత్యంలో పాపులర్ రచనల ప్రత్యేక లక్షణాలలో కొన్నింటిని తెలుగు సాహిత్యానికి కూడా అన్వయించుకోవచ్చు. కానీ తెలుగులో జనామోద సాహిత్యాన్ని కొంత తక్కువ దృష్టితో చూస్తున్నట్లు కనిపిస్తుంది. 'సాధారణ పాఠకులు కాలక్షేపం కోసం చదివే రచనలను జనామోద రచనలుగా కొంతమంది విమర్శకులు పేర్కొన్నారు.' ఈ జనామోద ధోరణి అనేది స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఉన్నట్లు కనిపిస్తుంది. ఆంగ్ల భాషతో పరిచయం, గ్రంథాలయోద్యమం, అక్షరాస్యత మొదలైన అంశాలు జనామోద రచనల వ్యాప్తికి కారణమయ్యాయి.

ఆంగ్లసాహిత్యంలోనూ, భారతీయ భాషల్లోనూ జనామోద సాహిత్య ప్రక్రియ నవల. తక్కిన ప్రక్రియలైన కవిత్వం, కథ, నాటకం, వంటి ప్రక్రియలు నవలకున్నంత వ్యాప్తిని అందుకోలేకపోయాయి. నవలల్లో కూడా ఒక ధోరణి నవలలు మాత్రమే జనామోదాన్ని పొందాయి. వాటినే అపరాధ పరిశోధక నవలలు అని అంటున్నారు. ఒక ప్రత్యేక వస్తువు అందరికీ పరిచయం కావడం మాత్రమే జనామోదమా? అయితే కొన్ని నాటకాలు, గేయాలు నిరక్షరాస్యులకు కూడా చేరువవుతున్నాయి. అటువంటి రచనలను జనామోద సాహిత్యంగా పరిగణించాలా? లేదా? బలిజేపల్లి లక్ష్మీకాంతంగారి సత్య హరిశ్చంద్ర, చిలకమర్తి లక్ష్మీనరసింహం గయోపాఖ్యానం, కాళ్లకూరి నారాయణరావు చింతామణి నాటకం పద్యాలు నిరక్షరాస్యుల నాలుకలమీద నానుతుంటాయి. వేమన పద్యాలు, గద్దర్ పాటలు తెలుగు నేలపైన అందరికీ సుపరిచితాలు. మరి వాటిని కూడా పాపులర్ సాహిత్యంలో భాగంగా పరిగణించాలా? లేదా? అనేది ఒక ప్రశ్న. ఈ అంశాలను పరిశీలిస్తే జనామోదాన్ని పొందుతున్నది సాహిత్య వస్తువా? లేక సాహిత్య రూపమా? అనే సందేహం తలెత్తుతుంది. ఉదాహరణకు తెలుగులో మహాభారతం ఆధారంగా చేసుకుని దాదాపు అరడజను నవలలు ఉన్నాయి. దీని ద్వారా మనకు మహాభారతం పట్లగల అభిమానం తెలుస్తుంది. అంతే కాకుండా ఇప్పటికీ రామాయణ, మహాభారత, భాగవతాలపై అందరికీ ఆసక్తి

కనిపిస్తుంది. దీని వలన ఇతిహాస, పురాణాలకు మన సమాజంలో ఉన్న ప్రజాదరణ (పాపులారిటి) కనిపిస్తుంది. కానీ పురాణ, ఇతిహాసాలను పాపులర్ రచనలుగా పేర్కొనలేం.

పై అంశాల ద్వారా ఆంగ్లభాషలో ఉన్న జనామోద (పాపులర్) రచనల లక్షణాలను యథాతథంగా భారతీయ భాషల్లోని సాహిత్యానికి లేదా తెలుగుకు అన్వయించడం అనేది కొంత క్లిష్టమైన విషయం.

## తెలుగులో జనామోద నవలల ప్రత్యేక లక్షణాలు :

అన్ని భాషల్లో వివిధ ప్రక్రియల్లో సాహిత్యం విస్తృతంగా వెలువడుతున్నప్పటికీ నవలను మాత్రమే జనామోద సాహిత్య ప్రక్రియగా పరిగణిస్తున్నారు.

Cuddin పాపులర్ నవలను కింది విధంగా నిర్వచించాడు. "popular novel- a loose term for a novel which has wider readership; it often carries slightly pejorative connection which suggest a middle- or low brow 'Audience' and imply that such novel may not possess much literary merit many a best-seller, historical novel, novel of sensation, thriller and novel of adventure has been so described.μμ (Cuddin, A Dictionary of Literary terms and Literary theory. 685).

తెలుగులో పలువురు పాపులర్ రచయితలుగా ప్రసిద్ధులు. యండమూరి వీరేంద్రనాథ్, సూర్యదేవర రామమోహనరావు, కొమ్మనాపల్లి గణపతిరావు, యర్రంశెట్టి శాయి, యద్దనపూడి సులోచనారాణి మొదలైనవారు పాపులర్ రచనలు చేశారు.

పైన పేర్కొన్న ఆంగ్లభాషలోని జనామోద నవలా లక్షణాలను తెలుగులో ఉన్న ఒక పాపులర్ నవలకు అన్వయించే ప్రయత్నం చేశాను. ఇందుకోసం యద్దనపూడి సులోచనారాణి రచించిన 'సెక్రెటరీ' నవలను ఎన్నుకోవడం జరిగింది. యద్దనపూడి సులోచనారాణి 'సెక్రెటరీ' నవలను 1965 లో రచించారు. ఇది ఇప్పటి వరకు 80కి పైగా ముద్రణలు పొందింది. ఈ నవల ఆధారంగా సినిమా కూడా రూపొందింది.

## నవల ఇతివృత్తం :

జయంతి చదువుకున్న మధ్యతరగతి అమ్మాయి. తల్లిదండ్రులను కోల్పోయి బామ్మతో ఉంటుంది. వనితా విహార్ అనే కార్యాలయంలో సెక్రెటరీగా ఉద్యోగం లభిస్తుంది. ఆ కార్యాలయంలో పనిచేస్తున్న సమయంలోనే రాజశేఖరం అనే వ్యాపారవేత్తతో స్నేహం ఏర్పడుతుంది. తక్కువ కాలంలోనే తను పనిచేస్తున్న కార్యాలయంలో సమస్యలు రావటంతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేస్తుంది. తరువాత రాజశేఖరం దగ్గర సెక్రెటరీగా పనిచేస్తుంది. అక్కడ పనిచేస్తున్న సమయంలో శివరాం, ప్రకాశం అనే వారితో పరిచయం ఏర్పడుతుంది. కొన్ని కారణాల వలన తన ఉద్యోగాన్ని వదులుకోవాలనుకుంటుంది. కానీ ఇంతలోనే ఆరోగ్య సమస్య తలెత్తడంతో శస్త్రచికిత్స చేయించుకుని కొంతకాలం రాజశేఖరం ఇంట్లోనే ఉంటుంది. ఒక సందర్భంలో రాజశేఖరం తనను పెళ్ళిచేసుకోవడానికి సుముఖత వ్యక్తం చేసినప్పటికీ జయంతి ఒప్పుకోదు. అందుకు కారణం రాజశేఖరం ధనవంతుడు, స్త్రీలతో పరిచయం ఉన్నవాడని భావిస్తుంది. కొన్ని కారణాల వలన జయంతి అక్కడ నుండి బెంగుళూరు బయల్దేరుతుంది. అక్కడ నుంచి కథ కొన్ని మలుపులు తిరుగుతుంది. చివరకు రాజశేఖరం తన సొంత బావ అని జయంతి తెలుసుకోవడం, వారిద్దరు కలుసుకోవడంతో కథ సుఖాంతం అవుతుంది.

## నవలలో కనిపించే పాపులర్ లక్షణాలు :

సహజంగానే పాపులర్ నవలలకు ముద్రణ సంస్థలు విస్తృతంగా ప్రచారం చేస్తుంటాయి. కొన్ని సందర్భాల్లో రచయితలు కూడా ఈ పత్రికల ద్వారా ప్రచారం చేస్తుంటారు. పత్రికలు కూడా ఆ నవల గురించి పదేపదే చర్చిస్తూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రచారం చేస్తుంటాయి. తద్వారా పాఠకులు కూడా ఆ నవలలను చదువుతుంటారు. సాహిత్య పుస్తకాల ధరతో పోల్చిచూసినప్పుడు

ఈ పాపులర్ నవలల ధర తక్కువగా ఉంటుంది. చదవ డానికి వీలుగా 200 నుంచి 300 పుటల వరకు ఉంటాయి. సెక్రెటరీ నవల 250 పుటల పుస్తకం. ప్రస్తుత మార్కెట్ ధర 75 రూపాయలు. ఈ పుస్తకాల అమ్మకాలు కూడా చాలా సులభంగా పాఠకులు కొనేలా అన్ని పుస్తక కేంద్రాల్లోనూ, బస్టాండుల్లోనూ, రైల్వేస్టేషన్లలోనూ లభిస్తుంటాయి. గ్రామ గ్రంథాలయాలలో ఈ పుస్తకాలు ముఖ్యమైన రచనలుగా కొంతమంది పరిగణిస్తుంటారు.

ఇక శీర్షిక కూడా నవల ప్రచారంలో ముఖ్యపాత్ర వహిస్తుంది. నవల శీర్షికలు అమ్మకాలలో ముఖ్యపాత్ర వహిస్తాయని పాపులర్ రచయిత యండమూరి వీరేంద్ర నాథ్ అభిప్రాయపడ్డారు. "నవల యొక్క అమ్మకాలు ఆ నవల యొక్క పేరుమీద కొంత వరకు ఆధారపడి ఉంటాయంటే సాధారణంగా నమ్మశక్యం కాదు. (వీరేంద్ర నాథ్, యండమూరి. పాపులర్ రచనలు చేయటం ఎలా? 99.) "పుస్తకం ఉండి కేవలం దాని టైటిల్ వల్లే దాని యొక్క అమ్మకాలు తగ్గిపోవటం అనేది 'మీరు మంచి అమ్మాయి కాదు' అనే పుస్తకం ద్వారా మాకు అనుభవం లోకి వచ్చింది." (పైదే. 40) మధుబాబు షాడో నవల చాలామందికి పరిచయమైన శీర్షిక. తరువాత ఆ పేరు చాలా ప్రసిద్ధి చెందింది. ఇంకా యండమూరి వీరేంద్ర నాథ్ వెన్నెల్లో ఆడపిల్ల వంటి నవలలు వాటి శీర్షిక ద్వారా కొంత వరకు ప్రసిద్ధి చెందాయని చెప్పవచ్చు.

ఇక్కడ సెక్రెటరీ అని తెలుగు నవలకు ఆంగ్ల శీర్షిక పెట్టడం అనేది కూడా శీర్షిక ద్వారా పాఠకులను ఆకట్టు కునే ఒక ప్రయత్నం. ఈ ప్రయత్నంలో నవల కొంత వరకు విజయం సాధించింది.

**సాధారణ కథా వస్తువు :**

ఈ జనామోద నవలల్లో రచయిత ఒక క్రమ పద్ధతిలో కథావస్తువుకు కొంత అసహజత్వాన్ని జోడించడానికి అవకాశం ఉండే విధంగా కథావస్తువును ఎన్నుకుంటాడు. ఎక్కువ శాతం నవలల్లో మధ్యతరగతి వారి జీవిత చిత్రణ ఉంటుంది. మధ్యతరగతివారు ధనవంతులతో ప్రేమలో పడటం, అందులో కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవడం, చివరకు చిక్కులన్నీ వీడిపోయి కలవడం అనేది నవలలో జరిగే కథావస్తువు.

మరొక రకమైన కథావస్తువులు కూడా ఈ పాపులర్ నవలల్లో ఉపయోగిస్తూ ఉన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్స్, హార్రర్, మాఫియా వంటి కథావస్తువులను ఎన్నుకున్న నవలలు కూడా ఉన్నాయి. సహజమైన, అసహజమైన రెండు రకాల కథావస్తువులు పాపులర్ నవలల్లో కనిపిస్తాయి. మరికొన్ని నవలలు విజయవంతమైన జీవితాన్ని పొందటం ఎలాగో తెలియజేస్తాయి.

సెక్రెటరీ నవల కూడా మధ్య తరగతి అమ్మాయికి, ధనవంతుడైన వ్యక్తికి సంబంధించిన ఇతివృత్త పద్ధతినే అనుసరించిన నవల. ఇలా వీరిరువురికి మధ్యగల ప్రేమ, వారికి ఇతరుల వలన కలిగే అవాంతరాలు, చివరికి ఆ అవాంతరాలు తొలగి వారిరువురు ఒకటవ్వడం అనే సుఖాంతపు ఇతివృత్తం ఇందులో ప్రధానమైంది. ఇప్పటికీ అందులో ఉన్న జయంతి పాత్రను అభిమానించడంతో పాటు, ఆ పాత్రలో తమని తాము చూసుకునే అమ్మాయిలు ఎందరో ఉన్నారు.

**మరికొన్ని ముఖ్య లక్షణాలు :**

నవల ప్రారంభంలో పాఠకులకు ఒక రకమైన ప్రత్యేక ఆతృత కలిగించేలా నవల ఎత్తుగడ ప్రారంభం అవుతుంది. పాపులర్ నవలలు ఈ ఎత్తుగడను ప్రారంభించడం ద్వారా పాఠకుల ఆదరాభిమానాలు పొందడంలో కొంత వరకు విజయం సాధించాయి.

సెక్రెటరీ నవల ఒక ఆనందకర విషయంతో ప్రారంభమవుతుంది. జయంతి తన బామ్మతో 'బామ్మోయ్ నాకు ఉద్యోగం దొరికింది' అని చెప్పడంతో నవల ప్రారంభమవుతుంది. ఆమె తలుపులు తెరుచుకుని తన ఆనందాన్ని బామ్మతో పంచుకుంటుంది. ఆ ఉద్యోగం ఎంత గొప్పగా ఉంటుందో ఊహించుకుంటూ, ఆ విషయాలన్నీ బామ్మతో చెబుతుంది. ఈ రకమైన ఎత్తుగడ పాఠకుల్లో

ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇటువంటి విధానం సినిమాలలో కూడా కనిపిస్తుంది.

**పాత్రచిత్రణ :**

పాపులర్ నవలల్లో కుటుంబానికి చెందిన ఇతివృత్త మున్న నవలల్లో ఉత్తమ లక్షణాలు కలిగిన పాత్రలు ఉంటాయి. నాయికా నాయకులు అందమైనవారుగా ఉంటారు. ఎంతటి క్లిష్ట పరిస్థితులనైనా నేర్పుతో ఎదు ర్కొనే శక్తి వారికుంటుంది. ఇతరులకు సహాయం చేసే దాతృత్వ గుణం వారికి ఉంటుంది. ఈ నవలల్లోని నాయకులు బలవంతులు మాత్రమే కాకుండా ధైర్య వంతులు కూడా.

సెక్రెటరీ నవలలో నాయకి జయంతి మధ్య తరగతికి చెందిన, చదువుకున్న అందమైన యువతి. స్వాభి మానమున్న అమ్మాయి. నాయకుడు రాజశేఖరం అంద మైన యువకుడు, ధనవంతుడు. ఇతరులకు సహాయం చేసేగుణం మెండుగా ఉన్నవాడు. తక్కిన పాత్రలైన శివరాం, ప్రసాద్, ప్రసాద్ అక్క మొదలైన వారు కూడా ఇతరులకు సహాయపడే గుణం ఉన్నవారు. ఒకానొక సందిగ్ధ స్థితిలో జయంతి తీసుకున్న నిర్ణయాల వలన కథ అనేక మలుపులు తిరుగుతుంది. కానీ ఆమె చివరలో తనను ప్రేమించిన రాజశేఖరాన్ని పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయంతో కథ సుఖాంతమవుతుంది.

**నాటకీయత :**

సెక్రెటరీ నవలలో పలు సన్నివేశాలు నాటకీయతను సంతరించుకున్నాయి. జయంతి, రాజశేఖరంలు మొదట కలిసిన సన్నివేశం సినిమా నాటకీయతను తలపిస్తుంది. జయంతి రాజశేఖరం మంచితనాన్ని గురించి పలువురి ద్వారా వింటుంది. జయంతి సభామంటపంలో అలసి పోయి కునుకు తీయటానికి ప్రయత్నిస్తుంటుంది. ఆ సమయంలో రాజశేఖరం జయంతి వెనకనుంచి తనకు తానుగా పరిచయం చేసుకుంటాడు. ఇటువంటి సన్నివేశం తరువాత జరగబోయే విషయాలను గురించి పాఠకులు చాలా గొప్పగా ఊహించుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.

**నవల ముగింపు (క్లైమాక్స్) :**

సెక్రెటరీ నవలలో ఉన్న సందిగ్ధత ఒక ఉత్తరం ద్వారా చివర్లో వీడిపోతుంది. ఈ ఉత్తరం రాజశేఖరం ప్రసాద్ అక్కకు రాస్తాడు. అందులో తన జీవితంలో జరిగిన ముఖ్య సంఘటనలు వివరిస్తాడు. అందులో జయంతితో తనకు గల ప్రేమను కూడా వివరిస్తాడు. అయితే ఆ ఉత్తరం ప్రసాద్ అక్కగారికి చేరకుండా చివరికి జయంతికి చేరుతుంది. జయంతి ఆ ఉత్తరాన్ని చదవటం ద్వారా అటు పాఠకులకు, ఇటు జయంతికి రాజశేఖరానికి సంబంధించిన విషయాలన్నీ తెలుస్తాయి.

**శైలి :**

ఇందులో రచయిత్రి వాడుక భాషలో అందరికీ సులభంగా అర్థమయ్యే భాషను ఉపయోగించారు. అవసరమైన సందర్భాల్లో చిన్నచిన్న ఉదాహరణలతో మానవ సంబంధాలను వివరించారు.

**ముగింపు :**

సహజంగా ఈ పాపులర్ నవలలన్నీ కూడా మధ్య తరగతి చదువుకున్న వారిని దృష్టిలో ఉంచుకుని రచించి నవి. మధ్యతరగతి వారి కలలు, భావోద్వేగాలు, జీవితా శయాలు, భావజాలం, పట్టణ నాగరికత మొదలైనవన్నీ ఈ నవలల్లో కనిపిస్తాయి. కొన్ని సందర్భాల్లో కొంతమంది పాఠకులు నవలలోని పాత్రల్లో తమను ఊహించు కుంటున్నారు. పాఠకులు కూడా నవల సుఖాంతం కావడాన్నే కోరుకుంటున్నారు. మంచితనం ఉంటే ఎప్పటికైనా సుఖసంతోషాలు లభిస్తాయనే సందేశాన్ని కొన్ని పాపులర్ నవలలు తెలియజేస్తున్నాయి. దీనితోపాటు నవలలు రోజువారి పట్టణ జీవితాన్ని వివరించే ప్రయత్నం చేస్తున్నాయి.

సెక్రెటరీ నవల పలు ముద్రణలు పొందడానికి ముఖ్య కారణం స్త్రీ పాఠకుల ఆదరణ. పలువురు మధ్య తరగతి స్త్రీపాఠకులు జయంతి పాత్రపట్ల కొంత సాను

భుతిని వ్యక్తం చేశారు. వారు చూపిన ఆ సానుభూతి వలన ఈ నవల సినిమాగా రూపొంది, తరువాత అక్కడ కూడా గొప్ప విజయం సాధించింది. థ్రిల్లర్, సస్పెన్స్, హార్రర్ నవలలు పాపులర్ నవలలుగా ప్రసిద్ధి చెంది నప్పటికీ స్త్రీ పాఠకుల ఆదరణ పొందలేకపోయాయి. ఇటీవలి కాలంలో టెలివిజన్ పాపులర్ నవల స్థానాన్ని ఆక్రమించిందని చెప్పవచ్చు. ఈ నవలల పట్ల ఆదరణ కొంత తగ్గినప్పటికీ పూర్తిగా వీటికి స్థానం లేదు అని మాత్రం చెప్పలేం. ఇప్పుడు కూడా కొన్ని పాపులర్ నవలలను తీసుకుని వాటిని సీరియల్ రూపంలో చిత్రీకరించి, సాహితీ పాఠకులను టెలివిజన్ ప్రేక్షకులుగా మార్చుతున్నారు.

**ఉపయోగించుకున్న పుస్తకాలు :**

1. కాత్యాయనీ విద్మహే. తెలుగు నవల కథానికా విమర్శనా పరిణామము. హైదరాబాదు: చరితా ప్రచురణలు, 1995.
2. రంగనాథాచార్యులు, కె.కె. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు.హైదరాబాదు: ఆంధ్రసారస్వత పరిషత్తు, 1982.
3. సులోచనారాణి, యద్దనపూడి. సెక్రెటరీ. హైదరాబాదు: ఎమెస్కో పబ్లిషర్స్, 2008. (80 జుఎ.).
4. Cuddin.J.A (Ed) A Dictionary of Literary terms and Literary theory. New Delhi: Blackwell Publication, 1998. (4th Ed.),
5. Patric hanks, (Ed) Collins Dictionry of English Language. London: Collins, 1979.
6. Simpson and Esc winer. Oxford English Dictionary. Oxford: Clarendon press, 1989. (2nd Ed.)
7. Victor E Neuburg. Popular Literature a History and Guide. New York: Penguin Books, 1977.
8. William F. Hansen, Anthology of Ancient Greek Popular Literature._____: Indiana Universit Press, 1998.
9. www.Canadian Encyclopedia.com.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# చాకలి వారి కుల పురాణం - మడేలు పురాణం

- డా॥. ఐ. లక్ష్మిప్రియ, అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్), తెలుగు అధ్యయనశాఖ,
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

సమాజంలో అనేక కులాలవారు జీవిస్తున్నారు. ఇలా జీవిస్తున్న ప్రతి ఒక్క కులానికి కులపురాణం ఉంటుంది. ఈకుల పురాణాన్ని గేయరూపంలో కళాకారులు కొంతమంది ప్రదర్శనా పద్ధతిలో తెలియజేస్తూ ఊరూర ప్రచారం చేస్తారు.

ప్రతి కులానికి కుల పురాణం చెప్పే ఆశ్రిత కులాలు, ఆయా కుల పురాణాలను గానం చేస్తూ ఉంటారు. రెడ్లకు బసవలింగ పురాణం, దేవాంగులకు దేవాంగ పురాణం, గొల్లలకు మల్లన్న పురాణం, వైశ్యులకు కన్యకాపురాణం, గౌండ్లకు గౌడ పురాణం, మాదిగలకు జాంబ పురాణం, చాకలి వారికి మడేలు పురాణం వంటి కుల పురాణాలు వున్నాయి. రజకులకు సంబంధించి వివరించే పురాణం మడేలు పురాణం. ఈ పురాణాన్ని రజక కుల ఆశ్రిత కులాలు పటం చాకళ్ళు, గంజికూటి చాకళ్ళు ప్రచారం చేస్తూ ఉంటారు. వీరికి దాతృకులంగా రజకులు వుంటారు. ఈ ఆశ్రిత కులాలు వారు పురాణాన్ని నియమంగా పద్ధతి ప్రకారం ఒక రంగస్థలంపై ప్రదర్శిస్తారు.

చాకలి కుల పురాణంలో రూపాంతరాలు వున్నాయి. పులికొండ సుబ్బాచారి సేకరించిన మడేలు పురాణంలో ఇతివృత్తం ఇలా వుంది.

చాకలివారి కులం బిడ్డలైన పటం చాకళ్ల ద్వారా ఈ మడేలు పురాణం ప్రచారం అవుతుంది అని వివరిస్తూ మిగతా పురాణాలు అష్టాదశ పురాణాలకు సమాంతర పురాణాలు అయితే ఈ పురాణం వాటిలోని విషయాలతో పాటు పాల్కురికి సోమనాధుడి బసవ పురాణం నుండి కొంత భాగాన్ని గ్రహించి మొత్తం కుల పురాణానికి బసవ పురాణం అని పేరు పెట్టుకుంటుంది.

శివుని వరప్రసాదంగా వీరభద్రుడు మడివేళయ్యగా భూలోకంలో ఓ కొలను ఒడ్డున జన్మిస్తాడు. బాలున్ని ఆరాధ్య బ్రాహ్మణ దంపతులు పెంచి నాగవీరకన్య అనే ఆరాధ్య బ్రహ్మణ కన్యను తెచ్చి వివాహం చేస్తారు. కొందరు ప్రజలు తమ వస్త్రాలు - పరిశుభ్రం చేయడం కోసం తమను నాగరికంగా ఉంచడం కోసం ఏవైనా మార్గం చెప్పమని శివుని గూర్చి తపస్సు చేయగా దేవ లోకంలో వస్త్రాలు పరిశుభ్రం చేసిన వీరభద్రుడు భూలోకంలో అట్టి ఆరాధ్యుల ఇంట పెరుగుతున్నాడు. వెళ్ళండి, ఆయనను కలసి అడగండి. మీ కార్యాన్ని నెరవేరుస్తాడు అని శివుడు చెప్తాడు. తపస్సు చేసిన ఏడుగురు కాపులు బ్రాహ్మణులు ఇంటికి వచ్చి ఆయన్ను కలుసుకొని శివుని ఆజ్ఞను చెబుతారు. మడివేళయ్య, ఆ ఆజ్ఞకోసమే చూస్తున్నాను. ఆ పవిత్ర కార్యం నేను చేయాలి అని వారి వెంట వెళ్తాడు. తల్లిదండ్రులు చెప్పినా వినకుండా తిరస్కరించి భార్యను తీసుకొని వెళ్ళి ఊరందరి వస్త్రాలను చలువచేసి ఇస్తుంటాడు.

ఈ మడివేళయ్య పరమ శివభక్తుడే కాదు, అలాంటి శివభక్తుల వస్త్రాలనే ఉతుకుతానని మిగతా వారివి ఉతకనని శపథం చేసి శాసనం చేశాడు. అలా గడుస్తుండగా ఆయన్ను పరీక్ష చేయాలని శివుడు మాయ జంగం వేషంలో వచ్చి కుష్టు రోగంతో, ఈగలు పురుగులు, గబ్బు గొంగడి వేసుకొని వచ్చి నీళ్లలో ముంచకుండా, చెట్టు కట్టెలతో ఉడికించకుండా, భూమ్యాకాశాల మీద ఆర వేయకుండా గొంగడి ఉతకమని ఇస్తాడు. వచ్చినవాడు శివుడు అని గ్రహించిన మడివేళయ్య భార్య దగ్గరకు దగ్గరకు వెళ్ళి చెప్తాడు. ఆమె తరుణోపాయం వివరిస్తుంది. అప్పుడు మడివేళయ్య భార్యను ఖండఖండాలుగా నరికి

ఆమె డొక్కను గోనె తొట్టిగా చేసి రక్తంలో గొంగడిని జాడించి రొమ్ముబొరను బండగా చేసి ఉతికి తలను పాత్రగా చేసి ముప్పై రెండు గజాల ఆమె పేగుల్ని దండంగా వేసి గొంగడిని ఉతికి ఆరవేసి జంగమయ్యకు ఇస్తాడు మడివేళయ్య. శివుడు ఆయన వీరాచారాన్ని, భక్తిని మెచ్చి కరుణించి, భార్యను బతికించి ఆశీర్వదించి వెళతాడు. ఆ తర్వాత వివిధ సందర్భాలలో ఐదుగురిని పెళ్ళి చేసుకుంటాడు మడివేళయ్య. ఆ ఆరుగురు భార్యల సంతానమే ఆరు శాఖల చాకలివారు.

ఇది రజక పురాణాకికి అత్యంత సంక్షిప్తరూపం. దీనిలో చాలా అంశాలు కుల పురుషుని మహత్యాన్ని చాటేవె. ఇతర ఉదార గుణాలు ఆపాదించేవీ, వీరత్వాన్ని ప్రకటించేవీ అయిన సంఘటనలు వస్తాయి. ఈ కథ కూడా కాస్త మారువేషంలో సోమనాథుని బసవ పురాణంలో కని పిస్తుంది.

రజకుల మడేలు పురాణాన్ని ననుమాస స్వామిగారు ఈ విధంగా తెలియజేశారు. రజకుల పురాణంలో వృత్తికాంక్ష, కుల గౌరవాలు మిళితమై వుంటాయి అని తెలిపారు. రజక కుల మూలపురుషుడు మడేలు జీవిత చరిత్రని వివరించేదే మడేలు పురాణం.ఆయన వీర భద్రుని అంశంలో పుట్టి మహాబలవంతుడై భవజాతికి చెందిన బిజ్జలుని అతని తమ్ముడు దేశింగ్‌రాజుని అంత మొందించి వంశాన్ని నిలబెట్టిన మహాపురుషుడు. శివున్ని మెప్పించిన శివభక్తుడు. శివుని అనుగ్రహంతో బట్టలుతికే వృత్తిని గౌరవంగా చేపట్టి ఆశ్రిత కులం మాచమ్యలను, గంజికూటి వాండ్లను ఏర్పరచిన దయాళువు మడేలు.

మడేలు పురాణం పటం కథలో జగత్సృష్టి, పార్వతి పరిణయం, మడేలు జననం, వృత్తి, సంస్కృతి, మాచయ్యలు, గంజికూటి వాండ్ల పుట్టుకుల్ని వివరిస్తుంది. ప్రారంభంలో సృష్టికి మూలమైన ఆదిశక్తి, సృష్టికి ముందు రేణుకాదేవి, ఆమె పెట్టిన గుడ్ల నుంచి త్రిమూర్తుల జననం వారిని రేణుక వివాహం చేసుకోమనడం. వారు నిరాకరించడం వంటి విషయాలు జరిగి తర్వాత పార్వతి తపస్సు పెండ్లి కథ. మొదలవుతుంది. దక్ష ప్రజాపతి, శతమహదేవి శివుని వరం వల్ల 100 మంది ఆడపిల్లల్ని కంటారు. శక్తి దేవత జలసంద్రం నుంచి అగ్నిగుండంలో దూకి తపస్సు చేసుకుంటున్న దక్షుని ఒడిలో పసిపాపగా పడుతుంది పార్వతి. ఒకనాడు దక్షుడు 101 మంది కన్యలని 'మీరెవరి ఆజ్ఞతో ఉన్నారని అడిగాడు, 100 మంది కన్యలు 'మీ ఆజ్ఞతో' అని చెప్తారు. పార్వతి మాత్రం 'మీ ఆజ్ఞతో గానీ, తల్లి ఆజ్ఞతో గానీ లేను అంటుంది. యుక్త వయస్సులోని మానసిక వ్యవస్థని గ్రహించిన ఆయన ఆమెకు స్వయం వరం ప్రకటించాడు. శివుణ్ని తప్ప ఇంద్రాది దేవతలని ఆహ్వానించాడు. శివుని లేని స్వయంవరాన్ని ఆమె తిరస్కరిస్తుంది. తండ్రి మాటలను కాదన్నందుకు 12 ఏండ్లు జైల్లో పార్వతిని పడేసి కఠినశిక్షని అమలు చేస్తాడు దక్షుడు. శివుడు ముత్యాల వ్యాపారిగా ఆమెను కలిస్తే, అతన్నే పెళ్లి చేసుకుంటాను అంటుంది. ఇది తెలిసి దక్షుడు అక్కడికి వచ్చే సరికి శివుడు మాయమవుతాడు. దక్షుడు కోపపడి మరింత నిర్భందం చేస్తాడు. కారాగారవాసం అయిపోగానే పార్వతి శ్రీశైలానికి వెళ్లి అక్కడే తపస్సు చేసుకుంటుంది. శివుడు ఎరకల స్త్రీ వేషంలో అక్కడికి వెళ్లి ఆమెకు సోదె చెప్తానంటూ, పరమశివుడు దరిద్రుడని, అందకారుడని చెప్పి పెళ్లి మానమంటాడు. కోపమొచ్చి పార్వతి ఆ స్త్రీని చెట్టుకు కట్టేస్తుంది. గత్యంతరం లేక శివుడు నిజరూపంలోకి వచ్చి ఆమెను వివాహమాడుతాడు.

దక్షుడు పార్వతి ఇంటికి చుట్టపు చూపుగా వస్తే శివుడు ఆయనకు నమస్కరించడు. ఆ కోపంతో దక్షుడు పండుగ పేరుతో అందరి అల్లుళ్లని పిలిచి శివుడుని రమ్మనడు. అయినా పార్వతి తన పుట్టింటికి వెళ్తుంది. ఎవరూ ఆమెతో మాట్లడరు. ఆ అవమానంతో పార్వతి అగ్నిగుండంలో దూకి మరణిస్తుంది. అది తెలిసి శివుడు ఆగ్రహం చెంది తన జటనులాగి శ్రీశైలం పర్వతం మీదికి విసిరాడు. ఆ పర్వతం బద్దలై అందులోంచి వీరభద్రుడు పుడుతాడు. శివుని ఆజ్ఞతో దక్షుని కోటలో ప్రవేశిస్తాడు. దక్షుడు భేతిల్లి అష్టదిక్పాలకుల్ని రక్షించమని వేడకుంటాడు. ఇంద్రుడు, వాయుదేవుడు, యముడు వీర

భద్రునితో తలపడి పడిపోతాడు. ఆ తర్వాత దక్షుని శిరస్సును ఖండిస్తాడు. అతని తొమ్మిది తలల్ని అగ్ని గుండంలో పడేస్తాడు. శతమహాదేవి వీరభద్రుని కాళ్లపై పడి వేడుకుంటే తొమ్మిది పొట్టేళ్ల తలల్ని తీసుకువచ్చి దక్షుని మొండానికి అతికించాడు. ఈ ఘోరయద్ధ సమయంలోనే వీరభద్రుని శరీరం నుంచి జారిన రెండు స్వేత బిందువులు నుంచి మడేలు మాచయ్యలు జన్మించారు.

మడేలు మఠాధిపతియై వుండగా బిజ్జలుడు తన తమ్ముడైన దేశింగ్ రాజును పంపించి, బట్టలు ఉతకమని ఆజ్ఞాపించాడు. మహిమాన్వితుడైన మడేలు విభూతి తీసి ఆ బట్టల మీద చల్లగానే శత్రువుల బట్టలుగా బట్టి కాలిపోతాయి. దాన్ని చూసి దేశింగ్ రాజు సైన్యం మడేలును చుట్టుముట్టుతాయి. ఈ సమయంలో విధి నాంచారమ్మ దేవత మడేలుకు అండగా నిలబడుతుంది. భూతాల్ని బట్టలో మడత పెట్టి ఆమె దేశింగ్ రాజుని కొడుతుంటే, వాడు బండి కింద దాక్కుంటాడు. మడేలు ఆ బండ మీద విబూది చల్లగానే పగిలిపోయి దేశింగ్ రాజు బయటకి వస్తాడు. మడేలు వాణ్ని కలియుగంలో గంజికూటివాడుగా పుడుతాని శపిస్తాడు. బిజ్జలుడు కూడా సైన్యాన్ని తీసుకొని మడేలు మీదకి దండెత్తి వస్తే అతన్ని కూడా ఓడించి వధించాడు.

శివుడు ఒకనాడు మడేలును పరీక్షించడానికి వచ్చి, 84 వేల జీవరాసులున్న బొంతని ఉతకమని ఇస్తాడు. మడేలు ఆయన భార్య సీతాలు ఉత్సాహంతో తీసుకుంటారు. శివుడు జీవరాసులు చావకుండా ఉతకమంటాడు. భూమి మీద నీరు, సొడు సున్నం లేకుండా చేశాడు శివుడు. అప్పుడు సీతాలు తన తలను ఖండించుకుంటుంది. ఆమె కడుపు నీటి గోళంగా, ఎదురు రొమ్ము చాకిబండగా, రక్తం సొడుగా, అన్నం సున్నంగా, పేగులు దండాలుగా, కాళ్ళు కట్టేలుగా మారిపోయి, వాటిని ఉపయోగించుకొని మడేలు బొంతను ఉతికి శుభ్ర పరిచాడు. అప్పటిదాకా జంగమ వేషంలో వున్న శివుడు మాయమవుతాడు. మడేలు ఆ బొంతను తీసుకొని దాన్ని ఇవ్వడానికి జంగముని కోసం వెదకడం ప్రారంభించి చివరికి ఆయన్ని పట్టుకుంటాడు. అప్పుడు జంగముడు మడేలుతో నేను మీ దంపతులకు బొంతను ఇచ్చాను. మీరిద్దరు కల్సివస్తేనే బొంతను స్వీకరిస్తానంటాడు. అంతేగాదు జలసంద్రం దగ్గరికి వెళ్లి పిలిస్తే సీతాలు వస్తుందని కూడా చెప్తాడు. మడేలు అప్పుడు ఈదెమ్మను జంగమునికి కావలి వుంచి, జలసంద్రం దగ్గరికి వెళ్లి సీతాలు అని పిలవగానే ఆమె వస్తుంది. దంపతులిద్దరు కలిసి బొంతను తీసుకుపోయి జంగమునికి ఇచ్చారు. నిజరూపంలోకి వచ్చి శివుడు ఆ దంపతులను ఏదైనా వరాన్ని కోరోమంటాడు. మడులు 12 కులాల వారికి బట్టలుతికే వృత్తిని ప్రసాదించమంటాడు. శివుడు "చాకిపని" రాసిస్తాడు. మాచయ్యలు గంజికూటి వారు మడేలు జీవిత చరిత్రని పురాణ గాథగా గానం చేసి జీవించాలని ఆశీర్వదించాడు.

ఆశ్రిత కులాలైన మాచయ్యలు, గంజికూటి వారు ఈ మడేలు పురాణాన్ని చెప్తూ వస్తున్నారు. వారికి ఇది అనుశ్రుతంగా వస్తున్న విద్య అని చెప్తారు. పూర్వంలో వారి ముత్తాతల వద్ద తాళపత్ర గ్రంథాలుండేవని వాటి ఆధారంగానే ఈ మడేలు పురాణం పటం కథ చెపుతారు. నిజంగా కులపురాణాలు రాయబడింది. ద్విపదలోనే, పటం కథ సాహిత్యం యక్షగానంలోనే రాయబడింది. తాళపత్ర గ్రంథాలు వున్నాయనుకుంటే అవి దేశీ ద్విపదలో వుండి వుంటాయి. ఇప్పటి యక్షగాన రూపంలో గాని, వీధి నాటక రూపంలో గానీ, గాదనేది ఖచ్చితంగా చెప్పొచ్చును. అదీగాక స్త్రీ శూద్రులకు మొన్న మొన్నటి దాకా చదువుకునే అవకాశమే లేదు గదా! అందువల్ల ఆశ్రిత కులంవారి ముత్తాతలు నిరక్షరాస్యులై వుంటారు. ఇప్పటి ఆశ్రిత కులాల్లోని నిరక్షరాస్యులే దానికి నిదర్శనంగా పేర్కోవాలి.

పై విధంగా రజక కుల పురాణాన్ని భిన్న రూపాంతరాలతో తెలియచేసిన విషయాన్ని మీ ముందుకు తీసుకురావడం నా ప్రయత్నం.

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# పల్నాటి సీమలోని జానపదులు - గ్రామ దేవతలు

- బి. వెంకునాయక్, పరిశోధక విద్యార్థి, తెలుగు & ప్రాచ్య భాషా విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్.

ఒకప్పుడు పల్నాడు ప్రాంతంలో వీరశైవులు, వైష్ణవుల మధ్య జరిగిన యుద్ధాలలో పల్నాటి యుద్ధం ప్రసిద్ధి చెందింది. ఈ యుద్ధంలో పాల్గొన్న అనేక మంది రాజులు, వారి సైన్యాలు మాత్రమే కాకుండా ఆనాడు సామాజికంగా ఉన్న కొన్ని కులాల మధ్య కూడా యుద్ధాలు నడిచాయి. కేవలం యుద్ధాలే కాకుండా సామాజికంగా కొన్ని కులాలవారిని దూరంగా ఉంచడం, వేరే కులాలవారు ఆధిపత్యాన్ని ప్రదర్శించడం కూడా వద్దు.

## పల్నాటి ప్రాంతంలో - జానపదులు :

పిచ్చుకుంట్ల తెగలవారు రెడ్లను, యాదవులను యాచించి జీవనం సాగించేవారు. వీరు కమ్మవారికి గోత్రాలను చెప్పేవారు. శైవమతానికి చెందినవారు. శ్రీశైల మల్లికార్జునిని భక్తులు. వీరు పల్నాటి వీచరరిత్రను పాడేవారు. వీరు గంట, తిత్తి వాయిద్యాలను వాయించే వారు. వీరిలో గొల్ల, తెలగ, తురికం, గంట, మంద, తిత్తి, తొగరు జాతులవారు ఉన్నారు.

వీరు కాకుండా వైష్ణవులైన దాసరులు కూడా జానపద గేయాలను గానం చేసేవారు. దాసరులు ఆంధ్ర ప్రాంతం అంతటా విస్తరించి ఉన్నారు. పల్నాడు ప్రాంతంలో కూడ వీరి ఉనికి కన్పిస్తుంది. వీరిలో బుక్క దాసరి, పాగదాసరి, భాగవత దాసరి, చిన్న దాసరి, దండె దాసరి, మాలదాసరి అనే ఉపజాతులవారు ఉన్నారు. వీరు శంఖం, తంబూరా, చేతిలో చిరుతలు మోగిస్తూ విష్ణు సంకీర్తనం చేస్తూ భిక్షమడుగుతుంటారు. సంక్రాంతి పర్వదినాల సమయాల్లో వీరు తెలుగునాట పల్లెల్లో కన్పిస్తారు.

తెలుగు ప్రాంతంలో అంతటా వ్యాపించిన జాన పదుల్లో బవనీలు ఒకరు. వీరినే బైండ్లవారని, పంబాల వారని అంటారు. వీరు ఎల్లమ్మ, పోచమ్మ, అంకమ్మ వంటి గ్రామదేవతల్ని కొలుస్తుంటారు. వీరికి పంబ అనే వాయిద్యం లేక జమిడిక అనే వాయిద్యం ప్రధానమైనది. వీరు పల్నాటి ప్రాంతంలో జముకులుగా పేరుపొందారు. వీరు ఎక్కువగా పల్నాడు ప్రాంతంలో నివసిస్తుంటారు. సంచార జీవనం సాగిస్తారు.

ఆంధ్రదేశంలో అనాది జాతులవారు (యానాది జాతులవారు) నివసిస్తున్నారు. చెంచులు, యానాదుల అలవాట్లను, ఆకారాలను, జీవన విధానాల్ని చూస్తే వీరు పాతరాతియుగం నుండి ఇక్కడ నివసిస్తున్నట్లుగా కన్పిస్తుంది. చెంచులకు వేట అతిముఖ్యమైన వృత్తి. వీరు అడవుల్లో ఉండి తమ జీవనాన్ని కొనసాగించేవారు. యానాదులు ఎలకలు, ఉడతలు, పాములు మొదలైన వాటిని పట్టుకోవడంలో ప్రసిద్ధులు. వీరు వాటినే తమ ఆహారంగా తీసుకొంటారు. ఇంకా కొందరు కోయలు, సవరలు మొదలైనవారు కూడా జానపదులుగా మనకు పల్నాడు ప్రాంతంలో కన్పిస్తారు.

## పల్నాటి ప్రాంతంలోని - గ్రామ దేవతలు :

పల్నాడు ప్రాంతంలోని ప్రతి గ్రామానికి చెందిన గ్రామ దేవతలను గురించి చూద్దాం. రేణుకాదేవిని జానపదులు ఎల్లమ్మ దేవతగా కొలుస్తారు. అలాగే శక్తి పూజా పద్ధతులలో చెక్క లేక ఒక రాయి, విగ్రహం వంటివి ఆ దేవతలను కొలిచే దైవ ప్రతిమలు.

గురజాలలో వెలసిన పాతపాటెమ్మను పల్నాడులోని ప్రజలంతా ఆరాధిస్తారు. అదే విధంగా దాచేపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలోని ముత్యాలమ్మకు సంవత్సరానికొకసారి జాతర నిర్వహిస్తారు. అలాగే రెంటచింతల మండలంలోని తుమ్మకోట గ్రామంలో ఉన్న ముత్యాలమ్మను పశువులకు, మనుషులకు వచ్చిన వ్యాధులు ఉపశమనం కలిగితే పూజిస్తారు.

ఎల్లమ్మ లేక రేణుకాదేవి అనే పేరుతో వివిధ గ్రామాలలో ఉండే దేవతను ఆమె గొడ్రాళ్లకు పిల్లలనిచ్చే దేవతగా కొలుస్తారు. ఈ ఎల్లమ్మ వల్ల లోకంలో వ్యాధులు వ్యాపించాయని జానపదుల నమ్మకం. గురజాలమ్మ అనే గ్రామదేవత గురజాలలో ఉంటుంది. అలాగే కోట సత్తెమ్మ, అద్దంకి నాంచారమ్మ వంటివి మనకు గ్రామ దేవతలను బట్టి పేర్లు రావడానికి కారణం. అలాగే కారెం పూడి గ్రామ దేవత అయిన వీర్ల అంకమ్మను కొమ్మూరాజు కొలవడం చేత ఈమెను పల్నాటి అంకమ్మ అని అంటారు. ఈమెను పల్నాడు యుద్ధానికి ముందుగా మారాసపువారు కొలవడంచేత మారాసపు అంకమ్మ అని కూడ అంటారు. పల్నాటి వీరులకు సంబంధించిన ఈ గ్రామదేవత పల్నాడులోని కారెంపూడి గ్రామానికి మధ్యలో ఉంటుంది. జానపదుల విశ్వాసం ఎలా ఉంటుందంటే బిడ్డలు పుట్టి చనిపోతూ వుంటే ఈ వీర్ల అంకమ్మ పేరు పెట్టుకుంటే వారు బ్రతికిపోతారు. ఈమె పేరుతో మరొక గ్రామంలో అంటే పల్నాడులోని పిన్నెల్లి గ్రామంలో ఉండే అంకమ్మను పిన్నెల్లి అంకమ్మ అని అంటారు. ఈ దేవతకు సంవత్సరానికి మూడు రోజులపాటు ఘనంగా జాతర నిర్వహిస్తారు.

కారెంపూడి మండలానికి ఆరు, ఏడు కిలోమీటర్ల దూరంలో వినుకొండ మార్గంలో నాయకురాలి కనుమ దగ్గర మంత్రాలమ్మ గుడి ఉంది. నాయకురాలి కనుమనే మంత్రాలమ్మ కనుమ అంటారు. కొండజాతివారు, జానపదులు, గిరిజనులు వచ్చి ఈ దేవతకు తమతమ బలులు ఇస్తుంటారు. కారెంపూడి నుండి వినుకొండ వెళ్లే ప్రజలు మార్గమధ్యంలో ఉన్న ఇక్కడకు వచ్చి కొబ్బరి కాయలు కొట్టి వెళ్తుంటారు. ప్రతి ఇరవై ఏళ్లకు ఒకసారి ఇక్కడ ఉత్సవాలను నిర్వహిస్తారు. పల్నాడులో అన్ని గ్రామాలలో పోలేరమ్మను కొలుస్తారు. పల్నాడులోని వెల్దుర్తి, ఇంకా అనేక ఇతర గ్రామాలలో ఈ దేవతకు జాతరలు నిర్వహిస్తారు. ఈ దేవతకు దొంగారమ్మ అనే పేరు కూడ ఉంది. గ్రామంలోని ప్రజలకు అంటు వ్యాధులు సోకి బాధలు పడుతుంటే వారు ఈ దేవతను పూజిస్తారు. అంతేగాక సమీపంలోని వైద్యశాలకు కూడా వెళ్లకుండా వీరు పోలేరమ్మకు మొక్కుబడులు చెల్లించి, అంత్రాలు కట్టించుకుంటారు. ఈ దేవతకు పిండి వంటలు, పొంగళ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. ఈమెకు సంవత్సరానికి ఒకసారి జాతర జరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఈ పోలేరమ్మనే అవ్వతల్లిగా భావించి పూజిస్తారు.

గురజాల నుండి గంగవరానికి పోయే దారిలో గుర జాలమ్మ గుడి ఉంది. గురజాల ప్రజల కోరికలు తీరుస్తూ ఆ ప్రాంతానికి గొప్ప దేవతగా నిలిచింది. దుర్గి దగ్గర ఉన్న దేవత, మాచర్లకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఆత్మకూరు అనే గ్రామంలో పుట్టలమ్మ అనే దేవత ఉన్నది. ఈమెకు ప్రతి సంవత్సరం చిన్న తిరు నాళ్ళను నిర్వహిస్తారు. శ్రావణ మాసంలో పూజలు ఘనంగా జరుపుతారు. మా సాంతంలో యాదవుల ఇంటిలో బియ్యం, పాలు, బెల్లం కలిపి వండి, నైవేద్యాన్ని పెడతారు. ఈ ప్రాంతంలో ఉన్న వేప చెట్టుకు కూడ పూజ చేస్తారు. ఈ దేవతను సుమారు రెండు వందల సంవత్సరాల నుండి పూజిస్తున్నారు. ఈమె దుర్గిలో ఏ కులంవారికైనా కష్టం వస్తే తీరుస్తుందని నమ్మకం.

మైసమ్మ దేవత గురజాలకు దక్షిణంగా మూడు కిలోమీటర్ల దూరంలో జంగమహేశ్వరపురంలో గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందింది. ఈమె రెడ్డి కులస్తులకు కుల దేవత. వీరు ఈ దేవతకు జాతరలు జరుపుతారు. ఈమెను కొమ్ముల మైసమ్మ అని కూడ అంటారు. రెడ్డి కులస్థులకు మాత్రమే దేవత అయినా గ్రామంలోని ప్రతి కులంవారూ ఈ దేవతను కొలుస్తారు. కొన్ని కులాలవారు టెంకాయలైనా కొట్టి తమ మొక్కులు తీర్చుకుంటారు. దుర్గి మండలం పశ్యామల గ్రామంలో గ్రామదేవతగా బాల మైసమ్మ దేవాలయం ఉంది. దుర్గి సమీపంలోనే తేరాల గ్రామంలో ఇడి మైసమ్మ దేవత ఆలయం కూడ ఉంది.

పిడుగురాళ్లకు నడిమధ్యలో మహాలక్ష్మమ్మ చెట్టు ఉంది. అక్కడ ఉన్న చెట్టును పిడుగురాళ్ల గ్రామదేవతగా భావిస్తారు. ప్రతి సంవత్సరం దసరా రోజుల్లో ఈ దేవతకు పొంగళ్లు నైవేద్యం పెడతారు. ఆయుధ పూజ చేస్తారు. ముతరాసులు ఆయుధాలు ధరించి గాలిలో వాటిని ఆడిస్తూ ఊరేగింపుగా గ్రామంలోని శివాలయానికి వెళ్తారు. గురజాల పట్టణ మధ్యలో వెలసిన పాత పాటెమ్మ (పాత పాటేశ్వరి) దేవాలయంలో ప్రతి సంవత్సరం తిరునాళ్ళ జరుగుతుంది. ఈ దేవాలయాన్ని నాయకురాలు నాగమ్మ నిర్మించిందని ప్రతీతి. ఈ దేవతను కుమ్మరివారు పూజించే వారు. ఈ దేవాలయాన్ని నలగామరాజు, బ్రహ్మనాయుడు మొదలైన నాయకులు దర్శించి పూజించారు.

ముత్యాలమ్మ దేవాలయం కూడా ప్రసిద్ధి చెందింది. దాచేపల్లి గ్రామంలో కేసానుపల్లిలో ఈ దేవత కోవెల ఉంటుంది. ఈ దేవతను గంగమ్మ సోదరిగా పిలుస్తారు. శరీరంపైన ముత్యాల్లాంటి గుల్లలు వచ్చి బాధపడుతుంటే ముత్యాలమ్మను కొలుస్తారు. పల్నాడులోని రెంటచింతల మండలం, తుమ్మకోట గ్రామంలో ఊరముత్యాలమ్మ, బైట ముత్యాలమ్మ అని పిలవబడే దేవాలయాలు ఉన్నాయి. 'అమ్మవారు' సోకినవారు వ్యాధినుండి బయట పడటానికి ఈమెకు మొక్కుతారు.

పల్నాడులో ఉండే గురజాల గంగమ్మ గుడి కూడ ప్రసిద్ధాలయం. ఇది గురజాల గ్రామంలో ఉంది. జానపదులు వర్షాధార ప్రాంతాలలో సాధారణంగా గంగమ్మను ఆరాధించడం జరుగుతుంది. గురజాల గంగమ్మను నూటొక్క కడవల నీటితో అభిషేకిస్తే వెంటనే వర్షం పడుతుందని ఇక్కడి ప్రజల విశ్వాసం. దుర్గిమండలంలో ఉన్న తేరాల గ్రామంలో ఉన్న రూపులమ్మను యాదవులు, మాదిగలు, చెంచులు పూజిస్తారు. ఈ దేవాలయంలో సంవత్సరానికి ఒకసారి జాతర జరుపుతారు. ఇదే విధంగా పల్నాడులో వివిధ దేవాలయాలు ఉన్నాయి. వాటిలో అద్దంకి నాంచారమ్మ దేవాలయం కరాలపాడు గ్రామంలో ఉంది. దాచేపల్లి, తంగెడ గ్రామాల్లో కూడ ఈమె దేవాలయం ఉంది. వెల్దుర్తి దగ్గర గొట్టిపాళ్ల గ్రామంలో కటటో సత్తెమ్మ దేవతను వెలమలు, గొల్లలు పూజించేవారు. ఈ దేవతకు వైశాక మాసంలో జాతర నిర్వహిస్తారు.

పల్నాడులో మాచర్ల పాతిక కిలోమీటర్ల దూరంలో నేటి నాగార్జున సాగర్‌కు దగ్గరలో ఉన్న విజయపురి సౌత్‌లో ఉన్న బాల దేశాలమ్మ దేవాలయం కూడ ప్రసిద్ధి చెందింది. ఈ దేవత జానపదుల (గ్రామ ప్రజల) పంటలను, పశువులను రక్షిస్తుందని నమ్మకం. ఈ విధంగా పల్నాడు ప్రాంతంలో అనేక దేవాలయాలు ఉన్నాయి. నీలంపాటి అమ్మవారు, లక్ష్మమ్మ, భవనాశనీదేవి, దుర్గి దేవమ్మ, రత్తమ్మ మొదలైన పేరంటాళ్లు కూడా పల్నాడు ప్రాంతంలో నేడు పూజలందుకొంటున్నారు.

నేడు ప్రసిద్ధి చెందిన నీలంపాటి అమ్మవారు ఏడు వందల సంవత్సరాలకు పూర్వం పల్నాడు తాలూకాలోని అడిగొప్పుల గ్రామం దగ్గర ఉన్న నిదానంపాడు అగ్రహారంలో ఉండేది. ఆ గ్రామంలోని పేరంటాలు నిదానంపాటి అమ్మవారు. అదే విధంగా దుర్గి గ్రామంలో దేవమ్మ, భవనాశని దేవి గ్రామ క్షేమంకోసం ఆత్మహత్య చేసుకొని పేరంటాలుగా మారిన ఈమె దాచేపల్లి మండలంలోని తంగెడ గ్రామంలో ఉంది. పల్నాడు ప్రాంతంలోని స్త్రీలు రత్తమ్మ అని పేరు పెట్టుకోవడం ఆచారం. రత్తమ్మ అనే పేరంటాలు కారెంపూడికి సమీపంలో ఉన్న మేళ్లవాగు గ్రామంలో దేవతగా నిలిచి ఉంది. ఈమెకు సంబంధించిన దేవాలయం కూడా ఇక్కడ ఉంది. ఈమె లంబాడీ తెగకు చెందిన పేరంటాలు. సమీప గ్రామాలలోని ప్రజలు ఈవిడను దర్శించి, ఈమెకు వెన్నను నైవేధ్యంగా సమర్పిస్తారు.

❁❁❁

BHAVAVEENA
Vol. 17, Issue. 12, December 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Ecotourism in Telangana & its Potential

- ***Dr. Battu Kiritam,*** Asst Prof of History, Govt. Degree College, Hayathnagar.

**Introduction :**

Although quite old and clichéd, the concept of *Atithi Devo Bhava* is a warm and intrinsic experience of traditional Indian hospitality. India is a nation known for its hospitality, tradition and culture. Here, an *atithi* is equal to God and we have to live up to the saying in its true spirit. To experience the real flavour of hospitality, the Ministry of Tourism (GoI) says "it is recommendable to stay in Indian homes." The eco-tourists have a greater responsibility on themselves of safe-guarding the ecology and biodiversity of the area of their visit, and are bound to encourage going back to natural products in every aspect of life. Responsible and non-intrusive tourism that sustains the local culture is the key phrase for the eco-tourists. They are, therefore, most often welcomed by the indigenous people and hosted with the same spirit of *atithi devo bhava* within the available means and resources at hand.

Ecological tourism implies a scientific, aesthetic or philosophical approach, although the ecological tourist is not required to be a professional scientist, artist or philosopher. The main point is that the person who practices ecotourism has the opportunity of immersing himself or herself in nature in a way most people cannot enjoy in their routine, urban existences.

**Ecotourism and its significance :**

Ecotourism according to The International Ecotourism Society is "responsible travel to natural areas that conserves the environment and improves the well-being of the local people." This definition aptly fits what people are expected to do and what not to do while visiting places that still remain unspoilt with much human intrusion. The visits must invariably be non-intrusive to the environment avoiding any disturbance in the life cycle of nature besides sustaining the native culture of the locations. These destinations are often remote areas, whether inhabited or uninhabited.

The definition given by International Ecotourism Society is echoed even by the World Tourism Organisation (UNWTO) which defines ecotourism as "tourism that involves travelling to relatively undisturbed natural areas with the specified objective of studying, admiring and enjoying the scenery and its wild plants and animals, as well as any existing cultural aspects, both of the past and the present, found in these areas." An optimum number of environment friendly visitor activities, which do not have any serious impact on the ecosystem and the local community and the positive involvement of the local community in maintaining the ecological balance are some of its key elements.

Ecotourism means education, for both tourists and residents of nearby communities. Ecotourism typically involves travels to destinations where the flora, fauna and cultural heritage co-exist in harmony. This is a responsible form of tourism and tourism development, which encourages going back to natural products in every aspect of life. It is also the key to sustainable ecological development. More importantly, ecotourism is an important

tool for rural development as it can provide a viable economic development alternative for local communities with few other income-generating options. Ecotourism is not only 'greener' but also less culturally intrusive and exploitative than conventional tourism.

Ecotourism has a great significance not only to the tourism economy but also to the rural economy, since, in contrast to the conventional tourists, the eco-tourists stay in facilities that are likely owned and managed by the local residents rather than corporate hotels and often eat local food besides consuming local services. Ecotourism thus aims at protecting and benefitting conservation of nature, besides benefiting, respecting and helping empower local communities. Ecotourism provides the tribal and rural communities an opportunity to share their indigenous knowledge and reaffirm their unique, and in some cases endangered cultures. Indigenous livelihoods are intrinsically connected to the forest, weather patterns and harvest cycles.

Eco-tourism both at conceptual and empirical levels is significant in a number of respects. Traditionally it encapsulates scientific, aesthetic, and philosophical approaches which reflect the structure and function of the society. Over the decades numerous changes have been observed both in the content and context of eco-tourism. With globalisation the processes of these changes not only widened and multiplied, but also gained in importance.

**Eco-tourism potential of Telangana :**

The interiors of Telangana are endowed with an array of natural resources having the potential for eco-tourism and possess several 'virgin attractions' in protected areas. Notwithstanding such a huge potential, the growth of eco-tourism in Telangana is not very encouraging. With the formation of the state of Telangana, the political leadership is keen on promoting ecotourism in the state. While such promotional approach ensures development of rural economy directly, it will have a positive impact on the culture as well.

Almost every district in Telangana has the potential to develop as a centre of ecotourism. From Kuntala and Pochera waterfalls in Adilabad district to the Farahabad Wildlife Sanctuary in Mahabubnagar district, Ananthagiri Hills in Vikarabad district to Pakhal Sanctuary, Lakhnavaram and Ramappa Lakes in Warangal district, there are a plethora of sites that warrant tapping of tourism potential thereby utilising the cultural heritage and traditional assets of villages to foster sustained economic development and livelihood enhancement. Tourism in general and ecotourism in particular is one sector that had never had enough of attention on the part of the government.

The district of Adilabad is home to many scenic waterfalls. Gayatri waterfall is situated on Kadam River a tributary of Godavari. Away from the human eye, the waterfall is in a very secluded place inside a deep forest near Neredigonda of Adilabad district. The villagers living around the waterfalls call it Gadidha Gundam or Mukdi Gundam. The amazing waterfall plunges down from a height of 100ft into the valley to create a magnificent sight. The Kanakai waterfall is also located in Adilabad district. The exact location is near a small village called Girnoor of Bazarhatnoor Mandal. The falls is also called as Kanakadurga waterfalls. The place has a place in the ancient history as

well. People from nearby villages come to this place to offer their prayers to Goddess Kanaka Durga, in the temple. The location brings the tourist in direct contact with luscious grasslands and fields. The place also has a variety of birds that are rare find in busy cities. While there are many such scenic waterfalls, Kuntala waterfalls is just amazing and very accessible.

The enthralling Pochera waterfall is at a distance of 37 kms from Nirmal town and is the deepest of all the waterfalls in Telangana. The waterfall has great width and height to make it the deepest in Telangana. The fall is 20 meter high and flows down with a great force, and the falls are categorized as plunge waterfalls. The holy river Godavari flows through the Sahyadri mountain range and on its way, the river breaks into small streams. Some of these streams escape from their path and meet at a point and become the source for the Pochera falls which falls from a 20 meters high point. The bed is much deeper and has the capacity to hold a very huge quantity of water. We can hear water roaring at a high pitch, exhibiting the power of nature. The waterfall which is extremely beautiful and very scary at the same time is one of its kinds in the entire state and is rarely found in the country. The bed of the waterfall is made of hard Granite. This hard material holds the strong falls with elasticity and gravity. The lush green forest around the waterfall makes it a natural habitat for reptiles, bird species, and many insects. This falls serves as a good adventurous location. The greenery around the location is very appealing and is untouched by urbanization. Adding spiritual touch to the beautiful location is the Narasimha Swamy temple located near the waterfall.

Telangana, by virtue of its unique location in the heart of Deccan Plateau enjoys unique climatic conditions, which are considered conducive for the thriving flora and fauna. There are renowned wildlife sanctuaries all over the region. Kawal is a dense forest region, which is home to endangered tigers. It is also called as Jannaram wildlife sanctuary. Some of the other prominent wildlife sanctuaries in Telangana are Pranahita wildlife sanctuary, Eturunagaram, Shivaram wildlife Sanctuary, Nagarjuna Sagar-Srisailam Tiger Reserve, Kinnerasani Wildlife Sanctuary. The Deccan plateau is a region of unique and great biodiversity, reflected in the various wildlife havens of the region.

The Eturunagaram Sanctuary was declared a wildlife sanctuary in the year 1953 by the former Hyderabad Government, thanks to its rich bio-diversity. The area in this wildlife park is full of steeps and gentle slopes. On top of it, the sanctuary area has some historical significance owing to the existence of tree fossils in this Sarvai area and caves. Eturnagaram Wildlife Sanctuary is also counted as those rare eco-regions around the globe that has various embryonic species of ephemeral elements. The natural park is a narrow band of forest formation and close to three-fourths of this entire land is identified by rising and falling plain land surface while the remaining part of it is hilly with a profusion of streams and springs. The perennial river Dayyam Vagu flows through this beautiful sanctuary. This Vagu separates the wildlife sanctuary into two parts. The region is covered completely with thick natural vegetation.

To make Telangana an attractive destination for eco-tourism and tribal tourism, Government of Telangana is developing two Tourism Circuit

projects namely: (i) Integrated Development connecting Mulugu, Laknavaram, Medaram, Tadvai, Damarvai, Mallur and Bogatha Waterfalls – Tribal Tourism Circuit and (ii) Integrated Development of Eco Tourism Circuit in Mahabubnagar district. These circuits cover scenic and natural beauty of the region, covering forests, wildlife, waterfalls, caves, rivers and reservoirs and ancient temples. Government proposes to develop road connectivity along with building ropeways, tourist cottages, and cruise boats.

Mulugu Gatamma temple is considered as the gateway to the Medaram. Pilgrims visiting Sammakka and Saralamma Jatara visit Gatamma temple during Jatara period. Laknavaram Lake is one of the engineering marvels of the Kakatiya kings, spread on a saucer-like land extending to about 10,000 acres, located in Govindraopet mandal of Warangal district. A sprawling lake surrounded by a chain of beautiful green hillocks, serene water from lush green islands dotting the expansive tank and hanging bridge attracts a large number of tourists round the year. A popular religious congregation or Jatara called "Sammakka - Saralamma" Jatara takes place for three days biennially at Medaram. This is deemed to be the second largest congregation only after the Kumbha Mela in India. Tadvai, also known as Sammakka Saralamma Tadvai, is a tribal village in Warangal district. A major portion of land is covered with wildlife and vegetation. Chintamani Jalapatham a natural spring runs through the dense forest believed to have medicinal qualities called Malluru spring waters. The Holy shrine of Lord Narasimha Swamy is also located in Malluru. Bogatha is a beautiful waterfall, located in the dense forest at Koyaveerapuram G, Wazedu Mandal of Khammam district. This is the second largest waterfall in Telangana state.

The development of Kawal Tiger Reserve (KTR) in Adilabad district is likely, among other things, to open new avenues for tourism development in Telangana region. The location of Kadem reservoir on the fringes of Kawal Wildlife Sanctuary (KWS) for instance, can be used to develop an exciting 'tourism package' in this area. The package could include an adventure-filled visit to the Tiger Reserve and a boat cruise on the serene water in the reservoir. "Basing the Kadem Tiger Reserve's tourism-related infrastructure facilities at Kadem will also help as it will rule out human disturbance in precious habitats. There are some beautiful islands in the huge reservoir where accommodation for tourists can be located. Kadem and Kawal Tiger Reserve can be mutually-beneficial entities.

Being the basis for diverse ecosystems with predominantly indigenous populations like the Gonds and Koyas of Adilabad, Karimnagar, Khammam and Warangal districts, the virgin interiors of the state of Telangana offer a unique selling proposition of ecotourism. These virgin interiors inter alia comprise of forest ecosystems that contribute significantly to the forest cover and biological diversity of the state. Newer biodiversity rich areas, under Protected Area status or otherwise, are being rapidly opened for ecotourism. In the absence of a coherent policy, regulation and guidelines, current form of ecotourism will have adverse impact on biodiversity; lives and governance systems of communities, thereby resulting in loss of rights and benefits arising from use of biological resources to communities.

భావవీణ

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253
UGC Care List Group - 1
Journal Sl. No 34 under Arts and Humanities Category

December 2020






















































































Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 002.
Andhra Pradesh. Cell : 7386529274, 7989781963. E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.